సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+20 వెల : ₹ 5.00

సంపుటి: 10
సంచిక: 347

శుక్రవారం 9-3-2018

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'గ్రామం ప్రగతిపథంలో ఉంటే ఎవ్వరూ ముఠా కక్షల జోలికి వెళ్లరు'



మార్కెట్లకు ర్యాలీ... 'రిలీఫ్'

318 పాయింట్ల లాభంతో 33,352 వద్ద సెన్సెక్స్ ముగింపు


– బిజినెస్‌లో



భారత్ బోణీ

ముక్కోణపు టి20 టోర్నీలో బంగ్లాదేశ్‌పై ఆరు వికెట్లతో విజయం

– స్పోర్ట్స్‌లో





కేంద్ర మంత్రి పదవులకు అశోక్, సుజనా రాజీనామా

- పార్టీ నిర్ణయం మేరకే బయటకు వచ్చాం
- 16వ లోక్‌సభ పూర్తయ్యే వరకు ఎన్డీయేలోనే కొనసాగుతాం
- ఈలోగా సమస్యలు పరిష్కారమవుతాయని భావిస్తున్నాం
- దురదృష్టకర పరిస్థితి అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు
- రాజీనామాల అనంతరం అశోక్ గజపతిరాజు, సుజనా చౌదరి వెల్లడి

రాష్ట్రంలో బీజేపీ మంత్రుల రాజీనామా

ముఖ్యమంత్రికి సమర్పించిన కామినేని, మాణిక్యాలరావు

ఆమోదించిన గవర్నర్ నరసింహన్

- వివరాలు 2లో

బాబు యూటర్న్ ప్రజా విజయం

ఇప్పటికైనా చంద్రబాబుకు మనం చెప్పింది కాస్త అర్థమైంది..

కేంద్రంలో టీడీపీ మంత్రులు వైదొలగాలన్న నిర్ణయంపై ప్రతిపక్ష నేత వైఎస్ జగన్

- ఈ పని ఎప్పుడో చేసి ఉంటే హోదా వచ్చి ఉండేది
- జైట్లీ చెప్పిన దాంట్లో అప్పటికీ ఇప్పటికీ తేడా ఏమీ లేదు
- అప్పట్లో పొగిడిన బాబు.. ఇప్పుడు తప్పుపట్టడం సరికాదు
- నిజంగా చిత్తశుద్ధి ఉంటే అవిశ్వాసానికి మద్దతు ఇవ్వండి
- లేదంటే మీరు అవిశ్వాసం పెట్టినా మేము మద్దతు ఇస్తాం
- 25 మంది ఎంపీలు ఒక్క మాటపై నిలబడితే కేంద్రం దిగొస్తుంది
- ప్రత్యేక హోదా ఎవరు ఇస్తే వాళ్లకే తమ మద్దతు అని స్పష్టీకరణ

ప్రజా సంకల్ప యాత్ర నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి

ప్రత్యేక హోదా కావాల్సిందేనన్న ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఎట్టకేలకు చంద్రబాబు తలొగ్గారని ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి గతంలో చేసిన ప్రకటనకు, తాజాగా బుధవారం చేసిన ప్రకటనకూ ఎంత మాత్రం తేడా లేకపోయినా.. అప్పుడు స్వాగతం పలికి సన్మానం చేసిన ముఖ్యమంత్రి.. ఇప్పుడిలా అతిగా స్పందించారంటే అది ప్రజల విక్టరీ (ప్రజా విజయం) అన్నారు. ప్రకాశం జిల్లాలో

మిగతా 2వ పేజీలో ▶



బడాయి అంకెలు..!

రూ.1,91,064 కోట్లతో 2018-19 బడ్జెట్

దాదాపు రెండు లక్షల కోట్లకు చేరువగా.. భారీ బడ్జెట్...

కేంద్రం నుంచి రూ.50,696 కోట్ల గ్రాంట్లు..

సొంత ఆదాయం రూ.65,535 కోట్లు..

కేంద్ర పన్నుల్లో వాటా రూ.33,930 కోట్లు..

మిగులు రూ.5,235 కోట్లు..

ఏ రంగం చూసినా వేల కోట్ల కేటాయింపులు..

ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు రాష్ట్ర అసెంబ్లీకి సమర్పించిన 2018–19 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో ఇలాంటి బడాయి అంకెలెన్నో కనిపిస్తాయి. ఆశ్చర్యం కలిగిస్తాయి.. ఎన్నికల ఏడాది.. అందులోనూ చివరి బడ్జెట్ కనుకే అంకెల్లో అంత బడాయి.. అసలు సంగతి షరామామూలే... భారీగా కేటాయింపులు చేయడం, వాటికి సర్దుబాటు చేయలేక చతికిల పడడం రివాజుగా మారింది. చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి అయ్యే ఖర్చుకు.. బడ్జెట్‌లో కేటాయింపులకు పొంతనే లేదు. రుణమాఫీ పేరుతో రైతులను దారుణంగా వంచించారు. ఈ బడ్జెట్‌లోనూ వారికి ఒరిగింది శూన్యం. రూ.87,612 కోట్ల వ్యవసాయ రుణాలున్నా చంద్రబాబు రూ.24వేల కోట్లేనని కుదించారు. వాటికి కూడా దశలవారీగా ఇచ్చింది అరకొరే.. వడ్డీలలో పావువంతుకు కూడా మాఫీ సొమ్ము సరిపోలేదు. బాబును నమ్మి డిఫాల్టర్లుగా మారిన రైతులు వడ్డీలేని రుణాలకే కాదు కొత్త రుణాలకూ దూరమయ్యారు.

అచ్చం అలానే నిరుద్యోగులకూ ముఖ్యమంత్రి చంద్రబాబు కుచ్చుటోపీ పెట్టారు.. ఇంటికో ఉద్యోగం- ఉపాధి అన్నారు... ఇవ్వలేకపోతే నెలకు రూ.2వేల నిరుద్యోగ భృతి ఇస్తానన్నారు... జాబు కావాలంటే బాబు రావాలన్నారు... ఇంకేముంది తలరాత మారిపోతుందని నిరుద్యోగులు తబ్బిబ్బయ్యారు.. ఎన్నికలు ముగిశాయి... చూస్తుండగానే నాలుగేళ్లు నడిచివెళ్లిపోయాయి.. కొత్తగా ఒక్క ఉద్యోగం లేదు సరికదా ఉన్న ఉద్యోగాలనే ఊడబీకుతున్నారు.. పరిశ్రమలు ఇబ్బడిముబ్బడిగా వచ్చి ఉపాధి అవకాశాలను పెంచి ఆర్థిక రంగ పరిపుష్టికి దోహదపడే సంజీవని వంటి ప్రత్యేకహోదాను గాలికొదిలేశారు. ఎన్నికల ఏడాది కనుక ఈ 2018–19 బడ్జెట్‌లోనైనా తమకు న్యాయం చేస్తారని నిరుద్యోగులు ఎదురుచూశారు. వారికి ముఖ్యమంత్రి 'చిల్లర'తో సరిపెట్టారు. నిరసనలు చూసి గతేడాది నిరుద్యోగులకు ఆర్థికసాయం అటూ రూ.500 కోట్లు కేటాయించినప్పటికీ ఒక్క పైసా కూడా విదల్చలేదు. అవి ఎటుపోయాయో తెలియదు. ఈ బడ్జెట్‌లో నిరుద్యోగులకు రూ.1,000 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో కోటిన్నర కుటుంబాలున్నాయి. ఒక్కో కుటుంబానికి రెండువేల చొప్పున నెలకు 3వేల కోట్లు బకాయి. ఏడాదికి రూ.36వేల కోట్లు.. నాలుగేళ్లకు రూ.1.44 లక్షల కోట్లు బకాయి. ఈ ఏడాది మరలా రూ.36 వేల కోట్ల బకాయి. అంటే మొత్తం రూ.1.80 లక్షల కోట్లు నిరుద్యోగులకు చంద్రబాబు ప్రభుత్వం బకాయి ఉన్నదన్నమాట. మరి ఈ ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన రూ.1,000 కోట్లు ఏమూలలకు? అవి కూడా వారికి ఖర్చుచేస్తారో లేదో దేవుడికే ఎరుక...

ఇవే కాదు.. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలిచ్చిన చంద్రబాబు వాటిని నెరవేర్చడానికి నాలుగు బడ్జెట్లలోకేటాయించింది శూన్యం.. ఐదో బడ్జెట్‌లోనూ అదే ఒరవడిని కొనసాగించారు. హామీలన్నిటినీ అటకెక్కించారు. కమిషన్లకు వీలున్న సాగునీటిపారుదల శాఖకు మాత్రం భారీ కేటాయింపులు జరిపినా పనులు జరుగుతున్న దాఖలాలే లేవు. వరప్రదాయిని పోలవరం ప్రాజెక్టుకు సరే సరి.. డ్వాక్రా మహిళలకూ టోకరా ఇచ్చారు. రుణమాఫీకి సరిపడా కేటాయింపులే లేవు. ప్రజారోగ్యానికి కీలకమైన ఆరోగ్యశ్రీకి కోతలు విధించి..108 అంబులెన్సులు, 104 పథకాలకు ఎప్పటిలాగే అరకొర కేటాయించారు. సంక్షేమానికి నిధులు పెంచినట్లు కనిపిస్తున్నా గతేడాది ఖర్చు చేయని నిధులు వెక్కిరిస్తున్నాయి.

– సాక్షి ప్రత్యేక ప్రతినిధి





కేటాయింపులు ఘనం.. అవసరాలకు బహుదూరం

ఐదో బడ్జెట్‌లోనూ హామీలకు మొండిచేయి

రైతు రుణమాఫీలాగే నిరుద్యోగులకూ టోపీ

ఉపాధి లేదు.. నిరుద్యోగ భృతికి 'చిల్లర' విదిలింపు

రూ.2.5 లక్షల కోట్లకు చేరుకున్న అప్పులు

నిరుద్యోగులకు మళ్లీ మొండిచేయి..

అమరావతికి అరకొర.. పోలవరం దక్కేనా?

సాగునీటి ప్రాజెక్టులకు కేటాయింపులేవీ?

వ్యవసాయం.. మాటల తాయిలం

అప్పులకుప్ప.. మాఫీ మాయ!

బీసీలపై చిన్నచూపు

బడ్జెట్ కథనాలు 5,6,7,8,9,10,11,12

బడ్జెట్ సంక్షిప్తంగా..

అంకెలు కోట్ల రూపాయల్లో..

మొత్తం బడ్జెట్	1,91,064
రెవెన్యూ వ్యయం	1,50,272
కేపిటల్ వ్యయం	28,678
రెవెన్యూ రాబడి	1,55,507
కేంద్ర పన్నుల వాటా	33,930
కేంద్ర గ్రాంట్లు	50,696
రెవెన్యూ మిగులు	5,235


Paytm పొందండి ₹50 క్యాష్‌బ్యాక్ మొదటి మొబైల్ రీఛార్జ్ లేదా బిల్లు చెల్లింపుపై! ప్రోమోకోడ్: FIFTY

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | ప్రతిపాదించిన నేటి గుడ్డు & చికెన్ విజయవాడ జోన్ ధరలు

గుడ్డు రిటైల్ ధర ₹ 44 డజన్	ఫారం దగ్గర లైవ్ బర్డ్	68 కిలో	డ్రెస్డ్ స్కిన్‌తో	131 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్	90 కిలో	స్కిన్‌లెస్	149 కిలో

ఇదండీ సంగతి





ఆ బాధ్యత అత్తలదే!

బాలికా సంరక్షణపై ప్రధాని మోదీ వ్యాఖ్య

- భ్రూణహత్యలు సిగ్గుచేటు.. ఆందోళనకరం
- రాజస్తాన్‌లోని ఝుంఝును బహిరంగ సభలో పాల్గొన్న మోదీ
- 640 జిల్లాలకు బేటీ బచావో, బేటీ పఢావో కార్యక్రమం విస్తరణ

- వివరాలు 15లో

కొద్దిసేపు చర్చ.. ఆపై రసాభాస

- వివరాలు 15లో



FORD CREDIT | FORD ASSURED

Special offer for Central & State Government Employees, Corporates, Insurance Companies, Doctors, NRIs, Teachers, IT Professionals, Chartered Accountants, Defence Personnel (Serving & Ex-servicemen), Central Police Canteen & Canteen Stores Department. For bulk enquiries & details please contact: fbcindia@ford.com

AUTHORISED FORD DEALER: VIJAYAWADA: Prasadampadu, Lakshmi Ford, ☎: 9022913931.

*Terms & conditions Apply. *Ford 50/50 offer is available at select dealership across India, if financed through Ford Credit India Private Limited ("Ford Credit"). The finance is at the sole discretion of Ford Credit. Additional benefits are available on select models and variants and includes Cash + Exchange bonus. Cash benefit will be upto ₹42,000/- on Ford Aspire and ₹31,000/- on Next-gen Ford Figo. Exchange bonus will be ₹26,200/- on exchange of Ford Car and ₹19,650/- on exchange of non-Ford car. The valuation of the old car may differ and is by the independent valuers and at the sole discretion of exchange partners. Offer is valid on select variants and valid for bookings between 1st March to 31st March 2018 and full payment done before 31st March 2018. Colors are indicative only and may vary due to printing constraints. Accessories shown may not be part of standard fitment. Ford India reserve the right to cancel, terminate or suspend this offer at any time during the campaign period without any prior notice. For more information, please contact a Ford dealer.

బాబు యూటర్న్.. ప్రజా విజయం

మేము ఈ నెల 21న అవిశ్వాసం పెట్టబోతున్నాం. 21వ తేదీనే ఎందుకంటే, మీకు కూడా సమయం ఇవ్వడానికి. రాష్ట్రంలోని 25 మంది ఎంపీలు మొత్తం ఒక్కతాటిపై నిలబడి, అవిశ్వాస తీర్మానం పెడితే దేశ వ్యాప్తంగా ఒక సంకేతం వెళుతుంది. లేదా అంతకు ముందైనా అవిశ్వాస తీర్మానం పెట్టి దానికి మేం నిలబడి. మీరు పెట్టమంటే ముందే పెడతాం. 25కు 25 మంది ఎంపీలం ఒక్క తాటిపై నిలబడదాం. అవిశ్వాస తీర్మానం పెడదాం. మీరు పెట్టమంటే నేను పెడతాను. మీరు మద్దతునివ్వండి. లేదా మీరే అవిశ్వాసం పెట్టండి నేను మద్దతు ఇస్తాను.

కర్ణాటక అడుగుతుందని, ఒడిశా అడుగుతుందని సాకులు చెప్పడానికి కేంద్రం వేస్తున్న ప్రయత్నం సరికాదు. వీరంతా ఆరోజు పార్లమెంటులో ఉన్నారు. విడగొట్టేటప్పుడు ముందస్తు షరతుగా ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి విడగొట్టారు. ఆరోజు ఒడిశా, కర్ణాటక, బీహార్‌లు పార్లమెంటులో ఉన్నాయి. వారెవరి సమక్షంలోనే ఈ మాట చెప్పి అధికార, ప్రతిపక్షాలు కలిసి విడగొట్టాయి. విడగొట్టడంలో చంద్రబాబుకూ పాత్ర ఉంది.

రాష్ట్ర ఎంపీలందరూ ఒక్కతాటిపై నిలిచి.. ప్రత్యేక హోదాపై ఎవరు సంతకం పెడితే వారికే మద్దతు ఇస్తాం అనే స్థాయిలోకి పోతే తప్ప ఏ జాతీయ పార్టీ కూడా దిగి రాదు. ఫస్ట్ గంటలోనా, సెకండ్ గంటలోనా.. ఏ గంటైతే ఏమి.. ప్రత్యేక హోదాపై సంతకం పెడితే మద్దతు ఇస్తాం. కాంగ్రెస్ అయినా ఏ పార్టీ అయినా అభ్యంతరం లేదు. మాకు కావాల్సింది ప్రత్యేక హోదా. ఏపీకి మేలు జరగాలి. దిస్ ఈజ్ మై సిన్సియర్ రిక్వెస్ట్ టుది ఎంటైర్ పీపుల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్. వైఎస్సార్ కాంగ్రెస్ అన్ని అవకాశాలనూ ఓపెన్‌గా పెడుతుంది.



చంద్రబాబు చేసింది నిజంగా ఎలా ఉందంటే.. స్వాతంత్య్ర పోరాటం చివరి దశకు చేరుకున్నప్పుడు బ్రిటిష్ వాళ్లు.. మేమే భారతదేశానికి స్వాతంత్య్రం కావాలని పోరాటం చేశామని చెప్పినట్లుగా ఉంది. ఏది ఏమైనా ఆరోజున బ్రిటిష్ వాళ్లు ప్రజలకు తలొగ్గారు. భారతదేశానికి స్వాతంత్య్రం వచ్చింది. అలాగే ఈ రోజు ప్రజల ఆకాంక్షకు చంద్రబాబు తలొగ్గక తప్పలేదు. తలొగ్గినందుకు సంతోషం.

ప్రత్యేక హోదాయే సంజీవని అని ఎన్నికల ముందు ఉద్ఘాటించిన చంద్రబాబు ఆ తర్వాత తన స్టాండ్ ఎలా మార్చాడనేది అసెంబ్లీలో మన మంతా చూశాం. ఈ రోజు అరుణ్ జైట్లీ నోటి వెంట అవే మాటలు మళ్లీ వస్తే, ఆయన కొత్తగా ఆ మాటలు మాట్లాడినట్లు రియాక్ట్ అయిపోయి.. ఓహోహో ఏదో జరిగిందని చంద్రబాబు అతిగా (ఓవర్‌గా రియాక్టయి) స్పందించి యూ టర్న్ తీసుకున్నారు. తన మంత్రులను కేంద్ర క్యాబినెట్ నుంచి ఉపసంహరించారు.

ప్రత్యేక హోదా అన్నది ముగిసిపోయిన ఘట్టం.. ప్రత్యేక హోదా వల్ల ఏం మేలు జరుగుతుంది? అని చంద్రబాబు అనడమే కాక, ప్రత్యేక హోదా వచ్చిన ఈశాన్య రాష్ట్రాలకు ఏం మేలు జరిగింది? అని ఎదురు ప్రశ్నలు వేశారు. మనం హోదా కోసం ఉద్యమించి యువభేరీలు నిర్వహిస్తుంటే వాటికి విద్యార్థులు హాజరు కాకుండా కేసులు పెడతామని బెదిరించారు.

▶ మొదటి పేజీ తరువాయి

ప్రజా సంకల్ప యాత్రలో ఉన్న జగన్ సంతరావూరు వద్ద తాను విడిది చేసిన శిబిరంలో గురువారం ఉదయం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేక హోదా ఇవ్వరాదని 14వ ఆర్థిక సంఘం చెప్పలేదనే విషయం ఇప్పుడే తెలిసిందని చంద్రబాబు చెప్పడం ఎంత మాత్రం సరికాదని మండిపడ్డారు. ఈ విషయాన్ని తాను అసెంబ్లీలో, యువభేరి సభల్లో డాక్యుమెంట్లతో సహా ప్రదర్శించి చెప్పినా పట్టించుకోలేదన్నారు. 'హోదాతో ఏమొస్తుంది?' అని ఎదురు ప్రశ్నలు వేసిన ఘనత కూడా చంద్రబాబుదేనని విమర్శించారు. రాజీనామాలు చేయాలనే నిర్ణయాన్ని ప్రకటించడానికి ముందు ఢిల్లీ పెద్దలతో మాట్లాడినట్లు చంద్రబాబే చెప్పుకోవడంపై జగన్ అభ్యంతరం తెలిపారు. తమ మంత్రులు కేంద్రం నుంచి వైదొలగుతున్నట్టు ప్రకటించినా, ఇప్పటికీ ఎన్డీయే కూటమికి చంద్రబాబు కన్వీనర్‌గా ఉన్నారని, అందులో ఇప్పటికీ భాగస్వామియేనని జగన్ ఎత్తి చూపారు. ఈ సమావేశంలో జగన్ పలు ప్రశ్నలకు కింది విధంగా సమాధానమిచ్చారు.

జైట్లీ కొత్తగా చెప్పిందేమీ లేదు..

''అరుణ్ జైట్లీ నిన్న (బుధవారం) ఇచ్చిన స్టేట్‌మెంట్ ఏమాత్రం కొత్తది కాదు. 2016 సెప్టెంబర్ 8న కూడా ఇదే మాట చెప్పారు. ఆ రోజున జైట్లీ మాట్లాడిన సందర్భంలో అర్ధరాత్రి వరకూ చంద్రబాబు మేలుకొని మరీ స్వాగతించారు. అప్పట్లో ఎం.వెంకయ్యనాయుడు, జైట్లీలకు చంద్రబాబు శాలువాలు కప్పారు. జైట్లీ ప్రకటనపై అసెంబ్లీలో కూడా విపరీతంగా పొగుడుతూ మాట్లాడారు. ఇవాళ జైట్లీ మళ్లీ అవే మాటలు మాట్లాడితే చంద్రబాబు మాట మార్చారు. చంద్రబాబు చెబుతున్నది వింటున్నప్పుడు.. చూసినప్పుడు ఆశ్చర్యం కలుగుతోంది. చంద్రబాబు ఈ రోజు ఇలా స్పందించడానికి కారణం ఒక్కటే. ప్రత్యేక హోదా కావాలని వైఎస్సార్ కాంగ్రెస్ ఎంపీలు రాజీనామాలు చేస్తామని అల్టిమేటం ఇచ్చారు. ఈ నెల 21న అవిశ్వాస తీర్మానం పెడతామని స్పష్టంగా చెప్పారు. ప్రజల ఆకాంక్షలను వైఎస్సార్ కాంగ్రెస్ ప్రతిబింబిస్తోంది. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు ఇలా నిర్ణయం తీసుకున్నారు. అందుకే ఇది ప్రజల విక్టరీ. ప్రజల ఆకాంక్షకు ముఖ్యమంత్రి తలొగ్గాల్సి వచ్చింది.

14వ ఫైనాన్స్ కమిషన్ హోదా ఇవ్వొద్దని చెప్పిందా?

అరుణ్ జైట్లీ 2016 సెప్టెంబర్ 8వ తేదీ రాత్రి హోదాకు 14వ ఫైనాన్స్ కమిషన్ అడ్డుచెబుతోందనప్పుడు ఆ మరుసటి రోజే నేను విలేకరుల సమావేశం పెట్టాను. అయ్యా.. 14వ ఆర్థిక సంఘం అని మీరు సాకు చెబుతున్నారు.. ఆ కమిషన్ సభ్యుడు అభిజిత్ సేన్ రాత పూర్వకంగా ఇచ్చిన నోట్‌ను చూడండని చెప్పాను. 14వ ఆర్థిక సంఘం ఎప్పుడూ కూడా ప్రత్యేక హోదా రద్దు చేయమని చెప్పలేదు. అందులో స్పష్టంగా రాసి ఉన్న ఇదే విషయాన్ని చదివి వినిపించాను. చంద్రబాబుకు కూడా ఇది అర్థం కావాలని అసెంబ్లీలో కూడా చెప్పాను. ప్రతి యువభేరి సభలోనూ చూపించాను. వాస్తవానికి ఈ కమిషన్‌పై బీజేపీకి పట్టు లేదు. దానిని వైవీ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ 2013లో నియమించింది. అసలు 14వ ఆర్థిక సంఘానికి, ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వడానికి సంబంధం ఏమిటి? 14 ఆర్థిక సంఘం సిఫార్సులను చేయకముందే.. వాటి ఆమోదం పొందక ముందే, 2014 మార్చి 2వ తేదీన అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని చెప్పి తన మంత్రివర్గంలో తీర్మానం చేసింది. ఆ మేరకు ప్లానింగ్ కమిషన్‌కు ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటికి ఇంకా 14వ ఫైనాన్స్ కమిషన్ సిఫార్సులే లేవు. 13వ ఫైనాన్స్ కమిషన్ ఉండగానే ఇది జరిగింది. ఐదేళ్ల పాటు 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పించాలని క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని ప్లానింగ్ కమిషన్‌కు ఉత్తర్వుల కోసం పంపారు. ప్లానింగ్ కమిషన్ కూడా డిసెంబర్ 31, 2014 దాకా ఉండింది. జనవరి 1, 2015న నీతి ఆయోగ్ వచ్చింది. అంటే నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక కూడా 7 నెలల వరకు కమిషన్ ఉండింది. మరి చంద్రబాబు ఈ ఏడు నెలల కాలం ఎందుకు పట్టించుకోలేదు? ప్లానింగ్ కమిషన్‌కు అప్పటికే ఆదేశాలు వెళ్లిపోయి, ఆ ఫైలు అక్కడే ఏడు నెలలుగా పడి ఉంది. కేంద్ర మంత్రివర్గం చేసిన తీర్మానం అక్కడే పడి ఉంది. కానీ ముఖ్యమంత్రిగా ఉన్న



చంద్రబాబునాయుడు మాత్రం అసలు పట్టించుకోలేదు. వాస్తవం ఇలా ఉంటే 14వ ఆర్థిక కమిషన్ అలా చెప్పింది.. ఇలా చెప్పింది అని ఎలా చెప్పగలుగుతారు? తాము అలా చెప్పలేదని 14వ ఆర్థిక సంఘం సభ్యుడు అభిజిత్‌సేన్ నోట్ ద్వారా కూడా తెలిపారు.

చంద్రబాబుకు అన్నీ తెలుసు

ఇవన్నీ నేను ఇప్పుడు చెబుతున్నవి కావు. వాస్తవానికి ఇవన్నీ చంద్రబాబుకు తెలియనివీ కావు. జైట్లీ అర్ధరాత్రి ప్రెస్ మీట్ పెట్టిన మరుసటి రోజు నేను పెట్టిన ప్రెస్ మీట్ చూడండి. ఆ రోజే ఇవన్నీ చెప్పాను.. చూపించాను. అసెంబ్లీలోనూ, యువ భేరీల్లోనూ నా ఉపన్యాసాలు చూడండి. అన్ని చోట్లా ఇవే చెప్పాను. ఆ రోజు చంద్రబాబు ఇవి పట్టించుకోలేదు. ఈరోజు హఠాత్తుగా యూ టర్న్ తీసుకున్నాడు. అసలు ఈ మనిషి నిజంగా ముఖ్యమంత్రేనా! బాధ్యత గల స్థానంలో ఉన్న వ్యక్తి ఇలా మాట్లాడ్డం న్యాయమేనా? 14వ ఫైనాన్స్ కమిషన్ హోదా ఇవ్వొద్దని చెప్పలేదని ఇప్పుడు తెలిసిందంట. ఈ రోజు చంద్రబాబు చేసిన పని జైట్లీ తొలిసారి స్టేట్‌మెంట్ ఇచ్చినప్పుడే రెండేళ్ల కిందటో, మూడేళ్ల కిందటో చేసి ఉంటే ఈవాళ్టికి ప్రత్యేక హోదా వచ్చి ఉండేది. ఇవాళ ఎన్నికలకు ఒక ఏడాది ముందు, చివరి బడ్జెట్ కూడా ప్రవేశ పెట్టాక ఇక ఎన్నికలకు పోయే సందర్భంలో తన మంత్రులను ఉపసంహరించుకుంటానంటున్నాడు. (గురువారం సాయంత్రం మంత్రి పదవులకు రాజీనామా చేశారు) ఈ సందర్భంలో మరొక చోట, ఇంకొక చోట రకరకాల డిమాండ్లు వస్తాయని చెప్పి వాళ్లు కూడా సందేహిస్తారు.

రాష్ట్రాన్ని విడగొట్టొద్దని గట్టిగా మొత్తుకున్నది మేమే..

ఆ రోజు రాష్ట్రాన్ని విడగొట్ట వద్దని చెప్పింది, గట్టిగా మొత్తుకున్న ఏకైక పార్టీ మాదే. తెలంగాణలో మాకు నష్టం జరుగుతుందని తెలిసినా విభజనకు మేం ఒప్పుకోలేదు. కాంగ్రెస్, బీజేపీ, చంద్రబాబు ప్రతి ఒక్కరూ సమన్యాయం అంటూ మాట్లాడి ఆరోజు రాష్ట్రాన్ని విడగొట్టారు. ఆ రోజు అలా చెప్పిన ఏ ఒక్కరూ ఇవాళ మాటమీద నిలబడక పోవడం బాధాకరమైన అంశం. ఇప్పటికైనా చంద్రబాబు చరిత్ర హీనుడిగా మిగిలి పోకుండా చిత్తశుద్ధితో న్యాయంగా, ధర్మంగా పోరాటం చేయండని అడుగుతున్నాను. ఈ నెల 21న ఎవరు మద్దతు ఇచ్చినా ఇవ్వక పోయినా అవిశ్వాసం పెడతాము. ప్రజాస్వామ్యంలో నేను చేయగలిగింది నాకున్న బలం మేరకు చేస్తాను. రాజకీయాల్లో విలువలు, నిజాయితీ ఉండాలి. వీటిని నేను బలంగా నమ్ముతున్నాను. ఎన్నికలు దగ్గరకు వచ్చాయి కనుక ఎవరి మీదకో నెపం నెట్టి తన పాపాలు కడుక్కోవడానికి చంద్రబాబు ఇలా చేస్తున్నాడు. గుంటూరులో నేను ఎనిమిది రోజులు నిరాహార దీక్ష చేస్తే మోదీ వస్తున్నారని చెప్పి తెల్లవారు జామున పోలీసులను పంపించి దీక్షా శిబిరాన్ని ఎత్తేయించారు. మోదీ వస్తా ఉంటే ప్రతిపక్ష నేత నిరాహార దీక్ష చేస్తున్నాడని చూపించి ప్రత్యేక హోదా కావాలని పోరాడాల్సిందిపోయి.. ప్రతిపక్ష నేత నిరాహార దీక్ష శిబిరాన్ని బలవంతంగా ఎత్తేస్తారా? బంద్‌ల విషయానికి వస్తే చంద్రబాబు దగ్గరుండి బంద్‌లన్నీ నిర్వీర్యం చేశారు. ఆర్టీసీ బస్సులను బలవంతంగా తిప్పించి బంద్ జరగలేదని చూపించే యత్నం చేశారు. యువభేరీలకు పిల్లలు వెళ్తే పీడీ యాక్ట్ కింద కేసులు పెడతానన్నాడు. గృహ నిర్బంధాలు చేశారు.

మా వైఖరి స్పష్టంగా ఉంది..

హోదా విషయంలో మా వైఖరి చాలా స్పష్టంగా, పారదర్శకంగా ఉంది. ఇప్పుడు బీజేపీపై అవిశ్వాసం ఎవరు పెడుతున్నారు? ఆ తర్వాత రాజీనామాలు ఎవరు చేస్తున్నారు? ప్రత్యేక హోదా ఎవరు ఇస్తే వాళ్లకు మద్దతు ఇస్తాం. వి ఆర్ వెరీ వెరీ క్లియర్ ఆన్ దట్ స్టాండ్. బీజేపీ వాళ్లు హోదా ఇవ్వని పరిస్థితుల్లో వారికి మద్దతివ్వడం అన్నది ఎప్పటికీ రాదు. ఇక కాంగ్రెస్ గెలిచి ప్రధానయ్యే పరిస్థితి లేదని మీరే చెబుతున్నారు. అయినా చూద్దాం పరిస్థితులు ఎలా ఉంటాయో.

గోబెల్స్ ప్రచారంతో బాబును వెనకేసుకొస్తున్న ఓ వర్గం మీడియా

చంద్రబాబు ఎలాంటి వ్యక్తి అంటే గోబెల్స్ సిద్ధాంతాన్ని గట్టిగా నమ్మిన వ్యక్తి. హిట్లర్ జర్మనీని పాలించే రోజుల్లో వాళ్ల సమాచార ప్రసార శాఖ (ఐబీ) మంత్రిగా గోబెల్స్ అనే వ్యక్తి ఉండే వాడు. ఆయన, హిట్లర్ కలిసి ఒక అబద్ధాన్ని వారి అనుకూల మీడియాలో విపరీతంగా పబ్లిసిటీ చేయించి దానిని నిజమని నమ్మించే వారు. ఆ రోజు గోబెల్స్ చేసిందే ఇవాళ చంద్రబాబు చేస్తున్నారు. తన అనుకూల మీడియాలో ఓ అబద్ధాన్ని మళ్లీ మళ్లీ చెప్పించి.. చెప్పించి అదే నిజమని జనాన్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. అవతలి వ్యక్తి ఎంత నిజాయితీగా ఉన్నా వారిపై బండ వేయాల్సిందే, బురద చల్లాల్సిందే అనే విధంగా ఆయన అనుకూల మీడియా పని చేస్తోంది. చంద్రబాబు ఎన్ని అన్యాయాలు చేసినా, అబద్ధాలు చెప్పినా, అధర్మాలు చేసినా, అవినీతికి పాల్పడినా.. ఆయన మాత్రం మంచోడని చెప్పి మోసుకుని వస్తున్నారు. నాలుగేళ్ల నుంచి రాష్ట్రంలో అవినీతి జరగని అంశం ఏదైనా ఉందా? కాంట్రాక్టర్ల దగ్గర నుంచి ఇసుక, మట్టి, మద్యం, బొగ్గు కొనుగోలు, కరెంటు కొనుగోలు, రాజధాని భూములు, గుడి భూముల వరకూ దేన్నీ వదలి పెట్టకుండా రాష్ట్రంలో అవినీతి జరుగుతోంది. నాలుగేళ్లుగా చంద్రబాబు అడ్డగోలుగా అవినీతి చేస్తున్నా, ఒక్క పత్రిక గానీ, ఒక్క టీవీ చానెల్ గానీ దాన్ని చూపించడం లేదు. చంద్రబాబు ఏ స్థాయిలో మేనేజ్ చేస్తున్నారనేందుకు ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. ఒక ముఖ్యమంత్రి అడ్డగోలుగా నల్లధనంతో, అవినీతి సొమ్ముతో రూ.20 కోట్లు, రూ.30 కోట్లు ఎమ్మెల్యేలకు ఇవ్వజూపుతూ ఆడియో, వీడియో టేపులలో అడ్డంగా దొరికి పోయినా డిస్క్వాలిఫై కారు. రాజీనామా చేయరు. ఒక ప్రభుత్వోద్యోగి అవినీతి చేస్తూ దొరికిపోతే వెంటనే అతన్ని జైలుకు పంపి ఉద్యోగం నుంచి తొలగిస్తారు. దానిని గొప్పగా (గ్లోరిఫై చేసి) చూపిస్తారు. ఈయన విషయంలో మాత్రం మరోలా వ్యవహరిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా అనేది ఫోర్త్ ఎస్టేట్ లాంటిది. అలాంటి ఫోర్త్ ఎస్టేట్ చిత్తశుద్ధితో నిజాయితీగా నిలబడితే చాలా బాగుండేది. కానీ ఫోర్త్ ఎస్టేట్‌ను కూడా భ్రష్టు పట్టించే వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది గోబెల్స్ తరువాత చంద్రబాబు మాత్రమే. మాపై అబద్ధపు వార్తలు రాస్తున్నందుకు, ప్రసారం చేస్తున్నందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.. ఆంధ్రజ్యోతి దినపత్రికను, ఏబీఎన్ టీవీ చానెల్‌ను మా కార్యక్రమాల కవరేజీ నుంచి బహిష్కరించింది. ఆ పేపర్‌లో రాసే రాతలు, ఆ టీవీలో చూపేవి నమ్మొద్దని చెప్పాం. ఆ పేపర్‌పైన, ఆ టీవీపైన కోర్టులో కేసు వేశాం. మా మీద ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా, అన్యాయంగా దురుద్దేశ పూరితంగా రాసిన రాతలపై కోర్టులో కేసు జరుగుతోంది. అయినా మీ ఇద్దరూ (ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ టీవీ చానెల్ రిపోర్టర్లు) రావడం సరికాదు. మీరు చేసేది కరెక్ట్ కాదు. ఈ సారికి కానిచ్చేద్దాం'' అని జగన్ అన్నారు.

బాబూ.. అవిశ్వాసానికి కలసి రండి...

కేంద్రంలో మంత్రులు రాజీనామా చేయక మునుపే ఢిల్లీ వాళ్లతో మాట్లాడానని చంద్రబాబు చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తోంది. రాజీనామాలు చేయాలని నిర్ణయించుకున్నపుడు మళ్లీ ఢిల్లీ వాళ్లతో మాట్లాడ్డం ఎందుకు? ఢిల్లీ పెద్దలతో ఫోన్‌లో మాట్లాడానని ఆయనంతట ఆయనే చెప్పుకుంటున్నాడంటే దానర్థం ఏమిటి? ఎన్డీయే కన్వీనర్‌గా ఆయన ఇంకా కొనసాగుతున్నాడంటే దానర్థం ఏమిటి? ఎన్డీయే కూటమిలో ఇంకా కొనసాగుతున్నాడంటే దానర్థం ఏమిటి? దేనికైనా చిత్తశుద్ధి ఉండాలి. రాజకీయాల్లో వ్యక్తిత్వం, విశ్వసనీయత, నిజాయితీ, విలువలు, చిత్తశుద్ధి ఉండటం చాలా ముఖ్యం. చంద్రబాబుకు ఇవేవీ లేవు కాబట్టి పూటకో మాట మాట్లాడుతూ, రోజుకో పాట పాడుతున్నాడు. తాను ఏం చేసినా పడుంటారులే అని ఆయన భావిస్తున్నారు. ఇలాంటి చంద్రబాబు ఆలోచనలకు ప్రజలు చరమగీతం పాడే రోజులు త్వరలోనే వస్తాయి. చంద్రబాబుకు ఇప్పటికైనా ఒకటే చెబుతున్నా. మేము 21న అవిశ్వాసం పెడతాం. మీరు మద్దతు ఇవ్వండి. ఆ తర్వాత 25 మంది ఎంపీలం పార్లమెంటు చివరి రోజున రాజీనామాలు చేద్దాం. అప్పుడు కేంద్రంపై ఒత్తిడి పెరుగుతుంది. దేశం మొత్తం ఈ విషయం చర్చనీయాంశం అవుతుంది. ఆంధ్రరాష్ట్రం ఒక్కతాటిపై నిలబడి ఇలా చేస్తే దేశం మొత్తం మనవైపు చూస్తుంది. ఆ స్థాయిలో ఎప్పుడైతే ఒత్తిడి పెరుగుతుందో అప్పుడు కేంద్రం దిగి రాక తప్పదు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

EUROPE Free Recruitment
Opportunities Oil Rig / Shipyard / Construction
Electricians / Welders
JCB / Fork Lift / Crane Operators
A/C Mechanics / Machinist
Turners / CNC Operator
Ductman / Foremen/ Motor Mech
Riggers / Scaffolders / Painters
Motor Mechanic / Kitchen Helpers
Instrument Technicians
Waiter / House Keeping Supers.
Cooks / Conti / Indian / House Keeper
Safety Officers / Mechanical Suprs.
Shovel Operators / Fitters
Fabricators / Pipe Fitters
Carpenters (Fur / Shutt)
Diesel / Petrol Mechanics
Steel Fixers / Masons
Plumbers / Sand Blasters
Bakery / Pastry Cook
Asst. Cooks / Room Boys
Drivers / Security Guards
Sunday Closed
No Sub Agents
Earn : 70,000 - 190,000/- per Month + O.T + Free Food + Accommodation.
Long Term renewal , Age: 20 - 46 yrs
Apply through Courier within 15 days with Bio-data,copies of Experience Certificates, Passport Copies & 2 passport size photo.
Freshers welcome with Diploma / ITI / Apprentiship
MALE ONLY
Tel. : 08898338305 / 08898338304 / 022-32039760
Euro Star Visa Services Pvt. Ltd.
Shop No.1, Ground Floor, Makhdhomi Palace Building, Opp. Vakola Masjid, Near St. Charles School, Vakola, Santacruz (East), Mumbai- 400055. www.eurostarvisa.com
Regn. B-0852/MUM/COM/1000+/5/9263/17 Exp: 06/2022

Join The Winning Career
Salaries in LAKHS of Rupees, Lots of Respect & Job Security
Sri Chaitanya School, a household name across India, invites dynamic and talented teachers with an outstanding profile to guide the students in State/CBSE orientation with a global vision, to lead the next generation.
'Asia's Greatest Brands - 2017' Award Winner
Sri Chaitanya School
Techno Curriculum
The right mentor for IIT (JEE), Medical, Olympiad & all other Competitive Exams
Principals: P.G with B.Ed., must have 5-10 years experience
Vice Principals: P.G with B.Ed., must have 2-3 years experience
Pre-Primary Incharges: PG/Graduate with B.Ed./PPTTC, min. 2 years experience
Primary Incharges: PG/Graduate with B.Ed., min. 3 years experience
Teachers for Pre-Primary, Primary & High School
PG/Graduate/B.Ed, with at least 2 years experience in teaching Maths, Physics, Chemistry, Biology, Botany, Zoology, Gen. Science, Social, Hindi, English, Sanskrit, Telugu, French, Computers, Calligraphy (Handwriting), Reasoning, Arithmetic & Social for Civil Services.
Accountants: B.Com, M.Com, MBA (freshers/experienced)
Store Incharges: UG/PG (freshers/experienced)
Teachers for Dance, Music, Karate, Yoga, Art & Craft, DTP Operators with at least 2 years experience.
Walk-in for an Interview with original certificates on 10th, 11th and 16th, 17th of March 2018 between 9.00 am and 5.00 pm at the centres mentioned below.
(OR) mail your resume within a week to: recruitment@srichaitanyaschool.net
Gosala (Vijayawada) : Opp. Lazza Ice-Cream, Gosala, Near Punadipadu Village, Kankipadu Mandal, Vijayawada, Krishna Dist - 51. Ph: 8008904859 / 16 / 18
Patamata (Vijayawada) : Sri Chaitanya International School, # 57-6-21 / 2, Old ABC School, Old Post Office Road, Vijayawada-10. Ph: 8008904962 / 9000953131
Eluru-1 : Sri Chalapathi Towers, 4th lane - Santhi Nagar, Opp. DIG Bungalow, Beside Manna Church, Eluru - 07. Ph: 8008904936 / 8008904938
Tanuku-1 : Bypass Road, Beside Bajaj Show Room, Ikea Nagar, Tanuku, W.G - 534 211. Ph: 8008904912 / 8008904913
Guntur-DS (DS & RES) : Guntur DS / Girls, Lakshmipuram Main Rd, Near Nayar Hotel Center Opp. Kalaniketan, Guntur - 04. Ph: 9000098210 / 8008904971 / 2361
Narsaraopet-1 : 11-14-1/1, Jayalakshmi Towers, Patha Samithi Office, Bank Colony Rd, Rami Reddy Pet, Narsaraopet. Ph:8978755522 / 8008904138 / 40
Ongole DS : Beside Mahalakshmi Towers, Lawyerpet 4th Lane, Ongole - 523 101. Ph: 8008904275 / 8008575122
AC Nagar (Nellore) : Near Addala Sai Baba Temple, Pulimi Pedda Bujji Reddy Nagar, Beside VRL Transport Office, AC Nagar, Nellore. Ph: 9000977474 / 9000097724 / 9000993420
Palakol : Raju Gari Building, Brodipeta 2nd Street, Bypass Road, Palakol, W. G. District - 534 260. Ph: 8008575107 / 8008904916 / 17
www.srichaitanyaschool.net

కేంద్ర మంత్రి పదవులకు

సుజనా, అశోక్ రాజీనామా

- పార్టీ నిర్ణయం మేరకే బయటకు వచ్చాం
- 16వ లోక్‌సభ పూర్తయ్యే వరకు ఎన్డీయేలోనే కొనసాగుతాం
- ఈలోగా సమస్యలు పరిష్కారమవుతాయని భావిస్తున్నాం
- దురదృష్టకర పరిస్థితి అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు
- రాజీనామాల అనంతరం అశోక్ గజపతిరాజు, సుజనా చౌదరి వెల్లడి

సాక్షి, న్యూఢిల్లీ: టీడీపీకి చెందిన సుజనాచౌదరి, అశోక్ గజపతిరాజు గురువారం సాయంత్రం కేంద్ర మంత్రి పదవులకు రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను ప్రధాని నరేంద్ర మోదీని స్వయంగా ఆయన నివాసంలో కలిసి అందజేశారు. వాటిని రాష్ట్రపతి ఆమోదానికి పంపాలని కోరారు. రాజీనామాల అనంతరం మోదీ నివాసం నుంచి బయటకు వచ్చిన సుజనా, అశోక్ గజపతిరాజు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర విభజనకు సంబంధించి



మీడియాతో మాట్లాడుతున్న సుజనా చౌదరి, పక్కన అశోక్‌గజపతిరాజు

ఏపీకి ఇచ్చిన హామీలను కేంద్రం అమలు చేయడంలో విఫలమైనందున, రాష్ట్రంలో అన్ని వర్గాల నుంచి ఒత్తిడి వెల్లువెత్తుతున్న నేపథ్యంలో పార్టీ నిర్ణయం మేరకు రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు. మంత్రి పదవులకు రాజీనామా చేసినంత మాత్రనా ఎన్డీయే నుంచి బయటకు వచ్చినట్టు కాదని, 16వ లోక్‌సభ కాలం పూర్తయ్యే వరకూ ఎన్డీయే భాగస్వామిగానే కొనసాగుతామని సుజనా చెప్పారు. ఈలోగా అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని భావిస్తున్నామన్నారు. రాష్ట్ర విభజన చేసి ఒక జాతీయ పార్టీ రాష్ట్రానికి ద్రోహం చేస్తే.. హామీలు అమలుచేయకుండా మరో జాతీయ పార్టీ మోసం చేసిందని ఆయన ఆరోపించారు. 2016 సెప్టెంబర్ 8న ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజీని అమలుచేయడంలో కేంద్రం పూర్తిగా విఫలమవడంతో రాజీనామాలు చేయక తప్పలేదన్నారు. ఈ పరిస్థితి ఇంత దూరం రావడం దురదృష్టకరమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారన్నారు. ఏపీకి కేంద్రం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని మోదీ చెప్పారన్నారు.

ఆర్థిక బిల్లుకు మద్దతుపై సమాధానం దాటవేత

ఇదిలా ఉంటే.. కేంద్ర చివరి బడ్జెట్‌లో ఏపీ న్యాయం చేయలేదని చెబుతున్న టీడీపీ.. ఫైనాన్స్ బిల్లుకు మద్దతు ఇస్తుందా అని మీడియా అడిగిన ప్రశ్నకు సుజనాచౌదరి సమాధానం దాటవేశారు. సమయం వచ్చినప్పుడు పార్టీ నిర్ణయం ప్రకారం నడుచుకుంటామన్నారు. కాగా, దేశానికి సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి అశోక్ గజపతిరాజు కృతజ్ఞతలు తెలిపారు. రాజీనామాలు చేశాక తమకు స్వేచ్ఛ లభించిందని.. హామీలు సాధించుకుంటామన్న నమ్మకం ఉందని సుజనా వివరించారు.



హోదా విషయంలో ప్రజలకు

చంద్రబాబు వెన్నుపోటు

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే విషయంలో 2016 సెప్టెంబర్ నుండి కేంద్ర ప్రభుత్వం వైఖరి ఒకే విధంగా ఉందని తెలిసినా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలను వెన్నుపోటు పొడుస్తూ వచ్చారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ట్వీట్ చేశారు. ఊహాత్మకమైన, లేని ప్రత్యేక ప్యాకేజీ కోసం చంద్రబాబు ప్రత్యేక హోదాను పణంగా పెట్టారని పేర్కొన్నారు. ఇంతకాలం ప్రజలను వెన్నుపోటు పొడుస్తూ వచ్చిన బాబు ఇప్పుడు హోదా అంశాన్ని మళ్లీ తెరపైకి తెచ్చి ఒక్కసారిగా మేల్కొనడం ఆశ్చర్యం కల్గిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో పరాజయం తప్పదని కనిపిస్తున్న నేపథ్యంలో ఆయన కొత్త ఎత్తుగడలను ప్రారంభించారన్నారు.

మహిళలకు వైఎస్ జగన్ అభినందనలు

సాక్షి, అమరావతి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు అభినందనలు తెలిపారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో మహిళలు బాగా రాణించినప్పుడే సాధికారత సిద్ధిస్తుందని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతికి వైఎస్సార్‌సీపీ కట్టుబడి ఉందన్నారు. అందుకే అన్ని రంగాల్లోనూ మహిళలు రాణించాలనే ఉద్దేశంతో వైఎస్సార్‌సీపీ నవరత్నాల కార్యక్రమాన్ని రూపొందించిందని వెల్లడించారు.

బీజేపీ మంత్రుల రాజీనామా

- ముఖ్యమంత్రికి సమర్పించిన కామినేని, మాణిక్యాలరావు
- ఆమోదించిన గవర్నర్ నరసింహన్
- ఎంట్రీ బాగుంటుంది.. ఎగ్జిట్ బాగుండదు: కామినేని
- వెంకయ్యను ద్రోహిని చేశారు: మాణిక్యాలరావు

సాక్షి, అమరావతి: బీజేపీకి చెందిన మంత్రులు మాణిక్యాలరావు, కామినేని శ్రీనివాస్‌లు గురువారం మంత్రి పదవులకు రాజీనామా చేశారు. ఉదయం అసెంబ్లీలో సీఎం చంద్రబాబును కలిసి తమ రాజీనామా లేఖలను సమర్పించారు. 2018–19 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలను ఆమోదించేందుకు భేటీ అయిన మంత్రివర్గ సమావేశానికి ఇరువురు మంత్రులు హాజరు కాలేదు. తర్వాత సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు విష్ణుకుమార్‌రాజు, సోము వీర్రాజు, ఆకుల సత్యనారాయణ, పీవీఎన్ మాధవ్‌లతో కలిసి సీఎం కార్యాలయానికి వెళ్లి ఇరువురు నేతలు తమ రాజీనామా లేఖలను సమర్పించారు. వీరి రాజీనామాలను ఆమోదించాలని సీఎం చేసిన సిఫార్సును గవర్నర్ నరసింహన్ ఆమోదించారు. దీంతో వారి పేర్లను మంత్రిమండలి నుంచి తొలగించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్ ఉత్తర్వులిచ్చారు. కామినేని, మాణిక్యాలరావు పర్యవేక్షిస్తూ వచ్చిన వైద్య, ఆరోగ్యం, దేవదాయ శాఖ బాధ్యతలు ముఖ్యమంత్రే చూస్తారు.



రాజీనామాలకు ముందు మంత్రి గంటా, విష్ణుకుమార్‌రాజులతో కామినేని, మాణిక్యాలరావు

విధిలేని పరిస్థితిలో రాజీనామా

కొంతమంది రాజకీయాల్లో ఎంట్రీ చాలా బాగుంటుంది కానీ ఎగ్జిట్ బాధగా ఉంటుందని మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. మంత్రి పదవికి రాజీనామా సమర్పించిన అనంతరం కామినేని అసెంబ్లీలో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య చోటుచేసుకున్న పరిణామాలతో విధిలేని పరిస్థితుల్లో మంత్రి పదవికి రాజీనామా చేశానని చెప్పారు. తానెప్పుడూ అవినీతికి పాల్పడలేదని, కావాలంటే కాణిపాకం వరసిద్ధి వినాయకుడి గుడిలో ప్రమాణం చేస్తానన్నారు. తనకు ఎమ్మెల్యేగా పోటీచేసే అవకాశాన్ని, మంత్రి పదవినీ వెంకయ్యనాయుడు ఇప్పించారని, ఆయన సహకారం వల్లే ఎదిగానన్నారు. చంద్రబాబులా పనిచేసే నాయకుడు మరొకరు లేరని, ఆయనలా కష్టపడే వాళ్లలో ఇక్కడున్న ఎమ్మెల్యేల్లోనూ ఎవరూ లేరని వ్యాఖ్యానించారు.

ముంపు మండలాల విలీనం బీజేపీ ఘనతే

రాష్ట్ర విభజన సమయంలోనూ, తర్వాత కూడా వెంకయ్యనాయుడును చాలామంది ద్రోహిగా చిత్రీకరించడం బాధగా ఉందని పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. వెంకయ్యనాయుడు రాష్ట్రానికి ఎంతో చేశారని, దేశంలోనే ఎక్కువ గ్రామాలు తిరిగిన ఘనత ఆయనదని, అలాంటి వ్యక్తిని కూడా ద్రోహిగా పేర్కొనడం దారుణమన్నారు. మంత్రి పదవికి రాజీనామా చేసిన అనంతరం ఆయన అసెంబ్లీలో మాట్లాడారు. 2014 ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ కలిసి పోటీ చేసినప్పుడు తాను తాడేపల్లిగూడెం నుంచి పోటీచేసి గెలిచానని, ఈరోజు అసెంబ్లీలో మాట్లాడుతున్నానంటే అది తాడేపల్లిగూడెం నియోజకవర్గ ప్రజల గొప్పతనమేనన్నారు. అవినీతి శాఖగా ముద్రపడిన దేవదాయశాఖకు మంత్రి కావడంతో పాటు రెండు పుష్కరాలను నిర్వహించడం తనకు మరచిపోలేని ఘటనలని గుర్తు చేసుకున్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా తెలంగాణలో ఉన్న ముంపు మండలాలను ఏపీలో కలిపిన ఘనత ప్రధాని మోదీదేనన్నారు. ప్రత్యేక హోదాకు సమానమైన ప్రత్యేక ప్యాకేజీపై బీజేపీ స్పష్టత ఇచ్చిందని, దీన్ని ప్రజలు అర్థం చేసుకుంటారన్నారు. పశ్చిమగోదావరిలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి ఇచ్చిన లేఖ మంత్రిగా తనకు చివరిదని తెలిపారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును. టోల్ ఫ్రీ నం: 1800 270 1083

'కార్మికుల' వేతన సవరణపై చర్చలు

సాక్షి, అమరావతి: ఆర్టీసీ కార్మికుల వేతన సవరణపై గురువారం విజయవాడలోని ఆర్టీసీ హౌజ్‌లో తొలి విడత చర్చలు జరిగాయి. పే కమిటీకి అనుమతిస్తూ ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ ఈడీలు వెంకటేశ్వరరావు, జయరావు, నేషనల్ మజ్దూర్ యూనియన్ నేతలు చంద్రయ్య, రమణారెడ్డి, డీఎస్పీ రావు, కృష్ణమూర్తి తదితరులు సమావేశమై ఎన్ఎంయూ డిమాండ్లపై చర్చించారు. దీనిపై 10 రోజుల్లో రెండోసారి సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

వారంలోగా అన్ని సెట్ల నోటిఫికేషన్లు

మంత్రి గంటా శ్రీనివాసరావు



సాక్షి, అమరావతి: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (సెట్)ల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. వారం రోజుల్లోగా అన్ని సెట్లకు నోటిఫికేషన్లు విడుదల చేయాలని ఆయా సెట్ల కన్వీనర్లకు స్పష్టం చేశారు. తాడేపల్లిలోని ఏపీ ఉన్నత విద్యామండలి కార్యాలయంలో గురువారం ఆయన అన్ని కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (సెట్)ల కన్వీనర్లతో భేటీ అయ్యారు. ఆన్‌లైన్లోనే అన్ని సెట్ల నిర్వహణ వుంటుందని, విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఏపీ ఎడ్‌సెట్, లాసెట్లకు సంబంధించి ఎక్కువగా సీట్లు మిగిలిపోతుండటంతో ఆ అంశంపై విస్తృత చర్చ జరిగింది. పాలిసెట్ రాసేవారు పదో తరగతి విద్యార్థులైనందువల్ల ఆ పరీక్షను సాధారణ రీతిలోనే నిర్వహిస్తామని తెలిపారు.

కారంచేడులో హైకోర్టు జడ్జి కుమార్తె వివాహం

కారంచేడు: ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి తాళ్లూరి సునీల్‌చౌదరి కుమార్తె స్నేహ, సుషీర్‌ల వివాహం గురువారం రాత్రి ప్రకాశం జిల్లా కారంచేడులో కన్నుల పండువగా జరిగింది. హైకోర్టు న్యాయమూర్తులు ఏవీ శేషసాయి, కె.విజయలక్ష్మి, చల్లా కోదండరామ్, దుర్గా ప్రసాదరావు, ఎన్ సత్యన్నారాయణమూర్తి, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ప్రకాశం జిల్లా జడ్జి ప్రియదర్శినితో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన జడ్జిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు బీజేపీ జాతీయ మహిళామోర్చా అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, దగ్గుబాటి వెంకటేశ్వరావు, ఎమ్మెల్సీ కరణం బలరాం తదితరులు హాజరయ్యారు.



వివాహ వేడుకలో జస్టిస్ ఏవీ శేషసాయి తదితరులు

ओएनजीसी ONGC

RAJAHMUNDRY ASSET, RAJAHMUNDRY (A.P.)

డాక్యుమెంటేషన్ ఉద్యోగాలు పూర్తిచేయుట కొరకు Ex- Dyకలెక్టర్ మరియు Ex-సర్వేయర్‌గా పనిచేయుటకు వాక్-ఇన్-ఇంటర్వ్యూ

దిగువ తెలిపిన అవశ్యకతలతో 4 సంవత్సరాల కొరకు కాంట్రాక్టు ప్రాతిపదికన ONGCలో ఎక్స్-డిప్యూటీ కలెక్టర్ మరియు ఎక్స్-సర్వేయర్‌గా నియోగించుట కొరకు వాక్-ఇన్-ఇంటర్వ్యూకు హాజరగుటకు అర్హత గల & అనుభవం గల రిటైర్డ్ అధికారులను ONGC, రాజమండ్రి ఆహ్వానిస్తోంది.

క్ర. సం.	ఉద్యోగం / వయోపరిమితి	ఉద్యోగాల సంఖ్య	అర్హత & అనుభవం	ఏకమొత్తం నెలవారీ పారితోషికం
01	Ex-డిప్యూటీ కలెక్టర్ / రిటైర్డ్ ఉద్యోగి	03 (మూడు)	భూసేకరణ ఉద్యోగాలలో 03 సంవత్సరాల అనుభవంతో కనీసం గ్రాడ్యుయేట్ Ex-డిప్యూటీ కలెక్టర్	రూ.45,000/-
02	Ex-సర్వేయర్ రిటైర్డ్ ఉద్యోగి	03 (మూడు)	భూసేకరణ ఉద్యోగాలలో తగిన పరిజ్ఞానంతో ఎక్స్-సర్వేయర్	రూ.18,000/-

వాక్-ఇన్-ఇంటర్వ్యూ తేది : 14-03-2018
ప్రదేశం : గోల్ఫ్ వ్యూ బిల్డింగ్, ONGC, బేస్ కాంప్లెక్స్, రాజమండ్రి
రిపోర్టింగ్ / రిజిస్ట్రేషన్ : 09-00 గం. నుండి 12-00 గం. వరకు

నియమనిబంధనలు :
(1) నియామకం ఛార్జి తీసుకున్న అసలు తేదీ నుండి, ఛార్జి తీసుకున్న తేదీ నుండి 4 సంవత్సరాలు పూర్తి అయ్యేంత వరకు 4 సంవత్సరాల పాటు పూర్తిగా కాంట్రాక్టు ప్రాతిపదికన ఉంటుంది.
(2) ఎంపిక చేయబడిన అభ్యర్థులు నిర్ణీత వ్యవధి కొరకు ONGCతో కాంట్రాక్టుపై సంతకం చేయాలి.
(3) ఎంపిక చేయబడిన అభ్యర్థి ఉద్యోగాలకు ఎదురుగా పైన తెలిపిన విధంగా ఏక మొత్తం నెలవారీ పారితోషికం చెల్లించబడుతుంది.
(4) నిర్దిష్ట వ్యవధికి ముందుగా పూర్తి అయినట్లయితే కాంట్రాక్చువల్ నియామకం పూర్తిచేయుట కొరకు రెండు విధాలుగా ఒక నెల నోటీసు పీరియడ్ ఇవ్వాల్సి ఉంటుంది.
(5) ఛార్జి తీసుకున్న తేదీ నుండి కాంట్రాక్టు కాలం ప్రారంభమవుతుంది.
(6) ONGCలో క్రమబద్ధీకరణ కోసం ఏ విధమైన క్లెయిమ్ ఈ కాంట్రాక్చువల్ నియామకం పదవి ద్వారా అనుమతించబడదు.
(7) ఇంటర్వ్యూ కోసం హాజరగుట కొరకు ఏ విధమైన DA/TA చెల్లించబడదు.
(8) కేవలం భారత జాతీయులు మాత్రమే ఇవ్వబడిన ఉద్యోగం కొరకు అర్హులవుతారు.
(9) స్థానిక భాష & ఇంగ్లీషు భాషలో తగిన పరిజ్ఞానంతో క్షేత్రస్థాయిలో విధి నిర్వహించడానికి మంచి ఆరోగ్య స్థాయి & వైద్యపరంగా అభ్యర్థి తగి ఉండాలి.

గమనిక: పై నిబంధనలను నెరవేర్చు ఆసక్తి గల అభ్యర్థి ఒరిజినల్ సర్టిఫికెట్లు రెండు ఇటీవలి పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు మరియు సర్టిఫికెట్లు స్వయం ధృవీకృత ఫోటో కాపీలు రెండు సెట్లు తీసుకురావలెను.
ఇన్‌ఛార్జ్ : HR / ER, రాజమండ్రి.

గ్రూప్-1 పోస్టుల నియామకాల్ని నిలిపివేయండి

ఏపీపీఎస్సీ, ఏపీ సర్కార్‌లకు ఏపీ ట్రిబ్యునల్ నోటీసులు

సాక్షి, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం నిర్వహిస్తున్న నియామక చర్యలన్నింటినీ ఈ నెల 15 వరకూ నిలిపివేయాలని ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ (ఏపీఏటీ) గురువారం మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. గ్రూప్-1 పోస్టుల నియామకాల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని, ఇంటర్వ్యూలో కావాలనే తనకు తక్కువ మార్కులు వేశారని ఆరోపిస్తూ విశాఖకు చెందిన జి.రాజేశ్వరి అనే అభ్యర్థిని దాఖలు చేసిన పిటిషన్, మరో పిటిషన్‌ను గురువారం ఏపీ పరిపాలనా ట్రిబ్యునల్ విచారించి నియామాకాలను 15 వరకూ నిలిపివేయాలని ఏపీపీఎస్సీని ఆదేశించింది. 2011లో గ్రూప్-1 పోస్టుల కోసం జారీ చేసిన నోటిఫికేషన్ అమల్లో ఆది నుంచీ అన్నీ అక్రమాలే జరుగుతున్నాయని పిటిషనర్ తరపు న్యాయవాది జొన్నలగడ్డ సుధీర్ వాదించారు. 2012లో హాజరు కాని వారిని మెయిన్స్‌కు అనుమతించరాదని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించినా అందుకు విరుద్ధంగా పది మంది అభ్యర్థులను అనుమతించారని చెప్పారు. ప్రాథమిక పరీక్షల్లో ఆరు ప్రశ్నలు తప్పుగా ఇచ్చారని, వాటిని హైకోర్టు తొలగించాలని ఆదేశించిన తర్వాత కూడా సర్వీస్ కమిషన్ సుప్రీంకోర్టుకు వెళ్లినా ప్రయోజనం లేకపోయిందని ఆయన గుర్తు చేశారు. సర్వీస్ కమిషన్ కొత్తగా స్కేలింగ్ విధానాన్ని పెడితే ట్రిబ్యునల్ రద్దు చేసిందని, దాంతో పిటిషనర్‌కు ఇంటర్వ్యూలో అవకాశం వచ్చిందని చెప్పారు. బీసీ-డి కేటగిరీ కిందకు వచ్చే పిటిషనర్‌కు మెయిన్స్‌లో 341 మార్కులు వచ్చాయని, ఇంటర్వ్యూలో 39 మార్కులు వచ్చాయన్నారు. అయితే కొందరికి మెయిన్స్‌లో 341 కంటే తక్కువ మార్కులు వచ్చినా ఇంటర్వ్యూలో ఎక్కువ మార్కులు వేయడంతో అర్హత సాధించారని, స్కేలింగ్ విధానాన్ని కోర్టులో సవాల్ చేయడం వల్లే పిటిషనర్‌పై కక్షసాధింపుతో ఇంటర్వ్యూలో తక్కువ మార్కులు వేశారని చెప్పారు. ఇతరులకు అయిదు పది నిమిషాల్లో ఇంటర్వ్యూ పూర్తి చేసేస్తే.. పిటిషనర్‌ను 25 నిమిషాలకుపైగా చేశారని, సీసీ కెమెరాల ముందు ఇంటర్వ్యూలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని న్యాయవాది కోరారు. ఈ ఆరోపణలపై కౌంటర్ వ్యాజ్యాన్ని దాఖలు చేయాలని సర్వీస్ కమిషన్‌ను ట్రిబ్యునల్ ఆదేశించింది. ఈ నెల 15 వరకూ నియామక ప్రక్రియను పూర్తిగా నిలిపివేయాలని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 15కి వాయిదా వేసింది.

TATA MOTORS
Connecting Aspirations

TATA 150

TATA MOTORS MAXIMUM MARCH OFFER

అత్యాకర్షక అత్యుత్తమ ఆఫర్లు, నగరంలోని అత్యుత్తమ కార్లపై.
ఈ ఉగాది పొందండి ₹1,05,000 వరకు అత్యధిక ఆఫర్లు*
₹ 1 ఇన్సూరెన్స్, ఎక్స్ఛేంజ్ బోనస్, స్క్రాచ్ చేసి గెలవండి, మహిళా దినోత్సవ ఆఫర్లు, ఇంకా మరెన్నో



Special offers for Government, Corporate and CSD

స్క్రాచ్ చేసి గెలవండి ₹1 లక్ష వరకు*

మోడల్స్	Hexa	Tiago	Tigor	Zest	Safari Storme
ఎక్స్-షోరూం ప్రారంభ ధర (లక్షలు)*	11.84	3.35	4.79	5.22	10.33
లాభాలు (వరకు)*	1,05,000	39,000	45,000	63,000	88,000

Offer valid on select model / colour and on available stocks at Tata Motors authorized dealerships. March benefits include insurance benefits, exchange bonus, corporate offers and cash discounts if any. Images and illustrations are indicative and for information purposes only. Finance is at the sole discretion of the Financier. Price is Ex-Showroom Hyderabad. Terms & Conditions apply. Offer valid till 31st March, 2018. Scratch and Win offer is solely at the discretion of Tata Motors Limited authorized dealers. For detailed T&C and process of claim, please refer to the Scratch Card.

TATA MOTORS ASSURED
TRUST OF INDIA

VIJAYAWADA: Jasper Automobiles Pvt Ltd: 7574806737

Ministry of Tourism Govt. of India

SWACHH BHARAT SWACHH PARYATAN
(Covering 2,34,000 Tourists & Stakeholders on 1 to 1 basis at 150 destinations, 450 events in 6 months)

10th March 2018 - IITTM, Nellore

- Seminar / Workshop on Cleanliness Awareness for Stakeholders On 10.03.2018 at Bhavani Island, Vijayawada : From 11.00 am to 02.00 pm.

Careers in Tourism
for Counseling Please Contact: Mr. Sanjeev Reddy C.K
9490787854

INDIAN INSTITUTE OF TOURISM AND TRAVEL MANAGEMENT
(An Autonomous body under Ministry of Tourism, Government of India)
Centres: Gwalior, Bhubaneswar, Noida, Nellore & Goa
Visit us : www.iittm.ac.in

A LEADING TOURISM EDUCATION INSTITUTE IN SOUTH ASIA

RENAULT
Passion for life

చిన్న SUVsకు పెద్ద పోటీ.

Renault DUSTER
కొత్త తగ్గించబడిన ధరలు ₹7.95 లక్షలనుంచీ మొదలు#.



ధరలు అన్ని వేరియంట్స్‌పైన తగ్గించడ్డాయి*

పెట్రోల్ లభ్యం 4X4 AWD | 2 ఆటోమేటిక్ అభిమతాలు: AMT డీజిల్‌లో లభ్యం, CVT AUTOMATIC పెట్రోల్‌లో లభ్యం | రోడ్డు పైన 1.75 లక్షలకు పైన డస్టర్స్

Toll free No. 1800 300 44444 (Available from Monday to Sunday between 7:00 am and 11:00 pm)
For further details, visit renault.co.in

*Terms and conditions apply. Model/accessories shown may not be a part of the standard fitment. #Price mentioned is ex-showroom price for the base variant (RxE - Petrol) and is exclusive of taxes. Visit www.renault.co.in/offers for offer details and conditions on each model. Renault India Pvt. Ltd. reserves the right to change or modify the mentioned schemes and conditions without prior notice. Contact your nearest dealer for offer details and scheme validity. Benefits may vary across variants and cities. For detailed terms and conditions, please visit www.renault.co.in
No animals were harmed during the shooting of this advertisement.

SHOWROOMS: ANDHRA PRADESH: VIJAYAWADA: RENAULT Vijayawada Mob: +91 8860638606. ANANTAPUR: RENAULT Anantapur Mob: +91 7799766449. GUNTUR: RENAULT Guntur Mob: +91 8860086167. KURNOOL: RENAULT Kurnool Mob: +91 8527234838. NARASARAOPET: RENAULT Narasaraopet Mob: +91 9582648791. NELLORE: RENAULT Nellore Mob: +91 8860089940. ONGOLE: RENAULT Ongole Mob: +91 9582547709. RAJAHMUNDRY: RENAULT Rajahmundry Mob: +91 8860294871. TIRUPATI: RENAULT Tirupati Mob: +91 8860626450. VISAKHAPATNAM: RENAULT Visakhapatnam Mob: +91 8527240397. TELANGANA: HYDERABAD/SECUNDERABAD: RENAULT A S Rao Nagar Mob: +91 7799739176, RENAULT Banjara Hills Mob: +91 9582801887, RENAULT Begumpet Mob: +91 8527236487, RENAULT Himayathnagar Mob: +91 8527234238, RENAULT Hitech City Mob: +91 8860921524, RENAULT Kukatpally Mob: +91 7067322620, RENAULT LB Nagar, Mob: +91 9582158672, RENAULT Secunderabad Mob: +91 9582469805. KARIMNAGAR: RENAULT Karimnagar Mob: +91 9582305983. KHAMMAM: RENAULT Khammam Mob: +91 8527234093. MAHBUBNAGAR: RENAULT Mahbubnagar Mob: +91 7799766431. MANCHERIAL: RENAULT Mancherial Mob: +91 9582571953. NIRMAL: RENAULT Nirmal Mob: +91 8527232744. NIZAMABAD: RENAULT Nizamabad Mob: +91 7799739175. SIDDIPET: RENAULT Siddipet Mob: +91 8527235114. WARANGAL: RENAULT Warangal Mob: +91 9582230038.

L&K | SAATCHI & SAATCHI

ప్రతి రోజు
ఫ్లాట్ 7%
అన్ని ప్లేయిన్ బంగారు ఆభరణాల పై మజూరి చార్జీలు



DDB Mudra 1503 Tel

ఉదాహరణ కోసం:

బంగారం శుద్ధత	బంగారం ధర (₹ లో)	7% మజూరీ ఛార్జీలు (₹ లో)
22 KT	2845/-* ప్రతి గ్రా.	199/- ప్రతి గ్రా.

(₹2845/-* ప్రతి గ్రా. x 7% మజూరీ ఛార్జీలు = ₹199/- ప్రతి గ్రా.)

ఎలాంటి తరుగు ఉండదు

HYDERABAD: 70 GREENSLAND ROAD, PUNJAGUTTA, PH.: 040 42955000.
MOGUL'S COURT, BASHEERBAGH, PH.: 040 49265000.
VIJAYAWADA: M. G. ROAD, OPP. GATEWAY HOTEL, LABBIPET, PH.: 0866 6675224.

tbz® The original since 1864

సాక్షి
శుక్రవారం, మార్చి, 9

వంచనాత్మక విన్యాసం!

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు షరా మామూలుగా అలవాటైన రాజకీయ క్రీడను నదురూ బెదురూ లేకుండా మరోసారి ప్రదర్శిస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రజలు నాలుగేళ్లుగా ప్రత్యేక హోదా కోసం సాగిస్తున్న పోరాటాన్ని నీరుగార్చడానికి శాయశక్తులా ప్రయత్నించి భంగపడిన బాబు... చివరికిప్పుడు గత్యంతరం లేని స్థితిలో కేంద్రంలోని తన ఇద్దరి మంత్రులు అశోక్ గజపతి రాజు, సుజనా చౌదరిలతో రాజీనామా చేయించారు. దానికి బోలెడు లీకులిస్తూ రక్తి కట్టించాలని చూశారు. అంతకన్నా ముందు ఇన్నాళ్లూ తనవల్ల తప్పు జరిగిందని బాబు అంగీకరించి ఉంటే వేరుగా ఉండేది. ఎన్‌డీఏ సర్కారుపై వైఎ స్సార్ కాంగ్రెస్ ప్రతిపాదించ దలచిన అవిశ్వాస తీర్మానానికి సహకరిస్తామనో... లేదా తామే అలాంటి తీర్మానం తీసుకొస్తాం మద్దతివ్వమని కోరి ఉంటేనో బాబును ప్రజానీకం పెద్ద మనసుతో క్షమించేవారు. కానీ ఆయనగారు మాత్రం ఆ ఊసే ఎత్తకుండా ఎప్పటిలాగే తన కపటనాటకాన్ని కొనసాగిస్తున్నారు. మంత్రి పదవుల నుంచి తప్పుకుంటారటగానీ ఎన్‌డీఏలో కొనసాగుతారట... ఎన్‌డీఏ సర్కారు వైఖ రికి ఆగ్రహిస్తారటగానీ దానికి యధావిధిగా మద్దతు పలుకుతారట! రానున్న రోజుల్లో కేంద్రం స్పందన ఎలా ఉంటుందో చూసి తదుపరి చర్య తీసుకుంటారట! ఏమిటీ నయవంచన? 5 కోట్ల మంది ప్రజానీకం జీవన్మరణ సమస్య అయిన ప్రత్యేక హోదా విషయంలో ఎందుకీ డ్రామాలు? 'ఆర్నెల్లు సావాసం చేస్తే వారు వీరవుతార'న్న నానుడిని నిజం చేస్తూ బీజేపీ సైతం ఇందులో యధోచిత పాత్ర నిర్వహించినట్టు కనబడుతోంది. అటు కేంద్రంలోని టీడీపీ మంత్రులు రాజీనామా చేస్తారని బాబు ప్రకటించగానే తామూ చేస్తామని బీజేపీ నేతలు తెలిపారు. కూడ బలుక్కున్నట్టు ఒకేరోజు ఢిల్లీలోనూ, అమరావతిలోనూ రాజీనామాల పర్వం ముగిసింది. కానీ 'హోదా ఖేదం' టీడీపీ నేతల్లోగానీ, రాజీనామాలిచ్చిన కేంద్ర మంత్రుల్లోగానీ మచ్చుకైనా కనబడలేదు.

ఇంతకూ రాజీనామా పర్వంలోని ఆంతర్యమేమిటో బాబు చెప్పగలరా? కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ బుధవారం సాయంత్రం విలేకరుల సమావేశం పెట్టి కేంద్రం చేసిందేమిటో, చేయదల్చుకున్నదేమిటో చెప్పారు. 'సెంటిమెంటుతో నిధులు రాలవ'ని కుండబద్దలు కొట్టారు. నిరుడు సెప్టెంబర్‌లో తొలిసారి ప్రత్యేక హోదా అసాధ్యమని ప్రకటించిన సందర్భంలో సైతం అరుణ్ జైట్లీ ఈ మాదిరి మాటలే అన్నారు. అప్పుడు రాత్రి పదకొండు గంటలు కావొస్తుండగా జైట్లీ మీడియానుద్దేశించి మాట్లాడితే, సరిగ్గా అర్థరాత్రి ముహూర్తం చూసుకుని చంద్రబాబు దాన్ని స్వాగతించారు. అప్పటికీ, ఇప్పటికీ జైట్లీ మాటల్లో ఆవగింజంతయినా తేడా ఉందా? ఆనాడు నచ్చిన ప్రకటన ఇప్పుడు వెగటెందుకైంది? అప్పుడు పడి పడి పొగిడి, ఆయనకు శాలువాలు కప్పి పరవశించిన బాబుకు... ఇప్పుడు అవే మాటలు అవమానంగా ఎందుకనిపిస్తున్నాయి? అసలు తాను కోరుకుంటున్నదేమిటో స్పష్టంగా చెప్పగలరా? హోదా వద్దని 14వ ఆర్థిక సంఘం చెప్పిందని, అందుకే ఏపీకి ప్యాకేజీ ఇస్తున్నామని జైట్లీ అప్పుడూ, ఇప్పుడూ కూడా తేటతెల్లం చేశారు. రెవెన్యూ లోటు విషయంలోనూ అప్పటి లెక్కలే తిరగేశారు. అప్పట్లో జైట్లీ ప్రకటన చేశాక ఇక హోదా ముగిసిన అధ్యాయమని బాబు ప్రచారం మొదలెట్టారు. ప్రత్యేక హోదా తాము ఎలాంటి సిఫార్సులూ చేయలేదని ఆర్థిక సంఘం చైర్మన్ వేణుగోపాలరెడ్డి, అందులోని ఇతర సభ్యులు వివిధ వేదికలపై పదే పదే చెప్పినా అవి వినబడనట్టే నటించారు. అంతేకాదు... ప్రత్యేక హోదాపై జరిగే సదస్సుల్లో, ఉద్యమాల్లో పాల్గొంటే మీ పిల్లల్ని పీడీ చట్టం కింద జైల్లో పెట్టిస్తానని తల్లిదండ్రుల్ని బెదిరించారు. సదస్సుల నిర్వహణకు చోటు దొరక్కుండా చేయడానికి పోలీసుల్ని ఉసిగొల్పారు. ఇప్పుడు సరిగ్గా దానికి విరుద్ధమైన రాగాలు తీస్తున్నారు.

ఇన్నేళ్లుగా ఎన్ని కబుర్లు చెబుతూవస్తున్నా ప్రజల్లో 'ప్రత్యేక హోదా' ఆకాంక్ష సజీవంగా ఉండటం గమనించాక, అది రోజురోజుకూ బలం పుంజుకోవడాన్ని గ్రహించాక బాబు వెన్నులో వణుకు మొదలైంది. ముఖ్యంగా గత నెల 13న జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన తాజా కార్యాచరణ చూశాక ఆయనకు కాళ్లూ చేతులూ ఆడలేదు. ఈనెల 1వ తేదీన మొదలైన ఆ కార్యాచరణ తర్వాత అనుకున్నట్టే ఉద్యమం కొత్త మలుపు తిరిగింది. పార్లమెంటు సమావేశాలు మొదలైన 5 తేదీన ఢిల్లీలో ధర్నా జరిగింది. ఆనాటినుంచి రోజూ పార్లమెంటు కార్యకలాపాలను వైఎస్సార్ కాంగ్రెస్ ఎంపీలు స్తంభింపజేస్తున్నారు. జనాగ్రహం దావానలంగా మారి అందులో భస్మంకావడం ఖాయమని అర్థమయ్యాక 'రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడంతోపాటు విభజన చట్టంలోని అంశాలు నెరవేర్చాలని, రాజ్యసభలో ఆనాడిచ్చిన హామీలు తీర్చాల'ని బుధవారం అసెంబ్లీలో మాట్లాడి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ మాటలు మాట్లాడే ముందు గతంలో తాను చేసిన ప్రకటనలకు బాబు పశ్చాత్తాపం ప్రకటించి ఉంటే వేరుగా ఉండేది. ఎందుకంటే గత ఏడాది కాలంగా బాబు కేంద్రంనుంచి మనమే ఎక్కువ సాధించామని, మనకే దండిగా నిధులొచ్చాయని, హోదావల్ల అదనంగా ఒరిగేదేమీ ఉండదని ప్రకటనలిచ్చారు. ఢిల్లీలోని టీడీపీ మంత్రులు అదే బాణీ వినిపిస్తూ వచ్చారు. ఇప్పుడు ఉన్నట్టుండి మళ్లీ ప్రత్యేక హోదా పాట అందుకుంటున్నారు.

ఉద్యమ ఉధృతిని నీరుగార్చడానికి బాబు ఆడుతున్న కపటనాటకాలను పోల్చుకోలేనంత అమాయకులు కారు ఆంధ్రప్రదేశ్ ప్రజలు. చేసేది వంచనే అయినా అందులో ప్రతిసారీ వైవిధ్యతను ప్రదర్శించడం బాబు ప్రత్యేకత. తనకంటిన 'ప్యాకేజీ మకిలి'ని చడీచప్పుడూ లేకుండా వదుల్చుకుని రాబోయే ఎన్నికల్లో 'రహస్య చెలికాడు' కాంగ్రెస్‌తో జట్టు కట్టేందుకు బాబు సన్నాహాలు చేస్తున్నట్టున్నారు. ఎన్ని వేషాలేసినా, స్వరం ఎలా మార్చినా విలువైన ప్రత్యేక హోదాను తాకట్టుపెట్టిన వైనం జనం మరిచిపోరు. తమకేది ప్రయోజనమో, దాన్ని సాకారం చేసేదెవరో పోల్చుకుంటారు. రాజీనామా డ్రామాలు వారిని ఏమాత్రం ఏమార్చలేవు.



నిబద్ధత, విశ్వసనీయత అనేవి కార్యసాధకుడికి కరదీపికల వంటివి.


– జిగ్నూ బ్రెజెన్‌స్కీ
అమెరికన్ దౌత్యవేత్త

గ్రహం అనుగ్రహం

శ్రీ హేవిళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు ఫాల్గుణ మాసం, తిథి బ.అష్టమి పూర్తి (24 గంటలు), నక్షత్రం జ్యేష్ఠ తె.4.27 వరకు (తెల్లవారితే శనివారం), తదుపరి మూల, వర్జ్యం ఉ.8.33 నుంచి 10.17 వరకు దుర్ముహూర్తం ఉ.8.37 నుంచి 9.24 వరకు, తదుపరి ప.12.33 నుంచి 1.20 వరకు, అమృతఘడియలు రా.7.01 నుంచి 8.45 వరకు.

సూర్యోదయం : 6.18
సూర్యాస్తమయం : 6.03
రాహుకాలం :
ఉ.10.30 నుంచి
12.00 వరకు
యమగండం :
ప.3.00 నుంచి
4.30 వరకు

నమాజ్ వేళలు



ఫజర్ : 5.17
జొహర్ : 12.27
అసర్ : 4.45
మగ్రీబ్ : 6.25
ఇషా : 7.37

అనుభవజ్ఞుడి పిల్లిమొగ్గలు...
పోరాటయోధుడి స్థిరచింతన

రాజకీయాల్లో 40 ఏళ్ల అనుభవం నాది. దేశంలోనే అత్యంత అనుభవజ్ఞుడిని... విజన్ ఉన్న నాయకుడిని... అని చెప్పుకొనే ముఖ్యమంత్రి చంద్రబాబు... ప్రత్యేక హోదా వల్ల రాష్ట్రానికి కలిగే ప్రయోజనాల విషయంలో ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ చెబుతున్న విషయాలు కరెక్టేనని అంగీకరించక తప్పలేదు. ఇన్నాళ్లు హోదా వల్ల ఒరిగేదేముందని ప్రశ్నించిన చంద్రబాబు... హోదా వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఒప్పుకునేలా జగన్ ఉద్యమాన్ని నడిపారు. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ దాన్ని సజీవంగా ఉంచారు. నాలుగేళ్ల నుంచి వైఎస్ జగన్ డిమాండ్ చేస్తున్న హోదా అవసరాన్ని చంద్రబాబు ఇప్పుడు గుర్తించారు. అంటే... విజన్ ఉన్న నాయకుడు ఎవరు? సమర్థుడు ఎవరు? రాష్ట్రంలో ప్రజల బాగోగులను గుర్తించి ముందుగానే ఆలోచించిన నాయకుడు ఎవరు? దీన్నిబట్టి సమర్థుడు, విజన్ ఉన్న నాయకుడు, శక్తివంతుడు... జగన్‌మోహన్‌రెడ్డి అని అంగీకరించినట్టే కదా! 2014 సాధారణ ఎన్నికల సమయం నుంచి ఇప్పటి వరకు ప్రత్యేకహోదాపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఏం చెప్పారు? ప్రతిపక్షనేత వైఎస్ జగన్ ఏం నినదించారు?... ఒకసారి పరిశీలిద్దాం....



గుంటూరులో ఆమరణ దీక్ష (ఫైల్)

జగన్.. పోరుబాట

12.06.2014: రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో రాష్ట్రానికి 20 ఏళ్ల పాటు ప్రత్యేక హోదా కల్పించాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి డిమాండ్.
05.12.2014: ప్రత్యేక హోదా సాధించని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ తీరుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద వైఎస్సార్‌సీపీ ధర్నాలు.. విశాఖలో పాల్గొన్న జగన్
16.02.2015: లోక్‌సభలో బడ్జెట్‌పై జరిగిన చర్చలో ఏపీకి తక్షణం ప్రత్యేక హోదా ప్రకటించాలని పార్టీ ఎంపీలు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి డిమాండ్
03.06.2015: ఏడాది గడిచినా సీఎం చంద్రబాబు ప్రత్యేక హోదా గురించి పట్టించుకోలేదని వైఎస్ జగన్ రెండు రోజుల పాటు మంగళగిరిలో సమర దీక్ష చేపట్టారు. బాబు పాలనపై ప్రజా బ్యాలట్ నిర్వహించారు.
15.06.2015: ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీకి వైఎస్ జగన్ వినతి పత్రం
10.08.2015: ఢిల్లీలో జగన్ నేతృత్వంలో ఒకరోజు ధర్నా
29.08.2015: వైఎస్సార్ కాంగ్రెస్ పిలుపు మేరకు సంపూర్ణంగా రాష్ట్ర బంద్
07.10.2015: గుంటూరులో ఏడు రోజుల దీక్ష ... ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరుతూ 07 నుంచి 13 వరకు జగన్ నిరవధిక నిరాహార దీక్ష. ప్రధాని మోదీ ఏపీకి రానున్న నేపథ్యంలో ప్రత్యేక హోదా ఆకాంక్ష ఎంత బలీయంగా ఉందో చాటి చెప్పడానికి దీక్ష చేపడితే ప్రభుత్వం పోలీసుల ద్వారా భగ్నం చేసింది.
17.10.2015: జగన్ పిలుపుతో మూడు రోజుల పాటు (17 నుంచి 21 వరకు) పార్టీ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు
10.05.2016: కలెక్టరేట్ల వద్ద ధర్నా... రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ధర్నా.. కాకినాడ ధర్నాలో జగన్ పాల్గొన్నారు.
21.07.2016: రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు రాజ్యసభలో ప్రవేశ పెట్టిన ఏపీకి ప్రత్యేక హోదా బిల్లుకు మద్దతు
23.07.2016: ఆంధ్రప్రదేశ్‌కు 15 ఏళ్ల పాటు ప్రత్యేక హోదా కావాలని కోరుతూ పార్లమెంట్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ప్రైవేట్ బిల్లు ప్రతిపాదన
29.07.2016: ప్రత్యేక హోదాపై రాజ్యసభలో ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ సమాధానం, టీడీపీ, బీజేపీ వైఖరికి నిరసనగా ఆగస్టు 2న రాష్ట్ర బంద్‌కు వైఎస్సార్‌సీపీ పిలుపు
02.08.2016: ప్రత్యేక హోదాకు మద్దతుగా రాష్ట్ర బంద్
08.08.2016: ఢిల్లీలో రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి జగన్, పార్టీ ఎంపీలు వినతిపత్రం
10.09.2016: ప్రత్యేక హోదాపై జైట్లీ వైఖరి, చంద్రబాబు తీరుకు నిరసనగా రాష్ట్ర బంద్
10.09.2016: శాసనసభ వర్షాకాల సమావేశాల్లో ప్రత్యేక హోదా ఆవశ్యకతను చాటిచెప్పిన జగన్, ఇతర నేతలు
26.01.2017: ప్రత్యేక హోదాకు మద్దతుగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొనడానికి వైఎస్ జగన్ వెళ్తుండగా ప్రభుత్వం విశాఖలో ఎయిర్‌పోర్టులోనే అడ్డుకుంది.
27.01.2017: ప్రత్యేక హోదాకోసం విశాఖలో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొనేందుకు వెళ్లిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అప్రజాస్వామికంగా ఎయిర్‌పోర్టులోనే నిర్బంధించిన టీడీపీ ప్రభుత్వ వైఖరిపై వైఎస్సార్‌సీపీ శ్రేణుల నిరసనలు
10.03.2017: ప్రత్యేక హోదాను 15ఏళ్లపాటు ఇచ్చేలా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని సవరించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి లోక్‌సభలో ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టారు.
28.03.2017: పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన ప్రత్యేక హోదా హామీని నెరవేర్చాలని లోక్‌సభలో ఎన్ఐటీ, ఎన్ఈఆర్ సవరణ బిల్లుపై జరిగిన చర్చలో పార్టీ ఎంపీలు కేంద్రాన్ని కోరారు.
30.03.2017: ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని లోక్‌సభలో ఆర్థిక బిల్లుపై జరిగిన చర్చలో వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు.
06.04.2017: జీఎస్‌టీ కోసం 13, 14వ ఆర్థిక సంఘం సూచనలను పక్కన పెట్టి బిల్లును రూపొందించినట్టే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని రాజ్యసభలో జీఎస్‌టీ బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి కేంద్రాన్ని డిమాండ్ చేశారు.
10.05.2017: ప్రత్యేక హోదా, అగ్రిగోల్డ్, రాష్ట్రంలో అవినీతి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కట్టబెట్టి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న టీడీపీ ప్రభుత్వ విధానాలు, మిర్చికి మద్దతు ధర తదితర అంశాలపై మోదీని కలిసి వినతిపత్రం సమర్పించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
16.07.2017: రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలను అమలు చేయాలని పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో జరిగిన అఖిల పక్ష సమావేశంలో వైఎస్సార్‌సీపీ ఎంపీలు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వి.విజయసాయిరెడ్డిలు కేంద్రాన్ని కోరారు.
20.11.2017: హోదా సాధనకు విపక్షాలు చేపట్టిన ఛలో అసెంబ్లీ ముట్టడికి వైఎస్సార్‌సీపీ సంపూర్ణ మద్దతు. వైఎస్సార్‌సీపీ నేతలతో సహా విపక్షాలు, ప్రజాసంఘాల నేతలను అరెస్టు చేసిన పోలీసులు
10.12.2017: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన అనంతపురం జిల్లా కూడేరులో జరిగిన వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధన, పోలవరం, విశాఖ రైల్వే జోన్‌తోపాటు రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన హామీలన్నింటిని నెరవేర్చేలా కేంద్రాన్ని డిమాండ్ చేయాలని నిర్ణయించారు.
01.03.2018: ఏపీకి ప్రత్యేక హోదా కోరుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాల కలెక్టరేట్‌ల వద్ద వైఎస్సార్‌సీపీ ధర్నాలు నిర్వహించింది.
03.03.2018: ఏపీకి ప్రత్యేక హోదా కోరుతూ ఢిల్లీలో ఆందోళనకు బయలుదేరిన వైఎస్సార్‌సీపీ శ్రేణులకు జెండా ఊపి పంపిన వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
05.03.2018: ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయాలని కోరుతూ ఢిల్లీలో సంసద్‌మార్గ్‌లో ధర్నా నిర్వహించిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

హోదా సాధనకు యువభేరీలు..

15.09.2015: తిరుపతి
22.09.2015: విశాఖపట్నం
27.01.2015: కాకినాడ
02.02.2016: శ్రీకాకుళం
04.08.2016: నెల్లూరు
22.09.2016: ఏలూరు
25.10.2016: కర్నూలు
19.12.2016: విజయనగరం
16.02.2017: గుంటూరు
10.10.2017: అనంతపురం

రాష్ట్రపతితో భేటీ

09.06.2015: వైఎస్ జగన్ నేతృత్వంలోని ప్రతినిధివర్గం ఢిల్లీలో రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీతో భేటీ అయ్యింది. ఏపీకి ప్రత్యేక హోదా కల్పించే విధంగా చూడాలని విజ్ఞప్తి చేసింది.
23.02.2016: ఢిల్లీలో రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీని కలసిన వైఎస్ జగన్.. ప్రత్యేక హోదాతో పాటు విభజన సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసేలా చూడాలని వినతి

ప్రధానిని కలిసిన జగన్

19.05.2014: ప్రత్యేక హోదాతో పాటు విభజన బిల్లులోని హామీలు నెరవేర్చాలని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి.. కాబోయే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ఢిల్లీలోని గుజరాత్ భవన్‌లో కలిసి విజ్ఞప్తి చేశారు.
30.03.2015: ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీకి వైఎస్ జగన్ నేతృత్వంలోని ప్రతినిధి వర్గం విభజన హామీలను నెరవేర్చాలని వినతి పత్రం

కేంద్ర మంత్రులకు వినతి

11.06.2015: ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీని జగన్, పార్టీ నేతలు కలిసి ప్రత్యేక హోదా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.
27.04.2016: ఢిల్లీలో ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీకి జగన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం వినతిపత్రం.



బాబు.. పూటకోమాట


29.04.2014: మనకు ప్రత్యేక హోదా కావాలి. ఐదు సంవత్సరాలే ఇచ్చారు. నేను నరేంద్ర మోదిగారిని కోరుతున్నా 15 సంవత్సరాలు ఇవ్వండి. తిరుపతిలో ఎన్డీఏ విజయ శంఖారావం సభలో చంద్రబాబు.
02.06.2015: ప్రత్యేక హోదాతోనే రాష్ట్రం అభివృద్ధి చెందదు. విజయవాడలో జరిగిన నవనిర్మాణ దీక్షలో ముఖ్యమంత్రి.
12.08.2015: హోదాతోనే అన్నీ రావు... విజయవాడలో జరిగిన విలేకరుల సమావేశంలో..
13.08.2015: ప్రత్యేక హోదా ఒక్కటే చాలదు.. అదే సరిపోదు.. దాంతోనే అన్నీ సరిపోవు... విజయవాడలో స్మార్ట్ విలేజ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ.
25.08.2015: ప్రత్యేక సంజీవని కాదు... న్యూఢిల్లీలో ప్రధాని మోదీ భేటీ అనంతరం విలేకరుల సమావేశంలో..
23.10.2015: ప్రత్యేక హోదా అనబోయి ప్యాకేజీ అన్నా... విజయవాడలో జరిగిన ప్రెస్‌మీట్‌లో...
26.11.2015: కేంద్రంపై ఆశలు లేనట్టే... విజయవాడలో గణతంత్ర వేడుకల అనంతరం ఎమ్మెల్యేల భేటీలో...
18.05.2016: హోదాతో ఏం వస్తుంది? హోదా ఇచ్చి నిధులు ఇవ్వక పోతే ఏం లాభం? ఈశాన్య రాష్ట్రాలు ఏం బాగుపడ్డాయి?
19.05.2016: హోదాతోనే అంతా కాదు. హోదా సంజీవని కాదు. అందుకే ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని ప్రధానికి విన్నవించా.
08.09.2016: ప్రత్యేక హోదా వీలుకాదు. అదే స్ఫూర్తితో సమాన ప్రయోజనాలు ఇస్తామని చెబుతుంటే వాటిని తీసుకోకుండా ఏం చేద్దాం?
09.09.2016: ప్రత్యేక హోదా ఇవ్వలేం. కానీ దాని వల్ల కలిగే ప్రయోజనాలను లెక్కించి ఆ మేరకు నిధులు ఇస్తామని అరుణ్‌జైట్లీ చెప్పారు. వారు ఇచ్చింది తీసుకుంటాం. అదే సమయంలో మనకు రావాల్సింది అడుగుతాం.
10.09.2016: హోదాకు సమానంగా కేంద్రం ఇస్తామంటున్న నిధులు తీసుకోవద్దా? పోలవరం వద్దా? దెబ్బలు తగిలిన చోటే ప్రతిపక్షం కారం చల్లుతోంది. ప్రతిపక్షం చేస్తున్న బంద్‌కు సహకరించవద్దని ప్రజలను కోరుతున్నా.
11.09.2016: హోదా వస్తే ఏం వస్తుంది? ప్యాకేజీ వద్దంటే అభివద్ధి పనులకు ఆటంకం.. కేంద్రం చెప్పినదానికన్నా అదనంగా ఏమొస్తాయో చెప్పండి. హోదా ఇచ్చినా ఈశాన్య రాష్ట్రాలలో అభివృద్ధి లేదు.
16.09.2016: హోదాతో పరిశ్రమలు రావు. పారిశ్రామిక రాయితీలకు హోదాకు సంబంధం లేదు.
18.09.2016: ప్రత్యేక హోదాతో ప్రయోజనం సున్నా. దానివల్ల పారిశ్రామిక రాయితీలు రావు. వస్తాయని నిరూపిస్తే దేనికైనా సిద్ధం.
23.09.2016: హోదా కన్నా మెరుగైన ప్యాకేజీని కేంద్రం ప్రకటించింది. ప్యాకేజీపై విస్తృత ప్రచారం చేయండి.
26.09.2016: హోదా అంటే జైలుకే... విద్యార్థుల తల్లిదండ్రులకు చంద్రబాబు వార్నింగ్... బాపట్లలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో...
05.10.2016: కేంద్రం నుంచి పది రూపాయలు ఎక్కువే రాబట్టాలని చూస్తాను తప్ప రాష్ట్రప్రయోజనాల విషయంలో రాజీలేదు. ప్రత్యేక హోదాతో వచ్చేవన్నీ ఇస్తున్నందుకే ప్రత్యేక ప్యాకేజీకి ఒప్పుకున్నాం.
29.10.2016: ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించినందుకు, పోలవరం ప్రాజెక్టుని సాకారం చేస్తున్నందుకు జైట్లీకి కృతజ్ఞతలు.
13.11.2016: హోదాలో పరిశ్రమలకు రాయితీలు లేవు.. ప్రత్యేక ప్యాకేజీపై విమర్శలు తగవు. రాష్ట్రప్రయోజనాలే ముఖ్యం. రాజీపడను
24.01.2017: జల్లికట్టుకు, ప్రత్యేక హోదాకు ముడిపెట్టి పోరాటం చేయమనడంలో అర్థంలేదు.
26.01.2017: మనమే ఎక్కువ సాధించాం.. ఏ రాష్ట్రానికైనా ఇంతకన్నా ఎక్కువ వచ్చాయా? ఆధారాలుంటే చెప్పండి. ప్రత్యేక హోదాతో సమానమైనవన్నీ వచ్చాయి. హోదాతో వచ్చే లాభాలేమిటో చెప్పండి. లాభాలు వస్తాయని ఏ జీఓలో ఉందో చూపండి.
04.02.2017: హోదా వేస్ట్. ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాలలో పరిశ్రమలకు ప్రోత్సాహకాలు లేవు.
16.02.2017: ప్రత్యేకహోదాతో ప్రయోజనం సున్నా. హోదాతో వచ్చేవన్నీ ప్యాకేజీలో ఇస్తామన్నారు.
16.03.2017: సయోధ్యతోనే సాధ్యమైంది. సంప్రదింపుల ఫలితంగానే ప్రత్యేకసాయానికి కేంద్ర ఆమోదం. రావాల్సినవన్నీ సాధించుకుంటున్నాం.
17.03.2017: మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు.. ప్యాకేజీకి అధికారికంగా ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలు. ఈమేరకు అసెంబ్లీ తీర్మానం చేస్తున్నాం.
06.06.2017: అదనంగా వచ్చేదేంటో.. ప్యాకేజీ కంటే ప్రత్యేక హోదా వల్ల జరిగే మేళ్లేంటి? ప్యాకేజీకి ప్రత్యేక హోదాకు వ్యత్యాసం ఏంటి? ప్యాకేజీలో లేనిదేంటి? నేను దేశంలోనే సీనియర్ నేతను. నేను ఎవరికీ భయపడాల్సిన పనిలేదు.
27.02.2018: ప్రత్యేక హోదాతో రాష్ట్రానికి ఏమొస్తాయి. హోదాతో రాయితీలు వస్తాయని ఏ జీఓలో ఉందో చూపించమంటే చూపలేకపోతున్నారు. హోదా వస్తే పరిశ్రమలకు రాయితీలు వచ్చేస్తాయని కొందరు మభ్య పెడుతున్నారు.
02.03.2018: టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం... రాష్ట్రానికి ప్రత్యేక హోదా వద్దని తెలుగుదేశం పార్టీ ఎక్కడా, ఎప్పుడూ అనలేదు. 14వ ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం ప్రత్యేక హోదా ఇచ్చేందుకు అడ్డంకులు ఉన్నాయని కేంద్రం చెప్పడం వల్లే ప్రత్యేక సాయానికి అంగీకరించాం.
06.03.2018: టీడీపీ శాసనసభాపక్ష సమావేశం... రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలన్నదే మన డిమాండ్? ఎవరూ ప్రత్యేక ప్యాకేజీ అనే ప్రస్తావన కూడా తేవద్దు. ప్రత్యేక హోదా గురించే అందరూ మాట్లాడాలి.
07.03.2018: ప్రత్యేక హోదా ఇచ్చేది లేదని అరుణ్ జైట్లీ అవమానకరంగా మాట్లాడారు. ప్రత్యేక హోదా ఎవరికీ ఇవ్వడంలేదని, అందులో ఉన్న అంశాలన్నింటినీ ప్రత్యేక సాయం కింద ఇస్తామని అప్పుడు ప్రకటించారు.

– ఇమామ్, ఎడిటర్, కదలిక

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును. టోల్ ఫ్రీ నం: 1800 270 1083

హామీ 1

నిరుద్యోగ భృతి



ఇంటికో ఉద్యోగం లేదంటే రూ.2000 చొప్పున నిరుద్యోగ భృతి కల్పిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. కొత్తగా ఒక్క ఉద్యోగమూ కల్పించలేదు. పైగా దాదాపు 27 వేల ఉద్యోగాలను ఊడగొట్టారు.

సంవత్సరం	కేటాయించింది	ఖర్చుచేసింది
2014-15	-	-
2015-16	-	-
2016-17	-	-
2017-18	రూ. 500 కోట్లు	-
2018-19	రూ. 1000 కోట్లు	



రాష్ట్రంలో ప్రస్తుతం కోటిన్నర కుటుంబాలు ఉన్నట్లు అంచనా. ప్రభుత్వ హామీ ప్రకారం ఇంటికొకరికి నిరుద్యోగ భృతి ఇవ్వాల్సి ఉంది. ఆ లెక్కన నెలకు రూ. 3,000 కోట్ల చొప్పున ఏడాదికి రూ. 36,000 కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది. అంటే.. ఐదేళ్లకుగాను దాదాపు రూ. 1,80,000 కోట్లు నిరుద్యోగులకు ప్రభుత్వం బాకీ పడింది.

ద్రవ్యలోటు పెరగడం ఆందోళనకరం



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఇన్‌ఫ్రా, ఫుడ్ ప్రోసెసింగ్ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారు. కానీ ద్రవ్యలోటు భారీ పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఈసారి ద్రవ్యలోటు రూ.24,205 కోట్లు.. అంటే మొత్తం బడ్జెట్‌లో 12 శాతానికి సమానం. ఈ సమస్యను ప్రభుత్వం ఎలా పరిష్కరిస్తుందో చూడాలి.

– జేఎస్ఆర్‌కే ప్రసాద్, చైర్మన్, సీఐఐ ఏపీ చాప్టర్.

మౌలిక వసతుల కల్పనతో ఉపాధి పెరుగుతుంది!



ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆఖరి బడ్జెట్‌లో గ్రామీణ, సాగు నీటి రంగానికి పెద్ద పీట వేశారు. వ్యవసాయానికి, సాగు నీటి రంగానికి గతంతో పోలిస్తే 30 శాతం పైగా నిధులు పెంచారు. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వృద్ధిరేటు పుంజుకొని ఉపాధి కల్పన పెరుగుతుందని భావిస్తున్నాం.

– ముత్తవరపు మురళీ కృష్ణ, మాజీ అధ్యక్షులు, ఏపీ చాంబర్స్.

నిరుద్యోగులకు మళ్లీ మొండిచేయి..

బడ్జెట్‌లో రూ. వెయ్యి కోట్లు కేటాయింపు



2017-18లో కేటాయించిన మొత్తం ₹500 కోట్లు

ఖర్చు చేసిన మొత్తం ₹0

సాక్షి, అమరావతి

ఇంటికో ఉద్యోగం – ఉపాధి కల్పిస్తామని, ఇవ్వలేకపోతే నెలకు రూ.2,000 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసిన చంద్రబాబు నాలుగేళ్ళుగా వంచిస్తూనే ఉన్నారు. రెండేళ్లపాటు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు. గత సంవత్సరం రూ. 500 కోట్లు కేటాయించినట్లు ప్రకటించారు. ఇంతవరకు ఒక్కరికి ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.1,000 కోట్లు కేటాయించినట్లు ఆర్భాటంగా ప్రకటించారు. రాష్ట్రంలో సుమారు కోటిన్నర కుటుంబాలు ఉన్నాయి. ఈ లెక్కన నెలకు రూ. 3వేల కోట్లు ప్రభుత్వం నిరుద్యోగులకు బకాయి ఉంది. సంవత్సరానికి రూ. 36వేల కోట్లు.. నాలుగేళ్ళలో రూ. 1.44 లక్షల కోట్లు ప్రభుత్వం నిరుద్యోగులకు బకాయిపడింది. ఈ ఆర్థిక సంవత్సరం కూడా కలుపుకుంటే రూ. 1.80 లక్షల కోట్లు. మరి రూ. 1,000 కోట్లు ఏమూలకు? 2016లో ప్రభుత్వం నిర్వహించిన పల్స్ సర్వేలో 35 సంవత్సరాల లోపు నిరుద్యోగులు ఎంత మంది ఉన్నారనే వివరాలు సేకరించారు. అందులోనూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, ఇతరుల వివరాలు ప్రభుత్వం నమోదు చేసింది. పదో తరగతి నుంచి పీజీ వరకు ఏ తరగతిలో ఎంతమంది నిరుద్యోగులు ఉన్నారో ఒక లెక్క తయారు చేసింది. దీని ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన నిరుద్యోగులు 24 లక్షల మంది ఉన్నట్లు చెబుతున్నది. పదో తరగతి చదివిన వారు 6.25 లక్షల మంది, పాలిటెక్నిక్, ఐటీఐ వంటి సాంకేతిక అర్హతలు కలిగిన వారు 2.89 లక్షల మంది ఉన్నారని ప్రభుత్వం చెబుతున్నది. పోస్టు గ్రాడ్యుయేషన్, ఇతర అర్హతలు కలిగిన వారు 2.07 లక్షల మంది ఉన్నట్లు ఆరు నెలల క్రితం ప్రభుత్వం అధికారిక లెక్కలు తయారు చేసింది. ప్రభుత్వం చెబుతున్న ప్రకారమే చూసినా అన్ని తరగతులకు సంబంధించి 33,70,315 మంది నిరుద్యోగులు ఉన్నారు. ఎస్సీ నిరుద్యోగులు 6,11,309, ఎస్టీ నిరుద్యోగులు 1,38,328, బీసీ నిరుద్యోగులు 16,20,823, దివ్యాంగ నిరుద్యోగులు 11,683, ఇతరులు 9,88,172 మంది ఉన్నట్లు ప్రభుత్వం లెక్కలు తయారు చేసింది. ప్రభుత్వ లెక్కల ప్రకారం చూసినా ఈ 33,70,315 మందికి నెలకు రూ.2వేల చొప్పున ఎంత ఇవ్వాలి? ఇపుడు కేటాయించిన రూ.1,000 కోట్లు ఏ మూలకు..?

కాకిలెక్కలు.. సర్కస్ ఫీట్లు

సాక్షి, అమరావతి: చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల ముందు పెట్టిన 2018-19 రాష్ట్ర బడ్జెట్‌లో అంకెలు ఘనంగా కనిపిస్తున్నా అన్నీ కాకిలెక్కలేనన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రచారం కోసం ఉద్దేశించిందే తప్ప.. ప్రజాసంక్షేమం, రాష్ట్రాభివృద్ధిని పట్టించుకున్నట్లు కనిపించడంలేదు. ఎన్నికల ఏడాది కనుక ఈ బడ్జెట్‌లోనైనా ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తారని ఆశించిన వారికి నిరాశే ఎదురయ్యింది. ఊహాజనిత లెక్కలతోనే ఆర్థిక మంత్రి యనమల బడ్జెట్ కేటాయింపులు సరిపుచ్చారు. ఒక్క హామీకి కూడా న్యాయం చేసే విధంగా కేటాయింపులు చేయలేదు.

కేంద్ర గ్రాంట్లపై ఆశలు..

భారీ రెవెన్యూ వ్యయంతో రూపొందించిన బడ్జెట్‌కు ఆర్థిక వనరులు ఎక్కువగా కేంద్ర గ్రాంట్లు, అప్పులపైన ఆధారపడినట్లు స్పష్టమైంది. అంతే కాకుండా ఏకంగా రాష్ట్ర సొంత పన్నుల రూపంలో వచ్చే ఆదాయాన్ని భారీగా చూపెట్టారు. అంటే అదనంగా పన్నులైనా వేయాలి లేదా గొప్పల కోసం రాని ఆదాయాన్ని వస్తుందని అంచనా వేసైనా ఉండాలి అని నిపుణులంటున్నారు. అలాగే కేంద్రం నుంచి గ్రాంటు రూపంలో రూ.50,696 కోట్లు వస్తాయని బడ్జెట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర నుంచి గ్రాంటు రూపంలో రూ.37,548 కోట్లు వస్తాయని అంచనా వేయగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో అంటే 2018-19లో కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో ఏకంగా రూ.50,695 కోట్లు వస్తాయని అంచనా వేశారు. ఈ లెక్కలన్నీ ఊహాజనితమే తప్ప వాస్తవ రూపం దాల్చవనేది ఆర్థిక శాఖ వర్గాలే వ్యాఖ్యానిస్తున్నాయి. అలాగే గత ఆర్థిక సంవత్సరం రాష్ట్ర సొంత పన్నుల ద్వారా రూ.53,715 కోట్లు వస్తాయని అంచనా వేయగా సవరించిన అంచనాల్లో రూ.52,715 కోట్లే వస్తాయని పేర్కొన్నారు. అయితే వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఏకంగా రాష్ట్ర సొంత పన్నుల ఆదాయం రూ.65,535 కోట్లుగా అంచనా వేశారు. అంటే ఏకంగా రూ.12,820 కోట్లు పన్నుల రూపంలో అదనంగా ఆదాయం వస్తుందని స్పష్టం చేశారు. ఓపెన్ మార్కెట్ ద్వారా రూ.29,605 కోట్ల అప్పులు చేయాలని నిర్ణయించారు.

రెవెన్యూలోటు పెరిగినా మిగులేనా..

విచిత్రంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2017-18) బడ్జెట్ ప్రవేశపెట్టిన సమయంలో రూ.415 కోట్ల రెవెన్యూ లోటును చూపెట్టగా.. ఇప్పుడు సవరించిన అంచనాల్లో రెవెన్యూ లోటు రూ.4,018 కోట్లకు పెరిగిపోయింది. అయినా సరే 2018-19కి మాత్రం రెవెన్యూ మిగులు బడ్జెట్‌ను ప్రతిపాదించారు. ఏకంగా రూ.5,235 కోట్ల రెవెన్యూ మిగులతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మిగులు బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ద్వారా ద్రవ్య జవాబు దారీ బడ్జెట్ నిర్వహణ చట్టం నిబంధనలను సడలించుకుని అప్పులు ఎక్కువగా తీసుకోవడానికి వెసులు బాటు కోసం ప్రయత్నిస్తున్నట్లు ఆర్థిక వర్గాలే పేర్కొన్నాయి. బడ్జెట్ కేటాయింపులకు, వాస్తవ వ్యయానికి పొంతన లేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కేటాయింపులనే తిరిగి సవరించిన అంచనాలుగా పేర్కొన్నారంటే వాస్తవంగా వ్యయం ఎంత చేసిందీ చెప్పకుండా ప్రభుత్వం జాగ్రత్త పడింది. మద్యం నుంచి ఆదాయాన్ని భారీగా ఆశిస్తున్నట్లు అంచనా వేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మద్యం నుంచి రూ.5,886 కోట్లు వస్తాయని పేర్కొనగా 2018-19లో రూ.7,357 కోట్ల ఆదాయం వస్తుందని ప్రతిపాదించారు. రవాణా, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ద్వారా భారీగా ఆదాయం వస్తుందని పేర్కొన్నారు.

రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో రెవెన్యూ మిగులు 0.60%


రాష్ట్రస్థూల ఉత్పత్తిలో ద్రవ్య లోటు 2.78%

రాష్ట్ర బడ్జెట్ స్వరూపం (రూ. కోట్లలో)

రుణాల తిరిగి చెల్లింపు	10,851
రాష్ట్ర సొంత పన్ను ఆదాయం	65,535
సేల్స్ టాక్స్	38,448
మద్యం	7,357
మోటారు వాహనాలు	3,687
స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్	4,880
పన్నేతర ఆదాయం	5,346
గనులు	2,500
అటవీ	600
ద్రవ్య లోటు	24,205
రాష్ట్ర స్థూల ఉత్పత్తి	8,70,330

ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి రూ. 20 కోట్లు

సాక్షి ప్రతినిధి, తిరుపతి: రాష్ట్రంలోని ట్రాన్స్‌జెండర్ల (హిజ్రాలు) సంక్షేమం కోసం ఈ బడ్జెట్టులో రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు కేటాయించింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం రాష్ట్రంలో సుమారు 80 వేల మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. ఎక్కువ మంది యాచన ద్వారా జీవనం



సాగిస్తున్నారు. సమాజంలో ఎదురయ్యే అవహేళనలను తట్టుకోలేక ఎక్కువ మంది ఇళ్లల్లోనే గడుపుతున్నారు. సొంతిళ్లు, రేషన్‌కార్డులు, హెల్త్ కార్డులు లేక అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో గతేడాది డిసెంబర్‌లో రాష్ట్రప్రభుత్వం 26 వేల మందిని గుర్తించి పెన్షన్ స్కీమ్ వర్తింపజేస్తున్నట్లు ప్రకటించింది. వారి సంక్షేమానికి సమగ్ర విధానాన్ని రూపొందిస్తున్నామని చెప్పిన ప్రభుత్వం.. వారికోసం ఏడాదికి రూ.50 కోట్లు ఖర్చు చేయాలని అప్పట్లో నిర్ణయించింది. అయితే బడ్జెట్‌లో కేవలం రూ.20 కోట్లు కేటాయించడంపై ట్రాన్స్‌జెండర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అరకొర నిధులతో ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం, అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నిస్తున్నారు. కేరళ, ఒడిశా రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్రంలోనూ అమలు చేయాలని ఏపీ ట్రాన్స్‌జెండర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేస్తోంది.



కర్నూలు వద్ద గుడారాల్లో ఏర్పాటైన అధికారుల కార్యాలయాలు

40 రోజుల్లో రాజధాని...

1953లో మద్రాస్ నుంచి తరలివచ్చాక కర్నూలులో ఆంధ్ర రాష్ట్రం రాజధాని 40 రోజుల్లోనే సిద్ధమైంది. అవసరమైన భూమిని ఒకే ఒక రోజులో సేకరించారు. నగర శివారులో వారం రోజుల్లో గుడారాలు సిద్ధం చేశారు. పుణెలోని మిలటరీ స్టోర్ల నుంచి 600 టెంట్లను కొనుగోలు చేశారు. మలబార్ ప్రాంతానికి చెందిన కార్మికులు టెంట్లను సిద్ధం చేశారు. వీటిని ఏ, బీ, సీ క్యాంపులుగా వ్యవహరించారు. భవనాల కొరతతో కర్నూలులోని పలు ప్రభుత్వ కార్యాలయాలను నంద్యాల, బనగానపల్లికి తరలించారు.

రూపాయి



రాక (రూ.కోట్లలో)	
వడ్డీ వసూళ్లు	275.30
కేంద్ర పన్నుల్లో వాటా	33,929.85
ఇతర పన్నేతర రాబడి	55,767.08
రాష్ట్ర పన్నులు, సుంకాలు	65,535.00

పోక (రూ.కోట్లలో)	
అభివృద్ధి వ్యయం	1,08,162.99
ఇతర వ్యయం	16,821.35
రుణసేవలు	15,786.84
పాలనా సేవలు	8,246.72
పన్ను వసూలు చార్జీలు	1,254.09

సామాజిక ఆర్థిక సర్వే 2017-18

తెలియకుండా పన్ను పీకుతున్నారు

రాష్ట్ర సొంత పన్ను ఆదాయంలో 20 శాతం వృద్ధి నమోదవుతుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. 2016-17లో రూ.44,181 కోట్లుగా ఉన్న సొంత పన్నుల ఆదాయం.. ఈ ఏడాది రూ.52,717 కోట్లకు చేరింది. ఇదే సమయంలో సొంత పన్నేతర ఆదాయంలో 34 శాతం వృద్ధి నమోదైంది. 2016-17లో రూ.3,989 కోట్లుగా ఉన్న ఆదాయం.. ఈసారి రూ.5,347 కోట్లకు పెరిగింది. ఈ రెండూ కలిపితే రాష్ట్ర సొంత ఆదాయం 20 శాతం వృద్ధితో రూ.48,170 కోట్ల నుంచి రూ.58,064 కోట్లకు చేరింది.



హామీ 2 అందరికీ ఇళ్లు



అర్హులైన వారందరికీ 3 సెంట్ల స్థలంలో ఉచితంగా ఇళ్లు నిర్మిస్తాం. ప్రతి ఇంటికి ఉచితంగా మరుగు దొడ్డి, ప్రతి గ్రామానికి తారు రోడ్డు, ప్రతి వీధికి సిమెంట్ రోడ్డు వేస్తాం.

సంవత్సరం	కేటాయించింది	ఖర్చుచేసింది
2014-15	808	298.04
2015-16	897	551.43
2016-17	1,332.83	1,344.83
2017-18	1,450	1540.39
2018-19	3679.53	

(అంకెలు రూ.కోట్లలో)

నాలుగేళ్లలో ఇచ్చింది 3734.69

హామీ ప్రకారం ఇవ్వాల్సింది (రూ.కోట్లలో) 16,000

చంద్రబాబు అధికారంలోకి రాగానే పేదలందరికీ 12 లక్షల ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇంతవరకూ అరకొరగానే నిర్మాణాలు జరిగాయి. చాలా వరకు నిర్మాణాలు వివిధ దశల్లోనే నిలిచి పోయాయి. కేంద్ర ప్రభుత్వం నిధులే తప్ప రాష్ట్ర ప్రభుత్వం కేటాయింపులు సరిగా చేయటం లేదు.

పారిశ్రామిక రంగానికి పెద్ద పీట..



ఈ బడ్జెట్‌ను పారిశ్రామిక సంఘాలు స్వాగతిస్తున్నాయి. ఈసారి పారిశ్రామిక రంగానికి పెద్ద పీట వేశారు. విశాఖ-చెన్నై కారిడార్‌కు రూ.1,600 కోట్లు కేటాయించడం, టూరిజం, ఫుడ్ ప్రోసెసింగ్ రంగాలకు నిధులు పెంచడంతో రాష్ట్రంలో మౌలిక వసతులు పెరుగుతాయి.

– పొట్లూరి భాస్కరరావు, కో-చైర్మన్, అసోచామ్ ఏపీ డెవలప్‌మెంట్ కౌన్సిల్.

కుల వ్యవస్థను ప్రోత్సహించేలా ఉంది



రాష్ట్ర బడ్జెట్ కులవ్యవస్థను, మద్యపానాన్ని ప్రోత్సహించేలా ఉంది. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ ఆస్పత్రులు, విద్యాసంస్థలను పటిష్టం చేసేందుకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధరలు కల్పించేందుకు ఎలాంటి నిధిని ఏర్పాటు చేయలేదు.

– లక్ష్మణ్‌రెడ్డి, జన విజ్ఞాన వేదిక కన్వీనర్

అమరావతికి అరకొర



₹678 కోట్లు
బడ్జెట్‌లో కేటాయింపు

₹30 వేల కోట్లు
నడుస్తున్న ప్రాజెక్టుల విలువ

₹7741 కోట్లు
మున్సిపల్ శాఖకు కేటాయింపు

ప్రపంచ స్థాయి రాజధాని పేరుతో నిత్యం హడావుడి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో మాత్రం దానికి మున్సిపాల్టీ స్థాయి నిధులు కూడా కేటాయించలేదు. రూ.వేల కోట్ల నిధులతో రాజధాని ప్రాజెక్టులు చేపట్టినట్లు, వాటికి ప్రణాళికలు రూపొందించినట్లు చేస్తున్న ప్రకటనలకు, బడ్జెట్‌లో చేసిన కేటాయింపులకు పొంతనే లేదు. మంత్రి యనమల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాజధాని ప్రాజెక్టులకు రూ.678 కోట్లు మాత్రమే కేటాయించడం గమనార్హం. అందులో భూసమీకరణ కోసం రూ.166 కోట్లు చూపగా, ప్రాజెక్టులకు రూ.457 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో రాజధాని నిర్మాణాన్ని ఎప్పటికి పూర్తి చేస్తారో అంతుబట్టడంలేదని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

–సాక్షి, అమరావతి

ఆశ్చర్య పోతున్న సీఆర్‌డీఏ వర్గాలు

రాజధానిలో ప్రస్తుతం నడుస్తున్న ప్రాజెక్టుల విలువే రూ.30 వేల కోట్లు ఉన్నట్లు సీఆర్‌డీఏ వర్గాలు చెబుతున్నాయి. రోడ్డు గ్రిడ్‌లో భాగంగా నిర్మిస్తున్న ఆర్టీరియల్, మేజర్, సబ్ ఆర్టీరియల్ రోడ్ల పనులకు రూ.6 వేల కోట్లకు పైగా కావాలని చెబుతున్నారు. అలాగే ప్రభుత్వ పరిపాలనా నగరంలో ముఖ్య కట్టడాలకు సుమారు రూ.10 వేల కోట్లు కావాలని ప్రణాళిక రూపొందించారు. ఇందులో నిర్మించే అసెంబ్లీ, హైకోర్టు, ముఖ్యమంత్రి, గవర్నర్ నివాస భవనాలను ఈ ఏడాది ప్రారంభిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. డిజైన్ల ప్రక్రియను త్వరలో పూర్తి చేసి ఈ భవనాలకు టెండర్లు పిలుస్తామని చెబుతోంది. అలాగే కృష్ణానదిపై రూ.1400 కోట్లతో ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు పిలిచారు. బడ్జెట్ కేటాయింపులు చూసి రాజధాని ప్రాజెక్టులు ఎప్పటికి పూర్తవుతాయో అంతుబట్టడం లేదని నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. గతేడాది బడ్జెట్‌లో రాజధానికి రూ.1,429 కోట్లు కేటాయించారు. ఈ ఏడాది అందులో సగం కూడా కేటాయించకపోవడం పట్ల సీఆర్‌డీఏ వర్గాలు ఆశ్చర్యపోతున్నాయి. ఈ బడ్జెట్‌లో కేటాయించిన రూ.678 కోట్లు సిబ్బంది జీతాలు, కన్సల్టెన్సీల ఫీజులకు కూడా చాలవని అంటున్నాయి. దీంతో ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయి రాజధాని నిర్మాణం పేరుతో చేసేదంతా హడావుడేనని ఆచరణ హీనంగా ఉందని స్పష్టమవుతోంది.

జిల్లాకో స్మార్ట్ సిటీకి దిక్కు లేదు

మున్సిపాల్టీలు, నగరపాలక సంస్థలకు కేటాయించిన నిధులపై కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మున్సిపల్ శాఖకు మొత్తం రూ.7741 కోట్లు కేటాయించారు. స్మార్ట్ సిటీస్, అమృత్ పథకాలకు కేటాయించిన నిధులకు, అక్కడ జరుగుతున్న పనులకు పొంతన ఉండటం లేదు. జిల్లాకో స్మార్ట్ సిటీ నిర్మిస్తామని సీఎం చంద్రబాబు చేసిన ప్రకటన కార్యరూపం దాల్చలేదు. ఈ బడ్జెట్‌లో వాటి ప్రస్తావనే లేదు. రాబోయే రోజుల్లో అమరావతిని స్మార్ట్ సిటీ నగరాల్లో మొదటి గ్రీన్‌ఫీల్డ్ సిటీగా ఉంచుతామని, మిగిలిన నగరాలకు ఒక సూచికగా ఉంటుందని చెబుతున్న సీఎం అందుకు అనుగుణంగా నిధులు కేటాయించలేదు. స్మార్ట్ నగరాలుగా ప్రకటించిన విశాఖపట్నం, కాకినాడ, తిరుపతిలకు గత ఏడాది కంటే నిధులు అధికంగా కేటాయించారు. అయితే గతేడాది వీటికి కేటాయించిన రూ.250 కోట్లలో రూ.50 కోట్లలోపే ఖర్చు చేసిన ప్రభుత్వం ఈ ఏడాది వీటి కోసం రూ.800 కోట్లు కేటాయించింది. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో కొనసాగుతున్న ఈ ప్రాజెక్టులకు కేంద్రం తన వాటా నిధులను విడుదల చేసినా, రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధుల విడుదల్లో జాప్యం కారణంగా పనులు నత్తనడకన సాగుతున్నాయి. అమృత్ పథకానికి గతేడాది రూ.300 కోట్లు కేటాయిస్తే ఈ ఏడాది రూ.490 కోట్లు కేటాయించారు. కొత్తగా ఏర్పాటైన పట్టణాభివృద్ధి సంస్థలకు ఆర్థిక జవసత్వాలు కల్పించాల్సిన ప్రభుత్వం ఆ మేరకు నిధులు కేటాయించలేదు. మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి రూ.5 కోట్లనే విడుదల చేసింది. మురుగునీటి వ్యవస్థను మెరుగుపరచడానికి గతేడాది రూ.100 కోట్లను కేటాయిస్తే ఈ బడ్జెట్‌లో రూ.300 కోట్లను కేటాయించారు. అన్న క్యాంటీన్లకు ఈ బడ్జెట్‌లో రూ.200 కోట్లు కేటాయించారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రాథమిక మౌలిక సౌకర్యాల కోసం రూ.75 కోట్లు, నగర పంచాయతీలు, గ్రేడ్-3 పురపాలక సంఘాల్లో మౌలిక సదుపాయాలకు రూ.119 కోట్లు ప్రతిపాదించారు.

సామాజిక ఆర్థిక సర్వే 2017-18



సెల్‌ఫోన్ వినియోగదారులు 67 లక్షలు

- రాష్ట్రంలోని సెల్‌ఫోన్ వినియోగదారుల సంఖ్య 67 లక్షలు దాటింది. గతేడాది డిసెంబర్ నాటికి రాష్ట్రంలో 67,45,427 సెల్‌ఫోన్ వినియోగదారులున్నారని సామాజిక ఆర్థిక సర్వే వెల్లడించింది. అత్యధిక సెల్‌ఫోన్ వినియోగదారులున్న జిల్లాల్లో తూర్పు గోదావరి ప్రథమ స్థానంలో ఉండగా.. ప్రకాశం జిల్లా చివరి స్థానంలో ఉంది. అలాగే ల్యాండ్ ఫోన్ కనెక్షన్లలో కృష్ణా జిల్లా అగ్రస్థానంలో ఉండగా.. శ్రీకాకుళం జిల్లా చివరి స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో ల్యాండ్ ఫోన్ కనెక్షన్ల కంటే పది రెట్లు ఎక్కువగా సెల్‌ఫోన్ కనెక్షన్లున్నాయి. రాష్ట్రంలో మొత్తం 10,229 పబ్లిక్ టెలిఫోన్ కేంద్రాలుండగా.. వీటిలో అత్యధికంగా కృష్ణా జిల్లాలోనే (2,187) ఉన్నాయి.

'మహాలక్ష్మి'కి రూపాయివ్వలేదు



డ్వాక్రా మహిళలకు నాలుగేళ్లుగా డబ్బులు కేటాయించకుండా చంద్రబాబు వారిని అప్పుల పాలు చేశారు. బంగారు తల్లి పథకానికి అధికారంలోకి రాగానే మా ఇంటి మహాలక్ష్మి అని పేరుమార్చారు తప్ప ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. చివరకు గురువారం ప్రవేశపెట్టిన చివరి బడ్జెట్‌లో కూడా మహిళలకు తీరని మోసం చేసి చరిత్రహీనుడిగా మిగిలిపోయారు.


– వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, నగరి ఎమ్మెల్యే ఆర్కే రోజా

రుణమాఫీ నిధులు వడ్డీలకు కూడా చాలవు



రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీకి కేటాయించిన నిధులు, తీసుకున్న రుణాల వడ్డీకి కూడా చాలవు. ఇది పూర్తిగా అంకెల గారడీ. ఎవరిని మోసం చేయడానికి ఇలాంటి బడ్జెట్ ప్రవేశపెట్టారు?.

– రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి





దడ పుట్టిస్తున్న ధరలు

- రాష్ట్రంలో నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని సామాజిక ఆర్థిక సర్వే తెలిపింది. గతేడాది ఏప్రిల్ నుంచి డిసెంబర్ నాటికి దేశీయ వినియోగదారుల ధరల సూచీ 134 పాయింట్లుగా ఉంటే.. మన రాష్ట్రంలో మాత్రం 139 పాయింట్లుగా ఉంది. 2016-17తో పోలిస్తే 2017-18లో ఉల్లిపాయలు, చింతపండు ధరలు భారీగా పెరగ్గా.. కందిపప్పు, ఎండుమిర్చి ధరలు స్వల్పంగా తగ్గినట్లు సర్వే పేర్కొంది. కిలో ఉల్లిపాయల(రెండో రకం) ధరలు రూ.12.71 నుంచి రూ.22.17కి పెరగ్గా.. కేజీ చింతపండు ధర రూ.89.20 నుంచి రూ.107.64కు చేరింది. ఇదే విధంగా బియ్యం, ఇతర నిత్యవసరాల ధరలు కూడా పెరిగాయి.

సామాజిక ఆర్థిక సర్వే 2017-18



రాష్ట్ర జనాభా 5.10 కోట్లు

రాష్ట్ర జనాభా 5.10 కోట్లకు చేరుకున్నట్లు సామాజిక ఆర్థిక సర్వే వెల్లడించింది. 2016-17లో 5,07,43,000గా ఉన్న జనాభా.. గడచిన ఏడాది కాలంలో 0.58 శాతం(2,98,000 పెరుగుదల) వృద్ధితో 5,10,41,000కు చేరుకుందని పేర్కొంది. రాష్ట్రం విడిపోయేనాటికి రాష్ట్ర జనాభా 5,01,51,000గా ఉండగా..ఈ మూడేళ్లలో ఏటా సగటున 2.96 లక్షల చొప్పున జనాభా సంఖ్య 8.90 లక్షలు పెరిగింది.

హామీ 3

ఎన్టీఆర్ సుజల పథకం

రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో మినరల్ ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికీ రూ.2లకే 20 లీటర్ల మినరల్ వాటర్ క్యాన్ సప్లయి చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు.,




సంవత్సరం	కేటాయించింది	ఖర్చుచేసింది
2014-15	5.40 కోట్లు	0
2015-16	11.00 కోటు	19.94
2016-17	00	0
2017-18	100 కోట్లు	22
2018-19	150 కోట్లు	



చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టే నాటికే 3,420 నివాసిత ప్రాంతాల్లో మంచినీటి ప్లాంట్లు ఉన్నాయి. మిగిలిన చోట్ల ప్లాంట్లకు రూ.3,000 కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉంది. ఎన్టీఆర్ సుజల పథకానికి నిధులు కేటాయించలేదు. దాతలు అసక్తి చూపక పోవడంతో 580 మంచినీటి ప్లాంట్లనే ఏర్పాటు చేశారు.

హోంశాఖకు పెంపు.. జీతాలకే సరి




సాక్షి, అమరావతి: హోంశాఖకు పెరిగిన అవసరాలను పట్టించుకోకుండా బడ్జెట్‌లో జరిపిన అరకొర కేటాయింపులు జీతాలకే సరిపోతాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హోంశాఖకు సంబంధించిన కీలక ప్రాజెక్టులకు ఈ బడ్జెట్‌లోనూ మోక్షం లభించలేదు. కేవలం రూ.6,226 కోట్లు కేటాయించారు. అనంతపురం, వైఎస్సార్ జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా నిర్భయ మహిళా పోలీస్ వాలంటీర్ల కోసం రూ.28.71 కోట్లు మంజూరు చేశారు. పోలీసుల సంక్షేమానికి రూ.9.69 కోట్లు మాత్రమే విదిల్చారు. నేరాల నివారణలో ఎంతో కీలకమైన క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ (సీసీటీఎన్)కు రూ.20.70 కోట్లు ఇచ్చారు. రాజధానిలో నిర్మించే ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీకి రూ.10 కోట్లనే ఇస్తున్నట్టు పేర్కొన్నారు. రోడ్డు భద్రతకు నిధులను కేటాయించలేదు. రాష్ట్రంలో వంద మోడల్ పోలీస్‌స్టేషన్‌లు నిర్మిస్తామని ప్రకటించి రెండేళ్లు కావస్తున్నా కేవలం 30 మోడల్ పోలీస్‌స్టేషన్ భవనాలకు మాత్రమే నిధులిచ్చారు. మంగళగిరిలో ఏపీఎస్పీ 6వ బెటాలియన్ వద్ద రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయం నిర్మాణం మినహా ప్రధాన సౌకర్యాలు సమకూరలేదు. రాజధాని ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ (అప్పా) ఏర్పాటు చేయాల్సి ఉంది. మచిలీపట్నం ప్రాంతంలో మెరైన్ అకాడమీ ఏర్పాటుకు రెండేళ్ల క్రితమే స్థల పరిశీలన పూర్తైనా అక్కడ ఒక్క ఇటుక వేస్తే ఒట్టు. అన్ని రాష్ట్రాల్లో హోంగార్డులకు రోజుకు రూ.500లకు పైగా వేతనం ఇస్తుంటే ఏపీలో మాత్రం రూ.400లతో సరిపెడుతున్నారు.

కేటాయింపులేవీ?

సాగునీటి ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం అంతులేని నిర్లక్ష్యం

- బడ్జెట్‌లో రూ.16,978.22 కోట్లు మాత్రమే కేటాయింపు
- కేంద్రం ఇచ్చే నిధులు, రుణాల ద్వారానే సమీకరిస్తారట!
- కీలక ప్రాజెక్టుకు సర్కారు మొండిచేయి
- ఈ ఏడాదే పూర్తి చేస్తామన్న ప్రాధాన్య ప్రాజెక్టులకూ అరకొరే నిధులే
- గోదావరి-పెన్నా అనుసంధానం, వైకుంఠపురం బ్యారేజీ, బీటీపీ, అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల ప్రస్తావనే లేదు



సాక్షి, అమరావతి:

సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న విషయం మరోసారి స్పష్టమైంది. 2018-19 బడ్జెట్‌లో నిధుల కేటాయింపు తీరే ఇందుకు నిదర్శనం. మూడేళ్ల క్రితం ఎంపిక చేసిన 20 ప్రాధాన్య ప్రాజెక్టులను 2018 జూన్‌లోగా పూర్తి చేస్తామని ప్రభుత్వం ప్రచారం చేస్తోంది. 2019 నాటికి మరో 20 ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల ప్రకటించారు. ఈ ఏడాదే నాగార్జునసాగర్ కుడి కాలువకు గోదావరి జలాలను తరలించి గోదావరి-పెన్నా అనుసంధానం తొలి దశను పూర్తి చేస్తామని గొప్పలు పోయారు. కానీ, గురువారం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను పరిశీలిస్తే సర్కారు మాటలన్నీ ఉత్తుత్తివేనని తేలిపోయింది.

ఇలాగైతే పూర్తయ్యేదెలా?

బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టులకు రూ.16,978.22 కోట్లు కేటాయించారు. ఇందులో రూ.15,620.76 కోట్లను మధ్య తరహా, భారీ సాగునీటి ప్రాజెక్టులకు, రూ.905.05 కోట్లను ఏపీఎస్ఐడీసీకి(ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సంస్థ), రూ.452.41 కోట్లను చిన్న నీటిపారుదల రంగానికి కేటాయించారు. గత బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టులకు రూ.12,770 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో 33 శాతం అధికంగా నిధులు ఇచ్చామని ప్రకటించారు. కానీ, ఇందులో పోలవరంతోపాటు పీఎంకేఎస్‌వై కింద ఏడు ప్రాజెక్టులకు కేంద్రం రూ.9,000 కోట్లకుపైగా ఇస్తుందని బడ్జెట్‌లో చూపారు. అంటే రాష్ట్ర ఖజానా నుంచి రూ.7,978.22 కోట్లు మాత్రమే కేటాయించినట్లు స్పష్టమవుతోంది. ఇందులో కూడా అధిక శాతం ఏపీడబ్ల్యూఆర్డీసీ(ఆంధ్రప్రదేశ్ జలవనరుల అభివృద్ధి సంస్థ) ద్వారా రుణంగా సేకరించాలని నిర్ణయించింది. కేంద్రం రూ.9,000 కోట్లు ఇస్తుందని రాష్ట్ర సర్కారు చెబుతున్నా, కేంద్రం ఆ మేరకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు. అలాగే ఏపీడబ్ల్యూఆర్డీసీ సేకరించే రుణం కూడా రూ.3,000 కోట్లకు మించదు. ఈ నేపథ్యంలో సాగునీటి ప్రాజెక్టుల పనులు ఎలా ముందుకు సాగుతాయో ప్రభుత్వానికే తెలియాలి.

మాటల్లోనే ఆర్భాటం..

శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ.350 కోట్లు అవసరం. కానీ, బడ్జెట్‌లో రూ. 250 కోట్లే కేటాయించారు. మహేంద్ర తనయ రిజర్వాయర్‌కు రూ.400 కోట్లు అవసరం కాగా, బడ్జెట్‌లో 80 కోట్లే విదిల్చారు. ఈ రెండు ప్రాజెక్టులను ఈ ఏడాదే పూర్తి చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. నిధుల కేటయింపులను పరిశీలిస్తే పూర్తయ్యే అవకాశాలు కనిపించడం లేదు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కావాలంటే, పెంచిన అంచనా వ్యయం మేరకు కనీసం రూ.2,000 కోట్లు అవసరం. బడ్జెట్‌లో రూ. 334.05 కోట్లే కేటాయించి చేతులు దులుపుకున్నారు. ఈ నిధులు కాంట్రాక్టర్లకు బకాయిలకే సరిపోవు. హంద్రీ-నీవా రెండో దశను ఈ ఏడాదే పూర్తి చేస్తామని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించింది. నిధుల కేటాయింపులో మాత్రం ఆ ఆర్భాటం చూపలేదు. ఈ ప్రాజెక్టుకు రూ.1,500 కోట్లు అవసరం కాగా, రూ.663.75 కోట్లే కేటాయించారు.

అత్తెసరు నిధులేనా?

పీఎంకేఎస్‌వై కింద కేంద్రం నిధులు విడుదల చేస్తేనే పుష్కర, గుండ్లకమ్మ, తోటపల్లి, ముసురుమిల్లి, తాటిపూడి, ఎర్రకాల్వ ప్రాజెక్టు పూర్తవుతాయి. వినియోగ ధ్రువీకరణ పత్రాలు పంపకుండా రాష్ట్ర సర్కారు నిర్లక్ష్యం చేస్తే పైసా కూడా వచ్చే అవకాశం ఉండదు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పూర్తి కావాలంటే మరో రూ.1,100 కోట్లు అవసరం. బడ్జెట్‌లో కేవలం రూ.400 కోట్లు కేటాయించారు.

మహాసంగమం ప్రస్తావనేదీ?

గోదావరి-పెన్నా మహాసంగమం తొలి దశను రూ.4617 కోట్లతో ఈ ఏడాదే పూర్తి చేసి, జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. బడ్జెట్‌లో ఆ పథకానికి పైసా కూడా ఇవ్వలేదు. రాజధానిలో తాగునీటి అవసరాల కోసం 1998 కోట్లతో వైకుంఠపురం బ్యారేజీని యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని ప్రకటించినా.. బడ్జెట్‌లో ఒక్క పైసా కూడా కేటాయించలేదు. అనంతపురం జిల్లాలో భైరవాని తిప్ప ప్రాజెక్టు(బీటీపీ) ఎత్తిపోతల, ఎగువ పెన్నా(అప్పర్ పెన్నార్) ఎత్తిపోతల పథకాలకు రూపాయి కూడా కేటాయించలేదు. ఈ రెండు ఎత్తిపోతల పథకాలను ఈ ఏడాదే పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇవ్వడం గమనార్హం.

ప్రపంచ బ్యాంక్ నిధులు వెనక్కే

నాగార్జునసాగర్ ఆధునికీకరణ కోసం నిధులు ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంకు సిద్ధంగా ఉంది. ప్రపంచ బ్యాంకు రూ.800 కోట్లు ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద రూ.300 కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ, బడ్జెట్‌లో రూ.60.87 కోట్లే విదిల్చింది. ఈ లెక్కన ప్రపంచ బ్యాంక్ నిధులు వెనక్కి వెళ్లడం ఖాయమే. కర్ణాటక పరిధిలో తుంగభద్ర ఎగువ, దిగువ కాలువల ఆధునికీకరణకు రూ.500 కోట్లు అవసరం కాగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.233.94 కోట్లను మాత్రమే కేటాయించింది. కృష్ణా, గోదావరి డెల్టా ఆధునికీకరణ, ఏలేరు ఆధునికీకరణలకు అరకొరగానే నిధులు కేటాయించింది.

మోసకారి బడ్జెట్

పీసీసీ ధ్వజం



కొలనుకొండ శివాజీ

సాక్షి, అమరావతి:

గత బడ్జెట్‌లో కేటాయించిన నిధులను పూర్తిగా ఖర్చు చేయని ప్రభుత్వం 2018-19 బడ్జెట్‌లో కేటాయింపులను మరింత పెంచడం హాస్యాస్పదంగా ఉందని పీసీసీ ప్రధాన కార్యదర్శి జంగా గౌతం, అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజీ విమర్శించారు. 2017-18 బడ్జెట్‌లో రూ.1.56 లక్షల కోట్లు కేటాయిస్తే ఈ ఏడాది రూ.1.91 లక్షల కోట్ల బడ్జెట్ ప్రతిపాదించి ప్రజలను మోసం చేశారని వారు గురువారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. రాష్ట్రాభివృద్ధికి కీలక రంగాలైన వ్యవసాయం, నీటిపారుదల రంగాలకు మొక్కుబడిగా నిధులు కేటాయించారని ఆరోపించారు. నీటి పారుదలకు కేటాయించిన రూ.16,978 కోట్లలో పోలవరం ప్రాజెక్టుకు రూ.9 వేల కోట్లు ఖర్చు చేస్తే మిగిలిన ప్రాజెక్టుల సంగతేంటని ప్రశ్నించారు. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిన ప్రభుత్వం వ్యవసాయ రంగానికి రూ.12,355 కోట్లు మాత్రమే కేటాయించిందని తప్పుపట్టారు. రైతులను ఆదుకునేందుకు సమగ్ర ప్రణాళికేదీ కూడా ప్రకటించలేదన్నారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా గ్రామాల్లో రక్షిత మంచినీటిని అందిస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం ఈ పథకానికి కేవలం రూ.150 కోట్లే కేటాయించడం దారుణమన్నారు.

పోలవరం దక్కేనా?



2018-19 బడ్జెట్‌లో ప్రాజెక్టుకు ప్రత్యేకంగా పైసా కూడా కేటాయించని కేంద్రం

- కేంద్రం నిధులు ఇస్తుందంటూ రాష్ట్ర బడ్జెట్‌లో రూ.8,829.39 కోట్లు కేటాయించిన ప్రభుత్వం
- గతేడాది కూడా లేనిది ఉన్నట్టుగా కనికట్టుగా చేసి రూ.6,889 కోట్లు కేటాయింపు
- కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది రూ.1,582.56 కోట్లే

ఈ పాపం ఎవరిది?

విభజన చట్టం ప్రకారం పోలవరం నిర్మాణ బాధ్యతను కేంద్రానికే అప్పగించి ఉంటే.. నిర్మాణ భారం ఒక్క పైసా కూడా రాష్ట్ర సర్కార్‌పై పడేది కాదు. నిర్మాణ బాధ్యతలను రాష్ట్రానికి అప్పగించేటప్పుడు కేంద్రం విధించిన షరతుల వల్ల ఆదిలోనే రాష్ట్రం ఖర్చు చేసిన రూ.5,135.87 కోట్లను కోల్పోవాల్సి వచ్చింది. విద్యుత్, తాగునీటి ప్రాజెక్టు వ్యయం రాష్ట్ర ప్రభుత్వంపైనే పడింది. అలాగే ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని భారీగా పెంచేయడంపై కేంద్రం నివ్వెరపోయింది. కేంద్రం ఆమోదముద్ర వేయకుంటే రాష్ట్ర ఖజానాపై రూ.45,265.15 కోట్లకుపైగా భారం పడుతుంది. ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం వల్ల కొత్తగా 7.2 లక్షల ఎకరాలకు సాగునీరు, 23.5 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, 540 గ్రామాల ప్రజలకు తాగునీరు, విశాఖకు 23.44 టీఎంసీల నీటిని సరఫరా చేయలేని దుస్థితి నెలకొంది. 960 మెగావాట్ల జలవిద్యుత్ అందుబాటులోకి రాకుండా పోతోంది.

సాక్షి, అమరావతి:

రాష్ట్రానికి వరప్రదాయిని లాంటి పోలవరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధి ప్రశ్నార్థకంగా మారుతోంది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం నుంచి నిధులు వస్తాయన్న అంచనాతో తాజా బడ్జెట్‌లో రూ.8,829.39 కోట్లు కేటాయించింది. అయితే, కేంద్రం నుంచి కచ్చితంగా నిధులు వస్తాయా? అంటే అవునని చెప్పలేని పరిస్థితి. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది కేంద్ర బడ్జెట్‌లో రూ.1,000 కోట్లు కేటాయించారు. కేంద్రం బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నెలన్నర తర్వాత రాష్ట్ర బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టుకు రూ.6,889 కోట్లు కేటాయించారు. ఆ నిధులన్నీ కేంద్రం నుంచే వస్తాయని బడ్జెట్‌లో పేర్కొన్నారు. కానీ, కేంద్రం రూ.1,582.56 కోట్లు మాత్రమే విడుదల చేసింది. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో పోలవరానికి ప్రత్యేకంగా పైసా కూడా కేటాయించలేదు. అయితే, కేంద్రం నుంచి రూ.8,829.39 కోట్లు వస్తాయని చూపి రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. కేంద్రం నుంచి రాకపోతే ఏం చేయాలన్న దానిపై ప్రభుత్వం దగ్గర ఎలాంటి ప్రణాళిక లేకపోవడం గమనార్హం. దీన్నిబట్టి రాష్ట్ర ప్రభుత్వం అంకెల గారడీ చేస్తున్నట్లు స్పష్టమవుతోందని సాగునీటి రంగ నిపుణులు అంటున్నారు. ప్రభుత్వ వైఖరిని పరిశీలిస్తే పోలవరం ప్రాజెక్టు ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేమని పేర్కొంటున్నారు.

పోలవరం కోసం ప్రత్యేక హోదా తాకట్టు

పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తిచేయడానికి ఏ ఇతర జాతీయ ప్రాజెక్టుకు లేని తరహాలో పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పీపీఏ)ని కేంద్రం ఏర్పాటు చేసింది. పీపీఏతో ఒప్పందం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. కానీ, ఒప్పందం చేసుకోకుండా, ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికే అప్పగించాలని సీఎం చంద్రబాబు కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు. ప్రత్యేక హోదాను వదులుకోవడానికి సిద్ధపడటంతో 2016 సెప్టెంబరు 7న పోలవరం నిర్మాణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం అప్పగించింది. నిర్మాణ బాధ్యతలు దక్కిన తర్వాత ప్రభుత్వ పెద్దలు ప్రధాన కాంట్రాక్టర్ ట్రాన్స్‌ట్రాయ్‌ని అడ్డం పెట్టుకుని పనులన్నీ సబ్ కాంట్రాక్టర్లకు అప్పగించి కమీషన్లు వసూలు చేసుకుంటున్నారు.

అన్నీ తప్పుడు లెక్కలే

కేటాయింపుల్లో కొరవడిన చిత్తశుద్ధి ● రుణమాఫీ విషయంలో మళ్లీ దగా ● పీఏసీ చైర్మన్ బుగ్గన ధ్వజం

సాక్షి, హైదరాబాద్:

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వాస్తవ విరుద్ధంగా ఉందని, ఎప్పటి లాగే గొప్పలు చెప్పుకునే తప్పుడు లెక్కలే ఉన్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి దుయ్యబట్టారు. హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బడ్జెట్ కేటాయింపుల్లో చిత్తశుద్ధి కన్పించట్లేదని, ప్రభుత్వం చూపించే ఆదాయంలో స్పష్టత కొరవడిందని విమర్శించారు. రాష్ట్ర విభజన సమస్యల వల్ల ఆదాయం రావట్లేదని గత నాలుగేళ్లుగా చెప్పిన మాటనే మళ్లీ చెప్పడం పరిపాటిగా మారిందన్నారు. 2022 నాటికి ఏపీ దేశంలో 3వ స్థానంలో ఉంటుందని, 2029లో దేశంలోనే ఉన్నత స్థానంలో ఉంటుందని, 2050కి ప్రపంచంలోనే ఉన్నతంగా ఉంటుందని ప్రభుత్వం ఎప్పట్లాగే మళ్లీ చెప్పిందన్నారు. ఇదే అబద్ధాలు గవర్నర్ ప్రసంగంలోనూ చెప్పించారని విమర్శించారు.

పొంతనలేని లెక్కలు

రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరుగుదల జాతీయ ఉత్పత్తినే దాటిపోయిందని చెప్పడం ఎంతవరకు వాస్తవమని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రం ఇబ్బందుల్లో ఉందని చంద్రబాబు చెబుతూనే.. బ్రహ్మాండంగా స్థూల ఉత్పత్తి ఉందనడం ఎంతవరకు సమంజసమన్నారు. ‘‘రాష్ట్ర రెవెన్యూ లోటు 2014-15లో రూ.24 వేల కోట్లని, 2015-16లో రూ.7,300 కోట్లని, 2016-17కు రూ.20,250 కోట్లు అని చెప్పారు. 2017-18 సవరించిన రెవెన్యూ లోటు అంచనా రూ.4,018 కోట్లు అని ప్రభుత్వం తెలిపింది. 2018-19కి ఒక్కసారే రెవెన్యూ ఆధిక్యత రూ.5,235 కోట్లు అని చెప్పారు. అసలీ ఆధిక్యత ఎక్కడ్నుంచీ వచ్చింది?’’ అని ఆయన నిలదీశారు. రూ.5 వేల కోట్ల రెవెన్యూ రాబడిని ఎక్కువగా అంచనా వేసినట్టు కన్పిస్తోందని అనుమానం వెలిబుచ్చారు. కేంద్రప్రభుత్వ గ్రాంట్ ఇన్ ఎయిడ్ కూడా 14 వేల కోట్లు ఎక్కువగా వస్తున్నట్టు చూపించారన్నారు.

చిత్తశుద్ధిలేని కేటాయింపులు

నీటిపారుదలపె కేవలం రూ.14,229 కోట్లు పెట్టారని, పోలవరంకు మాత్రమే రూ.9 వేల కోట్లు కేటాయిస్తున్నట్టు ప్రచారం చేస్తున్నారని బుగ్గన చెప్పారు. పోలవరం నిర్మించాల్సిన బాధ్యత కేంద్రానిదే అయినప్పుడు, దాన్ని చేతుల్లోకి తీసుకుని రాష్ట్రాన్ని ఇబ్బందుల్లో పెట్టడం న్యాయమేనా? అని ప్రశ్నించారు. రాజధాని నగర నిర్మాణానికి రూ.7,741 కోట్లు కేటాయింపు అన్నారని, మూడు పంటలు పండే భూముల్ని తీసుకున్నారు తప్ప..అక్కడ చేసిందేమీ లేదని తప్పుపట్టారు. స్విస్ చాలెంజ్ అన్నది ముడుపులతో కూడినదని విదేశీయులక్కూడా అర్థమైందన్నారు. చిన్న మిషన్ కావాలన్నా బ్యాంకులు ప్రాజెక్టు రిపోర్టు అడుగుతాయన్నారు. అలాంటిది నాలుగేళ్లుగా డీపీఆర్ లేదని, ఇంతవరకు రాజధాని డిజైన్ కూడా ఖాయం కాలేదన్నారు.



పెరిగిన అప్పులు

రాష్ట్ర అప్పులు విపరీతంగా పెంచుతున్నారని, రూ.2 లక్షల కోట్లకుపైగా ఇప్పటికే అప్పులు చేశారని, వడ్డీభారం రూ.15 వేల కోట్లకు చేరిందని ఆయన అంటూ.. ఇలాంటి పరిస్థితుల్లో ఆడంబరాలు అవసరమా? అని ప్రశ్నించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, విద్యా, వైద్యానికి నిధులు కేటాయించాల్సి ఉందన్నారు. భాగస్వామ్య సదస్సులు పెట్టి రూ.లక్షల కోట్లల్లో పారిశ్రామిక పెట్టుబడులు వస్తున్నాయని, లక్షల మందికి ఉపాధి లభిస్తోందని ప్రభుత్వం గొప్పలు చెబుతోందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర జనాభాకంటే ఉద్యోగాల లెక్కలే ఎక్కువ చూపించే వీలుందని ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీ హామీని చంద్రబాబు విస్మరించారన్నారు. లెక్కప్రకారం రూ.82 వేల కోట్లు మాఫీ చేయాల్సి ఉండగా, చంద్రబాబు రూ.24 వేల కోట్లకు కుదించారన్నారు. అందులోనూ రూ.17 వేల కోట్లు మాత్రమే ఇంతవరకు పూర్తి చేశారన్నారు. చంద్రబాబును నమ్మిన రైతులు బ్యాంకులకు రుణాలు చెల్లించకపోవడంతో అయోమయంలో ఉన్నారన్నారు. చంద్రబాబు చేసిన రుణమాఫీ వడ్డీలకు కూడా సరిపోదన్నారు.

సామాజిక ఆర్థిక సర్వే 2017-18

జీవీఏలో తగ్గిన వ్యవసాయం, సేవల వాటా

రాష్ట్ర స్థూల విలువ జోడింపు (జీవీఏ)లో వ్యవసాయం, సేవలు, పరిశ్రమల రంగాల వాటా క్షీణించింది. 2017-18 ఆర్థిక సామాజిక సర్వే విడుదల చేసిన గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2016-17 తుది అంచనాల ప్రకారం జీవీఏలో వ్యవసాయం (అనుబంధ రంగాలు కాకుండా) వాటా 5.93 శాతంగా ఉంటే అది 2017-18లో 5.38 శాతానికి తగ్గుతుందని అంచనా వేసింది. కానీ వ్యవసాయ అనుబంధ రంగాలు అంటే.. చేపలు, హార్టికల్చర్ వంటి వాటిని కూడా పరిగణనలోకి తీసుకుంటే జీవీఏలో వ్యవసాయం, దాని అనుబంధ రంగాల వాట 32.75 శాతం నుంచి 34.37 శాతానికి పెరగడం గమనార్హం. ఇదే సమయంలో సేవల రంగం వాటా 44.38 శాతం నుంచి 43.55 శాతానికి, పరిశ్రమల వాట 22.87 శాతం నుంచి 22.09 శాతానికి తగ్గినట్లు సర్వే పేర్కొంది. 2016-17లో రూ. 6,34,742 కోట్లుగా ఉన్న జీవీఏ 2017-18లో 15.9 శాతం పెరిగి రూ.7,35,709 కోట్లకు చేరుతుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. ఇదే సమయంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీవీఏకి పన్నుల ఆదాయం కలిపి దానిలోంచి సబ్సిడీలు తీయగా వచ్చే విలువ) రూ.6,95,491 కోట్ల నుంచి రూ.8,03,873 కోట్లకు చేరనుంది.



హామీ 4


రైతు రుణమాఫీ

బేషరతుగా మాఫీ

చంద్రబాబు రుణాలు కట్టొద్దు అన్నందుకు రైతులు ఇవాళ ఏడాదికి 16,000 కోట్లు వడ్డీ కడుతున్నారు. వడ్డీలో పావువంతు కూడా ఇవ్వని దుస్థితి.



సంవత్సరం	ఇచ్చింది
2014–16	రూ.10,867 కోట్లు
2016–17	గతంలో కేటాయించినవే విడతలవారీగా జమ చేశారు..
2017–18	రూ.3,069 కోట్లు
2018–19	రూ.4,100 కోట్లు



రుణమాఫీ కింద విడుదలైన అరకొర డబ్బులు వడ్డీ బకాయిలకే సరిపోలేదు. రుణమాఫీ జరగక రైతులకు బ్యాంకులు కొత్తగా రుణాలు ఇవ్వడం లేదు. వడ్డీ లేని రుణాలు అసలే ఇవ్వడం లేదు.


కర్నూలులో నాటి అసెంబ్లీ

1953

ఆంధ్రరాష్ట్ర తొలి బడ్జెట్ లోటు రూ. 51.58 లక్షలు

రాష్ట్ర ఆదాయం రూ. 11.82 కోట్లు

ఆరు నెలల ఖర్చు రూ. 12.34 కోట్లు

3.75 కోట్లు — రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉండటంతో అభివృద్ధి ప్రణాళికల నిర్వహణకు రూ. 3.75 కోట్ల రుణం కావాలని ఆనాటి ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

తెన్నేటి తొలి ప్రసంగం



1953 అక్టోబర్ 1వ తేదీన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత తొలి బడ్జెట్‌ను నాటి ఆర్థిక మంత్రి తెన్నేటి విశ్వనాథం డిసెంబర్ 28న అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. 31 పేజీలున్న బడ్జెట్ ప్రసంగాన్ని ఆయన గంట వ్యవధిలో పూర్తి చేశారు. మద్రాసు రాష్ట్రంలో 1953-54కి సంబంధించిన బడ్జెట్‌లో ఆంధ్ర రాష్ట్రానికి మొదటి 6 నెలలకు అవసరమైన ఖర్చు మాత్రమే మంజూరు చేశారు. దీంతో మిగతా ఆర్నెళ్ల బడ్జెట్‌ను తరువాత ప్రవేశపెట్టారు. అప్పుడు ఆంధ్ర రాష్ట్రంలో 11 జిల్లాలే ఉండేవి. ప్రకాశం (1970), విజయనగరం (1979) జిల్లాలు తరువాత ఏర్పడ్డాయి. వరదల బారిన పడ్డ ఉభయ గోదావరి జిల్లాల్లో బాధితులకు పరిహారం చెల్లించేందుకు బడ్జెట్‌లో రూ.20 లక్షలు కేటాయించారు. కూలిన గుడిసెలకు రూ.30 చొప్పున అందచేశారు.

ఏయూలో అసెంబ్లీ..

ఆంధ్ర రాష్ట్రం ఏర్పడ్డాక శాసనసభ తొలి వేసవి సమావేశాలు విశాఖపట్నంలోని టీఎల్ఎన్ సభలో 1954 మే నెలలో జరిగాయి. ఆంధ్ర యూనివర్సిటీలో ఈ సమావేశాలు నిర్వహించినప్పుడు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ముఖ్యమంత్రిగా ఉన్నారు.

వ్యవసాయం... మాటల తాయిలం



సాక్షి, అమరావతి

కరువు కాటకాలతో, గిట్టుబాటుకాని ధరలతో కష్టాల సాగు చేస్తున్న రైతులకు కనీస భరోసా కల్పించకుండానే 2022 నాటికి రైతు ఆదాయం రెట్టింపు చేస్తామంటూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాటలతో గారడీ చేశారు. 2018–19 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఆయన గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఏ మాత్రం చాలీచాలని నిధులతో ఆదాయం రెట్టింపు ఎలా సాధ్యమో మాత్రం వివరించలేదు. వ్యవసాయానికి వరుసగా ఐదో ఏడు ప్రత్యేక బడ్జెట్లు పెట్టినా ప్రభుత్వం ఏ ప్రత్యేకతనూ చాటులేకపోయింది. కొత్త పథకాలు లేవు, నిధుల కేటాయింపులు లేవు. జీత భత్యాలకు, ఇతర వ్యయానికి వినియోగించే రెవెన్యూ వ్యయం పోనూ పెట్టుబడులకు, మౌలికసదుపాయాల కల్పనకు కేవలం రూ.467.38 కోట్లు మాత్రమే మిగలడం గమనార్హం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2017–18) వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.18,214 కోట్లు కేటాయిస్తే వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2018–19) రూ.19,070.36 కోట్లు కేటాయించారు. అంటే మొత్తం పెంపు రూ.856 కోట్లకు మించలేదు. ఈపాటి నిధులతో 2022 సంవత్సరం నాటికి రైతుల ఆదాయం రెట్టింపు ఎలా అవుతుందని వ్యవసాయ రంగ నిపుణులు ప్రశ్నిస్తున్నారు. వడ్డీ లేని రుణాలకు గత నాలుగేళ్లుగా రూ.172 కోట్లు, పావలా వడ్డీకి రూ.5 వేల కోట్లు కేటాయిస్తున్నా ఇంతవరకు వాటిని బ్యాంకులకు జమ చేసిన దాఖలాలు లేవు.ఫలితంగా రైతులు ప్రత్యేకించి చిన్న, సన్నకారు, కౌలు రైతులకు వడ్డీలేని పంట రుణాలు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన 2014–15 సంవత్సరానికున్న బకాయిలను వచ్చే ఆర్థిక సంవత్సరంలో చెల్లించేందుకు రూ.57 కోట్లను కేటాయించారంటే ఈ ప్రభుత్వానికి కౌలు, చిన్న, సన్నకారు రైతుల పట్ల ఉన్న శ్రద్ధ ఏపాటిదో అర్థమవుతోంది.

వ్యవసాయ పరిశోధనలపైనా చిన్నచూపే..

వ్యవసారంగం అభివృద్ధికి అవసరమైన పరిశోధనలకు కూడా కేటాయింపులు ఏ మాత్రం పెంచలేదు. పైగా తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయానికి గతంలో కంటే రూ.23 కోట్ల మేర నిధులు తగ్గాయి. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు ఎలాంటి కేటాయింపులు లేవు. రూ.5 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని నాలుగేళ్లుగా ఊదరగొడుతున్నా ఈసారీ పైసా విదల్చలేదు. మొక్కజొన్న, పత్తి, చెరకు, వేరుశనగ పంటల్లో ఉత్పాదకత పెరిగిందని ఘనంగా చెప్పుకున్న మంత్రి ఆయా పంటలకు కనీస మద్దతు ధర లేక ఆందోళనతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంగతి గురించి కనీస ప్రస్తావన చేయలేదు. చేస్తున్నాం, యోచిస్తున్నాం, ప్రతిపాదనలో ఉన్నాయి, ఎంవోయూలు కుదిరాయన్నవే ఎక్కువగా ఉన్నాయి తప్ప అమల్లోకి వచ్చినవి ఏమిటో చెప్పలేదు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ (ఐఐపీఎం)ను కృష్ణా జిల్లా గన్నవరంలో ఏర్పాటు చేస్తున్నామని గత బడ్జెట్‌లో చెబితే ఈసారి పది కోట్లు కేటాయించామని చెప్పి సరిపెట్టారు. ఇలా ప్రతి ఒక్కటీ తూతూ మంత్రపు ప్రస్తావనలే తప్ప ఇది చేస్తామనే భరోసా ప్రకటించకపోవడం ఈ బడ్జెట్ లోపమన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం రూ.11.83 కోట్ల కేటాయింపుతో మార్కెటింగ్ శాఖకు ఏం మౌలికవసతులు సమకూర్చుతారని ప్రశ్నిస్తున్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు ప్రతిపాదించిన కేటాయింపుల్లో రుణమాఫీ, ఉచిత విద్యుత్ బకాయిలు, ఉపాధి హామీ పనుల అనుసంధానికి కేటాయింపులు పోను మిగిలింది దాదాపు శూన్యమే.

సాగు విస్తీర్ణం తగ్గితే ఉత్పత్తి ఎలా పెరిగిందో?

2014–15లో 160.03 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయితే ఆ తర్వాత ఎన్నడూ ఆ స్థాయిలో దిగుబడి రాలేదు. నిజానికి మూడేళ్లుగా సాగు విస్తీర్ణం తగ్గుతూ వస్తోంది. ఈ ఏడాది 20 శాతం విస్తీర్ణం తగ్గినట్టు అనధికార లెక్కలు చెబుతుండగా అటువంటి పరిస్థితుల్లో ఉత్పత్తి ఎలా పెరుగుతుందని రైతు సంఘాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. మత్స్యరంగంలో వచ్చిన పెరుగుదలను, రాబడిని వ్యవసాయ రంగ అభివృద్ధిలో చూపి రైతుల్ని మభ్యపెట్టడం సరికాదని వాదిస్తున్నాయి. మొత్తం మీద ఈ బడ్జెట్ రైతులకు భరోసా ఇవ్వలేక పోయింది.

నిధులివ్వకనే రైతు ఆదాయం రెట్టింపు చేస్తామంటూ గొప్పలు

- సాగు కష్టాలు, గిట్టుబాటు ధరల గురించి ప్రస్తావించని వైనం
- కొత్త పథకాలూ లేవు, కేటాయింపులూ లేవు
- గత ఏడాది కన్నా రూ.856 కోట్లే పెంపు
- అరకొర నిధులతో రైతుల ఆదాయం రెట్టింపు ఎలా?
- వడ్డీ బకాయిలు చెల్లించలేక రైతుల ఇక్కట్లు
- 2014–15 బకాయిలకు ఇప్పుడు రూ.57 కోట్లు కేటాయిస్తారా?
- సాగు విస్తీర్ణం తగ్గినా ఉత్పత్తి పెరిగిందని తప్పుడు లెక్కలు
- అదెలా సాధ్యం అంటున్న రైతు సంఘాలు

కౌలు రైతుకు మరోసారీ అరకొరే

గత ఏడాది పంటల రుణాల కింద రూ.63 వేల కోట్లు ఇవ్వగా అందులో కౌలు రైతులకు దక్కింది కేవలం రూ 2,346 కోట్లే. అంటే కేవలం 3.7 శాతం అని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ధ్వజమెత్తింది. సాగు భూమిలో 80 శాతం పంటలు పండించేది కౌలు రైతులే అయినా రుణమాఫీలో తీవ్ర అన్యాయం జరిగినా సవరించే ప్రయత్నం ఈ బడ్జెట్‌లోనూ జరగలేదు. రైతులకు కావాల్సింది రుణమాఫీ, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు. కాని ఇవేమీ బడ్జెట్‌లో లేవు. గత బడ్జెట్‌లో గొర్రెలు, మేకల పెంపకందారులకు లక్ష రూపాయల విలువైన గొర్రెల యూనిట్‌ను మంజూరు చేస్తామని ప్రకటించినా అది ఏమైందో ప్రస్తావనే లేదు.



వ్యవసాయ బడ్జెట్‌లోని విశేషాలు ఇవి..
రూ.19,070 కోట్లతో వ్యవసాయ బడ్జెట్

రెవెన్యూ వ్యయం	రూ.18,602 కోట్లు
పెట్టుబడి వ్యయం	రూ.468.38 కోట్లు
వ్యవసాయానికి	రూ.7,607.49 కోట్లు
ఉద్యాన శాఖకు	రూ.1,517.88 కోట్లు
పట్టు పరిశ్రమకు	రూ.175.12 కోట్లు
పశు సంవర్థక శాఖకు	రూ.1,223.40 కోట్లు
మత్స్యరంగానికి	రూ.386 కోట్లు
మార్కెటింగ్ శాఖకు	రూ.11.83 కోట్లు
సహకార రంగానికి	రూ.208.11 కోట్లు
ఉచిత విద్యుత్ చెల్లింపులకు	రూ.2,500 కోట్లు
వ్యవసాయానుబంధ	
ఉపాధి హామీ పనులకు	రూ.4,730 కోట్లు
సూక్ష్మపోషకాల సవరణకు	రూ.60 కోట్లు
రుణమాఫీ కోసం	రూ.4,100 కోట్లు
వేరుశనగ విత్తనాలకు	90 శాతం రాయితీ
మెగా సీడ్‌పార్క్‌కు	రూ.100 కోట్లు
పావలా వడ్డీ రుణాలకు	రూ.5.44 కోట్లు
చంద్రన్న రైతు క్షేత్రాలకు	రూ.15 కోట్లు
ప్రధాని ఫసల్ బీమా యోజన	రూ.485 కోట్లు
రైతులకు వడ్డీ లేని రుణాలకు	రూ.172 కోట్లు



- మొక్కజొన్న ఉత్పత్తిలో దేశంలో ఏపీ రెండో స్థానం
- వరి ఉత్పత్తిలో దేశంలో మూడో స్థానంలో ఏపీ
- బత్తాయి ఉత్పతిలో ద్వితీయ స్థానం
- రసాయన ఎరువుల వాడకంలో దేశంలో ఆరో స్థానం
- రైతులకు 100 శాతం రాయితీతో సూక్ష్మపోషకాల పంపిణీ
- నాణ్యమైన విత్తనాల సరఫరా కోసం ఆధార్ అనుసంధానం
- రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు అగ్రిటెక్ ఏర్పాటు

2022 నాటికి రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తాం

వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



సాక్షి, అమరావతి:

వ్యవసాయం, అనుబంధ రంగాలకు వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.19,070 కోట్లతో వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గురువారం రాష్ట్ర అసెంబ్లీకి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.18602.98 కోట్లు కాగా 467.38 కోట్లు పెట్టుబడి వ్యయం. రైతు సంక్షేమం, పంటల ఉత్పాదక పెంపే లక్ష్యంగా ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు. 2022 నాటికి రైతు ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా తాము పని చేస్తున్నట్టు వివరించారు. రూ.10 వేల ఆదాయం కింద ఏమేమీ పనులు చేస్తారంటే.. భూమిని అభివృద్ధి చేయడం, సారవంతం చేయడం, భూగర్భ జలాలను పెంచి పంటను కాపాడడం, సేంద్రీయ ఎరువులను ప్రోత్సహించడం, పంట మార్పిడి కింద పండ్ల తోటల పెంపకాన్ని విస్తరించడం, గ్రామీణ గిడ్డంగుల నిర్మాణం, చేలకు బాటలు వేయడం, వాటర్‌షెడ్‌ల నిర్మాణం వంటి పనులు చేపడతారు.

98,278 మంది కౌల్దార్లకే రుణాలు

రాష్ట్రంలో అధికారిక లెక్క ప్రకారమే 17 లక్షల మంది కౌలు రైతులుంటే 7.25 లక్షల మంది కౌల్దార్లకు రుణ అర్హత పత్రాలు ఇచ్చారు. సహకార బ్యాంకుల ద్వారా 98,278 మందికి గత డిసెంబర్ వరకు రూ.391.36 కోట్ల రుణాలు ఇచ్చామని మంత్రి చెప్పారు. విదేశీ సహాయక నిధులతో ఏపీ కరవు నివారణ ప్రాజెక్టును రాయలసీమతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలో, ప్రపంచ బ్యాంకు నిధులతో ఏపీ ఇంటిగ్రేటెడ్ ఇరిగేషన్, అగ్రికల్చరల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్టును, జపాన్ ఇంటర్నేషనల్ కో ఆపరేషన్ ఏజెన్సీ సహకారంతో వ్యవసాయ యంత్రాల శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ ఆక్వా హబ్‌గా మారుస్తామన్నారు. మూడు వ్యవసాయ విశ్వవిద్యాలయాలయు రూ.700.12 కోట్లు కేటాయించారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి రూ.395 కోట్లు, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయానికి రూ.175.12 కోట్లు, శ్రీవెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయానికి రూ.130 కోట్లు కేటాయించినట్టు తెలిపారు.

ప్రకృతి సేద్యం ఎలా ఉందంటే..

2022 నాటికి 5 లక్షల హెక్టార్లలో 5 లక్షల మంది రైతులతో ప్రకృతి వ్యవసాయాన్ని చేయిస్తామని మంత్రి చెప్పారు. ఇప్పటికి 66,930 హెక్టార్లలో 1.63 లక్షల మంది వివిధ పంటలను ప్రకృతి సేద్యం ద్వారా చేస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద వ్యవసాయ అనుబంధ రంగాలలో పనులు చేయిస్తామన్నారు.

అప్పుల కుప్ప



- రూ.2,49,435 కోట్లకు చేరిన అప్పులు
- తలసరి అప్పు రూ. 49,887
- ఏడాది కాలంలో రూ.6,682 పెరుగుదల

సాక్షి, అమరావతి:

రాష్ట్రం అప్పుల కుప్పగా మారుతోంది. ఏడాదికేడాదికి రాష్ట్ర ప్రభుత్వం అప్పుల చేయడం పెంచుతూ పోతుండడంతో ఈ పరిస్థితి నెలకొంది. అదే తరహాలో రాష్ట్ర తలసరి అప్పు కూడా పెరిగిపోతోంది. 2018–19 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రాష్ట్ర అప్పులు మొత్తం రూ.2,49,435.37 కోట్లకు చేరనున్నాయని బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు స్పష్టం చేశారు. గత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రవేశపెట్టిన నాటికి తలసరి అప్పు రూ.43,205 ఉండగా ఇప్పుడు అది రూ.49,887లకు చేరుకుంది. అంటే ఏడాది కాలంలో రూ.6,682 మేర తలసరి అప్పు పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులను ఆస్తుల కల్పనకు కాకుండా ఇతర రెవెన్యూ వ్యయానికి ఖర్చు చేస్తుండడంతో అప్పులు పెరిగిపోతున్నాయి.

ఆర్థిక సంవత్సరం	మొత్తం అప్పు (కోట్లలో)	రాష్ట్రస్థూల ఉత్పత్తిలో అప్పు శాతం
2014-15	1,48,743.45	28.25
2015-16	1,73,853.60	28.50
2016-17	2,01,314.04	28.79
2017-18 సవరించిన అంచనా	2,25,234.04	28.40
2018-19 అంచనా	2,49,435,37	28.66

సామాజిక ఆర్థిక సర్వే 2017-18



తలసరి ఆదాయం రూ. 1,42,054

ప్రస్తుత ధరలను పరిగణనలోకి తీసుకొని లెక్కిస్తే రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం 2017–18కి రూ.1,42,054కు చేరుతుందని ఆర్థిక సామాజిక సర్వే అంచనా వేసింది. 2015–16లో ఉన్న విలువ రూ.1,23,664తో పోలిస్తే తలసరి ఆదాయంలో 14.87 శాతం వృద్ధి చెందింది. అదే 2011–12 బేస్ ఇయర్ నాటి స్థిర ధరల ప్రకారం లెక్కిస్తే తలసరి ఆదాయం 10.55 శాతం వృద్ధితో రూ.96,374 నుంచి రూ.1,06,545కు చేరింది.

హామీ 5

డ్వాక్రా రుణమాఫీ


బేషరతుగా మాఫీ

డ్వాక్రా సంఘాలు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలన్నీ టీడీపీ అధికారంలోకి రాగానే మాఫీ.



డ్వాక్రా పెట్టుబడి నిధికి కేటాయింపులు (కోట్లలో)

సంవత్సరం	బడ్జెట్	ఖర్చు చేసింది
2014-15	-	-
2015-16	1,000	2,660
2016-17	1,100	2,300
2017-18	1,600	2,740
2018-19	1,700	



రుణమాఫీ హామీని పక్కన పెట్టారు. ప్రతి మహిళకు పది వేల చొప్పున మూడు విడతలుగా పెట్టుబడి నిధిగా ఇస్తామన్నారు. డ్వాక్రా రుణమాఫీకి చేయడానికి 14,204 కోట్లు కేటాయించాల్సి ఉంది.

- రూ. 14,204 కోట్ల మేర సంఘాలకు జీరో వడ్డీ డబ్బులు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది.

'ఎన్టీఆర్ సుజల'పై చిన్నచూపు

సాక్షి, అమరావతి: టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ పేరుతో ప్రవేశ పెట్టిన ఎన్టీఆర్ సుజల పథకానికి చివరి బడ్జెట్‌లోనూ ప్రభుత్వం న్యాయం చేయలేదు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ రూ.2కే 20 లీటర్ల మినరల్ వాటర్ సరఫరా చేయాల్సి ఉంది. ఇంటింటికీ ఈ పథకం అమలు చేయాలంటే దాదాపు రూ.3,000 కోట్లు ఖర్చవుతుందని అంచనా. అయితే ప్రభుత్వం ఇప్పటి వరకు కేవలం రూ.45 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. వచ్చే ఆర్థిక సంవత్సరం రూ.402 కోట్లతో 7,787 నివాస ప్రాంతాలకు 103 క్లస్టర్ తరహాలో సుజల మినరల్ ప్లాంట్లు ఏర్పాటు చేసి మంచినీరు అందిస్తామని మంత్రి లోకేశ్ పలుమార్లు ప్రకటించారు. అయితే మంత్రి ప్రకటన చేసిన మేరకైనా బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు జరగలేదు. ఇదిలా ఉండగా.. 561 సీపీడబ్ల్యూఎస్ (కాంప్రహెన్సివ్ ప్రొటెక్టెడ్ వాటర్ స్కీం) ద్వారా రాష్ట్రంలో 11,548 నివాస ప్రాంతాలకు మంచినీరు సరఫరా చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఆయా పథకాల నిర్వహణకే ఏటా రూ.338 కోట్లు అవసరం. నిధుల్లేక మంచినీటి పథకాల నిర్వహణ బాధ్యతల నుంచి జిల్లా పరిషత్‌లు తప్పుకున్నాయి. దీంతో వాటి నిర్వహణ లోపభూయిష్టంగా కొనసాగుతోంది. మంచినీటి పథకాల నిర్వహణకు ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.172 కోట్లే కేటాయించడం గమనార్హం.

మాఫీ మాయ!

- రైతుల మొత్తం రుణాలు రూ.87,612 కోట్లు
- ఇప్పటి దాకా ఇచ్చింది పావు వంతు వడ్డీకి కూడా చాలని వైనం
- రూ.24,500 కోట్లు మాఫీ చేశామని గొప్పలు
- కాకి లెక్కలతో బురిడీ..



సాక్షి, అమరావతి : ఈ ప్రభుత్వంలో ఇదే చివరి బడ్జెట్.. ఇంకేం సాయం చేస్తారు? ఈ సర్కారు చెప్పిందేమిటి? చేసిందేమిటి? అని అన్నదాతలు నిప్పులు చెరుగుతున్నారు. అధికారంలోకి రాగానే రైతన్నల పంట రుణాలు రూ.87,612 కోట్లు బేషరతుగా మాఫీ చేస్తామన్న చంద్రబాబు గద్దెనెక్కగానే మాట మార్చారు. అప్పు మాఫీ అవుతుందనే ధీమాతో ఉన్న వారందరికీ అసలుతో పాటు వడ్డీ కలిపి తడిసి మోపెడైంది. మాఫీ సొమ్ము పావు వంతు వడ్డీకి కూడా సరిపోక ఎక్కడికక్కడ అప్పులు అలానే ఉండిపోయాయి. అప్పు ఎగవేతదారులుగా ముద్ర పడటంతో బ్యాంకుల్లో కొత్త అప్పులు పుట్టక, ఉన్నవి మాఫీ కాక అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. సున్నా వడ్డీకి రుణాలు లభించక బయట అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పంటలు సాగు చేసి అప్పులపాలయ్యారు. కాకి లెక్కలు వేసిన సర్కారు రైతుల రుణాలను రూ.24,500 కోట్లకు కుదించినా, ఆ ఈ మేరకు కూడా మాఫీ చేయలేకపోయింది. ఈ మొత్తాన్ని కూడా విడతల వారీగా చెల్లిస్తామని బాండ్లు పంపిణీ చేసింది. ఏటా బడ్జెట్‌లో అత్తెసరు నిధుల కేటాయింపుతో ఈ మాత్రం హామీని కూడా నిలుపుకోలేకపోయింది. అంకెల గారడి చేసి మాఫీ చేసేశామంటోంది. 2015-16 ఆర్థిక సంవత్సరం వరకు రూ.10,867 కోట్లు ఇవ్వగా, 2017-18లో రూ.3,629 కోట్లు కేటాయించింది. అయితే ఇందులో విడుదల చేసింది మాత్రం రూ.3,069 కోట్లే. ఈ విషయాన్ని వ్యవసాయ బడ్జెట్‌లో ప్రభుత్వమే స్పష్టంగా పేర్కొంది. ఈ నేపథ్యంలో తాజా బడ్జెట్‌లో రుణమాఫీ కింద సర్కారు తేల్చిన అప్పుల ప్రకారమే అనుకున్నా రూ.10,564 కోట్లు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.4,100 కోట్లు మాత్రమే కేటాయించింది. అంటే కోత వేసి.. కాకి లెక్కలు వేసిన సొమ్ములోంచి కూడా రూ.6,464 కోట్ల కేటాయింపులను గాలికి వదిలేసింది. ఈ సొమ్మును ఎలా సర్దుబాటు చేస్తారో చెప్పలేదు. మొత్తంగా సర్కారు చర్యలతో రైతులు కోలుకోలేని ఊబిలో కూరుకుపోయారన్నది స్పష్టమైంది.

ప్రధాన రెవెన్యూ వ్యయం - పెట్టుబడి వ్యయం వివరాలు

ప్రధాన రెవెన్యూ వ్యయం	
ఉద్యోగుల జీతాలు	రూ.39,121 కోట్లు
పెన్షన్ల చెల్లింపు	రూ.15,427 కోట్లు
వడ్డీల చెల్లింపు	రూ.15,076 కోట్లు
వేతనేతర	రూ.7,387 కోట్లు
నిర్వహణ	రూ.1,604 కోట్లు
సబ్సిడీలు అండ్ గ్రాంట్ ఇన్ ఎయిడ్	రూ.68,381 కోట్లు
రైతుల రుణమాఫీ	రూ.4,100 కోట్లు
విద్యుత్ సబ్సిడీ	రూ.2,500 కోట్లు
బియ్యం సబ్సిడీ	రూ.3,140 కోట్లు
సంక్షేమ పథకాల వివరాలు	
ఎస్సీ ఉప ప్రణాళిక	రూ.11,228 కోట్లు
ఎస్టీ ఉప ప్రణాళిక	రూ.4,177 కోట్లు
బీసీ ఉప ప్రణాళిక	రూ.12,200 కోట్లు
కాపు కమ్యూనిటీ సంక్షేమం	రూ.1,000 కోట్లు
ఈబీసీ సంక్షేమం	రూ.700 కోట్లు
బ్రాహ్మణ కార్పొరేషన్	రూ.75 కోట్లు
మైనారిటీ సంక్షేమం	రూ.1,102 కోట్లు
వైశ్య కమ్యూనిటీ	రూ.30 కోట్లు
పెట్టుబడి వ్యయం	
సాధారణ సేవలకు పెట్టుబడి లెక్కలు	రూ.1,021.90 కోట్లు
సాంఘిక సేవలకు పెట్టుబడి లెక్కలు	రూ.4,718.55 కోట్లు
వ్యవసాయ అనుబంధ పెట్టుబడి	రూ.614.95 కోట్లు
గ్రామీణ పెట్టుబడి లెక్కలు	రూ.1,560.15 కోట్లు
సాగునీరు పెట్టుబడి లెక్కలు	రూ.15,915.31 కోట్లు
ఇంధన పెట్టుబడి లెక్కలు	రూ.22.55 కోట్లు
పరిశ్రమల, ఖనిజాల పెట్టుబడి	రూ.1,464.09 కోట్లు
రవాణా పెట్టుబడి లెక్కలు	రూ.2,187.14 కోట్లు
సాధారణ, ఆర్థికసర్వీసు పెట్టుబడి	రూ.1,173.82 కోట్లు

రాబడి / వ్యయం (రూ.కోట్లలో)

రాబడి		వ్యయం	
రెవెన్యూ వసూళ్లు	1,55,507.23	రెవెన్యూ వ్యయం	1,50,271.99
రుణాలు	33,461.06	మూలధన వ్యయం	28,678.49
రుణ వసూళ్లు	500	రుణాల చెల్లింపు	10,851.17
నికర ప్రజాపద్దు	1,591.43	రుణాలు, అడ్వాన్స్‌లు	1,261.96




సంక్షేమానికి పెద్దపీట వేశాం

ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు

- రూ.1.91 లక్షల కోట్లతో శాసన సభలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన మంత్రి
- గతేడాదితో పోల్చితే 21.70 శాతం పెరుగుదల

సాక్షి, అమరావతి: సమసమాజ లక్ష్య సాధన కోసం సంక్షేమ రంగానికి పెద్దపీట వేశామని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ప్రకటించారు. స్థూల ప్రణాళికలు, సూక్ష్మ అమలు.. అనే విధానంతో తాను ప్రవేశపెట్టే వివిధ పథకాలు తమ ప్రభుత్వ ఉద్దేశాలను ద్విగుణీకృతం చేస్తాయని తనకు గట్టి నమ్మకం ఉందన్నారు. సాధ్యమైన ఆదాయ వనరులను మదింపు చేసి, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రావాల్సిన అన్ని బకాయిలు అందుతాయనే ఆకాంక్షతో రెవెన్యూ మిగులు బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న వనరుల అంచనాలను ప్రాధాన్యాలతో సర్దుబాటు చేయడం కష్టమైన చర్యని పేర్కొన్నారు. అన్ని వర్గాల జీవనాన్ని మెరుగుపర్చడమే ప్రభుత్వ పథకాల ముఖ్యోద్దేశమని ఉద్ఘాటించారు. 2018-19 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.1,91,063.61 కోట్లతో రాష్ట్ర బడ్జెట్‌ను మంత్రి యనమల రామకృష్ణుడు గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. 2017-18 ఆర్థిక సంవత్సరంతో పోల్చితే బడ్జెట్ 21.70 శాతం పెరిగిందని



శాసనసభలో గురువారం బడ్జెట్ ప్రసంగాన్ని చదువుతున్న ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు

వివరించారు. మొత్తం 52 పేజీల బడ్జెట్ ప్రసంగాన్ని సరిగ్గా మధ్యాహ్నం 11.29 గంటలకు ప్రారంభించి, 12.55కు పూర్తిచేశారు.

అబ్దుల్ కలాం మాటలతో..

'ఆకాశం వైపు చూడు.. మనం ఒంటరివాళ్లం కాదు. విశ్వమంతా మనకు స్నేహపూరితంగానే ఉంది. కలలు కని పనిచేసే వారికి మంచిని మాత్రమే ఇస్తుంది' అన్న మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఆంగ్ల కొటేషన్‌తో మంత్రి యనమల బడ్జెట్ ప్రసంగాన్ని ఆరంభించారు. మధ్య మధ్యలో జాతిపిత మహాత్మాగాంధీ, మహాత్మా జ్యోతీబా పూలే, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, స్వామి వివేకానంద, రవీంద్రనాథ్ ఠాగూర్‌లతో పాటు అమెరికన్ తత్వవేత్త జాన్ రాల్స్, ప్రఖ్యాత ఆంగ్ల చరిత్రకారుడు జాన్ డాల్బర్గ్ - యాక్టన్ తదితరుల స్ఫూర్తిదాయక కొటేషన్లను ఇంగ్లిష్‌లోనే చదివారు. 'కేంద్రం నుంచి స్పందన కరువైనప్పటికీ మా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను 2022 నాటికి దేశంలో ఉత్తమ రాష్ట్రంగా.. 2029 నాటికి ప్రపంచంలోనే ఉత్తమ రాష్ట్రంగా.. అంతిమంగా 2050 నాటికి ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించే కేంద్రంగా రూపొందించడానికి కట్టుబడి ఉంది. వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం కేటాయింపులు పెంచాం. వైశ్యుల సంక్షేమం కోసం ఈ బడ్జెట్‌లో రూ.30 కోట్లు, కాపుల సంక్షేమం కోసం రూ.వెయ్యి కోట్లు కేటాయించాం. కౌమార దశలోని బాలికల జీవన విధాన నైపుణ్యాలు పెంచే సబల పథకాన్ని శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, ప్రకాశం, వైఎస్సార్ కడప జిల్లాలకు విస్తరిస్తాం. ఉద్యోగులకు మరో విడత కరువుభత్యాన్ని త్వరలో విడుదల చేయనున్నాం. భవిష్యత్తులో చెల్లించాల్సిన కరువు భత్యం కిస్తులను తగు సమయంలో విడుదల చేస్తాం. పదో వేతన సవరణ కింద ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను చెల్లించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది..' అని మంత్రి యనమల వివరించారు.

బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యమైన అంశాలు..

- 'బడికొస్తా' కార్యక్రమం కింద ఎనిమిదో తరగతి విద్యార్థినులకు కూడా సైకిళ్ల పంపిణీ.
- మధ్యాహ్న భోజన పథకానికి డైట్ చార్జీల పెంపు. వారానికి మూడు కోడిగుడ్లకు బదులు అయిదు సరఫరా.
- పంటలకు సముచిత ధరలు కల్పించడం కోసం మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ ఏర్పాటు యోచన.
- ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రుణమాఫీకి రూ.4100 కోట్లు.
- 10 లక్షల పశువులకు బీమా వర్తింపజేయడం కోసం రూ.50 కోట్లతో కొత్త పథకం.
- నిత్యావసర వస్తువుల ధరల స్థిరీకరణకు చర్యలు.. ఇందుకోసం పౌర సరఫరాల కార్పొరేషన్‌కు అదనపు కేటాయింపులు.
- సమతుల్య, సమానమైన, వికేంద్రీకృత, పారిశ్రామికాభివృద్ధి సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.
- ఎలక్ట్రానిక్ క్లస్టర్ల ద్వారా రెండు లక్షల మందికి ఉపాధి అవకాశాలు.
- ఎలాంటి సంఖ్యా పరిమితి లేకుండా దివ్యాంగులకు పింఛన్లు.
- స్వయం సహాయక సంఘాల మహిళలు, కౌమార బాలికలకు శానిటరీ నాప్‌కిన్ల సరఫరాకు రూ.వంద కోట్లు.
- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలివ్వాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది.
- శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో మూత్రపిండాల బాధితులకు వైద్య సేవల కోసం 14 డయాలసిస్ యూనిట్ల ఏర్పాటు.

ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా లేదు



"ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా లేదు. ఈ బడ్జెట్‌లో కేటాయింపులను చూస్తే ఎవరికైనా ఆంధ్రప్రదేశ్ ధనిక రాష్ట్రంగా కనిపిస్తుంది. కులాల వారీగా కేటాయింపులు జరిపారు. కచ్చితంగా ఇది ఎన్నికల బడ్జెట్. వెనుకబడిన జిల్లాల అభివృద్ధి గురించి ఈ బడ్జెట్‌లో కనీసం ప్రస్తావన కూడా లేకపోవడం దారుణం"

- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమ్ముల శ్యాంకిషోర్

బడ్జెట్.. ఎవరు ఎన్ని సార్లు?



సార్లు	పేర్లు
16	కొణిజేటి రోశయ్య
11	యనమల
9	కాసు బ్రహ్మానందరెడ్డి
4	అశోక్ గజపతిరాజు, పి.మహేంద్రనాథ్, పి.రాజారాం, ఆనం రామనారాయణరెడ్డి
3	పి.రంగారెడ్డి
2	బెజవాడ గోపాలరెడ్డి, మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డి, ఎస్.సంతోష్‌రెడ్డి, నాదెండ్ల భాస్కరరావు
1	భగవంతరావు, రామచంద్రారెడ్డి, కె.ప్రభాకరరావు, ఎం.రాజయ్య, చంద్రబాబు నాయుడు

హామీ 6

పింఛన్లు
(వృద్ధాప్య, వితంతు, వికలాంగులు)



ప్రతి నియోజకవర్గంలో వృద్ధాశ్రమాలు ఏర్పాటు. వృద్ధులు, వితంతువుల పింఛను రూ. 1000కి పెంపు. వికలాంగుల పింఛను రూ.1500కి పెంచుతాం.

సంవత్సరం	కేటాయించింది	మంజూరు
2014-15	1554.71	3,461.57
2015-16	3717.15	5,447
2016-17	3061.37	5,599.99
2017-18	4,376	6,108
2018-19		

(అంకెలు రూ.కోట్లలో)



రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలోనూ వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయలేదు. బడ్జెట్‌లో కేటాయింపులు జరపలేదు. ప్రభుత్వ సర్వే ప్రకారం.. 2.32 లక్షల ఎస్సీ కుటుంబాలు అర్హత ఉన్నా పింఛను పొందలేకపోతున్నాయని తేలింది. 85 వేల ఎస్టీ కుటుంబాలు పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నాయి.

రైలులో రికార్డులు..

ప్రభుత్వ రికార్డులను కర్నూలుకు భద్రంగా తరలించటంలో అధికారులు కీలక పాత్ర పోషించారు. ఫర్నిచర్, రికార్డులు తరలించేందుకు ప్రత్యేక రైలు ఏర్పాటు చేశారు. ప్రత్యేక కలెక్టర్ సి.నరసింహం, కలెక్టర్ పి.వి.మాధవరావు, ఎస్పీ బి.కల్యాణరావు, సీఎస్ ఒ.పుల్లారెడ్డి తదితరులతో కూడిన అధికారుల బృందం తరలింపు ప్రక్రియను దిగ్విజయంగా పూర్తి చేసింది. వీఐపీల బస కోసం రైల్వే స్టేషన్ ఉన్న తుంగభద్ర ఇండస్ట్రీస్‌కు చెందిన అతిథి గృహాన్ని ప్రభుత్వం తీసుకుంది.

కర్నూలు-నంద్యాల సైకిల్‌పై

కర్నూలు రాజధానిగా ఉండగా అప్పటి కలెక్టర్ శేషాద్రి వద్ద సహాయకుడిగా పని చేసిన నర్సయ్య పంకా ఊపే ఉద్యోగిగా నియమితుడయ్యారు. ఫ్యాన్లులేని కాలంలో బట్టలతో ఏర్పాటు చేసిన పంకాను నర్సయ్య ఊపేవారు. అనంతర కాలంలో నంద్యాల నుంచి తపాలా (ఉత్తరాలు) తెచ్చేందుకు నర్సయ్యను ఉద్యోగిగా నియమించారు. ఉదయమే కర్నూలు నుంచి బయల్దేరి నంద్యాలకు వెళ్లి ఆయన సైకిల్ మీద తపాల్(ఉత్తరాలు) తెచ్చేవారు. కర్నూలు రాజధానిగా ఉన్న సమయంలో ఇప్పుడు ఎల్‌ఐసీ కార్యాలయం ఉండే ప్రాంతంలో కలెక్టర్ క్యాంప్ ఆఫీసు ఉండేది.


సాంఘిక సంక్షేమానికి రూ.4,278 కోట్లు

- నిధులు పెంచినా, ఖర్చులో వెనకడుగే..
- గతేడాది మిగిలిపోయిన దాదాపు రూ. 1,206 కోట్లు
- అన్ని సంక్షేమ శాఖల్లోనూ ఇదే పరిస్థితి

సాక్షి, అమరావతి

సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం 2018-19 బడ్జెట్‌లో రూ. 4,278.78 కోట్లు కేటాయించింది. గతేడాదితో పోలిస్తే సాంఘిక సంక్షేమానికి ఎక్కువ నిధులు కేటాయించినా, వీటిని పూర్తి స్థాయిలో ఖర్చు చేయాల్సి ఉంది. గతేడాది బడ్జెట్‌లో ప్రభుత్వం రూ. 3,692.43 కోట్లు కేటాయించగా 2,485.94 కోట్లు మాత్రమే ఖర్చుచేసింది. అంటే రూ. 1,206.49 కోట్లు మిగిలిపోయాయి. అయితే ప్రస్తుత బడ్జెట్‌లో ఉపకార వేతనాల చెల్లింపుల్లో నిధుల కొరత ఊసెత్తలేదు. ఏపీ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీలో ఉన్న 188 విద్యాసంస్థలకు రూ.1,050 కోట్లు కేటాయించారు. షెడ్యూల్డ్ కులాల ఆర్థిక మద్దతు పథకాలకు రూ. 901 కోట్లు సబ్సిడీగా కేటాయించారు. చర్మకారుల జీవనోపాధికి రూ. 60 కోట్లు, లిడ్‌క్యాప్‌కు రూ. 40 కోట్లు, డప్పు కళాకారుల పెన్షన్‌కు రూ. 12 కోట్లు కేటాయించారు. ఎస్సీ కాంపొనెంట్ కింద రూ. 9,847 కోట్లు కేటాయించారు. ఎస్సీ కాలనీలను అనుసంధానించే రోడ్లకు రూ. 452 కోట్లు కేటాయించారు. చంద్రన్న పెళ్లికానుక పథకంలో భాగంగా ఎస్సీలకు రూ. 100 కోట్లు కేటాయించారు. భూమి కొనుగోలు పథకానికి రూ. 100 కోట్లు కేటాయించారు.


సాంఘిక సంక్షేమ కేటాయింపులు, ఖర్చులు (రూ.కోట్లలో)



నిధుల వినియోగంలో అలసత్వం

సాంఘిక సంక్షేమ శాఖలో బడ్జెట్‌లో కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించడం లేదు. అద్దె ఇళ్లలో నడుస్తున్న సంక్షేమ హాస్టల్ భవనాలను కొత్తగా నిర్మించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది. వసతి గృహాలను గురుకులాల్లో విలీనం చేసిన చోట అదనపు గదులు నిర్మించడంలో ప్రభుత్వం విఫలమైంది. ఎస్సీ ఆర్థిక సహకార సంస్థ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఇస్తున్న రుణాల పంపిణీ కార్యక్రమం కూడా సక్రమంగా జరగట్లేదు. నిధులు ఉన్నా ఖర్చు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది.

గిరిజన సంక్షేమ కేటాయింపులు, ఖర్చులు (రూ.కోట్లలో)



గిరిజన సంక్షేమానికి రూ. 2,129 కోట్లు

గిరిజన సంక్షేమం కోసం ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 2,129.12 కోట్లు కేటాయించింది. ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణాలకు రూ. 250 కోట్లు కేటాయించింది. అలాగే రెసిడెన్షియల్ స్కూళ్లకు రూ.670 కోట్లు, ఎస్టీ కార్పొరేషన్‌కు రూ.260 కోట్లు, గిరిజన పౌష్టికాహారం కోసం రూ.40 కోట్లు కేటాయించింది. ఐటీడీఏల్లో మార్కెటింగ్ స్టోరేజ్ మౌలిక సదుపాయాల కోసం రూ.50 కోట్లు ఇచ్చింది. అయితే గతేడాది కేటాయింపుల్లో గిరిజన హాస్టల్స్‌ను రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చిన చోట భవనాలు నిర్మిస్తామన్న హామీని ప్రభుత్వం విస్మరించింది.

మైనార్టీ సంక్షేమ కేటాయింపులు, ఖర్చులు (రూ.కోట్లలో)



మైనార్టీలకు పెరిగిన బడ్జెట్

మైనార్టీల సంక్షేమానికి ఈ బడ్జెట్‌లో నిధులు పెరిగాయి. ప్రస్తుత బడ్జెట్‌లో మైనార్టీ సంక్షేమానికి రూ. 1,101.90 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. మైనార్టీ విదేశీ విద్యకు రూ. 30 కోట్లు కేటాయించారు. దుల్హన్ పథకానికి రూ.80 కోట్లు, ఇమామ్స్, మౌజన్స్‌కు ప్రోత్సాహకాల కోసం 75 కోట్ల రూపాయలు కేటాయించారు. బ్యాంకుల రుణాలతో ఆదాయ వనరులు చేకూర్చే పథకాలకు రూ. 150 కోట్లు కేటాయించగా, క్రిష్టియన్ మైనార్టీలకు 75 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించింది.

మహిళా సంక్షేమానికి రూ.3 వేల కోట్లు



మహిళ, శిశు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్, వయో వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ.3,007.96 కోట్లు కేటాయించింది. పిల్లలు, తల్లుల ప్రత్యేక పోషకాహార పథకానికి రూ.383 కోట్లు, ఐసీ డీఎస్ ప్రాజెక్టులకు రూ.1,016 కోట్లు, కౌమార దశ బాలికల జీవన విధాన పెంపుదలకు రూ.60 కోట్లు కేటాయించారు. ప్రస్తుతం నాలుగు జిల్లాల్లో అమలవుతున్న ఈ పథకం శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి, ప్రకాశం, కర్నూలు, వైఎస్సార్ జిల్లాలకు విస్తరించారు. బాలికల శానిటరీ నాప్‌కిన్‌లకు రూ.100 కోట్లు కేటాయించారు. దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు ఏర్పాటు చేసే కార్యక్రమానికి రూ.30 కోట్లు కేటాయించారు. మొత్తం దివ్యాంగుల సంక్షేమానికి రూ.121 కోట్లు కేటాయించారు. ట్రాన్స్ జెండర్లు గౌరవప్రదమైన జీవితం సాగించడానికి రూ.20 కోట్లు కేటాయించారు.

కేటాయింపులు-ఖర్చు (రూ.కోట్లలో)

సంవత్సరం	కేటాయింపు	ఖర్చు
2014-15	1,130.00	1,126.00
2015-16	1,137.00	1,403.00
2016-17	1,331.00	1,208.00
2017-18	1,773.05	2,497.98

డ్వాక్రా మహిళలకు మిగిలింది 'జీరో'

- రుణమాఫీ ఎటూ లేదు..
- జీరో వడ్డీకీ బడ్జెట్‌లో నిధులు అంతంతే



సాక్షి, అమరావతి: పొదుపు సంఘాల మహిళలకు తాజా బడ్జెట్ మరోసారి నిరాశనే మిగిల్చింది. డ్వాక్రా రుణాలన్నీ మాఫీ చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేయకున్నా కనీసం జీరో వడ్డీ పథకానికి పూర్తి స్థాయిలో నిధులు పెడతారని ఎదురుచూసిన మహిళలకు ఈసారీ భంగపాటే ఎదురైంది. ఇప్పటికే దాదాపు రెండేళ్ల కాలానికి సంబంధించి జీరో వడ్డీ డబ్బులు ప్రభుత్వం బకాయిలున్నప్పటికీ తాజా బడ్జెట్‌లో అరకొర కేటాయింపులే చేశారు. ఇప్పటికి రూ.2,400 కోట్లు జీరో వడ్డీ పథకం డబ్బులను ప్రభుత్వం బ్యాంకులకు సకాలంలో చెల్లించనందున.. ఆ సొమ్మును పొదుపు సంఘాల మహిళలే చెల్లించుకో వాల్సి వచ్చింది. ఇప్పుడు ఆ డబ్బు మొత్తాన్ని పొదుపు సంఘాలకు చెల్లించాల్సి ఉంది. అంతేగాక వచ్చే ఏడాది కాలానికి మరో రూ.1000 కోట్ల దాకా జీరో వడ్డీ డబ్బులను ప్రభుత్వం చెల్లించాల్సి ఉం టుంది. ఆ మేరకు వచ్చే ఆర్థిక సంవత్సరం చివరి నాటికి మొత్తంగా రూ.3,400 కోట్లు వరకు పొదుపు సంఘాల జీరో వడ్డీ పథకానికి ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. అయితే ఇందుకు సంబంధించి ఈ బడ్జెట్‌లో కేవలం రూ.1,463 కోట్లే కేటాయించారు. మరోవైపు ఎన్నికల ముందు చంద్రబాబు డ్వాక్రా మహిళల రుణాలన్నీ బేషరతుగా మాఫీ చేస్తానని ఇచ్చిన హామీ మేరకు 2014 నాటికి 13 జిల్లాల ఏపీలో రూ.14,204 కోట్ల మేరకు పొదుపు సంఘాల రుణాలు మాఫీ కావాల్సి ఉంది. అయితే ప్రభుత్వం రుణమాఫీని పక్కన పెట్టి ప్రతి మహిళకు రూ.పదివేల చొప్పున పెట్టుబడి నిధి రూపంలో.. అది కూడా విడతల వారీగా సాయం చేయాలని నిర్ణయించడం కారణంగా ఈ నాలుగేళ్లలో పొదుపు సంఘాల రుణం ఒక్క రూపాయి కూడా మాఫీ కాలేదు.

సబ్‌ప్లాన్.. అంకెల్లో ఘనం
ఆచరణలో శూన్యం

- ఏటా పెంచుతున్న కేటాయింపులు
- వినియోగంలో మాత్రం నిర్లక్ష్యం
- ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మెరుగుపడని వసతులు

సాక్షి, అమరావతి: ఎస్సీ సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సబ్‌ప్లాన్‌లో ఈ ఏడాది బడ్జెట్‌లో రూ. 11,228.10 కోట్లు కేటాయించారు. అయితే సబ్‌ప్లాన్ నిధులు అంకెల్లో చూసేందుకు ఘనంగా అమలులో మాత్రం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది. సబ్‌ప్లాన్ నిధులను చాలా శాఖలు నిధులు ఖర్చు చేయకపోవడంతో పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఖర్చుచేయిస్తున్నారు. దీన్ని ఎస్సీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవట్లేదు. చివరికి నిధుల ఖర్చును చూపిస్తున్నా, గ్రామాల్లో మౌలిక వసతులు కనిపించడట్లేదు. కేటాయింపులు ప్రతి ఏటా పెంచుకుంటూ, అదేస్థాయిలో ఖర్చుపెడుతున్నా మని చెబుతున్నా ఎస్సీ కాలనీల్లో మాత్రం సదుపాయాలు మెరుగుపడలేదు.

ఎస్టీల బతుకు మార్చని ఉప ప్రణాళిక

ఎస్టీ ఉప ప్రణాళిక కింద నిధులు కేటాయిస్తున్నా గిరిజన గూడేల్లో పరిస్థితులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. ఏజెన్సీ ఏరియాలు, ఐటీడీఏ ఏరియాల్లో ఏళ్ల గడుస్తున్నా వారి బతుకులు మారలేదు. ఉప ప్రణాళిక ద్వారా వారి జీవనప్రమాణాలు పెంచుతున్నామని చెబుతున్న ప్రభుత్వం ఆచరణలో మాత్రం నిరూపించడం లేదు.



గుంటూరు జిల్లా రాజుపాలెం ఎస్సీ కాలనీలో రహదారి దుస్థితి

ఎస్సీ సబ్‌ప్లాన్ కేటాయింపులు, ఖర్చు (రూ. కోట్లలో)

సంవత్సరం	కేటాయింపు	ఖర్చు
2014-15	4,576.00	4,059.00
2015-16	5,877.96	5,844.39
2016-17	8,724.26	7,314.04
2017-18	9,847.13	10,098.77



శ్రీకాకుళం జిల్లా బుడగరాయి గిరిజన ఆశ్రమ పాఠశాలలో వంటపాక దుస్థితి

ఎస్టీ సబ్‌ప్లాన్ కేటాయింపులు, ఖర్చులు (రూ. కోట్లలో)

సంవత్సరం	కేటాయింపు	ఖర్చు
2014-15	1,500.00	1,442.00
2015-16	1,904.00	1,711.00
2016-17	3,099.00	1,912.00
2017-18	3,528.74	3,653.98

పేరుకే బీసీ ఉప ప్రణాళిక

బీసీ ఉప ప్రణాళిక ద్వారా ప్రజలను మోసం చేయడం తప్ప ప్రభుత్వం చిత్త శుద్ధితో అమలు చేయట్లేదు. గతేడాది రూ. 10 వేల కోట్లతో బీసీ ఉప ప్రణాళిక ఉంటుందని చెప్పిన ప్రభుత్వం ఈఏడాది బడ్జెట్‌లో రూ. 11 వేల కోట్లు కేటాయించింది. బీసీలు నివశించే ప్రాంతాల్లో జరుగుతున్న పనులను లెక్కగట్టి ఉప ప్రణాళిక ద్వారా పనులు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. అయితే ఏ ప్రాంతాన్ని ఎలా అభివృద్ధి చేశామనేది మాత్రం చెప్పట్లేదు.

బీసీలపై చిన్న చూపు

- కేటాయింపులు ఖర్చు చేయని సర్కారు
- గత మూడేళ్లుగా ఇదే నిర్లక్ష్యం

సాక్షి, అమరావతి: బీసీల సంక్షేమానికి ప్రభుత్వం 2017-18 సంవత్సరానికి గానూ రూ.6,213 కోట్లు కేటాయించింది. అయితే గత మూడేళ్లుగా ప్రభుత్వం బీసీ సంక్షేమ నిధుల్లో ఖర్చుపై నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తుంది. కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువగా ఉంటున్న ఖర్చే ఇందుకు సాక్ష్యంగా నిలుస్తోంది. ఈ సంవత్సరం కొత్తగా వైశ్యుల సంక్షేమానికి రూ.30 కోట్లు కేటాయించారు. మత్స్యకారుల పనిముట్లకు రూ.77 కోట్లు, 50 ఏళ్ల పైబడిన వారికి పింఛన్ ఇవ్వాలని నిర్ణయించారు. రజకులకు మౌలిక సదుపాయాల కోసం రూ.70 కోట్లు, దూదేకుల వారికి నైపుణ్య శిక్షణ కోసం రూ.40 కోట్లు, నాయీ బ్రాహ్మణులకు రూ.30 కోట్లు, ఎంబీసీలకు రూ.100 కోట్లు, కల్లు గీత కార్మికులకు రూ.70 కోట్లు, వాల్మీకి బోయలకు రూ.50 కోట్లు, వడ్డెరులకు రూ.50 కోట్లు, సాగర, ఉప్పర్లకు రూ.40 కోట్లు, కృష్ణబలిజ-పూసలకు రూ.25 కోట్లు కేటాయించారు. చంద్రన్న పెళ్ళికానుకకు రూ.100 కోట్లు, ఆదరణ పథకం కింద రూ.750 కోట్లు, బీసీ కార్పొరేషన్‌కు రూ.600 కోట్లు కేటాయించారు. కాపు కార్పొరేషన్‌కు రూ.1000 కోట్లు కేటాయించారు. ఇందులో విద్యాభివృద్ధికి రూ.400 కోట్లు కేటాయించారు. ఈబీసీల ఫీజులకు రూ.700 కోట్లు కేటాయించారు. బీసీల బడ్జెట్‌లో ఉపకార వేతనాలదే అధిక వాటాగా ఉంది. ఎన్‌టీఆర్ విదేశీ విద్య పథకానికి ప్రాధాన్యత పెరిగింది.

కేటాయింపులు-ఖర్చు (రూ. కోట్లలో)

సంవత్సరం	కేటాయింపు	ఖర్చు
2014-15	3,129.00	3,122.00
2015-16	3,231.00	2,720.00
2016-17	4,430.00	3,045.00
2017-18	5,013.50	4,783.22

కార్మిక బీమాకు తక్కువ నిధులు..

కార్మిక సంక్షేమానికి 2018-19 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో రూ.814.83 కోట్లు కేటాయించారు. ఇందులో చంద్రన్న బీమాకు రూ.140 కోట్లు కేటాయించారు. చంద్రన్న బీమాకు నిధులు చాలా తక్కువ కేటాయించినట్లు కార్మికులు చెబుతున్నారు. గత సంవత్సరం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి నుంచి రూ.350 కోట్లు తీసుకొని చంద్రన్న బీమాకు ప్రీమియం కట్టారు. ప్రీమియం కట్టేందుకు ఇన్ని నిధులు సంక్షేమ నిధి నుంచి ఖర్చుచేసిన ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో బీమాకు నిధులు చాలా తక్కువ కేటాయించడం గమనించదగ్గ విషయం.

బ్రాహ్మణులకు నిరాశే!

- ఆఖరి బడ్జెట్‌లోనూ నేరవేరని చంద్రబాబు హామీ
- రూ. 500 కోట్లతో నిధి ఏర్పాటు హుళక్కే
- నాలుగేళ్లలో ఇచ్చింది రూ. 210 కోట్లు
- 2018-19 బడ్జెట్‌లో రూ.75 కోట్లు కేటాయింపు

సాక్షి, అమరావతి: ఈ ఏడాది బడ్జెట్‌లోనూ బ్రాహ్మణులకు నిరాశే మిగిలింది. గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన పూర్తి స్థాయి ఆఖరి బడ్జెట్‌లోనూ చంద్రబాబు ప్రభుత్వం బ్రాహ్మణులకు ఇచ్చిన హామీని నెరవేర్చలేదు. ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న బ్రాహ్మణ కుటుంబాల అభ్యున్నతి కోసం రూ. 500 కోట్లతో బ్రాహ్మణ నిధిని ఏర్పాటు చేస్తానని ఎన్నికల్లో చంద్రబాబు చెప్పారు. ఈ ఏడాది బ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ. 75 కోట్లు కేటాయింపుతో మొత్తం బడ్జెట్లలో కేటాయింపులు రూ. 285 కోట్లు మాత్రమే కావడం గమనార్హం. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడానికి రూ. 290 కోట్లు కేటాయించాల్సి ఉండగా.. ప్రభుత్వం ఆ విషయాన్ని పరిగణనలోకి తీసుకోలేదు. చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఒకే విడతగా రూ. 500 కోట్లతో నిధిని ఏర్పాటు చేయకపోగా విడతల వారీగానైనా ఇస్తానన్న దాంట్లో సగం మాత్రమే నిధులు ఇవ్వడంపై బ్రాహ్మణ సంఘాలు మండిపడుతున్నాయి.

టీడీపీ ఎన్నికల హామీ
బ్రాహ్మణుల సంక్షేమానికి ఒకే విడతలో రూ. 500 కోట్లతో నిధి

బడ్జెట్ కేటాయింపులు

2014-15	2015-16	2016-17	2017-18	2018-19
రూ.25 కోట్లు	రూ.35 కోట్లు	రూ.75 కోట్లు	రూ.75 కోట్లు	రూ.75 కోట్లు

బ్రాహ్మణ సంఘాలు కోరినా..

ఈ బడ్జెట్‌లో రూ. 290 కోట్ల నిధులు విడుదల చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ప్రతినిధులతో పాటు వివిధ జిల్లాలలోని స్థానిక బ్రాహ్మణ సంఘాల నాయకులు పలుమార్లు వినతులు సమర్పించారు. అయినా ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయా సంఘాల నేతలు విమర్శిస్తున్నారు.

నిరాశే ఎదురైంది



రూ.500 కోట్లతో బ్రాహ్మణ కార్పొరేషన్ నిధిని ఏర్పాటు చేస్తామని చెప్పిన సీఎం ఈ ఆఖరి బడ్జెట్‌లోనైనా చెప్పిన మేరకు నిధులు ఇస్తారని ఆశించాం. కానీ నిరాశే ఎదురైంది. ప్రస్తుతం కేంద్రం చంద్రబాబుతో ఆడుతున్న నాటకమే బ్రాహ్మణులతో చంద్రబాబు ఆడుతున్నారన్నది సత్యం. కేంద్రం చేసింది తప్పు అయితే, బాబు చేసింది ఏమిటి? నిరుపేద బ్రాహ్మణులకు ఇళ్ల స్థలాలిస్తామన్నారు. దాని ఊసే లేదు. రాష్ట్రంలో 30 లక్షల మంది బ్రాహ్మణులు ఉంటారని అంచనా ఉండగా, ఇప్పటివరకు ప్రభుత్వ సాయం కేవలం 49 వేల మందే పొందారు. టీడీపీ సానుభూతిపరులే ఎక్కువగా లబ్ధి పొందారు.

– ద్రోణంరాజు రవికుమార్, ఆలిండియా బ్రాహ్మణ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు.

సామాజిక ఆర్థిక సర్వే 2017-18



మహిళలకు పెరిగిన కూలి

రాష్ట్రంలో పురుషుల కంటే మహిళలకే కూలి రేట్లు బాగా పెరిగాయని ఆర్థిక సర్వే వెల్లడించింది. గత ఏడాది కాలంలో పురుషుల కూలి రేట్లు 5.52 శాతం పెరిగితే.. మహిళల కూలి రేట్లు 8.47 శాతం పెరిగిందని తెలిపింది. పురుషుల సగటు కూలి రేటు రూ.299.88 నుంచి రూ.316.44కి పెరగ్గా.. మహిళల సగటు కూలి రేటు 214.75 నుంచి 232.96కు పెరిగింది. రాష్ట్రంలో అత్యధిక సగటు కూలి(రూ.348.67) అందుకుంటున్న వారిలో వడ్రంగి కార్మికులుండగా.. అత్యల్ప మొత్తం(రూ.271.79) తీసుకుంటున్న వారిలో చర్మకారులున్నారు.



ఎన్నికల బడ్జెట్

ఇది ఎన్నికల బడ్జెట్‌ను తలపిస్తోంది. ఏ వర్గానికీ భరోసా కల్పించలేకపోయింది. పారిశ్రామిక రంగానికి కూడా ఎక్కడా ఉపయోగపడే విధంగా లేదు. సబ్‌ప్లాన్ నిధులు అసలు ఎంత ఖర్చు చేశారో చెప్పాలి. కనీసం రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించలేకపోతున్నారు. ఈ పరిస్థితుల్లో స్వామినాథన్ సిఫార్సులకు సంబంధించిన ఊసే లేకపోవడం విచారకరం.

– ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, శాసనమండలిలో ప్రతిపక్ష నేత.




అన్ని వర్గాలను మోసం చేస్తున్నారు

చంద్రబాబు అన్ని వర్గాలను మోసం చేసే పనిలో ఉన్నారు. గురువారం నాడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇదే విషయం స్పష్టం చేస్తోంది. రైతులు, డ్వాక్రా మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థులతోపాటు అన్ని వర్గాలకు మొండిచెయ్యి చూపి నామమాత్రంగా నిధులు కేటాయించారు. రాజధాని, పోలవరం ప్రాజెక్టులకు కూడా నామమాత్రంగా నిధులు కేటాయించారు.

– పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ విప్, ఎమ్మెల్యే.



వైద్యం... దైవాధీనం!



- ఆరోగ్యశ్రీకి భారీగా కోతలు
- 108 అంబులెన్సులు, సంచార వైద్యశాలలకూ మొక్కుబడి కేటాయింపులు
- ప్రజారోగ్యంపైనా తీవ్ర నిర్లక్ష్యం
- పెట్టుబడులు రాని మెడ్‌టెక్ జోన్‌కు ఈ ఏడాది నిధుల పంట

సాక్షి, అమరావతి

ప్రజారోగ్యానికి సంబంధించి నిత్యం అవసరమైన, రోజూ లక్షలాది మందికి లబ్ధి చేకూర్చే పథకాలకు ఈ ఏడాది కూడా రాష్ట్ర బడ్జెట్‌లో సర్కారు మొండిచెయ్యి చూపించింది. ఎప్పటిలాగే అతిముఖ్యమైన ఆరోగ్యశ్రీ (ఎన్టీఆర్ వైద్యసేవ), 108 అంబులెన్సులు, 104 (చంద్రన్న సంచార చికిత్స) వంటి పథకాలకు కోతలు విధించారు. బడ్జెట్‌లో ఈ రంగాలకు నిధుల కేటాయింపు చూస్తే.. వైద్యం దైవాధీనం అన్నట్లుగా ఉంది. అలాగే, ఈ ఏడాది ఆరోగ్య రంగానికి మొత్తం రూ.9,849కోట్లు ప్రతిపాదిస్తే, కేవలం రూ.8,463కోట్లు కేటాయించారు. అంటే.. మొత్తం బడ్జెట్‌లో ఆరోగ్యానికి కేటాయించింది కేవలం 4.42శాతం. మొత్తం మీద ఈ ఏడాది వివిధ పథకాలకు ప్రతిపాదనలు, కేటాయింపులకు మధ్య రూ.1,386 కోట్లు భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. దీనినిబట్టి ఈ రంగంపై సర్కారు చిత్తశుద్ధి తేటతెల్లమవుతోంది. కాగా, కేటాయింపుల్లోని 70శాతం మొత్తం సిబ్బంది జీతాలకే పోతుంది. మిగిలిన 30శాతంతోనే పథకాల నిర్వహణ ఆధారపడి ఉంది. ఇక జాతీయ ఆరోగ్య మిషన్ నుంచి వచ్చే రూ.1,900కోట్ల పైచిలుకు నిధుల పైనే భారం వేశారు. కేంద్రం నుంచి నిధులొస్తేనే పథకాలు అమలయ్యే పరిస్థితి నెలకొంది. ఇక ఇతర అంశాలు పరిశీలిస్తే..

- రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ సీట్లు, పీజీ సీట్లు పెరగాలంటే ఏర్పాటుచేయాల్సిన మౌలిక వసతులకు కేవలం రూ.20 కోట్లు మాత్రమే కేటాయించారు.
- నర్సింగ్ కళాశాలలు, కుటుంబ సంక్షేమశాఖ పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కొత్త భవనాలు వంటి వాటికి నామమాత్రంగా కూడా కేటాయించలేదు.
- ఇప్పటికే పల్లెలకు వెళ్లలేక దయనీయ స్థితిలో ఉన్న చంద్రన్న సంచార చికిత్స పథకానికి కేవలం రూ.64 కోట్లు మాత్రమే కేటాయించారు.
- ఆయుష్ విభాగానికి రూ.20 కోట్లలోపే కేటాయించడంతో ఆ శాఖ పరిస్థితి గందరగోళంలో పడింది.

మెడ్‌టెక్ జోన్‌కు నిధుల వరద

విశాఖపట్నంలో ఏర్పాటుచేసిన మెడ్‌టెక్ జోన్ (వైద్య పరికరాల తయారీ కేంద్రం)కు నిధుల వరద పారించారు. ఇప్పటికే దీనికి గతంలో రూ.43 కోట్లు ఒకసారి, రూ.30 కోట్లు మరోసారి కేటాయించారు. పూర్తి అవినీతి కూపంలో కూరుకుపోయిన ఈ పథకానికి ఇప్పుడు బడ్జెట్‌లో ఏకంగా రూ.274 కోట్లు కేటాయించడం అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఇప్పటివరకూ ఒక్క కంపెనీ కూడా ఇక్కడికి పెట్టుబడి పెట్టేందుకు రాకపోగా, ప్రభుత్వం మాత్రం వందల కోట్లు నిధులు కేటాయించడం అధికారులను విస్మయానికి గురిచేస్తోంది.

ఆరోగ్యశ్రీకి పదే పదే కోత

ఈసారి కూడా ఆరోగ్యశ్రీ పథకానికి (ఎన్టీఆర్ వైద్యసేవ) నిధులు కేటాయింపులో కోత వేశారు. వాస్తవానికి ఈ పథకానికి రూ.1,554 కోట్లు అవసరమవుతాయని అధికారులు ప్రతిపాదన ఇవ్వగా.. కేవలం వెయ్యి కోట్లు మాత్రమే బడ్జెట్‌లో కేటాయించారు. ఇప్పటికే ఇతర రాష్ట్రాల్లో ఆరోగ్యశ్రీ కింద వైద్యానికి నిరాకరించడం, మూణ్ణెళ్లు రేషన్ తీసుకోకపోతే రేషన్ కార్డుతో పాటు ఆరోగ్యశ్రీ కార్డు కూడా రాష్ట్ర ప్రభుత్వం తొలగిస్తూ వస్తోంది. అలాగే, ఇప్పుడు పథకానికి అవసరమైన నిధుల్లోనూ కోత వేసింది.

‘ఉన్నత’ంగా లేవు..



సాక్షి, అమరావతి: ఉన్నత విద్యా రంగానికి తాజా బడ్జెట్‌లో రూ.2,835 కోట్లు కేటాయించారు. అయితే ఈ నిధులు ఆయా విశ్వవిద్యాలయాలు, ఇతర సంస్థల్లో సమస్యల పరిష్కారానికి చాలవని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గతేడాది ఉన్నత విద్యా శాఖకు రూ.2,391 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నా.. చివరకు సవరించిన అంచనాల్లో రూ.2095 కోట్లకే పరిమితం చేశారు. ఈసారి ఏకంగా 818 కోట్లకు అంచనా బడ్జెట్‌ను పెంచి చూపిస్తున్నా ఏ మేరకు వాటిని విడుదల చేస్తారో వేచి చూడాల్సిందే. ఈసారి డిగ్రీ కాలేజీల్లో కొత్త భవనాల నిర్మాణం, ప్రయోగశాలల ఏర్పాటు, గ్రంథాలయాల్లో పుస్తకాల కోసం నిధులు కేటాయించామని పేర్కొన్నారు. అయితే ఈ పనులకు కేంద్రం నుంచి యూజీసీ ద్వారా, రాష్ట్రీయ ఉచ్ఛతర్ శిక్షా అభియాన్ కింద నిధులు వస్తాయి. వాటిని కూడా ఇందులోనే కలిపి చూపించినట్లు స్పష్టమవుతోంది. కాగా, ఆదికవి నన్నయ, బీఆర్ అంబేద్కర్, రాయలసీమ, ఉర్దూ, యోగి వేమన, విక్రమ సింహపురి యూనివర్సిటీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతి విశ్వవిద్యాలయానికి రూ.40 కోట్ల చొప్పున కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. అయితే రెండేళ్ల క్రితం ఈ యూనివర్సిటీల్లో కొన్నిటికి కేపిటల్ ఫండ్ కింద రూ.380 కోట్లు విడుదల చేస్తున్నట్లు చూపినా విడుదలే చేయలేదు. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో రూ.20 కోట్లతో హాస్టల్ సదుపాయం ఏర్పాటుచేయనున్నట్లు ప్రస్తుత బడ్జెట్లో ప్రతిపాదించారు. ఈ ఏడాది ప్రతిపాదనలన్నీ కేవలం జీతభత్యాలకే ఆయా శాఖల నుంచి అందాయి. కొన్ని అభివృద్ధి పనులకు కేటాయింపులు చేసినా అవి ఎంతవరకు విడుదల అవుతాయో వేచిచూడాల్సిందే.

రాష్ట్రంలోని యూనివర్సిటీల వారీగా కేటాయింపులు

యూనివర్సిటీ	గతేడాది కేటాయింపులు	ఈ ఏడాది ప్రతిపాదన	కేటాయించింది (రూ.కోట్లలో)
ఆంధ్రా వర్సిటీ	313.16	375.79	313.16
శ్రీ వేంకటేశ్వర వర్సిటీ	171.99	206.88	171.99
నాగార్జున వర్సిటీ	60.89	70.61	60.89
శ్రీకృష్ణదేవరాయ వర్సిటీ	72.2	75.19	72.20
అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ	21.52	14.05	6.04
శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ	46.08	55.29	66.08
పీఎస్ఆర్ తెలుగు వర్సిటీ	--	3.62	4.28
ద్రవిడ వర్సిటీ	22.16	26.05	22.60
ఆదికవి నన్నయ వర్సిటీ	15.28	17.58	55.28
యోగి వేమన వర్సిటీ	37.13	31.67	77.13
అంబేద్కర్ వర్సిటీ (శ్రీకాకుళం)	12.22	14.48	52.22
కృష్ణా విశ్వవిద్యాలయం	10.48	13.41	10.48
రాయలసీమ వర్సిటీ	10.14	19.27	50.14
విక్రమసింహపురి వర్సిటీ	16.58	24.15	56.58
ఉర్దూ వర్సిటీ	--	7.44	48.94

కేపిటల్ గ్రాంట్ అంతే..

వివిధ యూనివర్సిటీలకు కేపిటల్ గ్రాంట్ 373.33 కోట్లు ఇవ్వాలని విద్యాశాఖ ప్రతిపాదించగా 81.18 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇందులోనూ ఎంత విడుదల చేస్తారో చూడాల్సిందే.

వర్సిటీల వారీగా కేటాయింపులు (రూ.కోట్లలో)

వర్సిటీ	ప్రతిపాదన	కేటాయింపు
ఆదికవి నన్నయ	17.46	--
అంబేద్కర్	28.00	--
కృష్ణా	70.28	71.76
రాయలసీమ	52.50	8.42
శ్రీకృష్ణదేవరాయ	--	--
ఉర్దూ	41.29	1.00
విక్రమసింహపురి	79.50	--
యోగివేమన	69.40	--
ద్రవిడ	14.90	--

విద్య నిధులు జీతభత్యాలకే!

- గతేడాది విద్యా రంగానికి 14.20% కేటాయింపులు
- ఈ ఏడాది 13 శాతానికే పరిమితం
- ఏటా డీఎస్సీ ఊసే బడ్జెట్‌లో లేదు
- పోస్టుల భర్తీకీ మొండిచెయ్యే

సాక్షి, అమరావతి

కేటాయింపులు ఇలా (రూ.కోట్లలో)..

ఏడాది	మొత్తం బడ్జెట్	సెకండరీ విద్య	ఉన్నత విద్య	సాంకేతిక విద్య	మొత్తం	కేటాయింపు శాతం
2016-17	1,66,698	16,926	1,904	825	19,655	11.79
2017-18	1,56,999	19,153	2,391	765	22,309	14.20
2018-19	1,91,063	21,612	2,530	818	24,960	13.06

బడ్జెట్‌లో విద్యా శాఖకు గతంలో కంటే ఎక్కువగా పెంచినట్లు చూపిస్తున్నా కేటాయింపుల శాతంతో పోలిస్తే ఈసారి గతంలో కంటే తగ్గినట్లు స్పష్టమవుతోంది. గతేడాది కంటే మొత్తం బడ్జెట్ పెరిగిన నేపథ్యంలో విద్యా రంగానికి గతంలో కంటే నిధులు పెరగాల్సి ఉన్నా అలా జరగలేదు. విద్యా రంగానికి గతేడాది 14.20 శాతం నిధులు కేటాయించారు. ఈసారి మొత్తం బడ్జెట్ 21.07 శాతం పెరిగినా కేటాయింపులు మాత్రం 13 శాతానికే పరిమితమయ్యాయి. సెకండరీ విద్యకు 20 శాతం, ఉన్నత విద్య, సాంకేతిక విద్యలకు కొంతమేర నిధుల కేటాయింపు చేసినట్లు పేర్కొన్నా పెరిగిన మొత్తం బడ్జెట్ శాతంతో పోలిస్తే పెరుగుదల ఆ మేరకు లేదు. రాష్ట్రంలో విద్యా రంగానికి బడ్జెట్ కేటాయింపులు ఇతర రాష్ట్రాల కంటే తక్కువగా ఉంటున్నాయి.

సరైన వసతులు, బోధన లేనందునే తిరోగమనం

పాఠశాల విద్యకు గతేడాది రూ.17,952 కోట్లు కేటాయించగా, ఈసారి 20 శాతం అదనంగా రూ.21,612 కోట్లను కేటాయించారు. అయితే ఇందులో అత్యధిక శాతం జీతభత్యాలు, ఇతర ఖర్చులకే పోతాయని అభివృద్ధి కార్యక్రమాలకు తగినంత పెరుగుదల లేదని నిపుణులు అంటున్నారు. రాష్ట్రంలో 61,710 పాఠశాలలుండగా అందులో 16,688 ప్రైవేటు యాజమాన్యంలోనివి కాగా తక్కినవన్నీ ప్రభుత్వ పరిధిలో ఉన్నాయి. అన్ని స్కూళ్లలో 72 లక్షల మంది విద్యార్థులుండగా అందులో 65 శాతం ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నారు. కాగా, ఉపాధ్యాయులు 1.80 లక్షల మంది వరకు ఉన్నారు. అయితే మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఆధునిక విద్యను అందించడానికి ఏర్పాట్లు చేసేందుకు ప్రభుత్వం కావాల్సినన్ని నిధులను కేటాయించడం లేదు. ఫలితంగా అరకొర ఏర్పాట్లతో పాఠశాల విద్యా ప్రగతి అంతంత మాత్రంగానే ఉంటోంది. రాష్ట్రంలో పాఠశాల విద్యార్థుల సామర్థ్యాలపై గతంలో నిర్వహించిన సర్వేలో అనేక సమస్యలు బయటపడ్డాయి. పాఠశాలల్లో సరైన బోధన లేనందున గ్రామీణ ప్రాంతాల్లో ఐదో తరగతి చదువుతున్నవారిలో 43.7 శాతం మంది రెండో తరగతి తెలుగు పాఠ్యపుస్తకాన్ని చదవలేకపోతున్నారు. 63.8 శాతం మంది సులువైన భాగహారాలను కూడా చేయలేకపోతున్నారు. 54.8 శాతం మందికి చిన్న చిన్న ఆంగ్ల వాక్యాలను చదివే సామర్థ్యం కూడా లేదని ఆసర్ నిర్వహించిన గత సర్వేలో వెల్లడైంది. ముఖ్యంగా టీచర్లలో ఆధునిక బోధనానుభవం కొరవడడం, పాఠశాలల్లో ల్యాబ్‌లు, ఇతర పరికరాలు లేకపోవడం వల్లే బోధన కుంటుపడుతోందని తేల్చింది. ఉపాధ్యాయ విద్య సమర్థంగా లేనందున ఉపాధ్యాయ శిక్షణ విధానాన్ని సమూలంగా మార్చాలని అభిప్రాయపడింది. అయితే బడ్జెట్లో వీటికి అతి తక్కువ కేటాయింపులు ఉండడంతో సమస్యల పరిష్కారం కనిపించడం లేదు.

పోస్టులు ఖాళీ.. సదుపాయాలు నాస్తి

ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని ప్రకటించినా బడ్జెట్లో ఊసే లేదు. పాఠశాల విద్యాశాఖ 15 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వ ఆమోదం కోరినా మోక్షం కలగలేదు. ఇందులో 12 వేల పోస్టులు ఇప్పటికే మంజూరైన పోస్టులే అయినా భర్తీకి నోచుకోవడం లేదు. 70 డిప్యూటీ డీఈవో పోస్టులు, 84% ఎంఈవో పోస్టులూ ఖాళీగానే ఉన్నాయి. బోధనేతర సిబ్బంది కూడా అనేక స్కూళ్లలో కరవయ్యారు. ఎస్‌సీఈఆర్టీ, డైట్ కాలేజీల్లోనూ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో సదుపాయాల కల్పన ఘోరంగా ఉంది. మొత్తం హైస్కూళ్లు 6,049 ఉండగా అందులో 146 స్కూళ్లకు విద్యుత్ సౌకర్యం, 249 స్కూళ్లకు మంచినీటి సదుపాయం లేదు. 1,612 స్కూళ్లలో బాలురకు, 397 పాఠశాలల్లో బాలికలకు మరుగుదొడ్లు లేవు. 2,374 స్కూళ్లలో సైన్స్ లేబొరేటరీలు లేవు.

సామాజిక ఆర్థిక సర్వే 2017-18



పెరగనున్న పప్పుల దిగుబడి

రాష్ట్రంలో పప్పుదినుసులు, నూనె గింజల సాగు తగ్గినా.. దిగుబడి మాత్రం భారీగా పెరగనుందని సామాజిక ఆర్థిక సర్వే వెల్లడించింది. గతేడాదితో పోలిస్తే పప్పు దినుసుల సాగు విస్తీర్ణం 14,13,000 హెక్టార్ల నుంచి 13,71,000 హెక్టార్లకు పడిపోయినా.. దిగుబడి మాత్రం9,31,000 టన్నుల నుంచి 11,44,000 టన్నులకు పెరగనుందని అంచనా వేసింది. అలాగే నూనె గింజల సాగు 12,30,000 హెక్టార్ల నుంచి 9,14,000 హెక్టార్లకు తగ్గినా.. దిగుబడి మాత్రం 24,91,000 టన్నుల నుంచి 29,11,000 టన్నులకు పెరగనుందని తెలిపింది. కానీ ధాన్యం సాగు విస్తీర్ణం పెరిగినా ఆ స్థాయిలో దిగుబడి పెరగకపోవడం గమనార్హం. ఖరీఫ్, రబీ కలిపి వరి సాగు 5,85,000 హెక్టార్ల నుంచి 6,75,000 హెక్టార్లకు పెరగ్గా.. దిగుబడి మాత్రం 1,20,03,000 టన్నుల నుంచి 1,20,77,000 టన్నులు మాత్రమే వస్తుందని అంచనా వేసింది.

ఇంటి కల నెరవేరేదెప్పుడు?



సాక్షి, అమరావతి: గూడు లేని పేదలకు 2019 జనవరిలోగా 10 లక్షల మంది లబ్ధిదారులకు ఇళ్లు నిర్మిస్తామని ప్రకటించిన ప్రభుత్వం నిధుల కేటాయింపుల్లో మాత్రం అరకొర విదిలింపులతో సరిపెట్టింది. ఆ నిధులతో లక్ష్యం ఎలా నెరవేరుతుందో అర్థంకావడంలేదు. 12 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలంటే నాలుగేళ్లుగా బడ్జెట్‌లో కేటాయించిన నిధులకు అదనంగా మరో 16,000 కోట్లు కేటాయిస్తే తప్ప లక్ష్యం నెరవేరదు. 2014–15 బడ్జెట్‌లో రూ.808 కోట్లు కేటాయించగా అందులో కేవలం రూ. 298.04 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. తర్వాతి ఏడాది రూ. 897 కోట్లు కేటాయించి రూ. 551.43 కోట్లు, 2016–17లో రూ.1,132.83 కోట్లకు గాను రూ.1,344.83 కోట్లు, 2017–18 బడ్జెట్‌లో రూ.1,457 కోట్లు కేటాయించగా రూ.1,540.39 కోట్లు ఖర్చు చేశారు. గత బడ్జెట్‌లో కేటాయించిన నిధుల కంటే ఈ ఏడాది బడ్జెట్‌లో మూడు రెట్లు అదనంగా అంటే రూ.4,752 కోట్లు ప్రతిపాదించినా ప్రస్తుతం పునాది దశల్లో ఉన్న నిర్మాణాలకు సంబంధించిన బిల్లులకే అవి సరిపోతాయి. ప్రభుత్వం ఏడాదిన్నరలో 2.39 లక్షల ఇళ్లు పూర్తి చేసి అందులో గృహ ప్రవేశాలు కూడా పూర్తి చేసినట్లు ఆర్భాటంగా ప్రకటించినా అందులో 30 శాతం ఇళ్లు కూడా పూర్తి కాలేదన్నది వాస్తవం. బిల్లులు సకాలంలో మంజూరు చేయకపోవడంతో ఎక్కడికక్కడే నిర్మాణాలు ఆగిపోయాయి. ఇక ఈ ఏడాది అదనంగా నిధులు ఇచ్చామని చెబుతున్నా అందులో 50 శాతం మేరకు నిధులు జీతాలు, ఇతర వాటికే ఖర్చు అవుతాయని అధికారులు పేర్కొంటున్నారు.



ప్రభుత్వ అత్యాశకు అద్దం పడుతోంది



‘‘యనమల ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వ అత్యాశకు అద్దం పడుతోంది. రూ.1.91 లక్షల కోట్ల బడ్జెట్‌లో.. రూ. 50 వేల కోట్ల గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఏంటి. 2019 కల్లా పది లక్షల ఇళ్లను కట్టిస్తామని, 2 లక్షల ఇళ్లను మాత్రమే నిర్మించారు. మిగిలిన 8 లక్షల ఇళ్లకు రూ.24 వేల కోట్లు అవసరమైతే బడ్జెట్‌లో రూ.3,679 కోట్లను ప్రపాదించారు. రైతు రుణమాఫీకి రూ.4,100 కోట్లు కేటాయించడం ఏ మూలకూ సరిపోదు.’’ **– పి.మధు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి**

అంచనాలు ఘనం.. ఆచరణ శూన్యం



‘‘నిధులు లేకుండా బడ్జెట్‌లో 21.69% అధికంగా అంచనాలు పెంచారు. బడ్జెట్ ప్రవేశపెట్టి వాటిని ఖర్చు చేసే సమయంలో కోతలు విధించారు. రూ.1.91 లక్షల కోట్ల బడ్జెట్ ప్రతిపాదించడం దేనికి? రుణమాఫీకి కేవలం రూ.4,100 కోట్లు కేటాయించారంటే.. దీన్ని ఎంత కాలం కొనసాగిస్తారు. ఈ బడ్జెట్ అంచనాలు ఘనం, ఆచరణ శూన్యంలా ఉంది’’ **– కె.రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి**



అన్న క్యాంటీన్లలో అన్నమెప్పుడు పెడతారు?

- నిధుల కేటాయింపులే కానీ రూపాయి ఖర్చుచేసింది లేదు
- సబ్సిడీ బియ్యానికి బడ్జెట్‌లో రూ. 3 వేల కోట్లు కేటాయింపు

సాక్షి, అమరావతి: అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వం వాటిలో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయడంలేదు. పట్టణ ప్రాంతాల్లో చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న సామాన్యుడి కడుపు నింపేందుకు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి తక్కువ ధరకు నాణ్యమైన భోజనం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. తొలి విడతగా 14 మున్సిపల్ కార్పొరేషన్లు, 4 మున్సిపాలిటీల్లో 203 చోట్ల అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు 2017–18 బడ్జెట్‌లో రూ. 200 కోట్లు కేటాయించారు. అయితే ఇందులో ఒక్క రూపాయి కూడా ఖర్చుచేయలేదు. తిరిగి 2018–19 బడ్జెట్‌లో మరో రూ. 200 కోట్లు కేటాయించారు. ఇదిలా ఉండగా ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా రాష్ట్రంలోని 1.42 కోట్ల తెల్ల రేషన్ కార్డుదారులకు సబ్సిడీపై బియ్యం పంపిణీ చేసేందుకు కనీసం రూ. 4 వేల కోట్లు కేటాయించాలని అధికారులు ప్రతిపాదనలు పంపగా బడ్జెట్‌లో రూ. 3 వేల కోట్లు కేటాయించారు. గత బడ్జెట్ కంటే ప్రస్తుత బడ్జెట్‌లో కేవలం రూ. 200 కోట్లు మాత్రమే అదనంగా ఇచ్చారు. రాష్ట్రంలో వంద శాతం గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేయాలనే ఉద్దేశంతో బడ్జెట్‌లో రూ. 110 కోట్లు కేటాయించారు.



ఎక్సైజ్ శాఖ భవనాలకు రూ.50 కోట్లు

సాక్షి, అమరావతి: ఎక్సైజ్ శాఖలో స్టేషన్ల పునర్వ్యవస్థీకరణ, నెలవారీ బడ్జెట్, భవనాల నిర్మాణానికి సంబంధించి మొక్కుబడిగా నిధులు కేటాయించారు. బడ్జెట్‌లో రూ.100 కోట్లకు పైగా కేటాయించాలని ఎక్సైజ్ శాఖ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. కేవలం భవనాల నిర్మాణాలకు రూ.50 కోట్లు మాత్రమే కేటాయించారు. ఎక్సైజ్ శాఖను ఆదాయ వనరుగానే చూస్తున్న ప్రభుత్వం.. నాలుగేళ్లుగా నిధులు కేటాయించడం లేదు. గతేడాది భవనాల నిర్మాణాలకు రూ.10 కోట్లు కేటాయించినా.. ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదు.




సాంకేతిక విద్యాలయాలపై శీతకన్ను

- అన్ని వర్సిటీలకూ తక్కువ నిధులే
- ప్రపంచస్థాయి ప్రమాణాలంటూ అరకొర నిధులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో సాంకేతిక విద్యాభివృద్ధికి నిధుల కేటాయింపు అంతంత మాత్రంగానే ఉంది. విద్యా శాఖ అడిగిన మేరకైనా నిధులు కేటాయించలేదు. అన్ని యూనివర్సిటీలకూ కలిపి 643.38 కోట్లు కావాలని ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదించగా ప్రభుత్వం కేవలం 303.59 కోట్లు మాత్రమే కేటాయించింది. అయితే సాంకేతిక విద్య పద్దులకు సంబంధించిన బడ్జెట్ గణాంకాల్లో ఈ మొత్తాన్ని ప్రభుత్వం 818.02 కోట్లుగా చూపించడం విశేషం. రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ (ఆర్జీయూకేటీ)కి రూ.441.34 కోట్లు కావాలని ప్రతిపాదించగా కేవలం 210 కోట్లు, జేఎన్‌టీయూ కాకినాడకు 102.07 కోట్లు కావాలని ప్రతిపాదించగా 48.19 కోట్లు, అనంతపురం జేఎన్‌టీయూకి రూ.99.96 కోట్లు కావాలని అడగ్గా 45.40 కోట్లు మాత్రమే విదిల్చారు.

కేంద్ర సాయంతోనే గ్రామీణాభి‘వృద్ధి’

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.23,439 కోట్లు
ఇందులో రూ.6,780 కోట్లు కేంద్ర సాయమే



పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యమైన కార్యక్రమాలకు కేటాయింపులివీ

8,733 కోట్లు పంచాయతీరాజ్, మంచినీటి సరఫరా విభాగాలకు..	14,705 కోట్లు గ్రామీణాభివృద్ధి శాఖ కార్యక్రమాలకు..	21,140 కోట్లు గ్రామీణాభివృద్ధిశాఖ గతేడాది కేటాయింపులు	6,780 కోట్లు గ్రామీణాభివృద్ధిశాఖ పరిధిలోని పథకాల అమలుకు కేంద్రం రాష్ట్రానికి నిధులిస్తోంది

సాక్షి, అమరావతి

రాష్ట్రప్రభుత్వం తాజా బడ్జెట్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకోసం రూ.23,439 కోట్లను కేటాయించింది. ఇందులో పంచాయతీరాజ్, మంచినీటి సరఫరా విభాగాలకు రూ.8,733.83 కోట్లు, గ్రామీణాభివృద్ధిశాఖ కార్యక్రమాలకు రూ.14,705 కోట్లను వెచ్చించనున్నట్టు తెలిపింది. గతేడాది బడ్జెట్‌లో ఈ శాఖకు రూ.21,140 కోట్లు కేటాయించగా.. ఈసారి సుమారు మరో రూ.2వేల కోట్లకుపైగా కేటాయింపులు పెరిగాయి. అయితే ఈ శాఖకు కేటాయింపులు ఈ స్థాయిలో ఉండడానికి కేంద్రం నుంచి అందే సాయమే కారణం. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు చేసిన బడ్జెట్ కేటాయింపుల్లో ఎక్కువభాగం కేంద్రం నుంచే నిధులందుతాయని ప్రభుత్వం బడ్జెట్ గణాంకాల్లో పేర్కొంది. శాఖ పరిధిలోని వివిధ పథకాల అమలుకు కేంద్రం రూ.6,780 కోట్ల నిధుల్ని రాష్ట్రానికి అందజేస్తోందని తెలిపింది. ప్రధానమంత్రి సడక్ యోజన పథకం కింద రూ.600 కోట్లతో రాష్ట్రంలో రోడ్ల నిర్మాణానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించగా, అందులో రూ.336 కోట్లు కేంద్రం నుంచి అందుతాయంది. ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు కేంద్రం నేరుగా కూలీ డబ్బులు బ్యాంకులో జమ చేసేవి కాకుండా.. ఈ పథకంలోనే రూ.4,729 కోట్లతో మెటీరియల్ పనులకు బడ్జెట్‌లో కేటాయింపులు జరపగా, దాంట్లో రూ.2,963 కోట్లు కేంద్రం నుంచి అందుతాయని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి బడ్జెట్‌లో రూ.1,450 కోట్లు కేటాయించగా.. అందులో రూ.720 కోట్లు కేంద్రం నుంచి అందుతాయంది. 14వ ఆర్థిక సంఘం సిఫార్సులకనుగుణంగా వచ్చే ఏడాదికి గ్రామపంచాయతీలకు కేంద్రం రూ.1,747 కోట్ల నిధులందజేస్తోందని, వృద్ధాప్య, వితంతు పింఛను పథకానికి రూ.343 కోట్ల నిధులిస్తోందని బడ్జెట్‌లో పేర్కొన్నారు.

పింఛన్లు, ఉపాధి పథకం రెండింటికే అధిక భాగం...

గ్రామీణాభివృద్ధి శాఖకు ప్రభుత్వం రూ.14,705 కోట్లతో బడ్జెట్‌ను ప్రతిపాదించగా, అందులో మూడొంతుల నిధులను రెండు పథకాలకే కేటాయించారు. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పింఛన్లకు రూ.5,100 కోట్లు, ‘ఉపాధి హామీ’ పథకానికి రూ.4,729 కోట్లు కేటాయించారు. పంచాయతీరాజ్ శాఖకు మొత్తం రూ.8,733 కోట్ల కేటాయింపుల్లోనూ దాదాపు సగం గ్రామ పంచాయతీలకు కేంద్రమిచ్చే 14వ ఆర్థిక సంఘం నిధులు, మరుగుదొడ్ల నిర్మాణానికిచ్చే నిధులున్నాయి.

పాత పథకాలకే కొత్త పేర్లు..

సాక్షి, అమరావతి




ఏమీ చేయకపోయినా ఏదేదో చేసినట్లు చెప్పుకోవాలని సర్కారు తపిస్తోంది. 2018–19 బడ్జెట్‌లో వేర్వేరు పేర్లతో.. పాత పథకాలనే కొత్తగా చూపించడం ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. ఎక్కడైనా ప్రభుత్వం కొత్త పథకం చేపడితేనే దానిని కొత్తదిగా చెప్పుకోవాలి. ఇందుకు భిన్నంగా ప్రభుత్వం పాత పథకాలకు కొత్త పేర్లు పెట్టుకుని తమవైనట్లు చెప్పుకోవాలని తపన పడుతోంది. బడ్జెట్‌లో ప్రభుత్వం కొత్త పథకాలుగా పేర్కొన్న వాటిని చూసి అధికారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

- పశువులకు ఇన్సూరెన్స్ స్కీమ్ ఎప్పటి నుంచో ఉంది. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే ప్రభుత్వం గొర్రెలు, మేకలు, పొట్టేళ్లు, ఆవులు, గేదెలకు ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేసింది. అయితే 2014లో చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఈ పథకానికి నిధులు కేటాయించకపోవడంతో మూలనపడేలా ఉంది. తాజా బడ్జెట్‌లో పశువులకు ఇన్సూరెన్స్ కోసం రూ.50 కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఈ పథకాన్ని కొత్తదని పేర్కొనడం గమనార్హం.
- ప్రభుత్వ స్థలాలు అందుబాటులో లేని చోట్ల ప్రభుత్వమే భూమి కొనుగోలు చేసి.. పేదలకు ఇళ్ల స్థలాలు, ఎస్సీ, ఎస్టీలకు వ్యవసాయానికి ఇచ్చే కార్యక్రమం ఎప్పటి నుంచో అమల్లో ఉంది. అయితే తాజా బడ్జెట్‌లో పేదలకు ఇళ్ల స్థలాల కోసం భూమి కొనుగోలుకు రూ.575 కోట్లు పెట్టిన ప్రభుత్వం దీనిని కొత్త పథకంగా పేర్కొనడం గమనార్హం.
- గిరిజనులకు భూ పంపిణీ అనే కొత్త పథకానికి రూ.20 కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వం బడ్జెట్‌లో పేర్కొంది.
- ఎన్టీఆర్ జలసిరి కార్యక్రమం ఎప్పటి నుంచో అమల్లో ఉంది. దీని అమలు కోసం శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు రూ.100 కోట్లు బడ్జెట్‌లో పెట్టిన ప్రభుత్వం ఇదీ కొత్త పథకమని పేర్కొంది.
- మధ్యాహ్న భోజన పథకం ఎప్పటి నుంచో అమల్లో ఉంది. ఇప్పుడు ఈ పథకం కింద విద్యార్థులకు వారానికి మూడు కోడిగుడ్లు ఇస్తుండగా.. వీటిని ఐదుకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఇది కొత్త పథకమన్నట్లు ప్రభుత్వం పేర్కొనడం గమనార్హం.
- ఆర్టీసీకి బస్సుల కొనుగోలుకు అవసరమైనప్పుడల్లా ప్రభుత్వం నిధులు ఇవ్వడం మామూలే. అయితే ఇదేదో కొత్తదైనట్లు తాజా బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొనడం వింతగా ఉందని అధికారులంటున్నారు.

‘మార్కెటింగ్’కు కోత

గత బడ్జెట్‌లో కన్నా ప్రస్తుత బడ్జెట్‌లో రూ.6.41 కోట్లు తక్కువ కేటాయింపులు



సాక్షి, అమరావతి

మార్కెటింగ్ శాఖకు ఈ బడ్జెట్‌లో అరకొరగానే నిధులు కేటాయించారు. తమ ఉత్పత్తుల్ని రైతులు లాభదాయకంగా అమ్ముకునేందుకు తోడ్పాటు అందించాల్సిన ఈ శాఖకు కేవలం రూ.11.83 కోట్లే కేటాయించారు. 2017–18 బడ్జెట్‌లో 18.24 కోట్లు కేటాయించినప్పటికీ వాటిలో రూ.9.52 కోట్లు మాత్రమే ఖర్చుచేశారు. 2018–19 బడ్జెట్‌లో ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తుందని మార్కెటింగ్ శాఖ అధికారులు భావించినా గత బడ్జెట్ కేటాయింపుల కంటే రూ.6.41 కోట్లు తక్కువ కేటాయించారు. రాష్ట్రంలో 191 వ్యవసాయ మార్కెట్ కమిటీలుండగా, 324 మార్కెట్ యార్డుల్లో రైతులు పండించిన ఉత్పత్తుల అమ్మకాలు జరుగుతున్నాయి. రైతులు పండించిన కూరగాయలు దళారులు లేకుండా 96 రైతు బజార్లలో వినియోగదారులకు నేరుగా అమ్మకాలు జరుగుతున్నాయి. పంటకు గిట్టుబాటు ధర లేనప్పుడు వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాముల్లో నిల్వ చేసిన సరుకుపై రైతుకు వడ్డీలేని రుణం ఇచ్చేందుకు రైతుబంధు పథకం అమల్లో ఉంది. ఇంత ప్రాధాన్యం ఉన్న పథకాలు కలిగిన మార్కెటింగ్ శాఖకు అరకొరగా నిధులు కేటాయిస్తే.. రైతు బజార్ల ఆధునికీకరణ, మార్కెట్ కమిటీల్లో సరుకుల క్రయ విక్రయాలకు సౌకర్యాలు ఎలా కల్పించగలుగుతామని ఆ శాఖ అధికారులే సందేహం వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ కమిటీల పరిధిలోని 9,11,666 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం కలిగిన 1,038 గోదాములున్నాయి. కొత్తగా రూ.54.60 కోట్లతో 47 గోదాముల నిర్మాణాలు జరుగుతున్నాయి. అలాగే రూ.65 కోట్లతో 13 కోల్డ్ స్టోరేజీ ప్లాంట్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. 22 మార్కెట్ కమిటీల్లో ఈనామ్ అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. మరో 47 మార్కెట్ కమిటీల్లో ఈనామ్ పథకాన్ని ప్రవేశపెట్టాలని ప్రతిపాదించారు. బడ్జెట్ కేటాయింపులు రూ.11.83 కోట్లతో కలిపి సెస్ ద్వారా మార్కెటింగ్‌శాఖకు ఏటా లభించే రూ.150 కోట్లు.. పథకాల అమలుకు సరిపోవనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఆర్టీసీకి మళ్లీ నిరాశే!



- గత బడ్జెట్ కంటే రూ.120 కోట్లు అధికం
- ఆర్టీసీ బస్సుల కొనుగోలుకు రూ.200 కోట్లు
- బస్‌పాస్‌ల రీయింబర్స్‌మెంట్‌కు రూ.290 కోట్లు
- రవాణా, ఆర్ అండ్ బీకి మొత్తం కేటాయింపులు రూ.4,703 కోట్లు

సాక్షి, అమరావతి: సార్వత్రిక ఎన్నికలకు ముందైనా ఆర్టీసీని నష్టాల నుంచి గట్టెక్కించి, భారీగా కేటాయింపులు చేస్తారని ఆశించిన యాజమాన్యానికి, కార్మిక సంఘాలకు బడ్జెట్ కేటాయింపులు నిరాశకు గురి చేశాయి. కనీసం రూ.వెయ్యి కోట్లు కేటాయిస్తారనుకుంటే సగం కూడా ఇవ్వలేదు. బడ్జెట్‌లో ఆర్టీసీకి రూ.490 కోట్లు మాత్రమే విదిల్చారు. గతంలో రూ.370 కోట్లు కేటాయించగా, ఇప్పుడు అదనంగా కేవలం రూ.120 కోట్లే ఇచ్చారు. ఇందులో పల్లెలకు, గిరిజన గ్రామాలకు బస్సులను నడిపేందుకు కొత్త బస్సుల కొనుగోలుకు రూ.200 కోట్లు కేటాయించారు. గ్రాంట్ కింద మంజూరు చేసిన ఈ నిధులతో పల్లె వెలుగు బస్సులను కొనుగోలు చేయనున్నట్లు పేర్కొన్నారు. గత బడ్జెట్‌లో కొత్త బస్సుల కొనుగోలుకు రూ.249 కోట్లు కేటాయించగా, ఈసారి రూ.49 కోట్లు తక్కువగా రూ.200 కోట్లు మాత్రమే ప్రతిపాదించడం గమనార్హం. ఆర్టీసీ అందించే రాయితీలను తిరిగి చెల్లించేందుకు రూ.290 కోట్లు ప్రతిపాదించారు. గత బడ్జెట్‌లో రాయితీల రీయింబర్స్‌కు రూ.121 కోట్లు కేటాయించగా, ఈ దఫా రూ.169 కోట్లు అదనంగా మంజూరు చేశారు. ఆర్టీసీని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు, నష్టాల నుంచి గట్టెక్కించేందుకు వీలుగా నిధులను కేటాయించకుండా ఇటు యాజమాన్యం, అటు కార్మిక సంఘాల్ని అభద్రతా భావంలోకి నెట్టారు.

రహదారి భద్రత నిధికి రూ.10 కోట్లు



రవాణా, రహదారులు, భవనాల శాఖకు మొత్తం రూ.4,703 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లో రూ.4,402 కోట్లు ఇవ్వగా, ఈ దఫా 16 శాతం అధికంగా మంజూరు చేశారు. రవాణా శాఖ పరిపాలనకు రూ.207.66 కోట్లు కేటాయించారు. ఇందులోనే రూ.10 కోట్లతో రహదారి భద్రత నిధి ఏర్పాటు చేశారు. మిగిలిన రూ.4,495.73 కోట్లను ఆర్ అండ్ బీకి కేటాయించారు. ఇందులోనే గ్రామీణ రహదారులకు రూ.వంద కోట్లు, జిల్లా ప్రధాన రహదారులకు రూ.341 కోట్లు ఇచ్చారు. రాష్ట్ర రహదారులు, ఏపీఆర్‌డీసీ (ఏపీ రహదారుల అభివృద్ధి సంస్థ)కు రూ.250 కోట్లు ప్రతిపాదించారు.

రైల్వే ప్రాజెక్టులకు రూ.వంద కోట్లు



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో చేపడుతున్న రైల్వే ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద రూ.వంద కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లో రూ.84.40 కోట్లు కేటాయిస్తే, ఈ దఫా అదనంగా రూ.15.60 కోట్లు పెంచారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం కింద రాష్ట్రంలో ఏడు రైల్వే ప్రాజెక్టులు చేపడుతున్న సంగతి తెలిసిందే.

సామాజిక ఆర్థిక సర్వే 2017-18



కోటి దాటిన వాహనాలు

రాష్ట్రంలోని వాహనాల సంఖ్య కోటి మార్కును దాటింది. 2014 మార్చి నాటికి రాష్ట్రంలో 70.02 లక్షల వాహనాలుండగా.. గతేడాది నవంబర్‌కల్లా ఈ సంఖ్య 1.03 కోట్లకు పెరిగింది. ఇందులో ద్విచక్ర వాహనాలే 81 లక్షలకుపైగా ఉండటం గమనార్హం. 2014లో 54,31,832 ద్విచక్ర వాహనాలుండగా.. 2017 నవంబర్ నాటికి వీటి సంఖ్య 81,43,995కు పెరిగింది. అలాగే 5,09,581 ఆటోలు, 6,26,722 సరకు రవాణా వాహనాలున్నాయి. ఇదేసమయంలో కార్లు కూడా దాదాపు 50 శాతం మేర పెరిగాయి. 2014లో 4,34,516 మోటార్ కార్లుండగా.. గతేడాది నవంబర్‌కల్లా వీటి సంఖ్య 6,37,461కు ఎగబాకింది. మరోవైపు కాంట్రాక్టు క్యారియర్ వాహనాల సంఖ్య 2,737 నుంచి 3,816కు పెరిగింది.

న్యాయం జరగడంలేదన్నా..



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అక్కచెల్లెమ్మలతో కలిసి కేక్ కట్ చేస్తున్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్



సంతరావూరులో జగన్‌తో కలిసి నడుస్తున్న అక్కచెల్లెమ్మలు

- ప్రతిపక్ష నేత జగన్‌కు అడుగడుగునా సమస్యలు విన్నవించిన జనం
- గిట్టుబాటు ధర లేదని వాపోయిన రైతులు
- సంక్షేమ పథకాలు అందడం లేదని గోడు వెళ్లబోసుకున్న పేదలు
- తాము నిండా మునిగిపోయామని ఆగ్రహం వ్యక్తం చేసిన అక్కచెల్లెమ్మలు

సాక్షి ప్రతినిధి, ఒంగోలు: 'అన్నా.. ఎన్నికలప్పుడు చంద్రబాబు మాటలు నమ్మి ఆయనకు ఓట్లు వేసి గెలిపించాం. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయినా మా కష్టాలు తీరడం లేదు. ఈ ప్రభుత్వంలో మాకు న్యాయం జరగడం లేదు. మీరొస్తేనే మా బతుకులు బాగుపడతాయి' అని వివిధ వర్గాల ప్రజలు ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి విన్నవించారు. ప్రజా సంకల్ప యాత్ర 107వ రోజు గురువారం ప్రకాశం జిల్లా పర్చూరు నియోజకవర్గం నుంచి చీరాల నియోజకవర్గ శివారు వరకు కొనసాగింది. పాదయాత్రలో ప్రజలు ఓ వైపు తమ కష్టాలు చెప్పుకొంటుంటే మరో వైపు తమ కష్టాలు వినే నాయకుడు వచ్చాడంటూ జనం ఘన స్వాగతం పలికారు. రాజన్న బిడ్డ వస్తున్నాడని తెలిసి పొలాల్లో పని చేస్తున్న రైతులు, కూలీలు ఆయన్ను చూసేందుకు పోటీపడ్డారు. తనను కలసిన అవ్వాతాతలు, అక్క చెల్లెళ్లు, అన్నదాతలు, అన్నదమ్ములను జగన్ ఆత్మీయంగా పలకరిస్తూ.. కష్టాలు చెప్పుకొన్న వారి కన్నీళ్లు తుడుస్తూ.. నేనున్నానని భరోసా ఇస్తూ ముందుకు సాగారు.

అప్పులపాలవుతున్నాం..

శనగ పంటకు గిట్టుబాటు ధర లేక అప్పుల్లో కూరుకు పోతున్నామని పలువురు రైతులు తమ కష్టాలు చెప్పుకొన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను ఈ ప్రభుత్వం ఆదుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఒక్క రూపాయి కూడా రుణం మాఫీ కాలేదని డ్వాక్రా అక్కచెల్లెమ్మలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తోడు వడ్డీ అదనంగా పడుతోందని సంతరావూరుకు చెందిన సరోజిని జగన్‌తో గోడు వెళ్లబోసుకుంది. తమకు ఇంటి స్థలాలు ఇవ్వడం లేదని, రేషన్ దుకాణంలో సరుకులు ఇవ్వడం లేదని పలువురు ఫిర్యాదు చేశారు. ప్రత్యేక హోదా కోసం పోరాడుతున్న జగన్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఇంకొల్లు గ్రామానికి చెందిన స్టాలిన్ యూత్ సభ్యులు ప్లకార్డులు చేతబట్టి ఆయన వెంట నడిచారు. వివిధ కారణాలు చూపుతూ ఆరోగ్య శ్రీ పథకాన్ని తమకు దూరం చేస్తున్నారని పలువురు జగన్ దృష్టికి తెచ్చారు. అందరి సమస్యలువిన్న జగన్.. మనందరి ప్రభుత్వం రాగానే నవరత్నాలతో అందరినీ ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.



వేటపాలెం శివారులో పాదయాత్రలో పాల్గొన్న అశేష జనవాహిని

ప్రజాసంకల్ప యాత్ర 107వ రోజు

ఇప్పటి వరకూ నడిచిన దూరం **1,449.5** కిలోమీటర్లు

107వ రోజు నడిచిన దూరం **4.8** కిలోమీటర్లు

ప్రారంభం: ఉ.7.30 గంటలకు సంతరావూరు

ముగింపు: వేటపాలెం శివారు

ముఖ్యాంశాలు

- సంతరావూరు, వేటపాలెం శివారులో జనంతో మమేకం
- అడుగడుగునా సమస్యలు చెప్పుకున్న ప్రజలు

107వ రోజు

08-03-2018, గురువారం

వేటపాలెం శివారు, ప్రకాశం జిల్లా



గంధపు చెట్లను కాపాడతానని గజదొంగ వీరప్పనే ముందుకొచ్చినట్టుంది..

కేంద్ర, రాష్ట్ర తాజా పరిణామాలు.. చంద్రబాబు హైడ్రామా ఆశ్చర్యం కలిగిస్తోంది. వరుస ఘటనలు చూస్తుంటే.. దిగజారుడు రాజకీయానికి చంద్రబాబు మరోసారి తెరతీశాడనేది సుస్పష్టం. హోదా కోసం వెల్లువెత్తే ప్రజాగ్రహం ఎక్కడ దహించి వేస్తుందోననే భయం ఆయనలో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రత్యేక హోదా ఇవ్వం అని, ప్యాకేజీనే ఇస్తామని కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ ఆయనకు ఇప్పుడేదో కొత్తగా చెప్పినట్టు.. దీంతో బీజేపీతో తెగతెంపులకు సిద్ధమైనట్టు టీడీపీ అధినేత తికమక రాజకీయాలను రక్తికట్టిస్తున్నారు. నిజంగా చంద్రబాబు నైజాన్ని చూస్తే.. ఊసరవెల్లి కూడా సిగ్గుతో తల దించుకుంటుందేమో! అంతులేని మోసాలకు, అడ్డూ అదుపూ లేని అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన చంద్రబాబుతో దేశంలో మరెవ్వరూ పోటీపడలేరేమో! ఆయనేంటో, ఆయన డ్రామాలేంటో.. నాలుగేళ్లుగా జనానికి తెలిసిపోయింది. ప్రత్యేక హోదాను ఢిల్లీ వీధుల్లో తాకట్టు పెట్టిన వంచనను జనం అర్థంచేసుకున్నారు. ప్యాకేజీతో కమీషన్‌లు బాగా వస్తాయని ప్యాకేజీకి సై అని, ఓటుకు కోట్లు కేసులో ఆడియో, వీడియో టేపులతో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు కేంద్రం ముందు ఎలా సాగిలపడిందీ గమనిస్తూనే ఉన్నారు. ప్రత్యేక హోదాపై పూటకో మాట మార్చడాన్ని నిశితంగా పరిశీలిస్తూనే ఉన్నారు. ఎన్నికలప్పుడు రాష్ట్రానికి హోదానే సంజీవని అంటాడు.. అధికారంలోకి రావడంతోనే నాలుక తిప్పేస్తాడు. హోదా ఏమైనా సంజీవనా? అంటాడు.. లేని ప్యాకేజీని చూపిస్తూ.. ప్యాకేజీనే మేలంటూ గొప్పగా చెబుతాడు. ప్యాకేజీ ప్రకటించిన జైట్లీని పొగడ్తలతో ఆకాశానికెత్తేస్తాడు. జైట్లీకి, వెంకయ్యకు సన్మానాలు, సత్కారాలు చేసి.. ఏదో సాధించానంటూ ఫోజులిస్తాడు. ఇలా నాలుగేళ్లు బీజేపీతో అంటకాగి, అవినీతితో కోట్లు కొల్లగొట్టి, హోదాకు సమాధి కట్టేందుకు అనుక్షణం ప్రయత్నించిన చరిత్ర చంద్రబాబుదే! ఆయనే ఇప్పుడు హోదా కోసం పోరాటం చేస్తానంటే నయవంచన కాక ఇంకేంటి? గజదొంగ వీరప్పనే గంధపు చెట్లను కాపాడతానని ముందుకొచ్చినట్టుగా ఉంది చంద్రబాబు వైఖరి.

హోదా విషయంలో వైఎస్సార్ సీపీది మొదటి నుంచీ ఒకే మాట. ఒకే బాట. ప్రత్యేక హోదానే ఆంధ్రావనికి సంజీవని అని భావించింది. నాలుగేళ్లుగా ప్రజలను జాగృతం చేసింది. ఉద్యమ వేడి రగిల్చింది. హోదా కోసం గల్లీ మొదలు ఢిల్లీ వరకూ పోరాడింది. చంద్రబాబు భూస్థాపితం చేయాలనుకున్న హోదా నినాదానికి ఊపిరిపోసి బతికించింది. దాన్నే జనాయుధంగా మలిచి.. పోరాట బాట పట్టించింది. ఈ ప్రయత్నంలో చంద్రబాబు చేయని కుయుక్తులు లేవు. ఉద్యమించిన ప్రతిసారీ వెన్నుపోటు పొడిచిన చరిత్రే ఆయనది. ఆందోళన చేసిన ప్రతి సందర్భంలోనూ పోలీసు లాఠీలతో అడ్డుకున్న వ్యక్తి ఆయనే. గేలిచేయడం, ఎగతాళిగా మాట్లాడటం చంద్రబాబుకే చెల్లింది. అయినా వైఎస్సార్ సీపీ మాట తప్పలేదు. మడమ తిప్పలేదు. ఈ పోరాటం నేపథ్యంతోనే తెలుగు ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకుంది. హోదా సాధించాలంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీయే నమ్మకమైన పార్టీ అని జనం విశ్వసిస్తున్నారు. చేయి చేయి కలిపి ముందుకొస్తున్నారు. విద్యార్థి, యువజన, మహిళా లోకం ఏకమై కదలడంతో ఉద్యమం తారస్థాయికి చేరింది. జన నినాదంలో ఎక్కడ కొట్టుకుపోతామోనన్న భయం చంద్రబాబులో మొదలైంది. అందుకే హఠాత్తుగా కేంద్ర మంత్రులచే నామమాత్రపు రాజీనామాలతో కొత్త నాటకం మొదలు పెట్టాడు. ఇన్నాళ్లూ డ్రామాలాడినా ఇకపై ప్రతిష్టకు పోకుండా అవిశ్వాసానికి మద్దతిస్తారని, ఆ తర్వాత రాజీనామాలకు సహకరిస్తారని ఆశిస్తున్నా. అయితే.. అర్థం లేని డ్రామాలతో మోసం చేసే ప్రయత్నాలకు జనాగ్రహమే బుద్ధి చెబుతుందనేది నా విశ్వాసం. ఎవరినైనా, ఎప్పుడైనా మోసం చేయొచ్చు.. ఎల్లకాలం కాదు. విశ్వసనీయత లోపించిన రాజకీయాలను ప్రజలు ఏనాడూ స్వాగతించరని చంద్రబాబుకు అర్థమయ్యే రోజు దగ్గర్లోనే ఉంది. ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం, ప్రత్యేక హోదా తెచ్చేందుకు ఎంతకైనా తెగించి పోరాడాలన్నదే నా ఆశయం.

మీడియా సమావేశం ముగించుకుని బయటకొచ్చిన నన్ను అప్పటికే ఎదురుచూస్తున్న అక్క చెల్లెమ్మలు ఆప్యాయంగా పలకరించారు. 'మహిళా దినోత్సవం' సందర్భంగా సోదర ప్రేమను పంచారు. కలువ పూలతో స్వాగతం పలికారు. వారి మధ్య మహిళా దినోత్సవం జరుపుకోవడం నిజంగా నాకు ఎంతో ఆనందాన్నిచ్చింది.

ముఖ్యమంత్రిగారికి నాదో ప్రశ్న.. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం అన్నారు.. జాతీయ రాజకీయాల్లో దేశంలోనే అత్యంత సీనియర్‌ని అన్నారు.. ఎంతోమందిని ప్రధానుల్ని, రాష్ట్రపతుల్ని చేసిన ఘనుడన్నారు. అంతటి వ్యక్తివి.. పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీని ఎందుకు అమలు చేయించుకోలేకపోయారు? 29 సార్లు ఢిల్లీ పర్యటన చేశానంటున్నారు.. మీరు ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ మీ పర్యటన ఉద్దేశాన్ని మీడియాకు వెల్లడించారు. ఏ ఒక్కసారైనా 'హోదా కోసం ఢిల్లీకి వచ్చాను.. ఢిల్లీ పెద్దలతో హోదా విషయం చర్చించాను' అన్న సందర్భం ఉందా? మీ భాగస్వాములైన బీజేపీ నేతలు.. మీరు ఒక్కసారి కూడా హోదా విషయం ప్రస్తావించలేదంటున్నారు. ఏం సమాధానం చెబుతారు? మీ 29 సార్ల ఢిల్లీ పర్యటన ఏం లాభం ఆశించి చేశారు?

వైఎస్. జగన్.

ప్రజా సంకల్ప యాత్ర — మరిన్ని చిత్రాలు టాబ్లాయిడ్‌లో

హోదా కోసం విద్యార్థి ఆత్మహత్యాయత్నం



పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న సుధాకర్

యూనివర్సిటీ క్యాంపస్: ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వలేమని కేంద్ర హోంశాఖ మంత్రి అరుణ్ జైట్లీ చేసిన ప్రకటనలు, దీనికి సంబంధించిన కథనాలు చూసి మనస్తాపానికి గురైన ఎస్వీయూ విద్యార్థి గురువారం ఆత్మహత్యాయత్నం చేశాడు. పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకునే ప్రయత్నం చేశాడు. స్నేహితులు సకాలంలో స్పందించడంతో ప్రమాదం తప్పింది. ఏపీకి ప్రత్యేక హోదా కోసం ఎస్వీయూ విద్యార్థులు నాలుగు రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నారు. గురువారం వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు సుధీర్ ఆధ్వర్యంలో ఎస్వీయూ నుంచి బాలాజీ కాలనీ వరకు ర్యాలీ చేశారు. జ్యోతిరావు పూలే విగ్రహం ఎదుట మానవహారం చేపట్టారు. ఎస్వీయూ పీజీ విద్యార్థి సుధాకర్ వెంట తెచ్చుకున్న పెట్రోల్ ఒంటిపై పోసుకున్నాడు. నిప్పంటించుకునేందుకు యత్నించగా గమనించిన అతని స్నేహితులు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సుధాకర్‌ను స్టేషన్‌కు తీసుకెళ్లారు.

జీఎస్టీ సరళతరం!?

- దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకతే కారణం
- అమలుతీరుపై వ్యాపార, పారిశ్రామిక వర్గాల తీవ్ర అసంతృప్తి
- ఫిక్కీ తాజా సర్వేలో వెల్లడి
- దిద్దుబాటు చర్యల దిశగా కేంద్రం
- మార్చి 10న కేంద్ర జీఎస్టీ కౌన్సిల్ సమావేశం

సాక్షి, అమరావతి బ్యూరో : 'వస్తు, సేవల పన్ను (జీఎస్టీ).. అమల్లోకి వచ్చి 8 నెలలు గడిచినప్పటికీ అసలు దీని విధి విధానాలేమిటో.. అమలు ప్రక్రియ ఏమిటన్నది ఇప్పటికీ అంతుచిక్కడం లేదు'.. అని దేశంలో వ్యాపార, పారిశ్రామిక వర్గాలు కుండబద్దలు కొట్టాయి. జీఎస్టీ అమలు తీరు మీద ఫిక్కీ (ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ) సర్వేలో వెల్లడైంది. ఆ సర్వే నివేదికను జీఎస్టీ కౌన్సిల్‌కు ఫిక్కీ ఇటీవల సమర్పించింది. దీంతో వ్యాపార, పారిశ్రామిక వర్గాలు లేవనెత్తన అభ్యంతరాలపై జీఎస్టీ కౌన్సిల్ తర్జనభర్జన పడుతోంది.

అంతటా అసంతృప్తే..

జీఎస్టీ విధానం, అమలు తీరు మీద ఫిక్కీ ఇటీవల దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో దేశవ్యాప్తంగా వ్యాపార, పారిశ్రామిక వర్గాలు జీఎస్టీ తీరుపై తీవ్ర అసంతప్తి వ్యక్తం చేయడం గమనార్హం. ఈ సర్వేలో ఫిక్కీ



8 అంశాలపై ప్రధానంగా దృష్టిసారించింది. అవి.. జీఎస్టీ రిటర్నుల దాఖలు ప్రక్రియ, వస్తు–సేవల సరఫరా చెయిన్, జీఎస్టీ సువిధా కేంద్రాల పనితీరు, ప్రభుత్వ సేవల ఆర్‌సీఎం, ఎగుమతుల వ్యవహారాలు, కేటగిరీల వారీగా వస్తువుల విభజన, చెక్‌పోస్టులు, అంతర్రాష్ట్ర రవాణా. సర్వేలో వెలుగుచూసిన ప్రధాన అంశాలు..

- ఏకంగా 87శాతం మంది రిటర్నుల దాఖలు ప్రక్రియ అత్యంత సంక్లిష్టంగా, తమకు ఇబ్బందికరంగా ఉందని తేల్చిచెప్పారు.
- వస్తు–సేవల సరఫరా ప్రక్రియ మీద కూడా 66శాతం మంది అసంతృప్తి వ్యక్తంచేశారు. ఒక వ్యాపార సంస్థ నుంచి మరో వ్యాపార సంస్థకు వస్తువుల సరఫరా, జీఎస్టీ విధింపు, మరొకరి నుంచి వసూలు చేసుకోవడం తదితర ప్రక్రియ అంతా గందరగోళంగా ఉందన్నారు.
- ప్రభుత్వ సర్వీసుల ఆర్‌సీఎం పనితీరు బాగోలేదని 63శాతం మంది చెప్పారు.
- జీఎస్టీ మీద వర్తక, వ్యాపార వర్గాలకు సహకరించేందుకు ఏర్పాటుచేసిన సువిధా కేంద్రాల పనితీరు సరిగ్గా లేదని 62శాతం మంది చెప్పారు.
- జీఎస్టీలో వస్తువులను కేటగిరీల వారీగా విభజన ప్రక్రియ సక్రమంగా లేదని 56శాతం మంది అభిప్రాయపడ్డారు.
- ఐటీసీ ఎగుమతుల వ్యవహారాలు, చెక్‌పోస్టుల పనితీరు బాగాలేదని 39శాతం మంది చెప్పారు.
- వ్యాపార, పారిశ్రామిక వర్గాలు అన్నింకంటే ఎక్కువగా అంతర్రాష్ట్ర రవాణా తీరు మీద సంతృప్తి వ్యక్తంచేశాయి. ఈ అంశంపై 83 శాతం మంది సంతృప్తిగా ఉండగా కేవలం 17శాతం మంది బాగోలేదన్నారు.

జీఎస్టీ కౌన్సిల్ తర్జనభర్జన

ఇదిలా ఉంటే.. జీఎస్టీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుండటంపట్ల కేంద్ర ఆర్థికశాఖ ఆందోళన చెందుతోంది. దీంతో సర్వేలోని అంశాలపై జీఎస్టీ కౌన్సిల్ దృష్టిసారించింది. ఇందులో భాగంగా మార్చి 10న ఢిల్లీలో కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నారు. ఈలోగా జీఎస్టీ రిటర్నుల దాఖలుతో సహా ఇతర అంశాలను మరింత సరళతరం చేయడంపై కౌన్సిల్ లోతుగా పరిశీలిస్తుంది. తుది ప్రతిపాదనలను కౌన్సిల్ సమావేశంలో చర్చకు పెట్టాలని భావిస్తున్నారు. కాగా, జీఎస్టీ ప్రక్రియను మరింత సరళతరం చేసే దిశగా జీఎస్టీ కౌన్సిల్‌లో కొన్ని నిర్ణయాలు తీసుకునే అవకాశాలున్నాని ఓ ఉన్నతాధికారి 'సాక్షి'కి తెలిపారు.

దడ పుట్టిస్తున్న డయేరియా

- గురువారం జీజీహెచ్‌లో చేరిన 77 మంది బాధితులు
- ఐదో రోజూ అదుపులోకి రాని వ్యాధి
- బాధితుల్లో చిన్నపిల్లలు, వృద్ధులే అధికం



జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులు

సాక్షి, గుంటూరు: గుంటూరు ప్రజలకు డయేరియా దడ పుట్టిస్తోంది. మంచినీరు తాగాలంటేనే భయపడే పరిస్థితి. ఐదు రోజులుగా గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలో ఆరు వార్డుల్లో సుమారు వెయ్యి మంది వరకు డయేరియాతో బాధపడుతూ జీజీహెచ్, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా, మరికొందరు వైద్య శిబిరాల్లో ఇచ్చిన మందులు వాడుతూ ఇళ్లల్లోనే మంచాలపై మూలుగుతున్నారు. ఐదోరోజు గురువారం కూడా డయేరియా అదుపులోకి రాలేదు. బుధవారం రాత్రి నుంచి గురువారం మధ్యాహ్నం 2 గంటల వరకు 77 మంది డయేరియాతో బాధపడుతూ జీజీహెచ్‌లో చేరారు. అంతకుముందు చికిత్స పొందుతున్న వారిలో కొందరిని డిశ్చార్జి చేయగా, ప్రస్తుతం జీజీహెచ్‌లో ఏర్పాటు చేసిన ఆరు ప్రత్యేక వార్డుల్లో మొత్తం 148 మంది చికిత్స పొందుతున్నారు. వీరిలో వృద్ధులు, చిన్నారులే అధికం. చికిత్స పొందుతున్న వారిలో 47 మంది చిన్నారులుండగా, సుమారు 80 మంది వృద్ధులున్నారు. పరిస్థితి అదుపులోకి వస్తోందని జిల్లా కలెక్టర్ కోన శశిధర్ తెలిపారు.

మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ పర్యటన

డయేరియా అధికంగా ఉన్న ఆనందపేట, సంగడిగుంట, వంటి ప్రాంతాల్లో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి కరికాలవలవన్, కార్పొరేషన్ కమిషనర్ చల్లా అనురాధ, పలువురు అధికారులతో కలిసి పర్యటించారు. వైద్య శిబిరాలను పరిశీలించి డయేరియా కేసుల నమోదుపై ఆరా తీశారు.

కన్నెత్తి చూడని మంత్రి నారాయణ

కలుషిత నీరు ప్రజల ప్రాణాలను కబళిస్తున్నా పురపాలక శాఖ మంత్రి నారాయణ ఇటువైపు చూడకపోవడం గమనార్హం. నారాయణ గురువారం మధ్యాహ్నం గుంటూరు జీజీహెచ్‌కు వచ్చి బాధితులను పరామర్శిస్తారని జీజీహెచ్ అధికారులు విలేకరులకు తొలుత సమాచారం పంపి, తరువాత పర్యటన రద్దైనట్లు ప్రకటించారు. కాగా, డయేరియా బారిన పడి కొందరు ప్రాణాలు కోల్పోవడం, వందల మంది ఆసుపత్రుల పాలవడానికి కలుషిత నీరే కారణమని గుర్తించిన అధికారులు.. ఏడుగురు ఇంజనీరింగ్ అధికారులు, ఇద్దరు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లపై వేటు వేశారు.

● తెలంగాణ

'ఏడాది' నిబంధన ఎత్తివేత!

- మెడికల్ పీజీ విద్యార్థులకు ఊరట
- ఇక ఏడాది పాటు ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేయనక్కర్లేదు
- అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెడతాం: కేసీఆర్

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో మెడికల్ పీజీ విద్యార్థులకు ఊరట లభించనుంది. వైద్య విద్యలో పీజీ పూర్తి చేసిన విద్యార్థులు కచ్చితంగా ఏడాది పాటు ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేయాలనే నిబంధనను ఎత్తివేస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో దీనికి సంబంధించిన బిల్లు ప్రవేశ పెట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది నుంచే ఈ నిర్ణయాన్ని అమలు చేస్తామని వెల్లడించారు. ఈ సారి పీజీ పూర్తి చేసిన విద్యార్థులు ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేయకున్నా, వారి విద్యార్హతలను రిజిస్టర్ చేయాలని అధికారులను ఆదేశించారు.

నిబంధనను తొలగించాలని కొన్నేళ్లుగా డిమాండ్..

ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం మెడికల్ పీజీ పూర్తి చేసిన వారు విధిగా ఒక ఏడాది పాటు ప్రభుత్వాసుపత్రుల్లో పని చేయాలనే నిబంధన అమలులో ఉంది. తర్వాతే వారి విద్యార్హతలను రిజిస్టర్ చేసేలా మార్గదర్శకాలున్నాయి. ఈ నిబంధన తొలగించాలని వైద్య విద్యార్థులు కొన్నేళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. దీన్ని సీఎం సానుభూతితో పరిశీలించారు. ప్రభుత్వాసుపత్రుల్లో చాలినంత సిబ్బందిని రెగ్యులర్ ప్రాతిపదికనే నియమిస్తున్నందున.. మెడికల్ విద్యార్థులతో పని చేయించాల్సిన అవసరం లేదని నిర్ణయానికొచ్చారు. బిల్లు రూపకల్పనకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

హైదరాబాద్‌లో సీ ప్లేన్ ప్రాజెక్టు!

- ప్రధాన రహదారులపై ఎయిర్ అంబులెన్స్‌లు
- సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు తెలంగాణ మంత్రి కేటీఆర్ వెల్లడి

సాక్షి, హైదరాబాద్: రాజధాని నగరాన్ని ఇతర నగరాలతో అనుసంధానం చేసేందుకు హుస్సేన్ సాగర్ కేంద్రంగా సీ ప్లేన్ ప్రాజెక్టు నిర్మాణంపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కె.తారకరామారావు ప్రకటించారు. రాష్ట్రంలోని ప్రధాన రహదారులపై ఎయిర్ అంబులెన్స్ సేవలు ప్రవేశపెట్టేందుకు ఉన్న అవకాశాలనూ పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) సంయుక్త ఆధ్వర్యంలో బేగంపేట విమానశ్రయంలో గురువారం జరిగిన 'వింగ్స్ ఇండియా' విమానయాన సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. పారిశ్రామిక విధానంలో ఏరోస్పేస్, రక్షణ రంగాలను అత్యంత ప్రాధాన్య రంగాలుగా గుర్తించామని ఉద్ఘాటించారు. బోయింగ్, ఎయిర్ బస్, జీఈ, సఫ్రాన్, ప్రాట్ అండ్ విట్నీ, సీఎఫ్ఎం, బాంబార్డియర్, పిలాటస్, ఆర్‌యూఏజీ, కోబామ్, హనీవెల్, సాబ్, రాక్‌వెల్ కొల్లిన్స్ వంటి ప్రఖ్యాత ఏరో స్పేస్ కంపెనీలు ఇక్కడి నుంచే కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏయిర్ ఇండియా, జీఎంఆర్‌ల ఆధ్వర్యంలో రెండు విమానాల మరమ్మతు, నిర్వహణ కేంద్రాలు ఉన్నాయన్నారు.

అగ్రగామి విమాన ఇంజన్ తయారీ కంపెనీలైన ప్రాట్ అండ్ విట్నీ, సీఎఫ్ఎంలు తమ విమాన ఇంజన్ల తయారీ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు హైదరాబాద్‌ను ఎంపిక చేసుకున్నాయన్నారు. ఈ సంస్థలన్నీ రాష్ట్రానికి దేశ ఏరోస్పేస్, విమానయాన రంగ రాజధానిగా గుర్తింపు కలిగించాయన్నారు. ఇక్కడ ప్రధాన విమానయాన కంపెనీలన్నీ మరమ్మతు, శిక్షణ, సాంకేతిక అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తాయని ధీమా వ్యక్తం చేశారు. చాలా పరిశ్రమలకు మెగా పరిశ్రమల హోదా కల్పించి వాటికి అవసరమైన ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు.

అంతర్జాతీయ శిక్షణ

వియానయాన, ఏరో స్పేస్ రంగానికి అత్యున్నత నైపుణ్యం అవసరమని, ఇందుకు వైమానిక ఇంజనీరింగ్ విభాగంలో విదేశీ సంస్థలతో ఒప్పందాలను కుదుర్చుకున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఏరో స్పేస్, విమానయాన కేంద్రాల్లో ఒకటిగా రాష్ట్రం ముందుకు వెళ్తోందని కేటీఆర్ తెలిపారు. దేశంలోనే అత్యంత వేగంగా వృద్ధి సాధిస్తున్న విమానాశ్రయాల్లో ఒకటైన రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఏటా 1.8 కోట్ల మంది ప్రయాణికులు, 1.35 లక్షల మెట్రిక్ టన్నుల సరుకుల రవాణ జరుగుతోందన్నారు.

కొత్తగూడెంలో ఏర్పాటు చేయనున్న గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయంతో ఖమ్మం జిల్లా చుట్టూ ఉన్న బొగ్గు, విద్యుత్ పరిశ్రమలకు అనుసంధానం లభించనుందన్నారు. జక్రాన్‌పల్లిలో ప్రతిపాదించిన విమానాశ్రమం వల్ల హైదరాబాద్ ఫార్మాసిటీకి ప్రయోజనం కలగనుందన్నారు. కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ కార్యదర్శి రాజీవ్ నారాయణ్ చౌబే, సంయుక్త కార్యదర్శి ఉషా పాధీ, ఫిక్కీ ఉపాధ్యక్షుడు సందీప్ సోమనీ పాల్గొన్నారు.

మహిళలు పనిచేస్తేనే కుటుంబం బాగుంటుంది

- మహిళలు ఆరోగ్యంగా, మానసికంగా బలంగా ఉంటున్నారు
- మహిళా దినోత్సవంలో సీఎం చంద్రబాబు


ఉండవల్లి లోని సీఎం నివాసం వద్ద మహిళా దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు.

సాక్షి, అమరావతి

ఇప్పటికీ చాలా మంది మహిళలు ఇంటికే పరిమితమవుతున్నారని, పురుషులతోపాటు మహిళలు కూడా పనిచేస్తేనే కుటుంబం బాగుంటుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఉండవల్లిలోని తన నివాసం వద్ద గురువారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వరకట్నం పోయిందని, ఇప్పుడు వరుడి తరఫు వాళ్లే ఎదురుకట్నం ఇచ్చి పెళ్లి చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో 49.82 శాతం మహిళలు ఉండగా సగటున 70, 80 ఏళ్లు జీవిస్తున్నారని, అదే పురుషులు సగటున 63 ఏళ్లకే చనిపోతున్నారని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా, మానసికంగా బలంగా ఉంటున్నారన్నారు. రాష్ట్రంలో 90 లక్షల మంది డ్వాక్రా మహిళలు ఉండగా వారిలో 4.75 లక్షల మందిని సాధికార మిత్రలుగా నియమించి శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. ఇప్పటికీ తన భార్యే ఖర్చులకు డబ్బులిస్తోందని, తన కుమారుడు కూడా ఆయన భార్యపైనే ఆధారపడ్డాడని చెప్పారు. మహిళలపై నేరాలు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందని ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్, ఓబీసీ కమిషన్ చైర్‌పర్సన్ జి.రోహిణి అన్నారు. తల్లిదండ్రులు ఆడ పిల్లలను లక్ష్యసాధన వైపు సాగేలా చూడాలని సూచించారు. కష్టపడడంలో మహిళలు ముందుంటారని నమ్మి ప్రజలకు ప్రభుత్వ పథకాలను చేరవేసేలా ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్రను ఏర్పాటు చేసినట్టు మంత్రి పరిటాల సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పి.నారాయణ, ప్రత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనందబాబు, మహిళా కమిషన్ చైర్మన్ నన్నపనేని రాజకుమారి, గుంటూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జానీమూన్, మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ కె.సునీత, మాజీ స్పీకర్ ప్రతిభాభారతి, రాజమహేంద్రవరం అర్బన్ ఎస్పీ రాజకుమారి, సామాజిక కార్యకర్త సుధామూర్తి, సినీ నేపథ్యగాయని ఎంఎం శ్రీలేఖ, తెలుగు మహిళ అధ్యక్షురాలు శోభ హైమావతి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో రాణిస్తున్న మహిళలకు అవార్డులు అందించి సత్కరించారు.

కార్మికులుగానైనా గుర్తించండి

- మహిళా దినోత్సవం రోజున కదం తొక్కిన ఆశా కార్యకర్తలు
- నాలుగు గంటల పాటు ఎండలో ధర్నా
- ఎండను తాళలేక సొమ్మసిల్లి పడిపోయిన మహిళలు

విజయవాడ రైల్వే స్టేషన్ ఎదుట నిరసన తెలియజేస్తున్న ఆశా వర్కర్లు

స్పృహ తప్పి పడిపోయిన ఆశా వర్కర్

మధురానగర్ (విజయవాడ సెంట్రల్): మహిళా దినోత్సవం రోజు సంతోషంగా గడపాల్సిన ఆశా కార్యకర్తలు తమ డిమాండ్ల సాధన కోసం గురువారం కదం తొక్కారు. విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి అలంకార్ సెంటర్ ధర్నా చౌక్ వరకు వేలాది మంది ర్యాలీగా వచ్చారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేశారు. సీఎం క్యాంపు ఆఫీసును ముట్టడించాలని బయలుదేరిన వారిని పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. ఎండ వేడిమి తాళలేక నలుగురు ఆశా కార్యకర్తలు స్పృహతప్పి పడిపోయారు. వీరిని అంబులెన్సులో ఆస్పత్రికి తరలించారు. జాయింట్ సీపీ కాంతిరాణా టాటా ధర్నాను విరమించాలని ఏపీ ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మిని కోరారు. తాము గత నెల 27నే ఛలో విజయవాడ నిర్వహించనున్నట్లు అధికారులకు తెలిపినా కనీసం పట్టించుకోలేదని ఆమె విచారం వ్యక్తం చేశారు. తమకు హామీ ఇస్తే తప్ప నిరసన విరమించేది లేదని తేల్చిచెప్పారు. దీంతో ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడి చర్చలకు పంపించాల్సిందిగా కోరారు. దీంతో హెల్త్ డైరెక్టర్ డాక్టర్ సావిత్రి చర్చల కోసం అలంకార్ సెంటర్‌కు చేరుకుని ఆశ నాయకురాళ్లతో చర్చించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు తమను కార్మికులుగా గుర్తించాలని, నెలకు కనీస వేతనం రూ.6 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పని భద్రత కల్పించాలని, హెల్త్‌కార్డులు ఇవ్వాలని, అర్హులైన ఆశాలకు ఏఎన్ఎం శిక్షణ ఇవ్వాలని కోరారు. చంద్రన్న సంచార చికిత్స బకాయిలు, నాలుగేళ్ల యూనిఫాం అలవెన్సు వెంటనే చెల్లించాలని, 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని నినాదాలు చేశారు. వచ్చేనెల 10లోపు వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీతో మీటింగ్ ఏర్పాటు చేయిస్తానని, సమస్యలపై మాట్లాడతామని సావిత్రి హామీ ఇచ్చారు. దీంతో ధర్నాను విరమించారు.

చేనేతలు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు

ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ మంది చేనేత రంగంపై ఆధారపడి ఉన్నారని, వాళ్లు అత్యంత దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని పలువురు శాసనసభ్యులు అన్నారు. గురువారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో చేనేతల సమస్యలు పలువురు ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. నూలు ధర విపరీతంగా పెరిగిందని వారికి గిట్టుబాటు ధర లభించడం లేదని పల్లె రఘునాథరెడ్డి అన్నారు. వీరినుంచి ప్రభుత్వం ఏమైనా కొంటోందా? ఇప్పటివరకు చేనేతలకు ఎంతమందికి రుణాలు ఇచ్చారో ప్రభుత్వం చెప్పాలన్నారు. చేనేతలు ప్రమాదవశాత్తు మృతి చెందితే చంద్రన్న బీమా వర్తించడం లేదన్నారు. జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ చేనేతలు అధ్వాన పరిస్థితుల్లో ఉన్నారని వారికి తక్షణమే వర్క్‌షెడ్లు నిర్మించాలన్నారు. సూర్యనారాయణ మాట్లాడుతూ ముద్ర లోన్లు పదిమందిలో ఒక్కరికి కూడా అందడంలేదని, పక్క రాష్ట్రాల్లోలాగే మన రాష్ట్రానికి నిధులు తేవాలన్నారు. రాష్ట్రంలో ఉప్పాడ చీరెలు పేరుగాంచినవని, వర్షాకాలం మగ్గాల గుంటల్లోకి నీళ్లు చేరి పని లేకుండా పోతోందని వారికి ఆ రెండు మాసాలు సాయం చేయాలని పిఠాపురం ఎమ్మెల్యే వర్మ అన్నారు. చేనేతల సమస్యలకు మంత్రి అచ్చెన్నాయుడు సమాధానమిస్తూ.. రాష్ట్రంలో సాధికార సర్వే ప్రకారం 9 లక్షల చేనేత కుటుంబాలున్నాయని, వారికి ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి న్యాయం చేయాలనే యోచనలోఉన్నామన్నారు.

జగన్‌కు ఆదరణ పెరుగుతోందనే బాబు యూటర్న్

బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు వ్యాఖ్య



సాక్షి, అమరావతి: ''జగన్‌కు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ వల్లనే ముఖ్యమంత్రి చంద్రబాబు యూటర్న్ తీసుకున్నారు. ప్రత్యేక హోదా సాధన కోసం వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైఎస్ జగన్ చేస్తున్న కార్యక్రమాలను ప్రజలు మెచ్చుకుంటున్నారు. అన్ని వర్గాలు ఆయన పట్ల మొగ్గు చూపుతున్నారు. అతనికే ఓట్లు పడతాయనే భయంతో చంద్రబాబు ప్రత్యేక ప్యాకేజీ విషయాన్ని పక్కన పెట్టి ప్రత్యేక హోదాను మళ్లీ తెరపైకి తీసుకువచ్చారు'' అని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు గురువారం మీడియా పాయింట్ వద్ద వ్యాఖ్యానించారు. ప్రత్యేక హోదా పట్ల ప్రజల్లో సెంటిమెంట్ ఉందని మిత్రపక్షంపై బురద చల్లి బయటకు వెళ్లడం కరెక్టు కాదన్నారు. రాష్ట్రానికి కేంద్రం ఏం అన్యాయం చేసిందని ఆయన బయటకు వెళుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మిగిలిన రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్‌కు అనేక విషయాల్లో కేంద్రం ప్రాధాన్యం ఇచ్చిందని, 24 గంటలు విద్యుత్ సరఫరాకు సహకరించిన విషయాన్ని చంద్రబాబు మర్చిపోయారని చెప్పారు. దేశంలో 29 రాష్ట్రాలు ఉంటే మూడు రాష్ట్రాలు 24 గంటలు విద్యుత్ సరఫరాను చేసేస్థాయికి వచ్చాయని, అందులో ఆంధ్రప్రదేశ్ ఒకటని వివరించారు. రాష్ట్ర విభజన హామీల అమలుకు కేంద్రానికి పదేళ్ల సమయం ఉందని, ఆలోపు అన్ని హామీలు నెరవేర్చుతామన్నారు. రాష్ట్రాభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని, వాస్తవాలను ప్రజలు గమనించాలని కోరారు.

రాష్ట్ర భౌగోళిక అనుకూల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్ ఆదేశించారు. గురువారం తాత్కాలిక సచివాలయంలో రాష్ట్ర ఆర్థికాభివృద్ధి బోర్డు(ఏపీఈడీబీ)పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పరిశ్రమలకు ప్రభుత్వం భారీగా రాయితీలు కల్పిస్తుందన్నారు.

భూమి కంటే అంతరిక్షమే నివాసానికి అనుకూలం

- కేజీబీవీ విద్యార్థినుల వెల్లడి
- నాసా నుంచి ఆహ్వానం అందుకున్న 11 మంది బాలికలు


విలేకరులతో మాట్లాడుతున్న కేజీబీవీ విద్యార్థినులు

సాక్షి, అమరావతి: అన్నీ అనుకున్నట్లు జరిగితే భూమి కన్నా అంతరిక్షమే నివాసానికి అనుకూలమని కస్తూర్బాగాంధీ విద్యాలయ (కేజీబీవీ) బాలికలు అన్నారు. గురువారం స్థానిక ఐలాపురం హోటల్లో నాసా నుంచి ఆహ్వానం పొందిన విద్యార్థినులు మీడియాతో మాట్లాడారు. స్పేస్‌లో నివాసానికి సంబంధించి ఒక్కొక్కరు ఒక్కో ప్రాజెక్టు చేసి నాసాకు పంపారు. దీంతో మే 24న లాస్ ఏంజెల్స్‌లో జరగనున్న 'ఇంటర్నేషనల్ స్పేస్ డెవలప్‌మెంట్ కాన్ఫరెన్స్'లో పాల్గొని తమ ఆలోచనలు వివరించాల్సిందిగా చిన్నారులకు నాసా ఆహ్వానం పంపింది. ఈ ఆహ్వానం అందుకున్న 11 మంది విద్యార్థులు మాట్లాడుతూ.. తమకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పాఠశాలల పిల్లలు ఎందులోనూ తక్కువ కాదని నిరూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. సర్వశిక్షా అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ జి.శ్రీనివాస్ మాట్టాడుతూ.. నాసా సదస్సుకు హాజరుకానున్న ఈ 11 మంది చిన్నారుల్లో 8 మంది దినసరి కూలీల పిల్లలని చెప్పారు. అలాగే చిత్తూరు జిల్లా పుంగనూరు కేజీబీవీలో చదువుకుంటున్న సైదాబాను అనే చిన్నారికి తల్లిదండ్రులు లేరని తెలిపారు. ఇలాంటి పిల్లలు నాసా సదస్సుకు హాజరవుతుండటం గర్వించదగ్గ విషయమని వివరించారు. పిల్లలకు మెంటర్‌గా వ్యవహరించిన ప్లానిటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రఘునందన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలు కూడా ఎన్నో అద్భుతాలు చేయగలరని నిరూపించడానికే కేజీబీలను ఎంచుకుని శిక్షణ ఇచ్చానని చెప్పారు. వీరిలోని ఐక్యూ తనను ఆశ్చర్యపరిచిందన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ సెక్రటరీ కె.నాగేశ్వరరావు, స్టేట్ సీఎంవో బి.కృష్ణమోహన్, స్టేట్ అకెడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ విజయలక్ష్మి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల బాలికా అభివృద్ధి అధికారిణులు పాల్గొన్నారు.

జాతీయ పార్టీగా బీజేపీకి ఇది తగదు

అసెంబ్లీలో బీజేపీ తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు

సాక్షి, అమరావతి: జాతీయ పార్టీలు బాధ్యతగా వ్యవహరించాలని, కానీ అప్పుడు కాంగ్రెస్, ఇప్పుడు బీజేపీ వ్యవహరించిన తీరు సరిగా లేదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. గురువారం ఆయన అసెంబ్లీలో మాట్లాడారు. విభజనకు హేతుబద్ధత లేదని, పార్లమెంటులో తలుపులు వేసి బిల్లును పాస్ చేశారన్నారు. బిల్లును ఆగమేఘాల మీద ఫ్లైట్‌లో తీసుకొచ్చారని.. ఇవన్నీ జరుగుతుంటే బీజేపీ నాడు ఎందుకు ప్రశ్నించలేదని విమర్శించారు. కాంగ్రెస్ చేసిన తప్పులే బీజేపీ కూడా చేస్తోందన్నారు. రాజ్యసభలో హామీలను నెరవేరుస్తామంటేనే ఇద్దరం కలిసి ఎన్నికలకు వెళ్లాం కానీ, ఇప్పుడు బీజేపీ చేసిందేమిటని ప్రశ్నించారు. అటు ప్రజల్లో తీవ్ర అసహనం పెరిగిందని, ఇలాంటి పరిస్థితిని కల్పించిన బీజేపీ చర్యలు సరైనవి కావన్నారు. సెంటిమెంటుతో డబ్బులు రావని, దేశ రక్షణ కోసం నిధులివ్వాలి కదా అనడమంటే.. రక్షణ నిధులు ఏపీకి ఇచ్చినట్టు మాట్లాడటం సరికాదన్నారు. బీజేపీ హామీ ఇచ్చినవే అడుగుతున్నామని, కొత్తగా అడగడం లేదని, వీటిని గొంతెమ్మ కోర్కెలంటే ఎలా అని ప్రశ్నించారు. ఈశాన్య రాష్ట్రాలకు ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్‌లు ఎలా ఇస్తున్నారని, చివరకు వెనుకబడిన ప్రాంతాలకు ఇచ్చిన రూ.350 కోట్లు కూడా ఇచ్చినట్టే ఇచ్చి వెనక్కు తీసుకోవడం దారుణమన్నారు.


తొలి రోజు నిరాశే..!



అరసవల్లి (శ్రీకాకుళం): శ్రీకాకుళం జిల్లా అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామి వారి మూలవిరాట్టుపై తొలి సూర్యకిరణాలు తాకే అద్భుత దృశ్యం తొలిరోజైన గురువారం కన్పించకపోవడంతో భక్తులకు నిరాశే మిగిలింది. ప్రతి ఏటా మార్చి 8, 9, 10 తేదీల్లో సూర్యకిరణాలు మూలవిరాట్టుపై స్పృశించే అద్భుత ఘట్టం చోటు చేసుకుంటుంది. గురువారం సూర్యోదయ సమయంలో ఆకాశం మేఘావృతం కావడంతో కిరణ దర్శనం సాక్షాత్కరించలేదు.

జీఎస్టీతో ఇళ్ల నిర్మాణ వ్యయం తగ్గుదల

రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు కేంద్ర సహాయ మంత్రి హర్దీప్‌సింగ్ పూరి సమాధానం



సాక్షి, హైదరాబాద్: వస్తు, సేవల పన్ను(జీఎస్టీ)తో ఫ్లాట్లు, ఇళ్లు, గృహ సముదాయాల నిర్మాణ వ్యయం తగ్గుతుందని కేంద్ర గృహ నిర్మాణశాఖ సహాయ మంత్రి హర్దీప్‌సింగ్ పూరి స్పష్టం చేశారు. గురువారం రాజ్యసభలో వైఎస్సార్ సీపీ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి అడిగిన ఓ ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. జీఎస్టీతో సరుకులు, సేవలకు సంబంధించి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను నిరాటంకంగా చెల్లించే ప్రక్రియ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. దీనివల్ల ఫ్లాట్లు, ఇళ్లు, గృహ సముదాయాల నిర్మాణ వ్యయం తగ్గుతుందని, నివాసానికి సిద్ధంగా ఉన్న ప్లాట్ల కొనుగోలుపై ఎలాంటి జీఎస్టీ విధించడం లేదని రెవెన్యూ విభాగం తెలిపినట్లు ఆయన వెల్లడించారు.

మోనజైట్ నిక్షేపాలను వెలికితీయడం లేదు

విశాఖ జిల్లాలో మోనజైట్ నిక్షేపాలను వెలికితీసి, అణు రియాక్టర్లలో వినియోగించే ప్రతిపాదన ప్రస్తుతానికి ప్రభుత్వం వద్ద లేదని ప్రధానమంత్రి కార్యాలయం(పీఎంఓ) సహాయ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ రాజ్యసభలో తెలిపారు. ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిచ్చారు.

మహిళలకు 50% రిజర్వేషన్ కల్పించాలి

సాక్షి, న్యూఢిల్లీ: మహిళలకు జానాభా దామాషా ప్రకారం 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని విజయసాయిరెడ్డి కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. గురువారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన ప్రసంగించారు. ''మహిళలు దేశ జనాభాలో 49 నుంచి 50 శాతం ఉన్నారు. జనాభా దామాషా ప్రకారం వారికి 50 శాతం రిజర్వేషన్ దక్కాలి. తక్కువ ప్రాతినిధ్యం ఉన్న రంగాల్లో మహిళా రిజర్వేషన్‌ను తప్పనిసరిగా అమలు చేయాలి'' అని పేర్కొన్నారు. ఆస్తులపై మహిళలకు హక్కు ఉండేలా హిందూ వారసత్వ చట్టం, ఇతర స్థిరాస్తుల చట్టాలను సవరించాలని కోరారు.

'పోలవరం ప్రాజెక్టు'తీసుకోవడంలేదు

వైఎస్ అవినాష్ రెడ్డి ప్రశ్నకు కేంద్రం సమాధానం

సాక్షి, న్యూఢిల్లీ: పోలవరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతను తాము తీసుకోవడం లేదని కేంద్రం తెలిపింది. వైఎస్సార్ కాంగ్రెస్ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి గురువారం అడిగిన రాత పూర్వక ప్రశ్నకు కేంద్ర జల వనరుల శాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ సమాధానం ఇచ్చారు. 'పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను కేంద్ర ప్రభుత్వం తీసుకోనుందా? అయితే అందుకు కారణాలేంటి? 2019లోగా ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యేందుకు కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి?' అని అవినాష్ రెడ్డి ప్రశ్నించగా పోలవరం నిర్మాణ బాధ్యత కేంద్రం తీసుకోవడం లేదని ఆయన సమాధానం ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించామని, ఇప్పటివరకు కేంద్ర సాయంగా రూ. 4,946.72 కోట్లు ఇచ్చామని, మరో రూ. 417.44 కోట్లు మంజూరు చేశామని వివరించారు.

లెక్కలు అడుగుతుండడంతో రాజీనామాలు

కేంద్రమంత్రుల రాజీనామాలపై రఘువీరా

సాక్షి, న్యూఢిల్లీ: కేంద్రప్రభుత్వం రాష్ట్రానికిస్తున్న నిధులపై లెక్కలు అడుగుతుండడం వల్లే ఎన్డీయేలో భాగస్వామి అయిన టీడీపీ తన మంత్రులను ఉపసంహరించుకుందని పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి విమర్శించారు. ఆయన గురువారమిక్కడ మాట్లాడుతూ.. కేంద్ర నిధుల్ని ఇష్టమొచ్చిన రీతిలో వినియోగించుకునేందుకు ఇన్నాళ్లుగా చంద్రబాబు కేంద్రంతో కలసి ఉన్నారని, ఇప్పుడు కేంద్రం నిధుల ఖర్చు లెక్కలు అడుగుతుండడంతో రాజీనామా డ్రామాలకు తెరలేపారని దుయ్యబట్టారు. ఈ డ్రామాను కొంతకాలం నడిపి కేంద్రం మళ్లీ అసెంబ్లీ సీట్ల పెంపు లాంటి తాయిలాలిస్తే చంద్రబాబు సర్దుకుపోతారని ఎద్దేవా చేశారు. ప్రత్యేకహోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలోని పార్లమెంటు స్ట్రీట్‌లో గురువారం మూడోరోజు ధర్నా కొనసాగించింది.

బాబుకు ప్రధాని ఫోన్ చేశారని లీకులు

తొందర పడవద్దన్న మోదీ ప్రతిపాదనను సీఎం తిరస్కరించారన్న టీడీపీ నేతలు

సాక్షి, అమరావతి: సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోన్ చేసినట్టుగా టీడీపీ వర్గాలు గురువారం రాత్రి మీడియాకు లీకులిచ్చాయి. కేంద్రమంత్రి పదవులకు అశోక్ గజపతిరాజు, సుజనాచౌదరి రాజీనామాలు చేయకముందు మోదీ.. సీఎం చంద్రబాబుకు ఫోన్ చేసినట్లు టీడీపీ నేతలు తెలిపారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించేందుకు చంద్రబాబు తన నివాసం వద్ద ప్రజాదర్బారు హాలులో అందుబాటులో ఉన్న మంత్రులు, ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని తనకు ఫోన్ చేశారని సీఎం చంద్రబాబు చెప్పినట్లు లీకులిచ్చారు. తొందర పడవద్దని మోదీ చెప్పారని, ఆయన ప్రతిపాదనను తాను సున్నితంగా తిరస్కరించానని చంద్రబాబు మంత్రులతో చెప్పినట్టు టీడీపీ నేతలు పేర్కొన్నారు. రాజీనామా చేసినా తాము ఎన్డీయేలో ఉన్నామని చంద్రబాబు చెప్పినట్లు తెలిపారు. ఏపీకి న్యాయం చేసేందుకు కట్టుబడి ఉన్నామని మోదీ చెప్పారన్నారు. అయితే ప్రజల భావోద్వేగం, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా రాజీనామాల నిర్ణయం తీసుకున్నామని మోదీకి సీఎం వివరించారని టీడీపీ నేతలు చెప్పుకొచ్చారు.

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia
ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును

టెండరు ప్రకటన నంబరు 01/Pay & Use Toilets/GTL/2018
తేది: 06.03.2018

PUB/0292/18

దిగువ తెలిపిన రైల్వే స్టేషన్లు/ప్రదేశాల వద్ద మూడు (3) సంవత్సరాల కాలానికి పే & యూజ్ టాయిలెట్ల ఆపరేషన్ మరియు నిర్వహణ కోసం సంస్థలు/సహకార సంఘాలు/వ్యక్తుల నుంచి సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్ డివిజన్, గుంతకల్ వారు భారత రాష్ట్రపతి తరఫున సీల్డు టెండర్లు కోరుచున్నారు.

క్ర. సం.	కేటగిరి	స్టేషన్		ప్రదేశం	3 సంవత్సరాలకు రిజర్వు ధర	బయానా	టెండరు ఫారం ధర	సెక్యూరిటీ డిపాజిట్
1	A	రేణిగుంట	1	PF నం. 1 TPTY ఎండ్	₹10,80,000/-	₹54,000/-	₹2,000/-	ఒక క్వార్టర్ లైసెన్స్ రుసుముకు సమానము
			2	PF నం. 4&5 TPTY ఎండ్				
2	A	కడప	1	PF నం. 1 RU ఎండ్	₹58,596/-	₹2,930/-	₹1,000/-	
			2	PF నం. 2&3 GTL ఎండ్				
3	A	అనంతపురం	1	PF నం. 1 GRP ఆఫీస్ దగ్గర	₹5,54,088/-	₹27,705/-	₹2,000/-	
			2	PF నం. 1 వెయిటింగ్ హాల్ దగ్గర				
			3	అవుట్ సైడ్ స్టేషన్ బిల్డింగ్				
4	A	యాద్గిర్	1	PF నం. 1 WD ఎండ్	₹7,01,096/-	₹35,055/-	₹2,000/-	
5	B	మంత్రాలయం రోడ్	1	PF నం. 1 వెయిటింగ్ హాల్ ప్రక్కన	₹58,596/-	₹2,930/-	₹1,000/-	
			2	PF నం. 2 బుకింగ్ ఆఫీస్‌కు ఎదురుగా				
6	B	డోన్	1	PF నం. 1	₹1,58,124/-	₹7,906/-	₹1,000/-	
			2	PF నం. 2&3				
7	B	గుత్తి	1	PF నం. 1&2 RU ఎండ్	₹49,992/-	₹2,500/-	₹1,000/-	
			2	PF నం. 1&2 GTL ఎండ్				
8	B	యర్రగుంట్ల	1	PF నం. 1 వెయిటింగ్ హాల్	₹24,996/-	₹1,250/-	₹1,000/-	
9	B	ధర్మవరం	1	జనరల్ వెయిటింగ్ హాల్ అవుట్ సైడ్ ప్లాట్‌ఫారం	₹24,996/-	₹1,250/-	₹1,000/-	
10	D	పాకాల	1	PF నం. 1&2 TPTY ఎండ్	₹1,23,120/-	₹6,156/-	₹1,000/-	
			2	PF నం. 1&2 CTO ఎండ్				
			3	PF నం. 3 CTO ఎండ్				
11	D	కోడూరు	-	PF నం. 1 వేబ్రిడ్జి దగ్గర	₹24,996/-	₹1,250/-	₹1,000/-	
12	D	రాజంపేట	-	PF నం. 1 FOB క్రింద	₹24,996/-	₹1,250/-	₹1,000/-	
13	D	వెంకటగిరి	-	PF నం. 1 RU ఎండ్	₹24,996/-	₹1,250/-	₹1,000/-	

గమనిక:
1. ఒక స్టేషన్ వద్ద గల ప్రదేశాలన్నీ ఒక సింగిల్ కాంట్రాక్టుగా పరిగణించబడతాయి. అయితే ఒక స్టేషన్‌లోని అన్ని ప్రదేశాలను కాంట్రాక్టరుచే నిర్వహించబడాలి.
2. ఏదేని తరువాయి తేదీ నుంచి ప్రారంభించి కాంట్రాక్టు కాలము 3 సంవత్సరాలు.
3. పైన తెలిపిన కనీస రిజర్వుధర మూడు సంవత్సరాల మొత్తం కాంట్రాక్టు కాలానికి ఉంటుంది.
4. ఎగ్జిక్యూటివ్ సూచనలు, పాలసీలో మార్పు, యూజర్‌చార్జీల సవరణ మొదలైనవాటి కారణంగా లేదా మరే ఇతర కారణంగానైనా కాంట్రాక్టు జరిగే కాలంలో లైసెన్స్ రుసుమును సవరించే హక్కు రైల్వే అడ్మినిస్ట్రేషన్‌కు కలదు.
5. కాంట్రాక్టు జరుగుతున్న కాలంలో ఏవేని కొత్త పాలసీ మార్గదర్శక సూత్రాలు లేదా ప్రస్తుతం గల పాలసీ మార్గదర్శక సూత్రాలలో మార్పు చేయబడితే అవి కాంట్రాక్టులకు ఆటోమేటిక్‌గా వర్తిస్తాయి మరియు కాంట్రాక్టరు అందుకు కట్టుబడి ఉండాలి.
6. కాగోరు టెండరుదార్లు ఏదేని టెండరు కోసం ఏవేని మార్పులు/సవరణలు తెలుసుకోడానికి టెండరు తెరుచు తేదీకి ఒక వారం రోజులు ముందుగా వెబ్‌సైట్ "http://tenders.gov.in" లేదా http://scr.indianrailways.gov.in చూడవలసిందిగా సూచించబడుచున్నారు.
7. హెచ్చరిక : వారిచే ఏదేని మార్పు/చేర్పు/తొలగింపులు/మార్పులుచేయబడినవని కనుగొనబడితే మరియు అది కాంట్రాక్టు ఇచ్చిన తర్వాత కూడా ఏ దశలోనైనా తదుపరి కనుగొనబడితే/గమనిస్తే, వ్యాపార నిషేధంతోపాటు అవసరమైన అన్ని చర్యలు తీసుకోబడతాయి దీనితోపాటు టెండరుదార్లు చట్టం క్రింద ప్రాసిక్యూట్ చేయబడతారని కాగోరు టెండరుదార్లందరి దృష్టికి తీసుకురావడం జరిగింది.
8. టెండరుదార్లు కోటింగ్ ముందు స్థలాన్ని తనిఖీచేసుకోవచ్చును. ఏదేని గందరగోళం లేదా సందిగ్ధత ఉన్న సందర్భంలో Sr.DCM/గుంతకల్ వారి ఆదేశాలు అమలులో ఉంటాయి.
9. పైన తెలిపిన స్టేషన్ల కోసం అన్ని విధాలా పూర్తి చేసిన టెండరుఫారాలు (ప్రతీ స్టేషన్‌కు విడి విడిగా) DRMS ఆఫీస్ కాంపౌండ్‌లోని డివిజనల్ సెక్యూరిటీ ఆఫీసుకు ఎదురుగా ఉన్న టెండరు రూమ్‌లో 09.04.2018 నుంచి 13.04.2018 వరకు అన్ని పని రోజులలో 10.00 గంటల నుంచి 17.00 గంటల మధ్యన మరియు స్వీకరణకు ఆఖరు తేదీన అంటే 16.04.2018న 9.30 గంటలు నుంచి 12.00 గంటల మధ్యన వేయాలి. టెండరు బాక్స్ ఖచ్చితంగా 16.04.2018న 12.00 గంటలకు మూసివేయబడును. టెండర్లు అదే ప్రదేశంలో అదే రోజున 12.30 గంటలకు తెరువబడును.
10. టెండరుదార్లచే జతచేయబడిన ఏవేని సర్టిఫికెట్లు లేదా వివరాలు నకిలీవని/మోసపూరితమైనవి/అక్రమమైనవని కనుగొనబడితే, అట్టి ఏజెన్సీలకు టెండరు తెరుచు తేదీ నుంచి 5 సంవత్సరాల కాలానికి ద.మ.రైల్వేలో ఏ పని ఇవ్వబడదు. జాయింట్ వెంచర్లు లేదా భాగస్వామ్య సంస్థలు లేదా అట్టి ఏజెన్సీలు పార్టీలుగా ఉన్న ఏవేని ఇతర రకమైన సంస్థలకు ఈ 5 (ఐదు) సంవత్సరాల కాలానికి ఎటువంటి పని ఇవ్వబడదు.

ముఖ్యమైన తేదీలు :
స్వయంగా టెండరు ఫారాల జారీ: 16.03.2018 నుంచి 13.04.2018 వరకు
రిజిస్టర్డ్ పోస్టు ద్వారా టెండరు ఫారాల జారీ : 19.03.2018 నుంచి 09.04.2018 వరకు
టెండరు బాక్స్‌లో టెండర్లు వేయు తేది & సమయం :09.04.2018 నుంచి 13.04.2018 వరకు (10.00 గంటల నుంచి 17.00 గంటల మధ్యన మరియు **16.04.2018న కూడా** (9.30 గంటల నుంచి 12.00 గంటల వరకు)
టెండరు బాక్స్ ముగింపు తేదీ& సమయం: 16.04.2018న 12.00 గంటలకు
టెండరు బాక్స్ తెరుచు తేదీ& సమయం: 16.04.2018న 12.30 గంటలకు
16.04.2018 ఏ కారణంగానైనా సెలవు దినమైతే, టెండర్ల స్వీకరణ/తెరుచుట మరుసటి పని రోజున జరుగుతుంది.

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, గుంతకల్

టెండరు ప్రకటన : 01/2018 (ATMs) తేది: 05.03.2018

పేరొందిన బ్యాంకులు (జాతీయ బ్యాంకులు) లేదా షెడ్యూలు బ్యాంకులు (RBIచే ప్రకటించబడినవి) నుండి పది సంవత్సరాల కాలవ్యవధి కొరకు గుంటూరు డివిజన్‌లో దిగువ తెలిపిన 14 (పద్నాలుగు) రైల్వే స్టేషన్ల వద్ద ఆటోమేటిక్ టెల్లర్ మెషీన్స్ (ATMs) 14 (పద్నాలుగు) నం.లు నెలకొల్పుట కొరకు సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. స్టాండ్ విస్తీర్ణం, నిర్ణయించిన రిజర్వు ధర, బయానా మరియు టెండర్లలో పాల్గొనడానికి టెండరుఫారం ధర వివరాలు దిగువ ఇందులో వివరించబడినవి :

క్ర. సం.	ATMల సంఖ్య	స్టేషన్ పేరు	ప్రదేశం	ATMల మొత్తం విస్తీర్ణం	ఒక్కొక్క ATM కొరకు 1వ సం॥ రిజర్వు ధర (రూ)	ఒక్కొక్క ATM కొరకు EMD (రూ)	ఒక్కొక్క ATM కొరకు టెండరు ఫారం ధర (రూ)
1	1	గుంటూరు (రిజర్వేషన్ ఆఫీస్/వెస్ట్)	సర్క్యులేటింగ్ ఏరియా	4 చ.మీ.లు	2,56,280/-	2,04,230/-	2,000/-
2	1	నల్గొండ	సర్క్యులేటింగ్ ఏరియా	4 చ.మీ.లు	1,00,000/-	79,690/-	2,000/-
3	1	నంద్యాల	సర్క్యులేటింగ్ ఏరియా	4 చ.మీ.లు	1,55,334/-	1,23,790/-	2,000/-
4	1	మిర్యాలగూడ	సర్క్యులేటింగ్ ఏరియా	4 చ.మీ.లు	60,000/-	47,820/-	2,000/-
5	1	మాచర్ల	సర్క్యులేటింగ్ ఏరియా	4 చ.మీ.లు	60,000/-	47,820/-	2,000/-
6	1	నడికుడి	సర్క్యులేటింగ్ ఏరియా	4 చ.మీ.లు	60,000/-	47,820/-	2,000/-
7	1	పిడుగురాళ్ళ	సర్క్యులేటింగ్ ఏరియా	4 చ.మీ.లు	60,000/-	47,820/-	2,000/-
8	1	సత్తెనపల్లి	సర్క్యులేటింగ్ ఏరియా	4 చ.మీ.లు	60,744/-	48,410/-	2,000/-
9	1	నరసరావుపేట	సర్క్యులేటింగ్ ఏరియా	4 చ.మీ.లు	60,000/-	47,820/-	2,000/-
10	1	వినుకొండ	సర్క్యులేటింగ్ ఏరియా	4 చ.మీ.లు	60,000/-	47,820/-	2,000/-
11	1	దొనకొండ	సర్క్యులేటింగ్ ఏరియా	4 చ.మీ.లు	60,000/-	47,820/-	2,000/-
12	1	మార్కాపూర్	సర్క్యులేటింగ్ ఏరియా	4 చ.మీ.లు	60,744/-	48,410/-	2,000/-
13	1	కంభం	సర్క్యులేటింగ్ ఏరియా	4 చ.మీ.లు	60,000/-	47,820/-	2,000/-
14	1	గిద్దలూరు	సర్క్యులేటింగ్ ఏరియా	4 చ.మీ.లు	60,000/-	47,820/-	2,000/-

టెండరు షెడ్యూలు తేదీ & సమయం:

1	టెండరు ఫారం జారీ ప్రారంభం	12.03.2018న 10.00 గం.కు
2	స్వయంగా టెండరు ఫారాల జారీకి చివరి తేదీ మరియు ఇంటర్నెట్ నుండి టెండరు ఫారం డౌన్‌లోడ్‌కు కూడా చివరి తేది:	11.04.2018న 17.00 గం.వరకు
4	టెండరు బాక్సులో సీల్డు టెండరు ఫారాలు వేయుట కొరకు నిర్ణయించిన తేదీ మరియు సమయం	12.04.2018న 10.00 గం.నుండి 15.00 గం.వరకు
5	టెండర్లు తెరుచు తేదీ మరియు సమయం	12.04.2018న15.30 గం.కు
6	సీల్డు టెండరు ఫారాలు వేయుటకు టెండరు బాక్స్ ఉంచిన ప్రదేశం	Sr. DCMవారి కార్యాలయం, 2వ అంతస్తు, రైల్ వికాస్ భవన్, పట్టాభిపురం, గుంటూరు

ఒకవేళ టెండరు తెరుచు తేది ప్రభుత్వ సెలవు దినమైతే, టెండర్లు మరుసటి పని రోజున తెరువతబడతాయి. తదుపరి వివరాల కొరకు ఏదైనా పని రోజున దిగువ సంతకందారు కార్యాలయాన్ని సంప్రదించవచ్చును. మా వెబ్‌సైట్ అనగా www.scr.indianrailways.gov.in దర్శించండి.

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, గుంటూరు

టెండరు ప్రకటన : 01/2018 (AC Waiting Hall)
తేది: 05.03.2018

మూడు సంవత్సరాల కాలానికి యూజర్ చార్జీల వసూలుపై గుంటూరు రైల్వే స్టేషన్ వద్ద ప్లాట్‌ఫారం నం. 1పై AC వెయిటింగ్ హాల్ నిర్వహణ మరియు కాపలా ఏర్పాటు కోసం ఆసక్తి గల పార్టీలు/ఏజెన్సీలు/వ్యక్తుల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లలో పాల్గొనేందుకు AC వెయిటింగ్ హాల్ విస్తీర్ణం, నిర్ణయించిన రిజర్వుధర, బయానా మరియు టెండరు ఫారం ధర వివరాలు ఇందులో దిగువ ఇవ్వబడినవి.

స్టేషన్ మరియు ప్రదేశం పేరు	AC వెయిటింగ్ హాల్ విస్తీర్ణం	సీటింగ్ సామర్థ్యం	సంవత్సరానికి రిజర్వు ధర	బయానా	టెండరు ఫారం ధర
గుంటూరు(ప్లాట్ ఫారం నం.1)	55 చ. మీటర్లు	30 నం.లు	₹1,53,135/-	₹50,690/-	₹2,000/-

AC వెయిటింగ్ హాల్ వినియోగదార్ల నుండి చార్జీల వసూలు దిగువ విధంగా ఉంటుంది.
1. రిజర్వ్‌డ్ ప్రయాణీకులందరూ ప్రతీ ప్రయాణికుడికి మొదటి రెండు గంటల కోసం రూ. 20/- మరియు ఆ తరువాత ప్రయాణీకుడు ఉన్న మొదటి 2 గంటలకు మించిన ప్రతీ తదుపరి గంటకు రూ. 10/- చొప్పున నిర్ణీత చార్జీల చెల్లింపుపైన AC వెయిటింగ్‌హాల్ వినియోగించుకునేందుకు అనుమతించబడతారు.
2. డ్యూటీ పాస్‌లు లేదా ప్రివిలేజ్‌పాసులుపైన బోనఫైడ్ రిజర్వ్‌డ్ AC క్లాస్ రిజర్వేషన్ గల రైల్వే ఉద్యోగులందరూ యూజర్ చార్జీలు లేకుండా 2 గంటల కోసం మరియు ఆ తరువాత ప్రయాణీకుడు ఉన్న మొదటి 2 గంటలుదాటిన తరువాత తదుపరి ప్రతీ గంటకు రూ. 10/- చెల్లింపుపైన AC వెయిటింగ్ హాల్ సదుపాయం వినియోగించుకునేందుకు అనుమతించబడతారు.

టెండరు షెడ్యూలు తేది & సమయం:

1	టెండరు ఫారం జారీ ప్రారంభం	13.03.2018న 10.00 గం.కు
2	స్వయంగా టెండరు ఫారాల జారీకి చివరి తేది మరియు ఇంటర్నెట్ నుండి టెండరు ఫారం డౌన్‌లోడ్‌కు కూడా చివరి తేది:	12.04.2018న 17.00 గం.వరకు
4	టెండరు బాక్సులో సీల్డు టెండరు ఫారాలు వేయుట కొరకు నిర్ణయించిన తేదీ మరియు సమయం	13.04.2018న 10.00 గం.నుండి 15.00 గం.వరకు
5	టెండర్లు తెరుచు తేదీ మరియు సమయం	13.04.2018న15.30 గం.కు
6	సీల్డు టెండరు ఫారాలు వేయుటకు టెండరు బాక్స్ గల ప్రదేశం	Sr. DCM's వారి కార్యాలయం, 2వ అంతస్తు, రైల్ వికాస్ భవన్, పట్టాభిపురం, గుంటూరు

తదుపరి వివరాలకు ఏ పని రోజునైనా దిగువ సంతకందారు కార్యాలయాన్ని సంప్రదించవచ్చును. దర్శించండి మా రైల్వే వెబ్‌సైట్ అంటే www.scr.indianrailways.gov.in

A0423 **సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, గుంటూరు**

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayindia
ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన నం. 143 ఆఫ్ 02.03.18

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా దక్షిణ మధ్య రైల్వే (ఓపెన్ లైన్)కి ట్రాక్ మెషీన్ల వివిధ విడిభాగాలు సరఫరా చేయుట కొరకు భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారుచే దిగువ తెలిపిన టెండర్లు కోరబడుతున్నవి:

క్ర.సం. 1 టెండరు నం: TMC2017019 **పని పేరు దాని ప్రదేశంతో:** రైల్ గ్రైండింగ్ మెషీన్ ఉపయోగం కొరకు ఎలక్ట్రికల్లీ ఆపరేటెడ్ హైడ్రాలిక్ సిలిండర్ సరఫరా చేయుట. **ప్రదేశం:** SSE/CS/RYP. **పని సుమారు వ్యయం లక్షలలో:** 174.63, **డిపాజిట్ చేయవల్సిన బయానా:** రూ. 349300, **టెండరు తెరుచు తేది మరియు సమయం:** 02.04.2018న 14.30 గం॥కు

క్ర.సం. 2 టెండరు నం: TMC2017025 **పని పేరు దాని ప్రదేశంతో:** ట్రాక్ మెషీన్ల ఉపయోగం కొరకు స్వివెల్ బేరింగ్, టైన్ హోల్డర్, టాంపింగ్ ఆర్మ్, టూల్ హోల్డర్ మొ॥వి సేకరణ. **ప్రదేశం:** SSE/CPOH/RYP. **పని సుమారు వ్యయం లక్షలలో:** 11.49, **డిపాజిట్ చేయవల్సిన బయానా:** రూ. 23000, **టెండరు తెరుచు తేది మరియు సమయం:** 02.04.2018న 14.30 గం॥కు

క్ర.సం. 3 టెండరు నం: TMC2017026, **పని పేరు దాని ప్రదేశంతో:** ట్రాక్ మెషీన్ ఉపయోగం కొరకు రబ్బర్ రింగ్, రేడియల్ సీల్, గైడ్ కాలమ్ సీల్, 'O' రింగ్ మొ॥ సేకరణ. **ప్రదేశం:** SSE/CPOH/CS/RYP. **పని సుమారు వ్యయం లక్షలలో:** 4.56, **డిపాజిట్ చేయవల్సిన బయానా:** రూ. 9200, **టెండరు తెరుచు తేది మరియు సమయం:** 02.04.2018న 14.30 గం॥కు

క్ర.సం. 4 టెండరు నం: TMC2017028, **పని పేరు దాని ప్రదేశంతో:** ట్రాక్ మెషీన్ల ఉపయోగం కొరకు కార్డన్ షాఫ్ట్, షాఫ్ట్, డ్రైవ్ షాఫ్ట్ మొ॥వి సేకరణ **ప్రదేశం:** SSE/CPOH/CS/RYP. **పని సుమారు వ్యయం లక్షలలో:** 54.96, **డిపాజిట్ చేయవల్సిన బయానా:** రూ. 110000, **టెండరు తెరుచు తేది మరియు సమయం:** 02.04.2018న 14.30 గం॥కు

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు ప్రకటన నం. 141 ఆఫ్ 01.02.18కి సవరణ నం. 1 ప్రకటన

క్ర.సం.1 టెండరు ప్రకటన నం. & తేది: టెండరు ప్రకటన నం. 141 ఆఫ్ 01.02.18 **టెండరు నం. & గడువు తేది:** TMC2016050 గడువు: 28.02.18న, **వివరాలు:** 1. PL నం.లు 119003 మరియు 119005 కొరకు (అంగీకారయోగ్యమైన తయారీ మార్చబడింది) 2. టెండరు తెరుచు తేది: 23.03.18

టెండరుదారులు వెబ్‌సైట్: **www.ireps.gov.in** దర్శించి తమ ఆఫర్లను దాఖలు చేయవల్సిందిగా కోరబడుచున్నారు. స్వయంగా లేదా పేపరుపై దాఖలు చేసిన ఆఫర్లు స్వీకరించబడవని గమనించవలెను. తపాలా ద్వారా పంపిన ఆఫర్లు అనుమతించబడవు. పూర్తి వివరాల కొరకు **www.ireps.gov. in** రిఫర్ చేయండి.

A0421 **Dy. చీఫ్ ఇంజినీర్/TM/HQ/ సికింద్రాబాద్**

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం దర్శించండి వెబ్‌సైట్
www.ireps.gov.in
http://www.scr.indianrailways.gov.in

రూ. 10కే బాయ్‌ఫ్రెండ్



చైనాలో షాన్‌డాంగ్ ప్రావిన్స్‌లోని ఓ షాపింగ్ మాల్‌లో తమని అద్దెకు తీసుకునే వారి కోసం ఎదురు చూస్తున్న యువకులు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం అక్కడ యువతులు ఒక యువాన్(రూ.10) చెల్లించి అరగంట సేపు బాయ్‌ఫ్రెండ్‌ను అద్దెకు తీసుకునే ఆఫర్ పెట్టారు.

కర్ణాటకకు రాష్ట్ర జెండా..

ఆవిష్కరించిన సీఎం సిద్దరామయ్య



బెంగళూరు: కర్ణాటక రాష్ట్రం కోసం రూపొందించిన అధికారిక జెండాను ఆ రాష్ట్ర సీఎం సిద్దరామయ్య ఆవిష్కరించారు. 'నాద ధ్వజ'గా పేర్కొంటున్న ఈ జెండాలో పసుపు, తెలుపు, ఎరుపు వర్ణాలతోపాటు మధ్యలో రాష్ట్ర చిహ్నమైన 'గండభేరుండ' ఉంటుంది. రాష్ట్రానికి ప్రత్యేక జెండా ఉండాలన్నది కన్నడిగుల అభిప్రాయం, ఆకాంక్ష అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు. దీనిని శుక్రవారం రాష్ట్ర కేబినెట్ ఆమోదించిన అనంతరం కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి పంపించనున్నట్లు తెలిపారు. రాష్ట్రాలకు ప్రత్యేక పతాకం ఉండకూడదని రాజ్యాంగంలో ఎక్కడా లేదన్నారు. జాతీయ జెండానే అత్యున్నతమనీ, రాష్ట్ర జెండా కంటే ఎత్తులో ఉంటుందనీ వివరించారు. కాగా, ప్రస్తుతం దేశంలో జమ్మూకశ్మీర్ రాష్ట్రానికి మాత్రమే ప్రత్యేక జెండా ఉంది.

మనమంతా 'సోషల్' బానిసలం..



టొరంటో: 'రోజంతా మా అబ్బాయి స్మార్ట్‌ఫోన్‌కు అతుక్కుపోతున్నాడు. ఇంట్లో ఎవరితోనూ కలవడు. స్మార్ట్‌ఫోన్ చూస్తూ.. భోజనం, ఆటలు, చదువు ఇలా అన్ని మర్చిపోతున్నాడు'అంటూ తల్లిదండ్రులు తెగ కంగారు పడిపోతుంటారు. దీంతో స్మార్ట్‌ఫోన్ వాడద్దంటూ పిల్లలపై ఆంక్షలు విధిస్తుంటారు. అలాగే పెద్దలు కూడా స్మార్ట్‌ఫోన్ వాడుతుంటే స్మార్ట్‌ఫోన్ బానిసలం అని వ్యాఖ్యానిస్తుంటాం. వాస్తవానికి పిల్లలతోపాటు పెద్దలెవరూ కూడా స్మార్ట్‌ఫోన్‌కు బానిసలు కారట.. కేవలం మనమంతా సామాజిక మాధ్యమాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవాలన్న బలమైన కోరిక వల్లే స్మార్ట్‌ఫోన్ వాడుతుంటామని తాజా అధ్యయనంలో వెల్లడైంది. అంటే మనమంతా స్మార్ట్‌ఫోన్‌కు కాకుండా.. సోషల్ మీడియాకు మాత్రమే బానిసలం అని అంటున్నారు. ఇలాంటి వారంతా కేవలం హైపర్ సోషల్ తప్ప యాంటీ సోషల్ కాదని అధ్యయనం పేర్కొంది. సోషల్ మీడియాలో వేరే వాళ్ల గురించి తెలుసుకోవడానికి.. అలాగే తాను చేసేది అందరూ చూడాలనే కోరిక వల్లే సామాజిక మాధ్యమాల్లో అధిక సమయం గడుపుతున్నామని కెనడాలోని మెక్ గిల్ యూనివర్సిటీకి చెందిన శామ్యూల్ తెలిపారు. ఇలా ఒకరి గురించి తెలుసుకోవాలనుకోవడం... మన గురించి ఇతరులు తెలుసుకోవాలనుకోవడం ఇప్పుడు కొత్తదేం కాదని.. పూర్వీకుల నుంచే వస్తోందని వివరించారు. నోటిఫికేషన్స్‌ను ఆఫ్ చేయడం, ఫోన్ చూడాల్సిన సందర్భాలను ముందుగానే ఎంచుకోవడం వంటివి చేయడం వల్ల స్మార్ట్‌ఫోన్‌కు కొంచెం దూరంగా ఉండొచ్చని వెల్లడించారు.

12 వరకూ నీట్ దరఖాస్తుల గడువు పెంపు

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా వైద్యకళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహించే జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష(నీట్)కు దరఖాస్తులు సమర్పించేందుకు తుదిగడువును మార్చి 12 వరకూ పొడిగించినట్లు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్‌ఈ) తెలిపింది. రిజిస్ట్రేషన్ సమయంలో కేవలం ఆధార్ మాత్రమే కాకుండా మిగతా గుర్తింపుకార్డులనూ అనుమతించాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో సీబీఎస్‌ఈ ఈ నిర్ణయం తీసుకుంది. ఇంతకుముందు నీట్ పరీక్ష దరఖాస్తుల సమర్పణకు తుదిగడువు మార్చి 8గా ఉండేది. తాజా నిర్ణయం ప్రకారం విద్యార్థులు తమ దరఖాస్తుల్ని మార్చి 12 సాయంత్రం 5.30 గంటల వరకూ సమర్పించవచ్చని సీబీఎస్‌ఈ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఫీజును మార్చి 13, రాత్రి 11.50 వరకూ చెల్లించవచ్చన్నారు.

దావూద్ అనుచరుడు ఫరూక్ అరెస్టు

న్యూఢిల్లీ: 1993 ముంబై పేలుళ్ల కేసులో మరో కీలక నిందితుడు చిక్కాడు. అజ్ఞాతంలో ఉన్న మాఫియా డాన్ దావూద్ ఇబ్రహీం అనుచరుడు ఫరూక్ తక్లా(57)ను సీబీఐ అరెస్ట్ చేసింది. అతడు గురువారం దుబాయ్ నుంచి ఢిల్లీ విమానాశ్రయం చేరుకోగానే అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఆ తరువాత ముంబై తరలించి బాంబు పేలుళ్ల కేసు విచారిస్తున్న ప్రత్యేక కోర్టులో హాజరుపరచగా కోర్టు అతడిని మార్చి 19 వరకు సీబీఐ కస్టడీకి అప్పగించింది. నిఘా వర్గాల ప్రయత్నాల ఫలితంగానే యూఏఈ ఫరూక్‌ను భారత్‌కు అప్పగించిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ముంబై బాంబు పేలుళ్లకు పాల్పడి దేశం నుంచి పరారయిన నిందితులకు ఫరూక్ సహాయకారిగా దోహదపడ్డాడు.


చౌకైన శానిటరీ న్యాప్‌కిన్ల ఆవిష్కరణ

న్యూఢిల్లీ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అత్యంత చౌకైన, మట్టిలో కలసిపోయే శానిటరీ న్యాప్‌కిన్లను కేంద్రం గురువారం ఆవిష్కరించింది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రధానమంత్రి భారతీయ జనఔషధి పరియోజన(పీఎంబీజేపీ) కేంద్రాల్లో నాలుగు న్యాప్‌కిన్లు ఉండే ఒక్కో ప్యాక్‌ను 'సువిధా' పేరుతో కేవలం రూ.10కే అందించనున్నట్లు కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రి అనంత్‌కుమార్ తెలిపారు. ఈ ఏడాది మే 28 నాటికల్లా దేశంలోని 3,200 పీఎంబీజేపీ కేంద్రాల్లో వీటిని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

ఎస్‌ఆర్‌ఎం వర్సిటీలో సాంస్కృతికోత్సవాలు

చెన్నై: నగరంలోని ఎస్‌ఆర్‌ఎం డీమ్డ్ యూనివర్సిటీలో మిలన్–2018 పేరుతో సాంస్కృతికోత్సవాలు బుధవారం ఘనంగా మొదలయ్యాయి. ఈ వేడుకల ప్రారంభ కార్యక్రమానికి అర్జున్ రెడ్డి చిత్ర హీరో విజయ్ దేవరకొండతోపాటు ఎస్‌ఆర్‌ఎం విశ్వ విద్యాలయ వ్యవస్థాపక చాన్స్‌లర్ టీఆర్ పారివేందర్, వైస్ చాన్స్‌లర్, రిజిస్ట్రార్ తదితరులు హాజరయ్యారు. మొత్తం ఐదు రోజులపాటు సాంస్కృతికోత్సవాలు జరగనుండగా తొలిరోజు దాదాపు 6,000 మంది వచ్చారనీ, వేడుకల్లో పాల్గొనేందుకు ఐదు ఖండాల్లోని 40 దేశాల నుంచి విద్యారంగ ప్రముఖులు ఇక్కడకు రానున్నారని నిర్వాహకులు తెలిపారు. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి మొత్తంగా రూ.15 లక్షల నగదును ఇవ్వనున్నట్లు చెప్పారు.

హదియా భర్తతో కలసిఉండొచ్చు: సుప్రీం



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'లవ్ జిహాద్' కేసులో సుప్రీంకోర్టు గురువారం కీలక ఉత్తర్వులు జారీచేసింది. కేరళకు చెందిన షఫీన్ జహాన్, హదియా అలియాస్ అఖిలా అశోకన్‌ల వివాహం చెల్లదంటూ గతేడాది కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 ప్రకారం కేరళ హైకోర్టు ఈ వివాహాన్ని రద్దుచేయకుండా ఉండాల్సిందని వ్యాఖ్యానించింది. ఇద్దరు మేజర్ల మధ్య జరిగిన వివాహంలో కోర్టులు ఆర్టికల్ 226 ప్రకారం జోక్యం చేసుకోలేవనీ, ఆ పెళ్లిని రద్దు చేయలేవని కోర్టు అభిప్రాయపడింది. భర్త షఫీన్ జహాన్‌తో కలసి జీవించే పూర్తిస్వేచ్ఛ హదియాకు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

అపరిమిత వైద్య ఖర్చులపై ఏం చేశారు?

న్యూఢిల్లీ: దేశంలో పెరుగుతున్న అపరిమిత వైద్య ఖర్చుల విషయంలో ఏవైనా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. వైద్యానికి అయ్యే అంత ఖర్చును భరించలేక ప్రజలు సరైన చికిత్సకు నోచుకోలేకపోతున్నారని ఆవేదనవ్యక్తం చేసింది. ఢిల్లీలోని నాలుగు ఆస్పత్రుల్లో నాన్ షెడ్యూల్డ్ మందులు, డయాగ్నస్టిక్స్ సేవలకు విపరీతమైన ధరలు ఉన్నాయని జాతీయ ఔషధ ధరల ప్రాధికార సంస్థ (ఎన్‌పీపీఏ) ఓ నివేదికలో పేర్కొంది. అత్యవసర పరిస్థితుల్లో తక్కువ రక్తపోటు కోసం వాడే మందులకు మార్జిన్ దాదాపు 1,192 శాతం ఉన్నట్లు ఎన్‌పీపీఏ అధ్యయనంలో తేలింది. అడ్రినార్ అనే 2 మిల్లీలీటర్ల ఇంజెక్షన్‌కు రిటైల్ ధర రూ.189.95 ఉందని, అదే ఆస్పత్రులకు మాత్రం రూ.14.7కే వస్తోందని, అయితే రోగులకు మాత్రం పన్నులతో కలుపుకొని రూ.5,318కి అమ్ముతున్నట్లు వెల్లడించింది.

ప్రాంతీయ పార్టీలు ఏకం కావాలి

కోల్‌కతా: వచ్చే ఏడాది జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు అన్ని ప్రాంతీయ పార్టీలు ఏకం కావాలని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పిలుపునిచ్చారు. బెంగాల్‌లో అధికారం కోసం బీజేపీ కలలు కనడం మానేసి కేంద్రంలో అధికారం నిలుపుకోవడంపై దృష్టిపెట్టాలని, ఇప్పటికే ప్రమాద ఘంటికలు మోగుతున్నాయని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్ ర్యాలీలో ఆమె మాట్లాడుతూ.. 'దేశంలోని వివిధ పార్టీల తిరుగుబాటు శంఖారావాలు వినిపించడం లేదా? రాజస్తాన్, మధ్యప్రదేశ్, గుజరాత్‌లోని ఎన్నికలు ఫలితాలు అర్థం కావడం లేదా?' అని ప్రశ్నించారు.

నాగా సీఎంగా రియో ప్రమాణం

కోహిమా: నాగాలాండ్ ముఖ్యమంత్రిగా నేషనలిస్ట్ డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ నేత నీఫియు రియో బాధ్యతలు స్వీకరించారు. గురువారం ఆ రాష్ట్ర గవర్నర్ ఆచార్య.. రియోతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఉప ముఖ్యమంత్రిగా బీజేపీ నేత పాట్టూన్ ప్రమాణం చేశారు. వీరుకాక మరో 10 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. బీజేపీతో కలసి పీపుల్స్ డెమోక్రటిక్ అలయన్స్ ప్రభుత్వాన్ని రియో ఏర్పాటు చేశారు. మార్చి 16 లోగా అసెంబ్లీలో తన బలం నిరూపించుకోవాలని రియోను గవర్నర్ కోరారు. నాగా సీఎంగా రియో బాధ్యతలు చేపట్టడం ఇది నాలుగోసారి. కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, కిరెణ్ రిజిజు, బీజేపీ అధ్యక్షుడు అమిత్, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్‌తోపాటు తాజా మాజీ ముఖ్యమంత్రి జెలియాంగ్ కార్యక్రమానికి హాజరయ్యారు. మరోవైపు, త్రిపురలో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం శుక్రవారం కొలువుదీరనుంది. త్రిపుర సీఎంగా విప్లవ్ కుమార్ దేవ్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. పలువురు మంత్రులూ ప్రమాణం చేయనున్నారు.

ఆ బాధ్యత అత్తలదే!

బాలికా సంరక్షణపై ప్రధాని

- భ్రూణహత్యలు సిగ్గుచేటు.. ఆందోళనకరం
- రాజస్తాన్‌లోని ఝుంఝున్ బహిరంగ సభలో పాల్గొన్న మోదీ
- 640 జిల్లాలకు బేటీ బచావో, బేటీ పఢావో కార్యక్రమం విస్తరణ

ఝుంఝున్: లింగవివక్ష లేకుండా అందరూ సమానమనే భావనను సమాజం అలవర్చుకోవాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. బాలికల భ్రూణహత్యలు మనం సిగ్గుపడాల్సిన విషయమన్నారు. ఇంట్లో ఆడపిల్లలను సంరక్షించే బాధ్యతను ఆ బాలిక తల్లి, అత్తగారే తీసుకోవాలని సూచించారు. మహిళాదినోత్సవం సందర్భంగా 'బేటీ బచావో, బేటీ పఢావో' పథకాన్ని విస్తరించే ప్రణాళికలో భాగంగా నేషనల్ న్యూట్రిషన్ మిషన్ (ఎన్‌ఎన్‌ఎమ్)ను రాజస్తాన్‌లోని ఝుంఝున్‌లో మోదీ ప్రారంభించారు. 'సమాజంలో ప్రతిఒక్కరూ సమానమే. బాలురతో సమానంగా బాలికలు నాణ్యమైన విద్యను అందుకోవాలి. బాలిక ఎప్పటికీ భారం కారాదు. ఆమె మన కుటుంబానికి గర్వకారణం. చుట్టుపక్కల చూడండి. మన కూతుళ్లు దేశప్రతిష్టను ఎలా పెంచుతున్నారో గమనించండి. కుమారులతో సమానంగా కూతుళ్లను పెంచండి' అని అన్నారు. నవభారత నిర్మాణం కోసం మహిళల జీవితాల్లో సానుకూలమైన మార్పుతీసుకురావటం, మహిళాశక్తిని సరైన పద్ధతిలో వినియోగించుకోవటం చాలా అవసరమన్నారు. బేటీ బచావో, బేటీ పఢావో కార్యక్రమాన్ని 161 జిల్లాలనుంచి దేశవ్యాప్తంగా 640 జిల్లాలకు విస్తరిస్తున్నట్లు ప్రకటించారు.

మనం 21వ శతాబ్దంలో ఉన్నామా?

'తరగతి గదుల నుంచి క్రీడాప్రాంగణాల వరకు ప్రతిచోటా వారు రాణిస్తున్నారు. అందుకే నేడు బాలికలకు సమానత కల్పించే వాతావరణాన్ని సృష్టిస్తామని మనం ప్రతిజ్ఞ చేయాలి. ఎట్టిపరిస్థితుల్లోనూ లింగ వివక్ష చూపకూడదు. దేశంలో బాలికల భ్రూణహత్యలు జరుగుతుండటం మనం సిగ్గుపడాల్సిన, ఆందోళన చెందాల్సిన విషయం. ఈ దారుణమైన అలవాటును సమాజం నుంచి రూపుమాపేందుకు మనందరం చిత్తశుద్ధితో పనిచేయాలి. మనమింకా 18వ శతాబ్దపు ఆలోచనలతోనే ఉన్నాం. అలాంటప్పుడు 21 శతాబ్దపు పౌరులమని చెప్పుకునే హక్కు మనకెక్కడిది' అని మోదీ పేర్కొన్నారు. బాలికలను పురిట్లోనే చంపేయటం ద్వారా ఈ తరం ఇబ్బందులు పడుతోందని.. భవిష్యత్ తరాలకోసం పెను ప్రమాదాన్ని స్వాగతిస్తున్నట్లేనన్నారు. ప్రభుత్వాలు ఇచ్చే బడ్జెట్‌తోనే ఈ సమస్యకు పరిష్కారం దొరకదని.. బాలికలకు సరైన విద్యనందించటం, విస్తృత ప్రచారం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావటం అత్యంత అవసరమన్నారు. తక్కువకాలంలో ఈ దిశగా భారీ మార్పును సాధించలేమని ఇప్పటినుంచే ప్రచారం ప్రారంభిస్తే సమాజంనుంచి ఈ చెడు సంప్రదాయం తొలగిపోయేందుకు ఐదారు తరాలు పడుతుందన్నారు. పౌష్టికాహార ఆవశ్యకతను, మిషన్ ఇంద్రధనుష్ (జాతీయ వ్యాధినిరోధక కార్యక్రమం) ద్వారా చిన్నారులు, మహిళల్లో వస్తున్న సానుకూల మార్పునూ మోదీ వివరించారు. అంతకుముందు, కలెక్టర్లతో సంభాషించిన మోదీ.. బేటీ బచావో, బేటీ పఢావో కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న కలెక్టర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. ఏపీ, కర్ణాటక, పంజాబ్, ఛత్తీస్‌గఢ్, సిక్కిం, గుజరాత్, హరియాణా, కశ్మీర్ రాష్ట్రాలకు చెందిన కలెక్టర్లు అవార్డులు అందుకున్నారు.


ఝుంఝున్‌లో 'బేటీ బచావో, బేటీ పఢావో' లబ్ధిదారులతో మాట్లాడుతున్న ప్రధాని మోదీ

కున్వర్‌బాయ్‌ను గుర్తుచేసుకున్న మోదీ

కొందరు మహిళలు మార్గదర్శకమైన కార్యక్రమాల ద్వారా దేశ చరిత్రలో తమ స్థానాన్ని పదిలం చేసుకున్నారని మోదీ పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్‌కు స్ఫూర్తిగా నిలిచిన దివంగత కున్వర్‌బాయ్‌ను గుర్తుచేసుకున్నారు. షి ఇన్‌స్పైర్ మి హ్యాష్‌ట్యాగ్‌తో గురువారం ప్రధాని పలు ట్వీట్లు చేశారు. 'ఈ ఏడాది ఆరంభంలో కన్నుమూసిన ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 106 ఏళ్ల కున్వర్‌బాయ్ జీవితం స్ఫూర్తిదాయకం. ఆమెకున్న మేకలు అమ్మి తన ఇంట్లో రెండు మరుగుదొడ్లు నిర్మించారు. స్వచ్ఛ భారత్‌లో ఆమె భాగస్వామ్యం మరువలేనిది. ఆమెనుంచి ఆశీర్వాదం తీసుకున్న రోజును ఎన్నటికీ మరవబోను' అన్నారు.

కొద్దిసేపు చర్చ.. ఆపై రసాభాస

- మహిళా సాధికారతపై రాజ్యసభలో ఏకతాటిపైకి పార్టీలు
- రాజ్యసభలో గంటసేపు చర్చ.. అనంతరం ఆందోళన

న్యూఢిల్లీ

గత మూడు రోజులకు భిన్నంగా పార్లమెంటు ఉభయ సభల్లో గురువారం కొద్ది సేపు ప్రశాంత వాతావరణం కనిపించింది. ఉదయం సభా కార్యకలాపాలు ప్రారంభం కాగానే రాజ్యసభలో పార్టీలకు అతీతంగా సభ్యులంతా ఏకతాటిపై నిలిచారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో మహిళా సాధికారత, మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై సభ్యులు తమ వాణి వినిపించారు.

లైంగిక దాడుల పట్ల ప్రతిపక్షం ఆందోళన

రాజ్యసభ ఉదయం సమావేశం కాగానే.. మహిళల అంశాలపై దాదాపు గంటపాటు చర్చ సాగింది. మహిళలపై పెరుగుతున్న నేరాల పట్ల సభ్యులు ఆందోళన వ్యక్తం చేయడంతో పాటు.. మహిళా రిజర్వేషన్ బిల్లు త్వరగా ఆమోదం పొందేలా చూడాలని కోరారు. చర్చను చైర్మన్ వెంకయ్య ప్రారంభిస్తూ.. 'జనాభాలో 50 శాతం ఉన్న మహిళలకు.. పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీల్లో రిజర్వేషన్లతో పాటు దేశం వేగంగా పురోగమించేందుకు సాంఘిక, ఆర్థిక, రాజకీయ అంశాల్లో మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరముంది' అని అన్నారు. అనంతరం వివిధ పార్టీల మహిళా ఎంపీలు ప్రసంగించారు.


ప్రధాని సమాధానానికి కాంగ్రెస్ పట్టు

అనంతరం చర్చ పూర్తి కాగానే విపక్షాలు నిరసన కొనసాగించాయి. బ్యాంకింగ్ కుంభకోణాలు, ఏపీకి ప్రత్యేక హోదా అంశాలపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభను హోరెత్తించాయి. ప్రతిపక్ష కాంగ్రెస్‌తో పాటు అన్నాడీఎంకే సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లారు. ప్రతిపక్షాల తీరుపై వెంకయ్య అసహనం వ్యక్తం చేస్తూ.. సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదావేశారు. అనంతరం సమావేశమయ్యాక బ్యాంకింగ్ కుంభకోణాలపై ప్రధాని సమాధానం కోరుతూ కాంగ్రెస్, టీఎంసీ ఎంపీలతో పాటు ఇతర అంశాలపై ప్రాంతీయ పార్టీలు ఆందోళన కొనసాగించాయి. దీంతో సభను డిప్యూటీ చైర్మన్ పీజే కురియన్ శుక్రవారానికి వాయిదా వేశారు.

రెట్టించిన ఉత్సాహంతో..

లోక్‌సభ ఉదయం సమావేశం కాగానే స్పీకర్ మహాజన్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ..రెట్టించిన శక్తి, ఆత్మ విశ్వాసంతో మహిళలు ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. మహిళా సాధికారత ఎంతో అవసరమని... అయితే దాన్ని సాధించడమే అతి పెద్ద సవాలన్నారు. స్పీకర్ ప్రసంగం ముగియగానే.. విపక్షాలు వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన కొనసాగించాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్, టీడీపీ, టీఆర్ఎస్, అన్నాడీఎంకే పార్టీ ఎంపీల ఆందోళన కొనసాగించడంతో సభ మధ్యాహ్నానికి వాయిదా పడింది. అనంతరం సభ మళ్లీ సమావేశమైనా.. అదే పరిస్థితి ఉండడంతో శుక్రవారానికి వాయిదా పడింది.


రాజ్యసభలో ప్రసంగిస్తున్న ఎంపీలు సుష్మా స్వరాజ్, అంబికా సోని, రేణుకా చౌదరి, విప్లవ్ ఠాకూర్ (పై వరస), సీతారామ లక్ష్మి, సెల్జా, కనిమొళి, వాన్‌సుక్ సయిమ్



National Pension System Trust
Regulated by PFRDA

NPSలో రూ. 50,000*
పెట్టుబడి పెట్టి, అదనపు పన్ను ప్రయోజనాలు పొందండి

పన్ను ప్రయోజనాలు మరియు NPS

- కాలానుగతంగా సవరించిన విధంగా IT చట్టం, 1961లోని సెక్షన్ 80 CCE క్రింద లభించే రూ. 1.50 లక్షల పరిమితిపై మరియు ఆపైన రూ. 50,000/- పొదుపుపై అదనపు తగ్గింపును NPS అనుమతిస్తుంది మరియు రూ. 15,450/- వరకు అదనపు పన్నును ఆదా చేస్తుంది.
- NPSలో పెట్టుబడి పెట్టడం ద్వారా రూ. 2.00 లక్షల వరకు మీరు ప్రభావవంతంగా పన్ను తగ్గింపును క్లెయిమ్ చేయవచ్చును.

నేను ఎక్కడ NPS ఖాతాను తెరువగలను?

- PFRDAచే అధికారమివ్వబడిన ఏవేని ప్రస్తుతం ఉన్న సర్వీస్ ప్రొవైడర్ రిజిస్టర్డ్ పాయింట్స్‌ని (POP-SP)ని దర్శించి, ప్రారంభ కంట్రిబ్యూషన్‌తో పాటు అవసరమైన KYC డాక్యుమెంట్లను దాఖలు చేయాలి.
- మీ ఆధార్ కార్డు లేదా PAN & బ్యాంక్ ఖాతాను ఉపయోగిస్తూ eNPS ప్లాట్‌ఫారం ద్వారా ఆన్‌లైన్‌లో మీ NPS ఖాతాను తెరవండి.

క్రమబద్ధమైన పెట్టుబడి కోసం, స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్ / ECS మ్యాండేట్ ఇచ్చేందుకు మీ POPని సంప్రదించండి.

గమనిక : POP చార్జీలు వర్తిస్తాయి.

pfrda | nps national pension system | Save Right Retire Bright

NPS గురించి లేదా మీ సమీప POP-SP గురించి మరింత తెలుసుకోవడానికి : కాల్ చేయండి టోల్‌ఫ్రీ నంబరు – 1800 110708. 56677కి NPS అని SMS చేయండి. ● దర్శించండి www.pfrda.org.in. *ప్రామాణిక చార్జీలు వర్తిస్తాయి.

శరవేగంగా ఎయిమ్స్ నిర్మాణం

- త్వరలోనే తొలిదశ పనులు పూర్తవుతాయి
- చంద్రబాబు అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్
- కేంద్రంపై నిందలేస్తున్నారని బీజేపీ నేతల మండిపాటు
- మంగళగిరిలో ఎయిమ్స్ నిర్మాణ పనుల పరిశీలన



ఎయిమ్స్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

మంగళగిరి రూరల్: మంగళగిరిలో అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతుంటే... సీఎం చంద్రబాబు మాత్రం కేంద్రంపై నిందలేస్తున్నారని బీజేపీ నేతలు మండిపడ్డారు. ఇంత అభివృద్ధి జరుగుతున్నా రాష్ట్రానికి కేంద్రం ఏమీ ఇవ్వట్లేదని ఆయన వ్యాఖ్యానించడాన్ని గమనిస్తే.. చంద్రబాబు అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ అన్న అనుమానం కలుగుతోందన్నారు. గురువారం బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎయిమ్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పనుల పరోగతిని మీడియాకు వివరించారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ... ఎయిమ్స్ మొత్తం ఖర్చు రూ.1,618 కోట్లని, ఇప్పటికే రూ.272 కోట్లతో చేపట్టిన తొలిదశ పనులు పూర్తికావస్తున్నాయని చెప్పారు. 17 భవనాల నిర్మాణం శరవేగంగా జరుగుతోందన్నారు. రూ.500 కోట్లతో రెండో విడత నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని, ఇందుకుగాను సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధమవుతున్నట్లు వివరించారు. 2020 నాటికి మొత్తం పనులు పూర్తవుతాయని చెప్పారు. 2019 నాటికి మెడికల్ కళాశాల అందుబాటులోకి వస్తుందన్నారు. వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియజేసేందుకు ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి బీజేపీ చిత్తశుద్ధితో పనిచేస్తోందని చెప్పారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ.. బీజేపీ చెబుతోంది నిజాలా, అబద్ధాలా అనేది ప్రజలు ఆలోచించాలని సూచించారు. చంద్రబాబులాగా బొమ్మలు గీయించి, అదే అభివృద్ధి అని చూపించడం లేదని ఎద్దేవా చేశారు.









సీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సానుకూలం

మంత్రి కాల్వ శ్రీనివాసులు

సాక్షి, అమరావతి: విభజన చట్టంలో పేర్కొన్న మేరకు కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఎలాంటి నిధులు కేటాయించలేదని, రాష్ట్ర ప్రజల మనోభావాలకు గౌరవం లభించకపోవడంతో తమ సభ్యులు కేంద్ర మంత్రి పదవులకు రాజీనామా చేశారని మంత్రి కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం తాత్కాలిక సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని సీమ న్యాయవాదులు సీఎం చంద్రబాబును కలిసి కోరగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు మంత్రి చెప్పారు. చర్మకారులకు 60 కోట్లు కేటాయించడం ముదావహం రాష్ట్ర బడ్జెట్‌లో చర్మకారుల సంక్షేమానికి రూ.60 కోట్లు కేటాయించి ప్రభుత్వం మాదిగల పట్ల చిత్తశుద్ధి చాటుకుందని మంత్రి కేఎస్ జవహర్ అన్నారు.

ప్యాకేజీకి ఒప్పుకున్నప్పుడే ప్రజల విశ్వాసం కోల్పోయారు

- ఇప్పుడు మంత్రుల్ని ఉపసంహరించుకోవడం వల్ల ప్రజల మనసులు గెలవలేరు
- సీఎం చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ ఎంపీల ధ్వజం
- మంత్రుల రాజీనామా కాదు.. అవిశ్వాసానికి మద్దతివ్వాలని డిమాండ్
- ఏపీకి ప్రత్యేక హోదా కోసం కొనసాగిన ఆందోళన..



పార్లమెంటు ప్రధాన ద్వారం వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న వైఎస్సార్ సీపీ ఎంపీలు

సాక్షి, న్యూఢిల్లీ: ''ఆంధ్రప్రదేశ్‌కు దక్కాల్సిన ప్రయోజనాలను దక్కకుండా చేసి ఇప్పుడు చంద్రబాబు తన మంత్రులను ఉపసంహరించుకోవడం వల్ల ప్రజల మనసులు గెలవలేరు. ప్యాకేజీకి ఒప్పుకొన్నప్పుడే ప్రజల విశ్వాసం కోల్పోయారు'' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ధ్వజమెత్తారు. ఎంపీలు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, వి.విజయసాయిరెడ్డి, వెలగపల్లి వరప్రసాదరావు, వైఎస్ అవినాష్‌రెడ్డి, పి.వి.మిథున్‌రెడ్డి గురువారం ఉదయం పదిన్నరకు పార్లమెంటు ప్రధాన ద్వారం వద్ద ఆందోళన నిర్వహించారు. 'ఏపీకి న్యాయం చేయాలి', 'ప్రత్యేక హోదా ఇవ్వాలి' అంటూ నినదించారు. ఈ సందర్భంగా వారంతా మీడియాతో మాట్లాడారు. ''జైట్లీ ప్రకటన పాతదే. ముందు ప్యాకేజీకి ఒప్పుకొన్నదే చంద్రబాబు. ప్రత్యేక హోదాను పలుచన చేసిందే ఆయన. ప్రత్యేక హోదాకు వెన్నుపోటు పొడిచి ప్యాకేజీ కావాలని అడిగి ప్రజల విశ్వాసాన్ని ఎప్పుడో కోల్పోయారు. ఇప్పుడు తన మంత్రుల్ని ఉపసంహరించుకుంటున్నామని అంటే ప్రజలు చంద్రబాబు చిత్తశుద్ధిని నమ్మరు. వైఎస్సార్‌సీపీ పోరాటంలో చిత్తశుద్ధి ఉంది. ప్రత్యేకహోదా కోసం పోరాడుతూనే ఉంటాం. హోదా సంజీవినా అంటూ హేళన చేసిన చంద్రబాబు.. ఇప్పుడు హోదా కావాలనే స్థితికి రావడానికి కారణం ప్రజల్ని మా పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చైతన్యపరిచినందునే. హోదాపై యువతను చైతన్యపరిచేందుకు ఆయన యువభేరి కార్యక్రమాలు పెడితే వారిని రాకుండా కేసులు పెట్టే దుర్మార్గానికి చంద్రబాబు దిగారు. ఇప్పుడాయన ఆడుతున్న డ్రామాల్ని ఎవరూ నమ్మరు. రాష్ట్రానికి జరిగిన ఘోరమైన అన్యాయానికి కేంద్రం, రాష్ట్రప్రభుత్వం కారణం. ఇప్పుడు ఎన్నికలొస్తున్నందున ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారు. ఎన్ని గిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మరు'' అని వారు పేర్కొన్నారు. ''మంత్రులు రాజీనామా చేయడమే కాదు. మేం పెట్టే అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వాలి. లేదంటే వారే అవిశ్వాస తీర్మానం పెట్టాలి. తదుపరి ఏపీకి చెందిన ఎంపీలంతా రాజీనామా చేయాలి. అంతేతప్ప మంత్రుల్ని ఉపసంహరించుకుంటాం.. ఎన్డీయేలో కొనసాగుతాం వంటి మాటలు వద్దు'' అని స్పష్టం చేశారు. అనంతరం ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభమవగానే ఎంపీలు సభలో ఆందోళన కొనసాగించారు. వెల్‌లోకి వెళ్లి ప్లకార్డులు ప్రదర్శించారు. ఇదే సమయంలో టీడీపీ, టీఆర్ఎస్, ఏఐఏడీఎంకే, కాంగ్రెస్‌లకు చెందిన సభ్యులు వేర్వేరు అంశాలపై ఆందోళన కొనసాగించడంతో స్పీకర్ సుమిత్రా మహాజన్ సభను వాయిదా వేశారు. తిరిగి 12 గంటలకు ప్రారంభమైనప్పటికీ ఆందోళన కొనసాగడంతో సభను శుక్రవారానికి వాయిదావేశారు.



Authorised Dealers For Bajaj Auto Ltd.: Vijayawada VARUN BAJAJ 6610501/02 • Gudiwada VARUN BAJAJ 247285, 220533. **Authorised Service Centre:** I TOWN 0866-6649994, 9885180278, GANDHI NAGAR 0866-6647774, 9885180307, NUNNA 0866-2853285, 9885706839, KANURU 0866-2554546, 8297265444, BHAVANIPURAM 0866-2415777, 9885002391, MACHAVARAM 0866-2452636, 8297215333, AUTO NAGAR 0866-2486488, 9885002241, NANDIGAMA 08678-276263, 9885180284, KANCHIKACHERLA 08678-273434, 9885001463, IBRAHIMPATNAM 0866-2882888, 9885180274, MYLAVARAM 08659-222996, 9052421177, TIRUVURU 9885180306, 9885810692, GAMPALAGUDEM 08673-274655, 8297225444, NUZIVIDU 08656-235626, 9885180296, VISSANNAPET 9703637459, 9951657262, JAGGAYYAPET 08654-223980, 222980, AGIRIPALLI 08656-224400, 8297913888, MACHILIPATNAM 08672-250368, 9885110333, KAIKALURU 08677-224234, 9885180281, KALIDINDI 08677-232328, 8297066111, CHALLAPALLI 08671-224428, 9885114445, AVANIGADDA 9703219996, VUYYURU 08676-236263, 9885107476, KANKIPADU 0866-2821144, 9885163222, GANNAVARAM 08676-256647, 9885180263, HANUMAN JUNCTION 08656-245777, 8297181666.



ANDHRA PRADESH: VIJAYAWADA - Turbo Automotives, Enikepadu - 9298505555, 8886626640

Disclaimer: Accessories shown and features mentioned may not be a part of the standard equipment and are subject to change without prior notice. Actual colour of vehicle and upholstery might differ. Segments defined on the basis of size and price. *Price mentioned is Ex-showroom Delhi for Sport Petrol variant. Jeep, is a registered trademark of FCA US LLC.

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director, on behalf of Jagati Publications Limited, Published at Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP), and D. No. 5- 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503. Editor: V. Murali, Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23794.

సాక్షి బిజినెస్
శుక్రవారం 9-3-2018
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు	
సెన్సెక్స్	నిఫ్టీ
318 ▲	88 ▲
33,352	10,243

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 10.30కి)		
నాస్‌డాక్	7,412	▲ 15
డోజోన్స్	24,810	▲ 9
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,203	▲ 45
డాక్స్	12,356	▲ 110
షాంఘై	3,289	▲ 18
నికాయ్	21,368	▲ 115

● అమెరికా ● బ్రిటన్ ● జర్మనీ ● చైనా ● జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			● కొనుగోలు	● అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	65.69	65.82
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	91.64	91.82
€	యూరో	ఎస్‌బీఐ	81.78	81.95
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	62.18	62.30
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	51.73	51.83
S$	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	50.15	50.24
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	15.71	18.61
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	16.08	18.80
¥	చైనా యువాన్	థామస్‌కుక్	7.26	11.77

హైదరాబాద్‌లో 'హెలీ' ట్యాక్సీ



సీప్లేన్ సర్వీసులు సైతం

- ఆసక్తి కనబరుస్తున్న పవన్ హన్స్
- సంస్థ సీఎండీ బి.పి.శర్మ వెల్లడి



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: భాగ్యనగరిలో హెలీ ట్యాక్సీ సర్వీసులు సాకారం కానున్నాయి. భారత్‌లో హెలికాప్టర్ సర్వీసులందిస్తున్న ప్రభుత్వ రంగ దిగ్గజం పవన్ హన్స్ ఈ సేవల్ని ప్రారంభించనుంది. తొలుత హైదరాబాద్ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి హెలీ ట్యాక్సీ నడుపుతారు. డిమాండ్ ఉంటే నగరంలోనే ప్రధాన ప్రాంతాల మధ్య కూడా ట్యాక్సీ సర్వీసులు అందించేందుకు పవన్ హన్స్ సిద్ధంగా ఉన్నట్లు సంస్థ సీఎండీ బి.పి.శర్మ వెల్లడించారు. ఇక్కడ ప్రారంభమైన ఏవియేషన్ సదస్సులో ఆయన మీడియాతో మాట్లాడారు. హెలీ ట్యాక్సీ కోసం స్థానిక ప్రభుత్వ సంస్థ నుంచి ప్రతిపాదన వచ్చిందని చెబుతూ... హెలిపోర్టులను మాత్రం ప్రభుత్వమే ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు.

దక్షిణాదిలో అడుగుపెడతాం..

పవన్ హన్స్ ప్రస్తుతం ఉత్తరాది, ఈశాన్య రాష్ట్రాల్లో 42 హెలికాప్టర్లతో సేవలందిస్తోంది. దక్షిణాదిన అడుగుపెట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామని శర్మ వెల్లడించారు. 'భారత్‌లో సీప్లేన్ సేవలు ప్రారంభించేందుకు ప్రణాళికలు రెడీ చేశాం. కేంద్ర ప్రభుత్వం సైతం ప్రోత్సహిస్తోంది. నీళ్ల పైనా, భూమి మీద కూడా దిగేందుకు సీప్లేన్స్ అనువైనవి. దేశవ్యాప్తంగా ఎన్నో సరస్సులున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌పైనా దృష్టిపెట్టాం. హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్ అనువుగా ఉంటే ఈ సర్వీసులు ప్రారంభిస్తాం. హెలీ ట్యాక్సీ కింద టికెట్ ధర కనీసం రూ.2,500 ఉండొచ్చు' అని వివరించారు. కంపెనీ త్వరలో ఢిల్లీ–ఆగ్రా మార్గంలో హెలీ రెస్క్యూ సేవలు అందించనుంది.

100 హెలికాప్టర్లు సమకూర్చుకుంటాం..

హెలికాప్టర్ల సర్వీసులకు దేశంలో మంచి డిమాండ్ ఉందని శర్మ చెప్పారు. '2025 నాటికి మొత్తం 100 హెలికాప్టర్లు సమకూర్చుకుంటాం. కొత్త హెలికాప్టర్లు, సీప్లేన్స్ కొనుగోలుకు, పాతవి ఆధునీకరణ, విస్తరణకు వచ్చే 10 ఏళ్లలో రూ.4,000 కోట్లు వెచ్చించాలని నిర్ణయించాం. 21 రాష్ట్రాల్లో పవన్ హన్స్ విస్తరించింది. ఉడాన్ రెండో దశలో 111 రూట్లను దక్కించుకున్నాం. తద్వారా కొత్తగా 22 ప్రాంతాల్లో అడుగు పెడతాం. విస్తరణకు కావాల్సిన నిధుల కోసం వ్యూహాత్మక భాగస్వామి వేటలో ఉన్నాం. వాటా విక్రయం ద్వారా వచ్చిన మొత్తాన్ని సంస్థ ఆధునీకరణకు వెచ్చిస్తాం' అని వివరించారు.



భారత్‌కు 2,100 విమానాలు

ఇదీ... వచ్చే 20 ఏళ్లలో డిమాండ్: బోయింగ్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: రానున్న 20 ఏళ్లలో భారత్‌లో కొత్తగా 2,100 విమానాలు అడుగుపెడతాయని బోయింగ్ అంచనా వేస్తోంది. వీటిలో చిన్నపాటి ఎయిర్‌క్రాఫ్టులు 85 శాతం ఉంటాయని బోయింగ్ కమర్షియల్ ఎయిర్‌ప్లేన్స్ ఆసియా పసిఫిక్, భారత్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దినేశ్ కేశ్కర్ చెప్పారు. 'భారత్‌లో విమాన ప్రయాణికుల సంఖ్య 2017లో 20 శాతం వృద్ధితో 11.67 కోట్లుంది. ప్రపంచ సగటు వృద్ధి 7.3 శాతమే. దీనిని బట్టి భారత మార్కెట్ ఏ స్థాయిలో ఉందో గమనించవచ్చు. అయిదేళ్లుగా ఇక్కడ ప్యాసింజర్ ట్రాఫిక్ గణనీయ వృద్ధిని నమోదు చేస్తోంది. 2018లో దేశీయంగా విమాన ప్రయాణికుల సంఖ్య 13.5 కోట్లను దాటుతుంది. భారత మార్కెట్ వృద్ధి విషయంలో ఇప్పటి వరకు బోయింగ్ అంచనాలు ఎప్పుడూ తప్పు కాలేదు. అంచనాలను మించి ఇక్కడ కొత్త విమానాలు అడుగుపెట్టాయి' అని వెల్లడించారు.

లో కాస్ట్ క్యారియర్లదే..: భారత్‌లో లో కాస్ట్ క్యారియర్లదే హవా అని బోయింగ్ అభిప్రాయపడింది. 'నలుగురు ప్రయాణికుల్లో ముగ్గురు లో కాస్ట్ విమానాల్లో ప్రయాణిస్తున్నారు. ఇప్పుడున్న ఫ్లయిట్స్‌లో 60% లో కాస్ట్ క్యారియర్లే. 2037 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుంది. ప్రభుత్వ విధానాల సరళీకరణ, మధ్య తరగతి కుటుంబాలు పెరుగుతుండటంతో విమానయాన రంగం వృద్ధి బాటలో ఉంది. అయితే ఇందుకు తగ్గట్టుగా మౌలిక వసతులకు ప్రభుత్వం నిధులు వెచ్చించాలి. 2016 ప్రారంభం నుంచి ఇంధన ధరలు 81% పెరిగాయి. తక్కువ టికెట్ ధరలు, విమానాలు ఎక్కువ ప్రయాణికులతో నడవడం వంటి కారణాలతో కంపెనీలు లాభాలను ఆర్జించగలుగుతున్నాయి' అని దినేశ్ వెల్లడించారు.

విజయవంతంగా 'ఉడాన్'

మరిన్ని చిన్న నగరాలకు విమాన సర్వీసులు

- సంసిద్ధంగా ఉన్న విమానయాన సంస్థలు
- ఏవియేషన్ సెక్రటరీ ఆర్.ఎన్.చౌబే



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చౌబే

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: చిన్న నగరాలకు విమాన సర్వీసులు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉడాన్ స్కీమ్ విజయవంతమైందని పౌర విమానయాన శాఖ పేర్కొంది. మరిన్ని పట్టణాలను అనుసంధానించాలంటూ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అభ్యర్థనలు వెల్లువెత్తుతున్నాయని సివిల్ ఏవియేషన్ సెక్రటరీ ఆర్.ఎన్.చౌబే చెప్పారు. వింగ్స్ ఇండియా–2018లో భాగంగా గురువారమిక్కడ ఆయన వివిధ విమానయాన సంస్థల సీఈవోలతో సమావేశమైన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ''మరిన్ని ఎయిర్‌పోర్టుల ఆధునీకరణ చేపట్టాల్సిందిగా విమానయాన సంస్థలు కోరాయి. పరిశ్రమకు అవసరమైన మానవ వనరులను అందించేందుకు చర్యలు చేపట్టాలని కంపెనీలు అభ్యర్థించాయి. దేశంలో 15 రోజులకు ఒక కొత్త ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తోంది'' అని వివరించారు.

విదేశాలకు ఉడాన్ దన్ను..

ఉడాన్‌ను ఆసరాగా చేసుకుని భారత్ నుంచి ఆసియాన్ దేశాలకు విమాన సర్వీసులు విస్తరించేందుకు అస్సాం ప్రభుత్వం ముందుకు వచ్చిందని, మూడేళ్లపాటు వైమానిక సంస్థలకు ఏటా రూ.100 కోట్ల నిధులు సమకూర్చేందుకు అస్సాం ప్రభుత్వం ప్రతిపాదించిందని చౌబే తెలిపారు. 'వచ్చే అయిదారేళ్లలో భారత్‌కు 8–10 వేల మంది పైలట్లు అవసరమవుతారు. మూడేళ్లుగా దేశీయంగా విమాన ప్రయాణికుల సంఖ్య 20 శాతం వృద్ధి చెందింది. ఈ ఏడాది ఇది 17 శాతం ఉంటుంది. విమానాశ్రయల విస్తరణకు వచ్చే నాలుగేళ్లలో రూ.18,000 కోట్లు వెచ్చించనున్నాం' అని వెల్లడించారు. చేతి నిండా డబ్బులున్న సంస్థలు మాత్రమే ఈ రంగంలో నిలదొక్కుకుంటాయని ఎయిర్ కోస్టాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. నిధులుంటేనే విమానయాన రంగంలో ప్రవేశించాలని హితవు పలికారు.

వాటాల ఉపసంహరణ..

ఎయిర్ ఇండియాలో వాటాల ఉపసంహరణకై కొద్ది రోజుల్లో ఆసక్తి వ్యక్తీకరణకు కంపెనీలను ఆహ్వానిస్తామని సివిల్ ఏవియేషన్ సెక్రటరీ వెల్లడించారు. అలాగే పవన్ హన్స్‌లో సైతం వాటా విక్రయిస్తున్నామని చెప్పారు. దీనికోసం ఆసక్తి వ్యక్తీకరణకు మరోసారి ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తున్నట్టు చెప్పారు. ఈ ప్రక్రియ త్వరగా పూర్తి చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నామన్నారు.

భారత్‌కు రావడం 'అసాధ్యం'

నా పాస్‌పోర్టు రద్దు చేశారు

- అనారోగ్యం కారణంగా ప్రయాణం చేయలేను
- సీబీఐకి గీతాంజలి జెమ్స్ ప్రమోటర్ చోక్సీ ఈ–మెయిల్



న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) కుంభకోణం కేసులో నిందితుడైన గీతాంజలి జెమ్స్ ప్రమోటర్ మెహుల్ చోక్సీ తాజాగా సీబీఐకి లేఖ రాశారు. ప్రస్తుత పరిస్థితుల్లో విచారణలో సహకరించడానికి తాను భారత్ తిరిగి రావడం 'అసాధ్యం' అని ఆయన పేర్కొన్నారు. దీనికి ఇప్పటికే తన పాస్‌పోర్టు రద్దు కావడం ఒక కారణం కాగా.. అనారోగ్య సమస్యల వల్ల ప్రయాణం చేయలేకపోవడం మరో కారణమని చోక్సీ వివరించారు. పీఎన్‌బీని రూ. 12,700 కోట్లకు పైగా మోసం చేసిన వ్యవహారంలో వజ్రాభరణాల వ్యాపారి నీరవ్ మోదీ, చోక్సీ విదేశాలకు పరారైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో విచారణకు రావాలంటూ సీబీఐ పంపిన నోటీసులకు ఏడు పేజీల ఈ–మెయిల్‌లో చోక్సీ సుదీర్ఘ వివరణనిచ్చారు. 'పాస్‌పోర్ట్ చట్టం కింద రీజనల్ పాస్‌పోర్ట్ ఆఫీస్ నా పాస్‌పోర్ట్‌ను రద్దు చేసింది. దీంతో నేను భారత్‌కి రావడం అసాధ్యంగా మారింది. అంతే తప్ప విచారణకు హాజరయ్యే విషయంలో నేనెలాంటి షరతులు విధించడం లేదని మనవి చేసుకుంటున్నాను' అని చోక్సీ ఈ–మెయిల్‌లో పేర్కొన్నారు.

'భారత్ భద్రతకు ముప్పు' అనే కారణంతో తన పాస్‌పోర్ట్ సస్పెండ్ చేస్తున్నట్లు ఫిబ్రవరి 16న తనకు పాస్‌పోర్ట్ ఆఫీస్ నుంచి ఈ–మెయిల్ వచ్చిందని చోక్సీ వెల్లడించారు. తన వల్ల దేశానికి ఏం ముప్పు ఉందన్నది, పాస్‌పోర్ట్‌ను ఎందుకు రద్దు చేస్తున్నదీ పూర్తి వివరణేదీ అందులో లేదని తెలియజేశారు. మరోవైపు, 'అనారోగ్య సమస్య వల్ల కూడా నేను ప్రస్తుతం ప్రయాణం చేసే పరిస్థితి లేదు. ఈ ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో గుండె సంబంధ చికిత్స జరిగింది. అయితే, కిడ్నీ సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున మొత్తం చికిత్స ఒకేసారి పూర్తి చేసే పరిస్థితి లేదు. దీంతో ఈ చికిత్స ప్రక్రియ ఇంకా మిగిలి ఉంది. ఈ కారణాల వల్ల నేను కనీసం నాలుగు నుంచి ఆరు నెలల పాటు ప్రయాణించడానికి లేదు. పైపెచ్చు ఒకవేళ నేనిప్పుడు అరెస్టయిన పక్షంలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సకు నిరాకరించి, ప్రభుత్వాసుపత్రిలోనే ట్రీట్‌మెంట్ ఇచ్చే అవకాశం ఉంది. దీంతో నాకు సరైన చికిత్స లభించకపోవచ్చు'' అని చోక్సీ పేర్కొన్నారు.

ప్రొవిజనింగ్‌కు ఏడాది వ్యవధి..

రూ. 12,700 కోట్ల రుణ కుంభకోణానికి సంబంధించి ప్రొవిజనింగ్ చేసుకునేందుకు పీఎన్‌బీకి రిజర్వ్ బ్యాంక్ దాదాపు నాలుగు త్రైమాసికాల (ఏడాది) వ్యవధినిచ్చే అవకాశాలున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో కేటాయింపులపై రిజర్వ్ బ్యాంక్ అభిప్రాయం కోరుతూ పీఎన్‌బీ ఇప్పటికే లేఖ రాసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. సాధారణంగా లోన్ ఫ్రాడ్ కేసుల్లో కేటాయింపులపై స్పష్టమైన మార్గనిర్దేశకాలు ఉన్నప్పటికీ.. ఇది అసాధారణ సందర్భం కావడంతో పీఎన్‌బీ ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించాయి. మరోవైపు, పీఎన్‌బీ స్కామ్ పరిమాణం మరింతగా పెరగకపోవచ్చని ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆర్థిక వ్యవహారాల విభాగం కార్యదర్శి సుభాష్ చంద్ర గర్గ్ పేర్కొన్నారు.

15 నుంచి బంధన్ బ్యాంక్ ఐపీఓ

ధరల శ్రేణి రూ.370–375 ● ఇష్యూ పరిమాణం రూ.4,473 కోట్లు



ముంబై: కోల్‌కతా కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రైవేట్ రంగ బంధన్ బ్యాంక్ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ఈ నెల 15న ప్రారంభం కానుంది. ఈ నెల 19న ముగిసే ఈ ఐపీఓకు ధరల శ్రేణిని రూ.370–375గా నిర్ణయించినట్లు బ్యాంక్ తెలిపింది. ఐపీఓ ద్వారా బంధన్ బ్యాంక్ రూ.4,430–రూ.4,473 కోట్లు సమీకరిస్తుందని అంచనా. భారత బ్యాంకింగ్ రంగంలో ఇదే అతి పెద్ద ఐపీఓ కానుంది. ఈ ఐపీఓలో భాగంగా 11.92 కోట్ల ఈక్విటీ షేర్లను జారీ చేస్తారు. దీంట్లో 9.76 కోట్లు తాజా షేర్లు కాగా, మిగిలినవి ఈ బ్యాంక్‌లో వాటాలున్న రెండు సంస్థలవి. ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో ప్రపంచబ్యాంక్ నియంత్రణలోని ఐఎఫ్‌సీ 1,40,50,780 షేర్లను, ఐఎఫ్‌సీ ఎఫ్ఐజీ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ 75,65,804 షేర్లను విక్రయిస్తాయి. కనీసం 40 షేర్లకు దరఖాస్తు చేయాలి. ఈ ఐపీఓకు మర్చంట్ బ్యాంకర్లుగా కోటక్ మహీంద్రా క్యాపిటల్, యాక్సిస్ క్యాపిటల్, గోల్డ్‌మన్ శాక్స్, జేఎమ్ ఫైనాన్షియల్, జేపీ మోర్గాన్‌లు వ్యవహరిస్తున్నాయి.

2015 నుంచి బ్యాంకింగ్ కార్యకలాపాలు...

ఈ ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను మూలధన అవసరాల కోసం వినియోగిస్తామని బంధన్ బ్యాంక్ వ్యవస్థాపకుడు, ఎండీ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ కూడా అయిన చంద్ర శేఖర్ ఘోష్ వెల్లడించారు. 2014, ఏప్రిల్‌లో ఆర్‌బీఐ నుంచి బ్యాంకింగ్ లైసెన్స్ పొందామని, 2015, ఆగస్టులో బ్యాంకింగ్ కార్యకలాపాలు ప్రారంభించామని తెలిపారు. గత ఏడాది డిసెంబర్ చివరినాటికి తమ డిపాజిట్లు రూ.25,293 కోట్లుగా, అడ్వాన్స్‌లు రూ.24,463 కోట్లుగా ఉన్నాయన్నారు. కార్పొరేట్ రంగ రుణాలకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వబోమని, సూక్ష్మ రుణాలు, ఎమ్ఎస్ఎమ్ఈ రుణాలకే అధిక ప్రాధాన్యత ఇస్తామని వివరించారు. గత ఏడాది సెప్టెంబర్ నాటికి బంధన్‌బ్యాంక్‌కు 840 బ్రాంచ్‌లు, 383 ఏటీఎమ్‌లు ఉన్నాయి. 70 శాతానికి పైగా బ్రాంచీలు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయి.

రేపు సాక్షి మైత్రి ఇన్వెస్టర్ల క్లబ్ సదస్సు

SAKSHI మైత్రి Investors Club

హైదరాబాద్: స్టాక్ మార్కెట్ పెట్టుబడి అవకాశాలు, మ్యూచువల్ ఫండ్ల పెట్టుబడులు తదితర అంశాలపై సాక్షి మైత్రి ఇన్వెస్టర్ల క్లబ్ రేపు (శనివారం) ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. సీడీఎస్ఎల్, కార్వీ స్టాక్ బ్రోకింగ్ సంస్థల సహకారంతో ఈ సదస్సును కొత్తపేటలోని సురభి ఇలైట్‌లో నిర్వహిస్తున్నారు. సాయంత్రం ఐదు గంటలకు మొదలయ్యే ఈ కార్యక్రమం రాత్రి 8 గంటల వరకూ కొనసాగుతుంది. ఈ సదస్సుకు హాజరు కావాలనుకునేవాళ్లు 9505555020 నంబర్‌కు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలి. సదస్సులో సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్(ఇండియా) రీజనల్ మేనేజర్ శివ ప్రసాద్ వెనిశెట్టి, కార్వీ స్టాక్ బ్రోకింగ్ జోనల్ బ్రోకింగ్ హెడ్ ఎస్.వెంకట శ్రీనివాస రెడ్డి, కార్వీ స్టాక్ బ్రోకింగ్ టెక్నికల్ రీసెర్చ్ హెడ్ జంబు కుమార్ జైన్ ఇన్వెస్టర్లకు తగు సలహాలిస్తారు.

భూషణ్ స్టీల్ మాకు రూ.900 కోట్లివ్వాలి

వసూలు కోసం ఎన్‌సీఎల్‌టీకి ఎల్ అండ్ టీ



న్యూఢిల్లీ: నిర్మాణరంగ దిగ్గజ కంపెనీ లార్సన్ అండ్ టూబ్రో (ఎల్అండ్‌టీ) భూషణ్ స్టీల్ నుంచి బకాయిల వసూలు కోసం జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్‌ను (ఎన్‌సీఎల్‌టీ) ఆశ్రయించింది. దివాలా పరిష్కార ప్రక్రియలో ఉన్న భూషణ్ స్టీల్ నుంచి తనకు రావాల్సిన బకాయిలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరింది. క్యాపిటల్ గూడ్స్‌ను సరఫరా చేసినందుకు సంస్థ నుంచి తమకు రూ.900 కోట్లు రావాల్సి ఉందని ఎల్ అండ్ టీ న్యాయవాది ట్రిబ్యునల్‌ను కోరారు. తమను సెక్యూర్డ్ క్రెడిటర్‌గా గుర్తించాలని కోరారు. దీనిపై అభిప్రాయం తెలియజేయాలని దివాలా పరిష్కార నిపుణులను ట్రిబ్యునల్ ఆదేశించింది. భూషణ్ స్టీల్‌లో నియంత్రిత వాటా కొనుగోలుకు తాము అధిక బిడ్డర్‌గా నిలిచినట్టు టాటా స్టీల్ ప్రకటించిన నేపథ్యంలో ఎల్అండ్‌టీ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించడం గమనార్హం.

ఛైర్మన్‌ని ప్రశ్నించిన ఎస్ఎఫ్ఐవో: రూ.1,000 కోట్ల నిధుల స్వాహా ఆరోపణలకు సంబంధించి భూషణ్ స్టీల్ ఛైర్మన్ బ్రిజ్ భూషణ్ సింఘాల్‌ని సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ (ఎస్ఎఫ్ఐవో) గురువారం ప్రశ్నించింది. ఎస్ఎఫ్ఐవో గతేడాది నుంచి కంపెనీలో నిధుల మళ్లింపు ఆరోపణలపై విచారణ జరుపుతోంది. భూషణ్ స్టీల్ దాదాపు రూ. 44,000 కోట్ల మేర బ్యాంకులకు బాకీ పడింది. మొండిబాకీలు భారీగా పేరుకుపోయిన 12 కంపెనీలపై దివాలా చర్యలు తీసుకోవాలంటూ బ్యాంకులకు ఆర్‌బీఐ సూచించిన సంస్థల్లో ఇది కూడా ఉంది.

అనుబంధ కంపెనీలు అదుర్స్!!

ఆదాయాల్లో మాతృ కంపెనీలను మించిన జోరు


- ముందు వరుసలో మారుతీ, హెచ్‌యూఎల్
- సుజుకీ విలువ మారుతీకన్నా 50 శాతం తక్కువ
- యూనిలీవర్‌లో 28%కి చేరిన హెచ్‌యూఎల్

సాక్షి, బిజినెస్ విభాగం

'ముందొచ్చిన చెవులకన్నా... వెనకొచ్చిన కొమ్ములు వాడి' అంటుంటారు. ఇది కొన్ని అంతర్జాతీయ బహుళ జాతి సంస్థలకు అచ్చంగా సరిపోతుంది. ఎందుకంటే గడిచిన ఐదారేళ్లుగా ఇవి మెల్లగా బండి లాగిస్తుండగా... వాటి భారత అనుబంధ కంపెనీలు మాత్రం లాభాల మోత మోగిస్తున్నాయి. ఆదాయం, నికర లాభాల పరంగా ఇవి మాతృ కంపెనీలనే మించిపోతున్నాయి. హెచ్‌యూఎల్, సుజుకీ, సీమెన్స్, ఏబీబీ, కాల్గేట్ పామోలివ్... తదితర ఎమ్ఎన్‌సీల భారత అనుబంధ కంపెనీలు మంచి జోరుమీదున్నాయి. ప్రధానంగా మారుతీ సుజుకీ, హిందుస్తాన్ యూనిలీవర్‌లు మంచి పనితీరు కనబరుస్తున్నాయి.

మారుతీ... ఇదో రికార్డు!

దేశంలో వివిధ బహుళజాతి సంస్థలకు చెందిన దాదాపు 52 కంపెనీలు లిస్టయ్యాయి. వాటి మార్కెట్ విలువ గడిచిన ఐదేళ్లలో 120 శాతం పెరిగింది. ఇదే కాలంలో సదరు మాతృసంస్థల మార్కెట్ విలువ 10 శాతం మాత్రమే పెరిగింది. 2013 నాటికి ఇక్కడ లిస్టయిన అనుబంధ సంస్థల మార్కెట్ విలువ తమ మాతృసంస్థల విలువలో 3.1 శాతమే కాగా... ఐదేళ్లలో ఏకంగా ఇది 6.3 శాతానికి చేరింది. ప్రధానంగా మారుతీ సుజుకీ, హెచ్‌యూఎల్ ఈ జోరుకు కారణమని చెప్పాలి. మారుతీ మార్కెట్ విలువ మాతృ కంపెనీ జపాన్‌కు చెందిన సుజుకీ కార్పొరేషన్ కంటే 50%ఎక్కువ కావటం గమనార్హం. ఇక యూనిలీవర్ మొత్తం మార్కెట్ విలువలో హెచ్‌యూఎల్ మార్కెట్ విలువ 28 శాతానికి సమానం.



అనుబంధ కంపెనీలదే అధికాదాయం

భారత్‌తో సహా అంతర్జాతీయంగా ఈక్విటీ మార్కెట్లు మంచి జోరుమీదున్నాయి. ఎంఎన్‌సీల భారత అనుబంధ కంపెనీలు కన్స్యూమర్ సెగ్మెంట్లో దాదాపు అగ్రస్థానంలో ఉండటం వల్లే ఇవి ఎక్కువ ర్యాలీ చేశాయని ఎమ్‌కే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ ధనుంజయ్ సిన్హా చెప్పారు. ఐదేళ్ల కిందట... భారత్‌లో లిస్టయిన 47 అనుబంధ కంపెనీల ఆదాయాలు వాటి మాతృ కంపెనీల ఆదాయాల్లో 2 శాతంగా ఉండేవి. ఇప్పుడు ఈ వాటా 2.4 శాతానికి పెరిగింది. లాభాల్లోనూ ఈ వాటా 1.8 నుంచి 2.4 శాతానికి పెరిగింది.

ఆ సమస్యలు లేకుంటే...!

లేమాన్ పతనంతో మొదలైన ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడటానికి భారత్ కంటే అభివృద్ధి చెందిన దేశాలకే అధిక సమయం పట్టింది. ఇది ఎమ్ఎన్‌సీల భారత అనుబంధ కంపెనీలకు కలిసొచ్చింది. ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాల్లోని మాతృ కంపెనీల ఆదాయం, నికర లాభం ఒక అంకె వృద్ధిని మాత్రమే చూస్తుండగా... భారత్‌లోని వీటి అనుబంధ కంపెనీలు రెండంకెల వృద్ధిని సాధిస్తున్నాయి. గడిచిన ఐదేళ్లలో ఈ అంతర్జాతీయ కంపెనీల ఆదాయాలు 0.3 శాతం పడిపోగా... అదే సమయంలో వాటి భారత అనుబంధ కంపెనీలు ఆదాయాలు 13 శాతం పెరిగాయి. నికర లాభాలు అక్కడ 4 శాతం తగ్గగా... ఇక్కడ 31 శాతం ఎగిశాయి. పెద్ద కరెన్సీ నోట్ల రద్దు, జీఎస్‌టీ అమలు వంటి అడ్డంకులు లేకపోతే ఈ భారత అనుబంధ కంపెనీల జోరు మరింతగా పెరిగేదని నిపుణులంటున్నారు.

కొన్ని అంతర్జాతీయ దిగ్గజాల భారత అనుబంధ కంపెనీలివీ...

- మారుతీ సుజుకీ
- హిందుస్థాన్ యూనిలివర్
- నెస్లే ఇండియా
- సీమెన్స్ ఇండియా
- ఏబీబీ ఇండియా
- అబాట్ ఇండియా
- కమిన్స్ ఇండియా
- అక్జో నోబుల్ ఇండియా
- వర్ల్‌పూల్ ఇండియా
- జిల్లెట్ ఇండియా
- పీ అండ్ జీ హైజిన్ అండ్ హెల్త్‌కేర్
- గ్లాక్సో స్మిత్‌లైన్ ఫార్మా
- గ్లాక్సో స్మిత్‌లైన్ కన్స్యూమర్ హెల్త్‌కేర్

మాల్టాలో విజయ్ మాల్యా విహారనౌక జప్తు

లండన్: బ్యాంకులకు రుణాల ఎగవేత ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యాపారవేత్త విజయ్ మాల్యాకి చెందిన విహార నౌక 'ఇండియన్ ఎంప్రెస్'ను మాల్టాలో ట్రేడ్ యూనియన్ స్వాధీనం చేసుకుంది. నౌక నిర్వహణ వ్యయాలు, సిబ్బందికి జీతభత్యాలు దాదాపు పది లక్షల డాలర్ల మేర మాల్యా బకాయి పడటంతో నాటిలస్ ఇంటర్నేషనల్ సంస్థ ఈ నౌకను తమ అధీనంలోకి తీసుకున్నట్లు తెలిపింది. గతేడాది సెప్టెంబర్ నుంచి దీని వైపు చూడటం మానేసిన మాల్యా... జీతభత్యాల గురించి సిబ్బంది చేసిన అభ్యర్థనలను కూడా పట్టించుకోవడం లేదని, దీంతో నౌక స్వాధీనం చేసుకోవాల్సి వచ్చిందని నాటిలస్ తెలిపింది. విలాసవంతమైన ఈ విహార నౌకను 2006లో కొనుగోలు చేసిన మాల్యా.. లక్షల డాలర్లు వెచ్చించి దానికి మరిన్ని హంగులు తీర్చిదిద్దారు. 40 మంది పైగా సిబ్బంది దీనిలో పనిచేస్తుండగా.. వీరిలో కొందరు భారతీయులూ ఉన్నారు.



సాక్షి బిజినెస్ వెబ్‌సైట్‌లో...

- మరో 5-6% పతనం తర్వాత కొనుగోళ్లు
- 6 స్టాక్‌లు...2 రంగాలు....
- 6 నెలల కోసం ఐసీఐసీఐ డైరెక్ట్ సిఫార్సులు
- పీఎస్‌యూ బ్యాంక్ షేర్లను ఏం చేద్దాం ?
- ఈక్విటీలపైననే మక్కువ ఎక్కువ
- టాటా స్టీల్ అండతో భూషణ్ స్టీల్ మెరుపులు
- 52 వారాల కనిష్టానికి బలరామ్‌పూర్ చినీ

మరిన్ని ఆసక్తికర కథనాలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం..
WWW.SAKSHIBUSINESS.COM
SAKSHIBUSINESS యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి
GET IT ON Google Play | Available on the App Store

మార్కెట్లకు ర్యాలీ... 'రిలీఫ్'

కొన్ని దేశాలకు సుంకాల మినహాయింపు!

- తగ్గిన వాణిజ్య యుద్ధాల భయం
- పెరిగిన ప్రపంచ మార్కెట్లు
- పీఎస్ బ్యాంక్ షేర్లలో షార్ట్ కవరింగ్
- ఇటీవల పడ్డ షేర్లలో వేల్యూ బయింగ్
- ఇంట్రాడేలో 407 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్
- 318 పాయింట్ల లాభంతో 33,352 వద్ద ముగింపు
- 88 పాయింట్లు పెరిగి 10,243కు నిఫ్టీ



వరుసగా ఆరు ట్రేడింగ్ సెషన్లు నష్టాలు చూసిన స్టాక్ మార్కెట్... గురువారం కాస్త రికవరీ అయింది. సుంకాల విధింపులో కొన్ని దేశాలకు అమెరికా మినహాయింపులు ఇవ్వనున్నదన్న వార్తలతో ప్రపంచ మార్కెట్లు పెరగడం కలిసివచ్చింది. ఇటీవలి వరుస ఆరు రోజుల నష్టాల కారణంగా ధరలు బాగా తగ్గి ఆకర్షణీయంగా ఉన్న షేర్లలో కొనుగోళ్లు జరగడం (వేల్యూ బయింగ్) సానుకూల ప్రభావం చూపించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ రుణ కుంభకోణం నేపథ్యంలో బాగా నష్టపోయిన ప్రభుత్వ రంగ బ్యాంక్ షేర్లలో ట్రేడింగ్ చివర్లో షార్ట్ కవరింగ్ చోటు చేసుకోవడం స్టాక్ సూచీలను లాభాల బాట పట్టించింది. ప్రధాన స్టాక్ సూచీలు చెరో ఒక శాతం చొప్పున పెరిగాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 318 పాయింట్లు పెరిగి 33,352 పాయింట్ల వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 88 పాయింట్లు వృద్ధి చెంది 10,243 పాయింట్ల వద్ద ముగిశాయి. సెన్సెక్స్ లాభాల్లోనే ఆరంభమైంది. దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు, రిటైల్ ఇన్వెస్టర్ల కొనుగోళ్ల జోరుతో ఇంట్రాడేలో 407 పాయింట్ల లాభంతో 33,440 పాయింట్ల గరిష్ట స్థాయిని తాకింది. సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. బ్యాంక్, వాహన, ఐటీ షేర్లలో కొనుగోళ్లు బాగా జరిగాయి. నిఫ్టీ 10,200 పాయింట్లపైకి ఎగబాకింది. ఇంట్రాడేలో 116 పాయింట్ల లాభంతో 10,270 పాయింట్ల గరిష్ట స్థాయిని తాకింది. గత ఆరు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 1,413 పాయింట్లు పతనమైంది. గత ఆరు రోజుల నష్టాల నుంచి మార్కెట్ రివకరీ అయిందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ చెప్పారు. ప్రభుత్వ రంగ బ్యాంక్ షేర్లలో షార్ట్ కవరింగ్ చోటు చేసుకోవడం ర్యాలీకి తోడ్పాటునందించిందని పేర్కొన్నారు. ఇది సాంకేతికంగా పెరుగుదల మాత్రమేనని, ఈ ర్యాలీ కొనసాగడం కష్టమేనని రెలిగేర్ బ్రోకింగ్ ప్రెసిడెంట్ జయంత్ మాంగ్లిక్ సందేహం వ్యక్తం చేశారు. వచ్చే వారం వెలువడే ఐఐపీ, ద్రవ్యోల్బణ గణాంకాలను బట్టి ఇన్వెస్టర్లు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

ఎస్‌బీఐ 4 శాతం అప్..

ఎస్‌బీఐ 4 శాతం లాభపడి రూ.257 వద్ద ముగిసింది. సెన్సెక్స్ షేర్లలో బాగా పెరిగిన షేర్ ఇదే. ఐసీఐసీఐ బ్యాంక్, అదానీ పోర్ట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ, ఏషియన్ పెయింట్స్, ఎల్ అండ్ టీ, ఎన్‌టీపీసీ, ఇన్ఫోసిస్, మారుతీ సుజుకీ, పవర్ గ్రిడ్, హీరో మోటొకార్ప్, బజాజ్ ఆటో షేర్లు 2 శాతం వరకూ లాభపడ్డాయి. ఇక నష్టపోయిన షేర్ల విషయానికొస్తే, సన్ ఫార్మా, యస్ బ్యాంక్, టీసీఎస్, టాటా మోటార్స్, కోటక్ బ్యాంక్, ఓఎన్‌జీసీలు క్షీణించాయి.

భూషణ్ స్టీల్ 16 శాతం అప్...

దివాలా ప్రక్రియలో ఉన్న భూషణ్ స్టీల్‌ను కొనుగోలు చేయడానికి అత్యధిక బిడ్ కోట్ చేసిన కంపెనీగా టాటా స్టీల్ నిలిచిందని వెల్లడి కావడంతో భూషణ్ స్టీల్ షేర్ 16 శాతం లాభపడి రూ. 47 వద్ద ముగిసింది. మరోవైపు టాటా స్టీల్ షేర్ 2 శాతం నష్టపోయింది. ఉక్కు, అల్యూమినియం షేర్లు లాభపడ్డాయి. నాల్కో,హిందుస్తాన్ జింక్ షేర్లు 2 శాతం వరకూ పెరిగాయి. జిందాల్ స్టీల్, ఎన్ఎండీసీ, సెయిల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ కంపెనీలు 1 శాతం వరకూ లాభపడ్డాయి.

ఏడాది కనిష్టానికి టాటా మోటార్స్..

మార్కెట్లో రిలీఫ్ ర్యాలీ చోటు చేసుకున్నప్పటికీ, టాటా మోటార్స్‌తో సహా బీఎస్ఈ 500 సూచీలో 49 షేర్లు ఇంట్రాడేలో తాజా ఏడాది కనిష్ట స్థాయిలను తాకాయి. లుపిన్, ఆర్‌బీఎల్ బ్యాంక్, కజారియా సిరామిక్స్, బాష్, గ్లాక్సో స్మిత్‌లైన్ ఫార్మా, అదానీ పవర్, ఆర్ఈసీ, సీమెన్స్, పీఎఫ్‌సీ ఈ జాబితాలో ఉన్నాయి. వేల్యూ బయింగ్, షార్ట్ కవరింగ్ కొనుగోళ్లు జరిగినప్పటికీ, ఇంట్రాడేలో 14 ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంక్ షేర్లు కూడా తాజా ఏడాది కనిష్టాన్ని తాకాయి. కర్ణాటక బ్యాంక్, ఐడీఎఫ్‌సీ బ్యాంక్, కెనరా బ్యాంక్, అలహాబాద్ బ్యాంక్, ఆంధ్రా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, లక్ష్మీ విలాస్ బ్యాంక్, సిండికేట్ బ్యాంక్, విజయ బ్యాంక్‌లు ఈ జాబితాలో ఉన్నాయి.

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	3,998
ఎన్ఎస్ఈ (ఈక్విటీ)	30,327
ఎన్ఎస్ఈ (డెరివేటివ్స్)	16,78,923
ఎఫ్ఐఐ	-365
డీఐఐ	675

తొలగిన వాణిజ్య యుద్ధాల భయాలు

అమెరికాకు దిగుమతయ్యే ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై సుంకాలు విధించనున్నామని అమెరికా అధ్యక్షుడు వెల్లడించడంతో ఇటీవల ప్రపంచ మార్కెట్లు కుదేలయ్యాయి. ఈ సుంకాల నుంచి మెక్సికో, కెనడాలతో పాటు మరికొన్ని దేశాలకు మినహాయింపులు లభించే అవకాశాలున్నయని వార్తలు వచ్చాయి. దీంతో వాణిజ్య యుద్ధాలు చెలరేగుతాయేమోనన్న ఆందోళనలు తగ్గాయి. దీంతో ఆసియా మార్కెట్లు లాభాల్లో ముగియగా, యూరప్ మార్కెట్లు లాభాల్లో మొదలయ్యాయి. ప్రపంచ మార్కెట్లు పెరగడం మన మార్కెట్‌కు ఉత్తేజాన్నిచ్చింది.

భారత్‌లో మాక్సిస్ టైర్స్ తొలి ప్లాంటు

రూ.2,640 కోట్లతో గుజరాత్‌లో ఏర్పాటు



సనంద్: తైవాన్‌కు చెందిన మాక్సిస్ టైర్స్ అనుబంధ సంస్థ 'మాక్సిస్ రబ్బర్ ఇండియా' తాజాగా భారత్‌లో తన తొలి మ్యానుఫాక్చరింగ్ ప్లాంటును ప్రారంభించింది. రూ.2,640 కోట్ల ఇన్వెస్ట్‌మెంట్‌తో గుజరాత్‌లోని సనంద్‌లో ఈ ప్లాంటు ఏర్పాటు చేసింది. ప్లాంటులో రోజుకు 20,000 టూవీలర్ టైర్లను, 40,000 ట్యూబ్స్‌ను తయారు చేయవచ్చని కంపెనీ అధికార ప్రతినిధి జియా సియోవో లియు తెలిపారు. 106 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ ప్లాంటును గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రారంభించారు. కాగా మాక్సిస్ టైర్స్ అనేది ప్రపంచంలోనే అతిపెద్ద టూవీలర్ టైర్ల తయారీ కంపెనీ.

ప్రత్యక్ష పన్ను వసూళ్లలో 20 శాతం వృద్ధి

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 11 నెలల కాలంలో (ఏప్రిల్ –ఫిబ్రవరి) ప్రత్యక్ష పన్ను వసూళ్లు 19.5 శాతం వృద్ధి చెంది రూ.7.44 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. కార్పొరేట్ పన్ను వసూళ్లు అధికంగా ఉండటమే దీనికి కారణం. ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్నుల ద్వారా రూ.10.5 లక్షల కోట్ల ఆదాయం సాధించాలనే లక్ష్యాన్ని విధించుకోగా, 11 నెలల్లో 74.3 శాతం మేర సమకూరింది. స్థూల వసూళ్లు (రిఫండ్‌లు చెల్లించక ముందు) రూ.8.83 లక్షల కోట్లు కావడం గమనార్హం. ఇందులో ఫిబ్రవరి వరకు చేసిన రిఫండ్‌లు రూ.1.39 లక్షల కోట్లుగా ఉన్నట్టు కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. కార్పొరేట్ పన్నుల ద్వారా ఆదాయంలో నికర వృద్ధి 19.7 శాతంగా కాగా, వ్యక్తిగత ఆదాయపన్నుల ద్వారా సమకూరిన ఆదాయంలో వృద్ధి 18.6 శాతం ఉంది.

ఔషధ పరిశోధనపై సీఎస్ఐఆర్‌తో లుపిన్ ఒప్పందం

ముంబై: ప్రముఖ ఫార్మా కంపెనీ లుపిన్ బయోసిమిలర్ మోనోక్లోనల్ యాంటీబోడీ థెరప్యూటిక్ (ఎంఏబీ) ఔషధ అభివృద్ధి ప్రక్రియపై పరిశోధనలు నిర్వహించేందుకు సీఎస్ఐఆర్‌కు చెందిన పుణేలోని నేషనల్ కెమికల్ ల్యాబొరేటరీ, ఢిల్లీ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలతో ఒప్పందం చేసుకుంది. ఎంఏబీ ఔషధాల తయారీకి ప్యూరిఫికేషన్ ప్రాసెస్ అభివృద్ధిపై ఈ సంస్థలు ఉమ్మడిగా పరిశోధనలు నిర్వహిస్తాయి. పరిశ్రమ, సీఎస్ఐఆర్ సంస్థ మధ్య ముందస్తు పరిశోధన సహకారంతో మంచి ఫలితాలు లభిస్తాయని లుపిన్ ఓ ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేసింది.

అమెరికా టారిఫ్‌లతో సమస్యే!

- మిగులు దేశాలు భారత్‌కు మళ్లిస్తాయి
- దీంతో స్థానిక మార్కెట్‌పై ప్రభావం
- దేశీయ పరిశ్రమ ఆందోళన



న్యూఢిల్లీ: స్టీల్, అల్యూమినియం దిగుమతులపై అధిక పన్నులు వేయాలన్న అమెరికా నిర్ణయం మన దేశీ మార్కెట్‌ను ప్రభావితం చేస్తుందని స్టీల్ పరిశ్రమ ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా చర్యతో మిగులు దేశాలు ఆ నిల్వలను భారత్ తదితర మార్కెట్లకు మళ్లించే ప్రమాదం ఉందని, దీంతో స్థానిక పరిశ్రమపై ప్రభావం పడుతుందని భారత స్టీల్ తయారీదారుల అసోసియేషన్ (ఐఎస్ఏ) పేర్కొంది. ఐఎస్ఏలో ప్రభుత్వ, ప్రైవేటు రంగ తయారీ సంస్థలు భాగంగా ఉన్నాయి. దిగుమతి అయ్యే స్టీల్‌పై 25 శాతం, అల్యూమినియంపై 10 శాతం సుంకాలను విధించనున్నట్టు, ఈ చర్య దేశీయ పరిశ్రమను కాపాడుకునేందుకేనని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ నెల 1న ప్రకటన చేసిన విషయం గమనార్హం. ఇది దేశీయ పరిశ్రమపై గణనీయమైన ప్రభావం చూపిస్తుందని ఐఎస్ఏ ఆందోళన వ్యక్తం చేసింది. స్టీల్ ఉత్పత్తి మిగులు దేశాలను అధిక వినియోగం కలిగిన భారత్ తదితర మార్కెట్లకు ఎగుమతి చేసేలా దారితీస్తుందని అభిప్రాయపడింది. భారత్‌ను ఇతర స్టీల్ మిగులు దేశాలతో కలిపి ఒకే విధంగా చూడటం సరికాదని ఐఎస్ఏ సెక్రటరీ జనరల్ భాస్కర్ చటర్జీ అన్నారు. భారత్ వృద్ధి అవకాశాలపై ఇది ప్రభావం చూస్తుందన్నారు. ప్రపంచంలో 12 శాతం వాటాతో మూడో అతిపెద్ద ఉక్కు తయారీ దేశంగా భారత్ ఉన్నప్పటికీ అమెరికా చేసుకునే దిగుమతుల్లో మన వాటా 2.7 శాతమే ఉన్నట్టు చెప్పారు.

ఎయిర్‌టెల్‌లో టెలినార్ విలీనానికి లైన్ క్లియర్



న్యూఢిల్లీ: టెలికం దిగ్గజం భారతి ఎయిర్‌టెల్‌లో టెలినార్ విలీన ప్రతిపాదనకు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) ఆమోద ముద్ర వేసింది. ఇందుకు సంబంధించిన విలీన పథకానికి కొన్ని షరతులతో అనుమతినిచ్చింది. ఇప్పటికే ఈ ప్రతిపాదనకు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ), మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ, స్టాక్ ఎక్స్ఛేంజీలు బీఎస్ఈ.. ఎన్ఎస్ఈల నుంచి అనుమతులు దక్కగా .. టెలికం శాఖ నుంచి ఆమోద ముద్ర లభించాల్సి ఉంది. గతేడాది ఫిబ్రవరిలో రెండు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఆంధ్రప్రదేశ్ సహా ఏడు సర్కిల్స్‌లో టెలినార్ ఇండియా కార్యకలాపాలను ఎయిర్‌టెల్ కొనుగోలు చేస్తుంది. దీంతో టెలినార్ ఇండియా ఆస్తులు, యూజర్లు అంతా ఎయిర్‌టెల్ ఖాతాలోకి చేరతారు.

ఫిబ్రవరిలో తగ్గిన ఫండ్ల ఆస్తులు

అరకొరగానే ఫండ్లలో పెట్టుబడులు ● డెట్ ఫండ్ల నుంచి ఉపసంహరణ: యాంఫీ



న్యూఢిల్లీ: మ్యూచువల్ ఫండ్ల ఆస్తులు గత నెలలో రూ.21,000 కోట్ల మేర తగ్గాయి. డెట్ సెగ్మెంట్ నుంచి పెట్టుబడులు ఉపసంహరించుకోవటం, ఫండ్లలో పెట్టుబడులు తగ్గడం వంటి కారణాల వల్ల ఈ ఏడాది ఫిబ్రవరిలో ఈ స్థాయిలో మ్యూచువల్ ఫండ్ల నిర్వహణ ఆస్తులు (ఏయూఎమ్) తగ్గాయని అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా(యాంఫీ) తెలియజేసింది. యాంఫీ తాజా గణాంకాల ప్రకారం..,

- భారత్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న 42 మ్యూచువల్ ఫండ్ సంస్థల నిర్వహణ ఆస్తులు ఈ ఏడాది జనవరిలో జీవిత కాల గరిష్ట స్థాయి, రూ.22.41 లక్షల కోట్లకు పెరిగాయి.
- ఇక ఫిబ్రవరిలో ఫండ్ల నిర్వహణ ఆస్తులు రూ.21,000 కోట్లు తగ్గి రూ.22.2 లక్షల కోట్లకు చేరాయి.
- వివిధ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు గత నెలలో తగ్గాయి. ఈ ఏడాది జనవరిలో రూ.1.06 లక్షల కోట్లుగా ఉన్న ఫండ్ల పెట్టుబడులు ఈ ఏడాది ఫిబ్రవరిలో రూ.12,000 కోట్లకు పడిపోయాయి.
- ఇన్‌కమ్ ఫండ్స్ నుంచి రూ.9,800 కోట్ల పెట్టుబడుల ఉపసంహరణ జరిగింది.
- గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్) నుంచి రూ.94 కోట్ల పెట్టుబడులను ఇన్వెస్టర్లు వెనక్కి తీసుకున్నారు.

మైక్రోసాఫ్ట్, అపోలో హాస్పిటల్స్ భాగస్వామ్యం

న్యూఢిల్లీ: టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్, ప్రముఖ హెల్త్‌కేర్ రంగ కంపెనీ అపోలో హాస్పిటల్స్ తాజాగా గుండె సంబంధిత వ్యాధుల్లో అధునాతన టెక్నాలజీ వినియోగానికి చేతులు కలిపాయి. కార్డియాలజీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫోకస్డ్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి ఇవి కలిసి పనిచేస్తాయి. గుండె వ్యాధులకు సంబంధించి రోగికున్న ప్రమాదాన్ని ముందే అంచనా వేయడానికి, అలాగే డాక్టర్లకు వ్యాధి ట్రీట్‌మెంట్‌కు అవసరమైన సాయమందించేందుకు కొత్త మెషీన్ లెర్నింగ్ విధానాలను ఇవి అభివృద్ధి చేస్తాయి. ఈ టెక్నాలజీలు... గుండె సంబంధిత వ్యాధులను మెరుగ్గా అంచనా వేయడానికి, నివారించడానికి దోహదపడతాయని అపోలో హాస్పిటల్స్ జాయింట్ ఎండీ సంగీతా రెడ్డి పేర్కొన్నారు.

బులియన్ రూ.లలో

ముంబై			
బంగారం (99.9, 10గ్రా)	30,635	▼	70
బంగారం (99.5, 10గ్రా)	30,485	▼	70
వెండి (కిలో)	38,360	▼	375
చెన్నై			
బంగారం (24 క్యారెట్లు)	– –		
బంగారం (22 క్యారెట్లు)	29,150	▼	100
వెండి (కిలో)	– –		
హైదరాబాద్			
బంగారం (24 క్యారెట్లు)	30,610	▼	100
బంగారం (22 క్యారెట్లు)	29,150	▼	100
వెండి (కిలో)	41,500	▼	300
ప్రొద్దుటూరు			
బంగారం (24 క్యారెట్లు)	31,400	▼	50
బంగారం (22 క్యారెట్లు)	29,030	▼	90
వెండి (కిలో)	39,700	▼	300
విశాఖపట్నం			
బంగారం (24 క్యారెట్లు)	31,180	▼	135
బంగారం (22 క్యారెట్లు)	29,150	▼	130
వెండి (కిలో)	41,700		0
విజయవాడ			
బంగారం (24 క్యారెట్లు)	31,500	▼	50
బంగారం (22 క్యారెట్లు)	29,200	▼	100
వెండి(కిలో)	39,600	▼	300
ఏపీ బులియన్ అసోసియేషన్			
బంగారం (24 క్యారెట్లు)	31,520	▼	100
బంగారం (22 క్యారెట్లు)	29,150	▼	100
వెండి (కిలో)	39,500	▼	300

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారల్)

నైమెక్స్ లైట్ స్వీట్	60.19 (రాత్రి 11.00కు)	$61.15 (బుధవారం ముగింపు)
బ్రెంట్	63.66 (రాత్రి 11.00కు)	$64.34 (బుధవారం ముగింపు)

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్ /100కు రూ.లలో) 09-3-2018

విశాఖ	335-00
చిత్తూరు	378-00
వరంగల్	347-00
ముంబై	390-00
చెన్నై	385-00
విజయవాడ	328-00
గోదావరి	328-00
నమక్కల్	370-00
08-3-2018 ఫామ్ ధర...	
హైదరాబాద్	345-00
రిటైల్ (ఒక గుడ్డుకు)	4.05
బెంగళూరు	375-00
కోల్‌కతా	368-00
ఢిల్లీ	340-00

డాలర్‌తో 25 పైసలు క్షీణించిన రూపాయి

ముంబై: డాలర్‌తో రూపాయి మారకం విలువ గురువారం ఫారెక్స్ మార్కెట్లో 25 పైసలు కోల్పోయి 65.14 వద్ద ముగిసింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిగుమతి సుంకాల పెంపు నిర్ణయం వాణిజ్య యుద్ధానికి దారితీస్తుందన్న అనిశ్చితి డాలర్‌కు డిమాండ్ పెంచింది. దిగుమతిదారులు, బ్యాంకుల కొనుగోళ్లతో డాలర్ పుంజుకోగా, రూపాయి బలహీనపడింది. గడిచిన మూడు రోజుల్లో రూపాయి 28 పైసలు లాభపడగా, ఒక్కరోజే ఆ మేర తుడిచిపెట్టుకుపోయింది. అమెరికా అధ్యక్షుడి నిర్ణయాల ప్రభావంతో ఇతర ఆసియా కరెన్సీలు సైతం డాలర్‌తో నష్టపోవడం గమనార్హం.

ఈక్విటాస్‌కు 10 లక్షల జరిమానా

ముంబై: ముందస్తు అనుమతులు లేకుండా మ్యూచువల్ ఫండ్స్, బీమా పాలసీలు మొదలైనవి విక్రయిస్తున్నందుకు ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌కు (ఎస్ఎఫ్‌బీ) రిజర్వ్ బ్యాంక్ రూ.10 లక్షల జరిమానా విధించింది. ఇందుకు సంబంధించి లైసెన్సు నిబంధనలు ఉల్లంఘించినందుకు ఎందుకు చర్యలు తీసుకోరాదో తెలపాలంటూ జనవరి 18న ఆర్‌బీఐ షోకాజ్ నోటీసు జారీ చేసింది. దీనిపై బ్యాంకు వివరణనిచ్చినప్పటికీ.. ఆరోపణలకు ఆధారాలు ఉండటంతో మార్చి 1న జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకుంది.

ఈ-వే బిల్లు నిబంధనలు సరళతరం

న్యూఢిల్లీ: సరుకు రవాణాతోపాటు ఉత్పత్తుల విలువ లెక్కింపును సులభతరం చేసే దిశగా ఈ–వే బిల్లు నిబంధనలను కేంద్రం సరళతరం చేసింది. రూ.50,000 పైగా విలువ చేసే సరుకులను రాష్ట్రాల మధ్య రవాణా చేసేందుకు ఏప్రిల్ 1 నుంచి ఎలక్ట్రానిక్ వే (ఈ–వే) బిల్లు తప్పనిసరి కానున్న సంగతి తెలిసిందే. తాజా మార్పుల ప్రకారం 50 కి.మీ. పరిధిలోపల జరిగే సరుకు రవాణాకు సంబంధించి వాహనాల వివరాలను పొందుపర్చనక్కర్లేదు. ఇప్పటిదాకా ఇది 10 కి.మీ.గా ఉంది. అలాగే, పన్ను పరిధిలోకి రాని ఉత్పత్తులతో పాటు ఇతర ఉత్పత్తులను కూడా రవాణా చేస్తున్న పక్షంలో పన్నులు వర్తించే ఉత్పత్తుల విలువనే ఈ–బిల్లు విషయంలో పరిగణనలోకి తీసుకుంటారు. ఇక ఈ–వే బిల్లు కాల వ్యవధిని కూడా ఇరవై నాలుగు గంటలు కాకుండా వే–బిల్లును జనరేట్ చేసిన మరుసటి రోజు అర్ధరాత్రి దాకా ఉండేలా నిబంధనలు సవరించారు. అంతర్రాష్ట్ర సరుకు రవాణాలో ప్రధాన తయారీ సంస్థతో పాటు జాబ్ వర్కర్ కూడా ఈ–వే బిల్లు జనరేట్ చేసే వెసులుబాటు కల్పించారు.

మహిళా వ్యాపారవేత్తలకు ప్రత్యేక ప్లాట్‌ఫామ్

న్యూఢిల్లీ: దేశంలో మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు నీతి ఆయోగ్ తాజాగా ఒక ప్రత్యేకమైన ప్లాట్‌ఫామ్‌ను ఆవిష్కరించింది. 'ఉమెన్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ ప్లాట్‌ఫామ్' (డబ్ల్యూఈపీ) ద్వారా ఉమెన్ ఎంట్రప్రెన్యూర్లు వారి ఆలోచనలకు కార్యరూపం దాల్చుకోవచ్చని, వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవచ్చని నీతిఆయోగ్ తెలిపింది. నీతిఆయోగ్ సీఈవో అమితాబ్ కాంత్ ఈ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించారు. డబ్ల్యూఈపీ ద్వారా మహిళా వ్యాపారవేత్తలు నెట్‌వర్క్‌ను విస్తరించుకోవచ్చని, భాగస్వామ్యులు కుదుర్చుకోవచ్చని, అలాగే ఇతర సహాయ సహకారాలు, మద్దతు పొందొచ్చని అమితాబ్ కాంత్ తెలిపారు. డబ్ల్యూఈపీతో షాప్‌క్లూస్.కామ్, నాస్కామ్, సీఐఐ, ఫిక్కీ, సిడ్బి, ఫేస్‌బుక్, క్రిసిల్ వంటి పలు సంస్థలు కలిసి పనిచేస్తాయని పేర్కొన్నారు.

వ్యాపారాల్లో మహిళా నాయకత్వం పెరుగుతోంది

గ్రాంట్ థార్న్‌టన్ నివేదిక



న్యూఢిల్లీ: భారతీయ కంపెనీల్లో నాయకత్వ స్థానాల్లో మహిళల సంఖ్య పెరుగుతోందని తాజా నివేదిక పేర్కొంది. లింగ సమానత్వానికి సంబంధించి భారత్ ర్యాంకింగ్ ఇంకా అట్టడుగునే ఉన్నప్పటికీ, క్రమంగా మెరుగుపడుతోందని తెలిపింది. అత్యున్నత స్థానాల్లో మహిళలు 2018లో 20 శాతానికి పెరిగారని గ్రాంట్ థార్న్‌టన్ 'వ్యాపారాల్లో మహిళలు: ప్రగతి దిశగా విధానాలు' పేరుతో విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. 2017లో ఈ పరిమాణం 17 శాతంగా ఉంది. ఇక 2014లో 14 శాతం మాత్రమే. గతేడాది జూలై–డిసెంబర్ మధ్య 35 దేశాల్లో మధ్య స్థాయి వ్యాపార సంస్థలకు చెందిన దాదాపు 4,995 మంది సీఈఓలు, ఎండీలు, ఇతరత్రా సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ల నుంచి తీసుకున్న అభిప్రాయాల ఆధారంగా ఈ నివేదికను తయారు చేసింది. ఇప్పటికీ తమ సంస్థల్లో నాయకత్వ స్థానాల్లో మహిళలు లేరని సర్వేల్లో పాల్గొన్న 30 శాతం భారతీయ ఎగ్జిక్యూటివ్‌లు చెప్పడం గమనార్హం. భారత్‌లో వ్యాపారాలను నడిపిస్తున్న మహిళల సంఖ్య పెరుగుతోందని. అయితే, ఈ పెరుగుదల చాలా నెమ్మదిగా ఉందని గ్రాంట్ థార్న్‌టన్ అడ్వయిజరీకి చెందిన కవితా మాథుర్ పేర్కొన్నారు. దేశీ వ్యాపార సంస్థల్లో స్త్రీ, పురుష సమానత్వానికి సంబంధించిన విధానాలు మెరుగ్గానే ఉన్నాయని నివేదిక అభిప్రాయపడింది. భారత్‌లోని దాదాపు 64 శాతం వ్యాపార సంస్థలు ఒకే పనికి సంబంధించి మహిళలు, పురుషులకు సమాన వేతనాలను ఇస్తున్నాయని.. అదేవిధంగా నియామకాల్లో కూడా 55 శాతం సంస్థలు వివక్షకు తావులేని విధానాలను అనుసరిస్తున్నాయని వివరించింది. కాగా, నాయకత్వ స్థానాల్లో మహిళలకు సంబంధించి సమానత్వాన్ని తీసుకురావాలంటే ప్రభుత్వం చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సర్వేలో పాల్గొన్న 57 శాతం భారతీయ వ్యాపార సంస్థలు పేర్కొన్నాయి.

ఆర్‌కామ్ పిటిషన్‌ను కొట్టేసిన బోంబే హైకోర్టు

ముంబై: అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు బోంబే హైకోర్టులో చుక్కెదురైంది. ఆర్‌కామ్ ఆస్తుల విక్రయం లేదా బదిలీని నిలిపివేస్తూ ఆర్బిట్రేషన్ ట్రిబ్యునల్ ఈ నెల 5న ఆదేశాలు జారీ చేయగా, వాటిని సవాల్ చేస్తూ కంపెనీ బోంబే హైకోర్టును ఆశ్రయించింది. ఆర్‌కామ్ నుంచి రూ.1,012 కోట్ల బకాయిలను వసూలు చేసుకునే విషయంలో ఎక్విప్‌మెంట్ సంస్థ ఎరిక్సన్ ట్రిబ్యునల్‌కు వెళ్లడంతో ఆర్‌కామ్‌కు వ్యతిరేకంగా ఆదేశాలు జారీ అయ్యాయి. కాగా, హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తామని ఆర్‌కామ్ ప్రతినిధి తెలిపారు.

నష్టాల్లో ఉన్న డిస్కంలకు రుణాలివ్వకండి

ఆర్ఈసీ, పీఎఫ్‌సీలకు మంత్రి ఆర్కే సింగ్ ఆదేశం



న్యూఢిల్లీ: తీవ్ర నష్టాల్లో ఉన్న డిస్కంలు, వాటిని తగ్గించుకునే ప్రణాళికతో ముందుకు రానంత వరకు వాటికి రుణాలను మంజూరు చేయవద్దని గ్రామీణ విద్యుదీకరణ సంస్థ (ఆర్ఈసీ), పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పీఎఫ్‌సీ)లను కేంద్ర విద్యుత్ శాఖా మంత్రి ఆర్.కె.సింగ్ ఆదేశించారు. ఆర్ఈసీ, పీఎఫ్‌సీ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. రుణం ఇచ్చే ముందు డిస్కంలు నిబంధనలకు కట్టుబడి ఉన్నాయా, లేదా అన్నది చాలా జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. చాలా వరకు విద్యుత్తు పంపిణీ సంస్థలు (డిస్కంలు) సరఫరా, పంపిణీ (టీ అండ్‌డీ) పరంగా ఎక్కువ నష్టాలను ఎదుర్కొంటున్నాయని, వాటికి రుణాలు ఇస్తే తిరిగి చెల్లించడం కష్టతరమని సింగ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ నష్టాలను నిర్ణీత కాలంలోపు (రెండేళ్లకు మించకుండా) తగ్గించుకునేందుకు ప్రణాళిక రూపొందించుకునే వరకు వాటికి రుణాలు ఇవ్వొద్దని కోరారు.

వొడాఫోన్, ఐడియాలకు లాభం

టెలికం రిలీఫ్ ప్యాకేజీపై డాయిష్ బ్యాంక్ నివేదిక

న్యూఢిల్లీ: స్పెక్ట్రమ్ చెల్లింపుల విషయంలో ప్రభుత్వం ఇచ్చిన వెసులుబాటు వల్ల అన్నింటికంటే ఐడియా– వొడాఫోన్ విలీన కంపెనీకే అధిక ప్రయోజనం అందిస్తుందని డాయిష్ బ్యాంక్ తాజా నివేదిక వెల్లడించింది. వేలంలో స్పెక్ట్రమ్‌ను పొందిన టెలికం కంపెనీలు చెల్లింపులకు మరింత గడువునివ్వడం, స్పెక్ట్రమ్ పరిమితులను సడలించడం, తదితర అనుకూల నిర్ణయాలతో కూడిన రిలీఫ్ ప్యాకేజీకి కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం తెలపిన విషయం తెలిసిందే. స్పెక్ట్రమ్ చెల్లింపుల కాలాన్ని ప్రస్తుతమున్న పదేళ్ల కాలం నుంచి పదహారేళ్లకు పొడిగించడం వల్ల వొడాఫోన్–ఐడియా విలీన కంపెనీకి బాగా ప్రయోజనం కలుగుతుందని డాయిష్ బ్యాంక్ పేర్కొంది. ఈ విలీన కంపెనీకి స్పెక్ట్రమ్ వార్షిక ఇన్‌స్టాల్‌మెంట్ 30 శాతం మేర తగ్గుతుందని తెలిపింది. అంతేకాకుండా స్పెక్ట్రమ్ పరిమితులను పెంచడం కూడా ఈ విలీన కంపెనీకి ప్రయోజనకరమని పేర్కొంది. మరోవైపు స్పెక్ట్రమ్ చెల్లింపులకు మరింత గడువునివ్వడం వల్ల టెలికం కంపెనీల ఫ్రీ క్యాష్ ఫ్లోస్‌కు ఒకింత ఊరటనిస్తుందని మోర్గాన్ స్టాన్లీ పేర్కొంది. స్పెక్ట్రమ్ పరిమితిని పెంచడంవల్ల విలీనాలకు ఊతం లభిస్తుందని గోల్డ్‌మన్ శాక్స్ వివరించింది.

రాయల్ ఎన్‌ఫీల్డ్.. సెకండ్‌హ్యాండ్ బైక్‌లు

చెన్నైలో వింటేజ్ స్టోర్ ఏర్పాటు



చెన్నై: ఐషర్ మోటార్స్‌కు చెందిన టూవీలర్ విభాగం 'రాయల్ ఎన్‌ఫీల్డ్' తాజాగా సెకండ్ హ్యాండ్ మోటార్‌సైకిల్ విభాగంలోకి అడుగుపెట్టింది. 'వింటేజ్' పేరుతో చెన్నైలో తొలి స్టోర్‌ను ప్రారంభించింది. ఈ కార్యకలాపాలను దేశవ్యాప్తంగా విస్తరించడానికి ప్రణాళికలు రూపొందిస్తోంది. 'సెకండ్‌హ్యాండ్, రిఫర్బిష్డ్ బైక్స్‌కు డిమాండుంది. అందుకే వింటేజ్ స్టోర్‌ను ఏర్పాటు చేశాం' అని రాయల్ ఎన్‌ఫీల్డ్ (ఇండియా బిజినెస్) హెడ్ షాజి కోశి తెలిపారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 10 వింటేజ్ స్టోర్ల ఏర్పాటును లక్ష్యంగా నిర్దేశించుకున్నామని చెప్పారు. ఈ స్టోర్లలో కేవలం రాయల్ ఎన్‌ఫీల్డ్ బ్యాడ్జ్ కలిగిన మోటార్‌సైకిల్స్ మాత్రమే ఉంటాయని పేర్కొన్నారు. ప్రి–ఓన్డ్, రిఫర్బిష్డ్, రిస్టోర్డ్ అనే మూడు రకాల విభాగాల్లో ఈ బైక్స్‌ను విక్రయిస్తామని తెలిపారు. 'ప్రతి మోటార్‌సైకిల్‌కు 92 పాయింట్ క్వాలిటీ చెకప్ నిర్వహిస్తాం. బైక్ కొనుగోలు తర్వాత సర్వీస్ అందిస్తాం. అలాగే మోటార్ ఇన్సూరెన్స్ సదుపాయం కూడా కల్పిస్తాం' అని పేర్కొన్నారు.

కెన్‌ఫిన్ హోమ్స్‌తో కెనరా హెచ్ఎస్‌బీసీ ఓబీసీ లైఫ్ జట్టు

న్యూఢిల్లీ: గృహ రుణాలు అందించే కెన్‌ఫిన్ హోమ్స్‌తో కెనరా హెచ్ఎస్‌బీసీ ఓబీసీ లైఫ్ ఇన్సూరెన్స్ చేతులు కలిపింది. మూడేళ్ల కార్పొరేట్ ఏజెన్సీ ఒప్పందం చేసుకుంది. దీనికింద కెన్‌ఫిన్ హోమ్స్ నుంచి గృహ రుణాలు తీసుకునే కస్టమర్లకు బీమా పాలసీలను ఆఫర్ చేస్తుంది. అన్ని రకాల పాలసీలు కెన్‌ఫిన్ హోమ్స్ కస్టమర్లకు అందుబాటులో ఉంటాయని కెనరా హెచ్ఎస్‌బీసీ ఓబీసీ లైఫ్ ఇన్సూరెన్స్ ఓ ప్రకటనలో తెలిపింది.

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ADANI PORT	387.95	376.95
AMBUJA CEME	236.25	235.2
ASIAN PAINT	1127.6	1107.25
AXIS BANK L	520.55	512.65
BAJAJ AUTO	2923.9	2903.9
BAJAJ FINAN	1628.05	1618.35
BHARTI AIRT	401.3	403.2
BOSCH LIMIT	18094.8	17848.25
BHARAT PETR	442.2	443.4
CIPLA LTD	578	580.2
COAL INDIA	305.5	306.95
EICHER MOTO	27711.85	27528.15
GAIL (INDIA	436.45	440.75
HCL TECHNOL	950.65	949.55
HDFC LTD	1798.75	1761.75
HDFC BANK L	1852.85	1832.6
HERO MOTOCO	3586.7	3554.4
HINDALCO I	222.7	224.45
HINDUSTAN P	360.55	357.8
HINDUSTAN U	1293.15	1293.85
INDIABULLS	1206.35	1196.25
ICICI BANK	296.95	286.7
INDUSIND BA	1694.15	1704.25
BHARTI INFR	331.2	329.45
INFOSYS LIM	1156.65	1144.1
INDIAN OIL	382.1	379.4
ITC LTD	258.85	259.9
KOTAK MAHIN	1082.3	1085.1
LARSEN & TO	1283.8	1263.3
LUPIN LIMIT	771.15	761.75
MAHINDRA &	726.65	707.8
MARUTI SUZU	8729.35	8679.1
NTPC LTD	165.3	163.5
OIL AND NAT	180.15	181.5
POWER GRID	195.4	193.35
RELIANCE IN	911.45	889.75
STATE BANK	256.8	246.65
SUN PHARMAC	514.6	524.85
TATA MOTORS	345.15	347.8
TATA STEEL	635.9	647.7
TATA CONSUL	3003.95	3027.45
TECH MAHIND	607.2	609.05
ULTRATECH C	4119.9	4113.45
UPL LIMITED	710.8	702
VEDANTA LIM	308.4	309.35
WIPRO LTD	285.2	285.35
YES BANK LI	308.55	311.95
ZEE ENTERTA	563.5	565.1
నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ		
ABB INDIA L	1425.75	1435.55
ACC LIMITED	1544.95	1575.2
ASHOK LEYLA	144.15	141.25
BAJAJ FINSE	4864.6	4836.15
BANK OF BAR	134.35	132.6
BHARAT ELEC	147.25	148.35
BHEL	86.1	85.45
BRITANNIA I	4848.4	4884.7
CADILA HEAL	388.9	381.3
COLGATE PAL	1037.05	1046.2
CONTAINER C	1250.6	1252.95
CUMMINS IND	783.4	778.6
DABUR INDIA	325.05	323.4
DLF LIMITED	218.4	215.45
AVENUE SUPE	1293.15	1298.8
EMAMI LIMIT	1090.5	1103.8
GLAXOSMITHK	2286.25	2291.95
GLENMARK PH	552.95	559.3
GODREJ CONS	1067.1	1090.7
GLAXOSMITHK	6590	6643.45
HAVELLS IND	502.55	501.2
HINDUSTAN Z	313.85	308.75
ICICI PRU L	388.3	381.65
IDEA CELLUL	79.65	79.7
INTERGLOBE	1288.95	1278
JSW STEEL L	289.25	289.5
LIC HOUSING	484.1	490.95
MARICO LIMI	303.3	305.5
UNITED SPIR	3001.7	3069.9
MOTHERSON S	316.25	309.2
MRF LTD	70204.4	70249.2
NHPC LTD	26.7	26.6
NMDC LTD.	124.05	123.85
ORACLE FIN	3871.45	3829.6
OIL INDIA L	326.55	336.55
PIRAMAL ENT	2331.5	2297.45
PETRONET LN	235.4	235.4
POWER FIN C	91.9	95.3
P&G HYGIENE	9291.3	9284.05
PIDILITE IN	872.25	871.3
PUNJAB NATI	96.65	95.5
RURAL ELEC	125.7	135.65
STEEL AUTHO	74.3	73.75
SHREE CEMEN	16098.7	16180.1
SIEMENS LTD	1102.1	1092.55
SHRIRAM TRA	1326.25	1325.05
SUN TV NETW	898.4	890.55
TATA POWER	79.9	79.2
TITAN COMPA	817.7	814.85
TORRENT PHA	1317.8	1329.4

బీఎస్ఈలో ఏపీ,టీఎస్ స్టాక్స్

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
Alphageo	773.95	779.3
Alu Fluoride	108.85	108.45
Amar Raja Bat	794	773
And Bank	39.5	39.35
And Cemen	10.74	10.27
And Paper	289.45	293.95
And Petro	54.95	52.35
Anjani Portl	181.9	182
Aries Agro Ltd	181.45	190.75
Aurobindo Ph	588.95	592.75
Avantel Soft	529.55	528.2
Avanti Feeds	2329.55	2369.3
AvonOrg	9.6	10.05
BN Rathi Sec	39.5	38.2
Balaji Amin	602	591.5
Bambino Agro	242.7	235.45
Baron Info	0.32	0.33
Bartronics	12	12.49
Bhagira Chem	284.8	287.25
Bhagya Nag	48.8	50.8
Bhagya Wood	25.7	24.5
Brilliant Sec	9.16	9.62
CIL Securi	26.45	26.65
Color Chip	36.65	37.2
Combat Drugs	27	27.4
Cont Coffee	293.45	294.45
CoroFert	521.95	536.65
Cosboard Ind	35.15	36.05
Country Club	13.25	13.36
Cubex Tub	24.95	25.5
Cybermate	2.8	2.85
DR Reddy	2145.5	2148.45
Danlaw Tec	70	69.55
DecCement	545	547.35
Divi's Lab	999.25	991.05
Divya Granit	92	90.1
Dolphin Medi	1.13	1.12
Dredgin Corp	661.25	664.8
Empee Sugars	3.91	4.11
Everest Org	140.15	138.45
Fortune Info	71.85	73.65
Four Soft	74.95	74.5
GMR Ferro	3.05	3.25
GMR Infra	17.35	17.35
GVK Power	14	14.25
Gati Corpn	100.95	102.35
Gayatri Proj	205.1	204.7
Gayatri Sugrs	9.77	9.64
Gennex Lab	3.86	3.86
GodavDru	34.45	33.55
Goldstn Tele	197.5	197
Goldstone Tech	13.4	13.43
Granules (I)	108.5	108.05
HBL Nife Pow	51.1	51.7
HYDIndus	1640	1639.65
Heritage Food	689	670.95
HindFlurocarb	10.5	10.9
ICSA Ltd	3.1	3.1
IDL Industrs	530.95	531.95
IKF Soft	0.63	0.64
IQMS Soft	15.85	16.1
IVRCL Infras	4.14	3.96
Incap	86	85.2
IndoNationl	821.25	837.95
Infotech En	622.75	626
Innaredy Com	3.1	3.1
Invinex Lab	120	120
JSTL	42.5	44.7
KCP LTD	116.7	116.2
KNR Constructio	296	291.85
Kabsons Indu	7.8	7.43
KakatiCem	263.5	271.25
KakatiTex	2.4	2.5
Kallam Spg	31.25	31.05
Karan Woo-sn	1.91	1.9
Kernex Micro	38.3	39.1
Krebs Bio	199.65	190.15
LGS Global	5.15	5.1
LancoIndus	322	316.7
Lokesh Mach	61	60.95
Lotus Choc	51.95	50
MIC Elec	5.99	6.23
Madhucon Proje	24.95	25.65
Maytas Infra	36.65	38.5
Mold-tek	54.55	57.05
Moldtek Plastic	309	319
Moschip Semi	29.85	30.15
NCLInd	207.65	204.9
NETTLINX	74.8	74.15
NMDC Ltd	124.35	123.4
NagarAgrich	38.3	38.9
NagarConst	120.1	118.6
Natco Pharma	717.15	722.65
Nava Bh Ventur	145	146.25
Neha Inter	6.98	6.72
Neocure Ther	3.43	3.61
Neuland Lab	700.55	695.4
Nihar Info Glo	12.6	13.25
Nile	734	767.7
Oil Country	38.9	39.1
Padmalaya Tele	3.99	4.2
Panyam Cemen	42.95	41.5
PennInd	54	54.6
Phytochem I	61.8	61.5
Pitti Lamin	87.1	87.65
Pokarna	197	196.35
Prajay Engs	12.64	12.04
PremiExpl	364.1	365.9
Prism Cement	119.65	115.75
Ragsan Petro	62	62.5
Rain Industries	381.9	367.3
Raj Packagin	35	33.95
Ram Informat	40.5	39
Reg.Ceramic	5.65	5.42
Restile Cer	6.65	6.97
Roopa Indus	14.9	14.94
SS Organics	8.4	8
Sagar Cem	921.25	937.05
Samkrg Pist	284.25	289.85
Sampre Nutri	55	54.5
SangInd	112.6	109.35
Satvah. Ispat	20.8	21.95
Saven Techno	26.35	25.55
Softsol	33.35	35
South Bio Tech	2.92	2.92
South Magnes	24	23.75
SrRayAlk	52.85	52.2
Srinivasa Ship	60.7	60
Sujana Metal	1.35	1.35
Sujana Towers	3.74	3.74
Sujana Univers	0.85	0.89
Surana Strip	2.23	2.13
Surana Tele	5	5.09
Suryachakra Pow	0.9	0.89
Suryalata Sp	139.9	135.15
Suryava Spin	6.35	6.09
SuvarCem	130.8	127.95
Suven Pharma	173.7	177.25
TCI Finance	27.05	26.9
Taj Gvk Hotel	153.75	157.15
Tanla Solutions	33.7	34.6
Trans Biotek	2.47	2.59
Transport Co	269	269.95
Usher Agro	5.57	5.75
VBC Ferro	37.35	39
VST Indus	2925	2942.2
Vajra Gran	2.47	2.57
Vamshi Rubb	49.9	48.8
Viceroy Hotels	14.25	14.45
VijayTextil	51	49.9
Vimta Labs	200	195.85
Virat Crane	55.75	55.2
Virinchi Con	108	109.85
VisakaInd	657.5	662.3
Vision Tech	1.42	1.43
Vista Pharma	44	43.7
Vivimed Labs	70.5	69.35
ZenoTech Lab	38.75	40.5

సాక్షి **స్పోర్ట్స్**
శుక్రవారం 9-3-2018



ధరున్ జాతీయ రికార్డు... కామన్వెల్త్ గేమ్స్‌కు అర్హత

ఫెడరేషన్ కప్ జాతీయ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో తమిళనాడు అథ్లెట్ అయ్యసామి ధరున్ పురుషుల 400 మీటర్ల హర్డిల్స్‌లో కొత్త జాతీయ రికార్డు సృష్టించాడు. గురువారం జరిగిన ఫైనల్లో 21 ఏళ్ల ధరున్ 49.45 సెకన్లలో గమ్యానికి చేరి స్వర్ణం సాధించాడు. ఈ క్రమంలో 2007లో 49.94 సెకన్లతో జోసెఫ్ అబ్రహం నెలకొల్పిన జాతీయ రికార్డును ధరున్ బద్దలు కొట్టాడు. వచ్చే నెలలో జరిగే కామన్వెల్త్ గేమ్స్‌కూ అర్హత సాధించాడు.



శిఖర్ నడిపించగా...

భారత్ అలవోక విజయం ● 6 వికెట్లతో బంగ్లాదేశ్ చిత్తు ● ధావన్ అర్ధ సెంచరీ ● నిదహాస్ టి20 టోర్నీ

శ్రీలంక చేతిలో పరాజయం నుంచి భారత్ వెంటనే కోలుకుంది. బౌలర్ల సమష్టి ప్రదర్శనకు తోడు శిఖర్ ధావన్ మరోసారి కదం తొక్కడంతో ముక్కోణపు టి20 టోర్నీలో బోణీ చేసింది. ఆడుతూ పాడుతూ బంగ్లాదేశ్‌పై ఏకపక్ష విజయాన్ని అందుకుంది. టి20 తరహాలో భారీ షాట్లు, మెరుపు బ్యాటింగ్ పెద్దగా కనిపించని ఈ మ్యాచ్‌లో టీమిండియా పూర్తి ఆధిపత్యం కొనసాగించగా... బంగ్లాదేశ్ కనీస పోటీ కూడా ఇవ్వలేకపోయింది. ఫలితంగా మరో ఎనిమిది బంతులు మిగిలి ఉండగానే గెలుపు రోహిత్ సేన ఖాతాలో చేరింది.

కొలంబో: ముక్కోణపు టి20 టోర్నీ (నిదహాస్ ట్రోఫీ)లో భారత్ తొలి విజయాన్ని అందుకుంది. గురువారం ఇక్కడి ప్రేమదాస స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఆరు వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌పై ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 139 పరుగులు చేసింది. లిటన్ దాస్ (30 బంతుల్లో 34; 3 ఫోర్లు), షబ్బీర్ రహమాన్ (26 బంతుల్లో 30; 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. భారత బౌలర్లలో ఉనాద్కట్ 3, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' విజయ్ శంకర్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం భారత్ 18.4 ఓవర్లలో 4 వికెట్లకు 140 పరుగులు చేసింది. శిఖర్ ధావన్ (43 బంతుల్లో 55; 5 ఫోర్లు, 2 సిక్సర్లు) తన ఫామ్‌ను కొనసాగిస్తూ మరో హాఫ్ సెంచరీ నమోదు చేయగా, సురేశ్ రైనా (27 బంతుల్లో 28; 1 ఫోర్, 1 సిక్స్) సహకారం అందించాడు. వీరిద్దరు మూడో వికెట్‌కు 54 బంతుల్లో 68 పరుగులు జోడించారు. చివర్లో మనీశ్ పాండే (19 బంతుల్లో 27 నాటౌట్; 3 ఫోర్లు) రాణించాడు. తమ తర్వాతి మ్యాచ్‌లో భారత్ సోమవారం శ్రీలంకతో తలపడుతుంది.



ఉనాద్కట్‌కు సహచరుల అభినందన

నిస్సారంగా...

భారత్‌తో గతంలో ఆడిన ఐదు టి20ల్లోనూ ఓడిన బంగ్లాదేశ్ బ్యాటింగ్ ఈ మ్యాచ్‌లోనూ నాసిరకంగా కనిపించింది. టి20 స్థాయిలో ఎలాంటి మెరుపులు లేకుండా, ఒక్క ఆటగాడు కూడా ధాటిగా ఆడకుండా జట్టు ఇన్నింగ్స్ సాగింది. మధ్యలో భారత్ రెండు క్యాచ్‌లు వదిలేసినా, రనౌట్ అవకాశాలు వృథా చేసినా ఆ జట్టు వాటిని ఉపయోగించుకోలేకపోయింది. జట్టు ఇన్నింగ్స్‌లో ఏకంగా 55 డాట్ బాల్స్ ఉండటం పరిస్థితిని సూచిస్తోంది. ఉనాద్కట్ వేసిన మూడో ఓవర్లో సిక్సర్ కొట్టిన సర్కార్ (14) అదే ఓవర్లో వెనుదిరగడంతో బంగ్లా తొలి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత శార్దుల్ తొలి ఓవర్లో వరుసగా రెండు ఫోర్లు బాదిన తమీమ్ (15) తర్వాతి బంతికే అవుటయ్యాడు. విజయ్ శంకర్ తొలి ఓవర్లో రైనా, సుందర్ క్యాచ్‌లు వదిలేయడంతో బతికిపోయిన దాస్ ఆ తర్వాత మరికొన్ని పరుగులు జోడించగలిగాడు. కీపర్ కార్తీక్ క్యాచ్‌తో ముష్ఫికర్ (18) ఆట ముగిసింది. రివ్యూ ద్వారా భారత్ ఈ ఫలితం పొందగా... విజయ్ శంకర్ కెరీర్‌లో ఇది తొలి వికెట్ కావడం విశేషం. కెప్టెన్ మహ్ముదుల్లా (1) కూడా ప్రభావం చూపలేకపోయాడు. దాస్‌ను చహల్ ఔట్ చేయగా, చివర్లో వేగంగా ఆడే ప్రయత్నం చేసిన షబ్బీర్‌ను చక్కటి బంతితో ఉనాద్కట్ డగౌట్‌కు పంపించాడు. బంగ్లా బ్యాట్స్‌మెన్‌ను కట్టడి చేసిన మన బౌలర్లు కొన్ని సార్లు గతి తప్పారు. 11 వైడ్‌లు, 2 నోబాల్‌లు సహా మొత్తం 15 పరుగులు ఎక్స్‌ట్రాలు ఇచ్చారు.

అర్ధసెంచరీ భాగస్వామ్యం...

స్వల్ప లక్ష్య ఛేదనలో భారత్‌కు పెద్దగా ప్రతిఘటన ఎదురుకాలేదు. ఆరంభంలోనే రెండు వికెట్లు కోల్పోయినా ఎలాంటి ఇబ్బంది లేకుండా టీమిండియా విజయం దిశగా దూసుకెళ్లింది. ఇన్నింగ్స్ రెండో బంతిని ఫోర్‌గా మలచి ధావన్ శుభారంభం చేయగా, రెండో ఓవర్లో రోహిత్ (17) తాను ఎదుర్కొన్న ఐదు బంతుల వ్యవధిలో మూడు బౌండరీలు బాదాడు. అయితే ముస్తఫిజుర్ బంతిని రోహిత్ వికెట్లపైకి ఆడుకోగా, కొద్ది సేపటికి రూబెల్ బౌలింగ్‌లో రిషభ్ పంత్ (7) కూడా అదే తరహాలో అవుటయ్యాడు. ఈ దశలో ధావన్, రైనా చకచకా పరుగులు సాధిస్తూ పోయారు. ధావన్ గత మ్యాచ్ జోరును కొనసాగించగా, రైనా మాత్రం తన శైలికి భిన్నంగా నెమ్మదిగా ఆడాడు. మెహదీ హసన్ బౌలింగ్‌లో స్లాగ్ స్వీప్ ద్వారా కొట్టిన సిక్సర్‌తో రైనా అంతర్జాతీయ టి20ల్లో 50 సిక్సర్లు పూర్తి చేసుకోవడం విశేషం. నజ్ముల్ బౌలింగ్‌లో ఫైన్‌లెగ్ దిశగా ఫోర్ కొట్టిన ధావన్ 35 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. విజయానికి చేరువైన దశలో తక్కువ వ్యవధిలో వీరిద్దరు వెనుదిరిగినా... దినేశ్ కార్తీక్ (2 నాటౌట్)తో కలిసి పాండే జట్టును గెలిపించారు.

స్కోరు వివరాలు

బంగ్లాదేశ్ ఇన్నింగ్స్: తమీమ్ (సి) ఉనాద్కట్ (బి) శార్దుల్ 15; సౌమ్య సర్కార్ (సి) చహల్ (బి) ఉనాద్కట్ 14; లిటన్ దాస్ (సి) రైనా (బి) చహల్ 34; ముష్ఫికర్ (సి) కార్తీక్ (బి) శంకర్ 18; మహ్ముదుల్లా (సి) శార్దుల్ (బి) శంకర్ 1; షబ్బీర్ రహమాన్ (సి) కార్తీక్ (బి) ఉనాద్కట్ 30; మెహదీ హసన్ (సి) పాండే (బి) ఉనాద్కట్ 3; తస్కిన్ అహ్మద్ (నాటౌట్) 8; రూబెల్ హొస్సేన్ (రనౌట్) 0; ముస్తఫిజుర్ రహమాన్ (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 15; **మొత్తం (20 ఓవర్లలో 8 వికెట్లకు) 139.**
వికెట్ల పతనం: 1–20, 2–35, 3–66, 4–72, 5–107, 6–118, 7–134, 8–135.
బౌలింగ్: ఉనాద్కట్ 4–0–38–3, సుందర్ 4–0–23–0, శార్దుల్ 4–0–25–1, చహల్ 4–0–19–1, శంకర్ 4–0–32–2.
భారత్ ఇన్నింగ్స్: రోహిత్ (బి) ముస్తఫిజుర్ 17; ధావన్ (సి) దాస్ (బి) తస్కిన్ అహ్మద్ 55; రిషభ్ పంత్ (బి) రూబెల్ 7; రైనా (సి) మెహదీ హసన్ (బి) రూబెల్ 28; పాండే (నాటౌట్) 27; దినేశ్ కార్తీక్ (నాటౌట్) 2; ఎక్స్‌ట్రాలు 4; **మొత్తం (18.4 ఓవర్లలో 4 వికెట్లకు) 140.** **వికెట్ల పతనం:** 1–28, 2–40, 3–108, 4–123.
బౌలింగ్: ముస్తఫిజుర్ 4–0–31–1, తస్కిన్ 3–0–28–1, రూబెల్ 3.4–0–24–2, మెహదీ హసన్ 4–0–21–0, సౌమ్య సర్కార్ 1–0–8–0, మహ్ముదుల్లా 1–0–11–0, ఇస్లాం 2–0–15–0.



దోషిగా తేలితే ఏ శిక్షకైనా సిద్ధం

పేసర్ షమీ వివరణ

కోల్‌కతా: పెను వివాదంలో చిక్కుకున్న భారత పేసర్ మొహమ్మద్ షమీ తన భార్య మోపిన ఆరోపణలన్నీ నిరాధారమన్నాడు. ఈ ఆరోపణల్ని రుజువు చేస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమన్నాడు. దోషినని తేలితే ముందుగా ఆమెకు, అభిమానులకు క్షమాపణలు చెబుతానన్నాడు. అతని భార్య హసీన్ జహాన్ పేసర్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తూ కోల్‌కతా పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసింది. ఈ వివాదంపై ఓ మీడియా సంస్థతో షమీ మాట్లాడుతూ 'మేమిద్దరం బాగానే ఉంటున్నాం. సఫారీ టూర్ నుంచి వచ్చిన వెంటనే హోళి వేడుక చేసుకున్నాం. కలిసి షాపింగ్‌కు వెళ్లాం. కానీ ఈ నిరాధార ఆరోపణలెంటో అర్థం కావడం లేదు. ఈ విషయం కనుక్కుందామని నా భార్యకు చాలాసార్లు ఫోన్ చేశా. ఆమె మాత్రం ఫోన్ ఎత్తడం లేదు. నా భార్య కాకుండా వేరేవాళ్లతో నేను తప్పు చేసుంటే వాళ్లే ముందుకొచ్చి చెప్పొచ్చు. ఫిర్యాదు చెయ్యొచ్చు. నా వాట్సాప్ మెసెంజర్‌ను చెక్ చేసుకోండి. నా భార్య మీడియాకు చూపించిన వాట్సాప్ మెస్సేజ్‌లన్నీ నా చాటింగ్ కాదు. నా నంబర్ నుంచి



వచ్చినవీ కావు. ఒక వేళ నా భార్యవైపే న్యాయముంటే ఏ శిక్షకైనా సిద్ధం' అని షమీ అన్నాడు. అతను తన మామ (భార్య తండ్రి)తో ఫోన్‌లో మాట్లాడినట్లు చెప్పాడు. తన మామ బాగానే మాట్లాడాడని, త్వరలోనే నిజానిజాలు తేలతాయని, సమస్య కూడా పరిష్కారమవుతుందని పేసర్ తెలిపాడు.

హీరోయిన్‌ను పెళ్లాడాలనుకున్నాడు...

షమీకి వివాహేతర సంబంధాలున్నాయని, పెళ్లైనప్పటి నుంచి అత్తింటివారు గృహహింసకు పాల్పడుతున్నారని ఆరోపణలు చేసిన అతని భార్య హసీన్ తాజాగా ఓ టీవీ చానెల్‌తో మరో విషయాన్ని వెల్లడించింది. కోహ్లి బాలీవుడ్ హీరోయిన్ అనుష్క శర్మను చేసుకున్నట్లే షమీ తను కూడా ఓ హీరోయిన్‌ను చేసుకోవాల్సిందని, పొరపాటుగా నిన్ను (హసీన్‌ను ఉద్దేశించి) కట్టుకున్నానని పదేపదే అనేవాడని ఆమె ఆరోపించింది. 'గతేడాది శ్రీలంక పర్యటనకు తన బదులు పాకిస్తాన్‌కు చెందిన ప్రియురాలిని తీసుకెళ్దామనుకున్నాడు. షమీ నన్నెపుడు భార్యగా చూడలేదు. విందులకు, వేడుకలకు తన భార్యగా వెంట తీసుకెళ్లలేదు. ఎప్పుడూ విడాకులు కావాలనే అడిగేవాడు. గత ఐదేళ్లుగా అతనికి తుబా అనే మహిళతో వివాహేతర సంబంధముంది. అది దాచి నన్ను పెళ్లి చేసుకున్నాడు' అని హసీన్ తెలిపింది. కోల్‌కతా నైట్‌రైడర్స్ చీర్ లీడర్, మోడల్ అయిన హసీన్ జహాన్‌కు 2012 ఐపీఎల్ సందర్భంగా షమీ పరిచయమయ్యాడు. రెండేళ్లు ప్రేమించుకున్నాక షమీ, హసీన్ 2014లో వివాహం చేసుకున్నారు.

అఫ్గాన్ మళ్లీ ఓడింది

బులవాయో: ప్రపంచకప్ క్వాలిఫయింగ్ టోర్నమెంట్‌లో అఫ్గానిస్తాన్ వరుసగా మూడో మ్యాచ్‌లోనూ ఓడింది. దాంతో ఆ జట్టు సూపర్ సిక్స్ చేరడం క్లిష్టంగా మారింది. గురువారం జరిగిన పోరులో హాంకాంగ్ డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 30 పరుగుల తేడాతో అఫ్గాన్‌ను ఓడించింది. మొదట హాంకాంగ్ 50 ఓవర్లలో 8 వికెట్లకు 241 పరుగులు చేసింది. అన్షుమన్ రత్ (65) రాణించాడు. తర్వాత అఫ్గానిస్తాన్ లక్ష్యాన్ని 46 ఓవర్లలో 226 పరుగులకు కుదించగా... 9 వికెట్ల నష్టానికి 195 పరుగులే చేయగలిగింది. జద్రాన్ (40), నబి (38), నజీబుల్లా (32) రాణించారు. హాంకాంగ్ బౌలర్ ఎహ్‌సాన్ ఖాన్ 4 వికెట్లు తీశాడు. మరో మ్యాచ్‌లో వెస్టిండీస్ 6 వికెట్ల తేడాతో పపువా న్యూగినియాను ఓడించింది. తొలుత పీఎన్‌జీ 42.4 ఓవర్లలో 200 పరుగుల వద్ద ఆలౌటైంది. బ్రాత్‌వైట్ 5 వికెట్లు తీశాడు. తర్వాత వెస్టిండీస్ 43 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసి గెలిచింది. కెప్టెన్ హోల్డర్ (99 నాటౌట్) సెంచరీకి పరుగు దూరంలో అజేయంగా నిలిచాడు. ఇతర మ్యాచ్‌ల్లో స్కాట్లాండ్ 4 వికెట్ల తేడాతో నేపాల్‌పై, యూఏఈ 6 వికెట్ల తేడాతో నెదర్లాండ్స్‌పై నెగ్గాయి.

దేవధర్ ట్రోఫీ విజేత భారత్ 'బి'

ఫైనల్లో కర్ణాటకపై 6 వికెట్లతో విజయం



శ్రేయస్ అయ్యర్

ధర్మశాల: దేవధర్ ట్రోఫీలో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో తన జట్టును ఫైనల్ చేర్చిన రవికుమార్ సమర్థ్ మరోసారి సెంచరీతో మెరిసినా కర్ణాటకకు టైటిల్ అందించలేకపోయాడు. గురువారం భారత్ 'బి'తో జరిగిన ఫైనల్లో కర్ణాటక 6 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. సమర్థ్ (107; 8 ఫోర్లు, 1 సిక్స్) అద్భుత శతకం సాయంతో మొదట బ్యాటింగ్ చేసిన కర్ణాటక 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 279 పరుగులు చేయగా... భారత్ 'బి' 48.2 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి 281 పరుగులు చేసి విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కర్ణాటకకు శుభారంభం దక్కలేదు. ఈ ఏడాది దేశవాళీల్లో టన్నుల కొద్ది పరుగులు చేసిన మయాంక్ అగర్వాల్ (14), కరుణ్ నాయర్ (10) త్వరగానే అవుటయ్యారు. అనంతరం ఫామ్‌లో ఉన్న సమర్థ్, సీఎం గౌతమ్ (74; 6 ఫోర్లు, 2 సిక్స్‌లు)తో కలిసి జట్టును ఆదుకున్నాడు. వీరిద్దరు ఐదో వికెట్‌కు 132 పరుగులు జోడించారు. చివర్లో శ్రేయస్ గోపాల్ (22 బంతుల్లో 38; 4 ఫోర్లు, 1 సిక్స్) ధాటిగా ఆడాడు. ప్రత్యర్థి బౌలర్లలో ఖలీల్ అహ్మద్ 3, ఉమేశ్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం భారత్ 'బి' బ్యాట్స్‌మెన్ సమష్టిగా రాణించడంతో విజయం సాధించింది. ఓపెనర్లు గైక్వాడ్ (58; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), ఈశ్వరన్ (69; 8 ఫోర్లు)లతో పాటు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (61; 7 ఫోర్లు), మనోజ్ తివారి (59 నాటౌట్; 8 ఫోర్లు) అర్ధ సెంచరీలతో ఆకట్టుకున్నారు.

కీలక పోరుకు భారత్ సిద్ధం

అజ్లాన్‌షా కప్ హాకీ టోర్నీ



ఇఫో (మలేసియా): సుల్తాన్ అజ్లాన్‌షా కప్ హాకీ టోర్నీలో తమ చివరి లీగ్ మ్యాచ్ ఆడేందుకు భారత్ సిద్ధమైంది. శుక్రవారం జరిగే మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై భారీ తేడాతో విజయం సాధిస్తే... ఇతర మ్యాచ్‌ల ఫలితాలపై ఆధారపడి సర్దార్ సింగ్ సేన తుదిపోరుకు అర్హత సాధించే అవకాశాలు ఉన్నాయి. ఆస్ట్రేలియా (12 పాయింట్లు) ఇప్పటికే టోర్నీ ఫైనల్ చేరగా... మరో బెర్త్ కోసం అర్జెంటీనా (7 పాయింట్లు), మలేసియా (6 పాయింట్లు), ఇంగ్లండ్ (5 పాయింట్లు), భారత్ (4 పాయింట్లు) పోటీపడుతున్నాయి. భారత్ ఫైనల్ చేరాలంటే ఐర్లాండ్‌పై భారీ తేడాతో విజయం సాధించడం ముఖ్యం. అనంతరం ఆస్ట్రేలియా తమ చివరి లీగ్ మ్యాచ్‌లో అర్జెంటీనాపై గెలుపొంది... మలేసియా–ఇంగ్లండ్‌ల మధ్య జరిగే మ్యాచ్ 'డ్రా'గా ముగియాలి.

మధ్యాహ్నం గం. 3.30 నుంచి స్టార్ స్పోర్ట్స్-1లో ప్రత్యక్ష ప్రసారం

తొమ్మిదేళ్ల తర్వాత...

● మాస్టర్స్ టోర్నీ మెయిన్ 'డ్రా'లో యూకీ బాంబ్రీ

కాలిఫోర్నియా (అమెరికా): భారత నంబర్‌వన్ టెన్నిస్ ప్లేయర్ యూకీ బాంబ్రీ తొమ్మిదేళ్ల తర్వాత మరోసారి ఓ మాస్టర్స్ సిరీస్ టోర్నమెంట్ మెయిన్ 'డ్రా'కు అర్హత సాధించాడు. ప్రతిష్టాత్మక ఇండియన్ వెల్స్ మాస్టర్స్ సిరీస్ టోర్నీలో ఈ ఢిల్లీ ప్లేయర్ మెయిన్ 'డ్రా' బెర్త్ దక్కించుకున్నాడు. పురుషుల సింగిల్స్ క్వాలిఫయింగ్ చివరి రౌండ్‌లో యూకీ 6–4, 6–2తో భారత్‌కే చెందిన రామ్‌కుమార్ రామనాథన్‌ను ఓడించాడు. మెయిన్ 'డ్రా' తొలి రౌండ్‌లో మరో క్వాలిఫయర్ నికొలస్ మహుట్ (ఫ్రాన్స్)తో యూకీ తలపడతాడు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 110వ స్థానంలో ఉన్న యూకీ గతంలో ఒకేఒక్కసారి 2009లో మయామి మాస్టర్స్ సిరీస్ టోర్నీ మెయిన్ 'డ్రా'లో ఆడినా... తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు.

షరపోవాకు షాక్...

మరోవైపు ఇదే టోర్నీ మహిళల సింగిల్స్ విభాగంలో ప్రపంచ మాజీ నంబర్‌వన్, రెండుసార్లు ఈ టైటిల్



నెగ్గిన మరియా షరపోవా (రష్యా) తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. జపాన్ క్రీడాకారిణి నయోమి ఒసాకా 6–4, 6–4తో ప్రపంచ 41వ ర్యాంకర్ షరపోవాపై సంచలన విజయం సాధించింది. 2003 తర్వాత ఈ టోర్నీలో షరపోవా తొలి రౌండ్‌లోనే ఓడిపోవడం ఇదే ప్రథమం.


జింబాబ్వే బౌలర్ విటోరిపై ఐసీసీ వేటు

దుబాయ్: జింబాబ్వే లెఫ్ట్ ఆర్మ్ పేసర్ బ్రియన్ విటోరిపై సస్పెన్షన్ వేటు పడింది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నిబంధనల ప్రకారం విటోరి బౌలింగ్ శైలిలో లోపాలు ఉన్న కారణంగా అతడిని సస్పెండ్ చేస్తున్నట్లు గురువారం ఐసీసీ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రపంచకప్ క్వాలిఫయింగ్ టోర్నీ సందర్భంగా మంగళవారం అఫ్గానిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను నిబంధనలకు విరుద్ధంగా బౌలింగ్ చేసినట్లు గుర్తించిన అధికారులు అతనిపై వేటు వేశారు. సస్పెన్షన్ వెంటనే అమల్లోకి వస్తుందని ప్రకటించడంతో... 28 ఏళ్ల విటోరి ఈ టోర్నీకి దూరమయ్యాడు. ఐసీసీ నిబంధన 6.5 ప్రకారం అతనిపై సస్పెన్షన్ విధించినట్లు ప్రకటనలో పేర్కొంది.



ఆఫీస్ బేరర్ల ఉద్వాసనకు సీఓఏ నివేదిక

న్యూఢిల్లీ: పాలనా వ్యవహారాల్లో జస్టిస్ లోధా సంస్కరణల అమలుపై బీసీసీఐ ఆఫీస్ బేరర్లు, బోర్డు పరిపాలక కమిటీ (సీఓఏ) మధ్య అసలే అంతంతమాత్రంగా ఉన్న సంబంధాల్లో మరో కుదుపు. బీసీసీఐ నియమావళి ప్రకారం పదవీ కాలం పూర్తయినందున ప్రస్తుత ఆఫీస్ బేరర్లు తప్పుకోవాలని, కొత్త రాజ్యాంగం అమలుకు ముందే లోధా సిఫార్సుల ప్రకారం సర్వసభ్య సమావేశం నిర్వహించేలా మార్గదర్శకాలు జారీ చేయాలని అపెక్స్ కోర్టును సీఓఏ కోరింది. ఈ మేరకు సీఓఏ సభ్యులు వినోద్‌రాయ్, డయానా ఎడుల్జీ గురువారం తమ ఎనిమిదో స్థాయీ నివేదికను సుప్రీంకోర్టుకు అందజేశారు. మార్చి 1వ తేదీతోనే పదవీ కాలం పూర్తయిన తాత్కాలిక అధ్యక్ష, కార్యదర్శులు సీకే ఖన్నా, అమితాబ్ చౌదరి, కోశాధికారి అనిరుధ్ చౌదరి, ఐపీఎల్ చైర్మన్ రాజీవ్ శుక్లాలను తొలగించి, కొత్తగా ఎన్నిక నిర్వహించాలని ఇందులో కోరారు. అయితే... దీనిని వీరు ముగ్గురూ ప్రతిఘటించనున్నట్లు తెలుస్తోంది. విధాన నిర్ణయాలపై చర్చించే సర్వసభ్య సమావేశం నిర్వహణకు వినోద్ రాయ్ కమిటీ సరైన ప్రొటోకాల్ పాటించలేదనేది ఖన్నా బృందం వాదనగా ఉంది.



రాయ్

కాంట్రాక్టులపై అమితాబ్ అసంతృప్తి...


26 మంది క్రికెటర్లకు బుధవారం సీఓఏ ప్రకటించిన వార్షిక కాంట్రాక్టుల వ్యవహారం చిక్కుల్లో పడనుంది. ఈ విషయంలో తనతో సహ బీసీసీఐలోని ముగ్గురు ప్రధాన అధికారులను సంప్రదించకుండా సీఓఏ నిబంధనలను అతిక్రమించిందంటూ బీసీసీఐ తాత్కాలిక కార్యదర్శి అమితాబ్ చౌదరి కోర్టు జోక్యాన్ని కోరనున్నారు. కాంట్రాక్టు జాబితాను చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ ఆధ్వర్యంలోని సెలక్షన్ కమిటీ రూపొందించిందని, వాస్తవానికి వారికి ఆ అర్హత లేదని జాతీయ సెలెక్షన్ కమిటీ కన్వీనర్ అమితాబ్ అంటున్నారు. అయితే... కొత్త కాంట్రాక్టు స్వరూపంపై గతేడాది సెప్టెంబర్‌లోనే బీసీసీఐ ఫైనాన్స్ అధ్యక్షుడు జ్యోతిరాదిత్య సింధియా, కోశాధికారి అనిరుధ్ చౌదరిలకు సమాచారం ఇచ్చామని వారి నుంచి ప్రతిస్పందన రాలేదని రాయ్ అంటున్నారు. కానీ దీనికి ఆధారాలు లేవని బీసీసీఐ అధికారి ఒకరు చెబుతున్నారు.

భారత మహిళలకు తొలి ఓటమి

సియోల్: దక్షిణ కొరియా పర్యటనలో భారత మహిళల హాకీ జట్టుకు తొలి ఓటమి ఎదురైంది. ప్రపంచ తొమ్మిదో ర్యాంకర్ కొరియాతో గురువారం ఇక్కడ జరిగిన మూడో మ్యాచ్‌లో రాణి రాంపాల్ నేతృత్వంలోని భారత్ 1–2తో ఓడింది. కొరియా తరఫున సోల్ కీ చేన్ (12వ ని.లో), యురిమ్ లీ (14వ ని.లో) గోల్స్ నమోదు చేయగా... మన జట్టు తరఫున లాల్రేమ్‌సియామి (16వ ని.లో) ఓ గోల్ కొట్టింది. ఇరు జట్ల మధ్య నాలుగో మ్యాచ్ శుక్రవారం జరుగనుంది.

విరాట్ కోహ్లిని ధోని వద్దన్నాడు

మాజీ చీఫ్ సెలెక్టర్ వెంగ్‌సర్కార్



ముంబై: ప్రస్తుత భారత కెప్టెన్ విరాట్ కోహ్లిని 2008లో జట్టులోకి ఎంపిక చేసిన కారణంతో తాను పదవి కోల్పోయానని అంటున్నాడు నాటి చీఫ్ సెలెక్టర్ దిలీప్ వెంగ్‌సర్కార్. కోహ్లిని తీసుకోవడం నాటి కెప్టెన్ ధోని, కోచ్ కిర్‌స్టెన్‌లకు ఏమాత్రం ఇష్టం లేదని తెలిపాడు. వీరిద్దరితో పాటు నాడు బీసీసీఐ కోశాధికారిగా ఉన్న శ్రీనివాసన్ తమిళనాడు ఆటగాడు బద్రీనాథ్ కోసం పట్టుబట్టారని వివరించాడు. 'కోహ్లి అండర్–19 ప్రపంచకప్ గెలవడంతో ఆస్ట్రేలియాలో అండర్–23 వర్ధమాన ఆటగాళ్ల టోర్నీకి అతడిని ఎంపిక చేశాం. కోహ్లి ఓపెనర్‌గా వచ్చి న్యూజిలాండ్ జట్టుపై 123 పరుగులు చేశాడు. దీంతో అతడు టీమిండియాలోకి రావడానికి శ్రీలంక సిరీసే సరైనదిగా భావించాం. అయితే... కోహ్లి ప్రతిభ పూర్తిగా తెలియని కిర్‌స్టెన్, ధోని దీనిని వ్యతిరేకించారు. తమ చెన్నై ఫ్రాంచైజీ బ్యాట్స్‌మన్ బద్రీనాథ్‌ను పక్కన బెట్టాల్సి వస్తుండటంతో ధోని, శ్రీనివాసన్ కూడా ఇష్టపడలేదు. ఆ ఏడాది 800 పరుగులు చేసిన బద్రీనాథ్ సంగతేంటని శ్రీనివాసన్ వాదించారు. ఈ విషయాన్ని బీసీసీఐ అధ్యక్షుడు శరద్ పవార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో నన్ను పదవి నుంచి తప్పించారు.


విజయవాడ
శుక్రవారం
9-3-2018
సాక్షి ఫ్యామిలీ

క్రేజీ కాంబినేషన్ రిపీట్



● వెంకట్, రవిశంకర్, రవితేజ, శ్రీను వైట్ల, అనూ ఇమ్మాన్యుయేల్, నవీన్, చెర్రీ

మూడు హిట్స్ సాధించిన క్రేజీ కాంబినేషన్‌లో మరో కొత్త సినిమా రూపొందటానికి పదేళ్ల కాలం పట్టింది. రవితేజ హీరోగా మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై శ్రీను వైట్ల దర్శకత్వంలో నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, చెరుకూరి మోహన్ నిర్మిస్తున్న సినిమా 'అమర్ అక్బర్ ఆంటోనీ'. ఇందులో అనూ ఇమ్మాన్యుయేల్ కథానాయిక. ఆల్రెడీ రవితేజ, శ్రీను వైట్ల కాంబినేషన్‌లో 'నీకోసం, వెంకీ, దుబాయ్ శీను' చిత్రాలు వచ్చిన సంగతి తెలిసిందే. 'అమర్ అక్బర్ ఆంటోనీ' చిత్రం ప్రారంభోత్సవం గురువారం హైదరాబాద్‌లో జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి శ్రీను వైట్ల పెద్ద కుమార్తె ఆనంది వైట్ల క్లాప్ ఇవ్వగా, రెండవ కుమార్తె ఆద్య వైట్ల కెమెరా స్విచ్చాన్ చేశారు. తొలి సన్నివేశానికి శ్రీను వైట్ల గౌరవ దర్శకత్వం వహించారు. హీరో రవితేజ బౌండెడ్ స్క్రిప్ట్‌ను శ్రీను వైట్లకు అందించారు. ఈ సందర్భంగా శ్రీను వైట్ల మాట్లాడుతూ– ''అమర్ అక్బర్ ఆంటోనీ' కథకు గత ఏడాదే బీజం పడింది. పది నెలలు కష్టపడి ఈ సినిమా స్క్రిప్ట్‌ను కంప్లీట్ చేశా. సునీల్ ఈ సినిమాలో ఫుల్ లెంగ్త్ కామెడీ రోల్ చేస్తారు. నిన్నటి తరం కథానాయిక లయ, ఆమె కుమార్తె శ్లోక కూడా నటించనున్నారు. రవితేజ తనయుడు మహాధన్ కూడా ముఖ్య పాత్రలో కనిపిస్తాడు. ఎంటైర్ షూటింగ్‌ను యూఎస్‌లోనే కంప్లీట్ చేయాలనుకుంటున్నాం'' అన్నారు. ''మా బ్యానర్‌లో చాలా స్పెషల్ మూవీ ఇది. రవితేజ–శ్రీను వైట్ల క్రేజీ కాంబినేషన్‌లో సినిమా చేయడం ఆనందంగా ఉంది. థమన్ స్వరాలు సమకూర్చనున్నారు'' అని నిర్మాతలు అన్నారు.



● సమంత, నాగచైతన్య

నాన్‌స్టాప్ లవ్ జర్నీ

దిల్ అంతా ఫుల్ ఖుషీతో ఎగ్జైట్ అవుతున్నారు సమంత. మరి.. భర్తతో సినిమా అంటే ఆ మాత్రం ఎగ్జైట్‌మెంట్ ఉంటుంది కదా. ఉమెన్స్ డే రోజున అనౌన్స్‌మెంట్ రావడం, అందులోనూ పెళ్లైన తర్వాత నాగచైతన్యతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నందుకు ఫుల్ హ్యాపీగా ఫీలవుతున్నారామె. నాగచైతన్య, సమంత జంటగా 'నిన్ను కోరి' ఫేమ్ శివ నిర్వాణ దర్శకత్వంలో షైన్ స్క్రీన్ పతాకంపై సాహు గారపాటి, హరీష్ పెద్ది ఓ చిత్రం నిర్మించనున్నారు. ఈ సినిమాకు 'ప్రేయసి' అనే టైటిల్ అనుకుంటున్నారట. ''సన్‌షైన్ పిక్చర్స్ పతాకంపై శివ దర్శకత్వంలో నా నెక్ట్స్ సినిమా రూపొందనుందని చెప్పడానికి చాలా హ్యాపీగా ఉంది. నా బెటరాఫ్ సమంతతో నటించబోతున్నాను. మరో లవ్ జర్నీ స్టార్ట్'' అని పేర్కొన్నారు నాగచైతన్య. ''రోలింగ్ గ్లోరీ. ఎగ్జైటెడ్.. ఎగ్జైటెడ్.. ఎగ్జైటెడ్. మూవీ విత్ హస్బెండ్'' అన్నారు సమంత. ''ఈ సినిమా త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది'' అని నిర్మాతలు తెలిపారు. పెళ్లికి ముందు 'ఏమాయ చేసావె, 'ఆటోనగర్ సూర్య, మనం' చిత్రాలు చేసిన చై–సామ్ పెళ్లి తర్వాత సైన్ చేసిన ఫస్ట్ సినిమా ఇదే.

అవును.. నిజమే!



● ఇలియానా

''అవును... నిజమే. 'రైడ్' మూవీకి అజయ్ నన్ను రిఫర్ చేశాడు. 'ముబారక్' సినిమాలో నా కో–స్టార్ అర్జున్ కపూర్ కూడా ఓ సినిమా స్క్రిప్ట్‌ను పరిశీలించమన్నాడు. ఏదైనా నాకు నచ్చితేనే చేస్తా. అయినా వరుసగా రెండు సినిమాలు ఒక హీరో పక్కన చేస్తే చాలు.. ఏవేవో పుకార్లు పుట్టిస్తుంటారు. అవన్నీ నిజం కావు'' అంటున్నారు ఇలియానా. ఇంతకీ మేటర్ ఏంటంటే... బాలీవుడ్ హీరో అజయ్ దేవగణ్ సరసన 2016లో 'బాద్‌షాహో', ఈ ఏడాది ఈ నెలలో రిలీజ్ కానున్న 'రైడ్' చిత్రాల్లో కథానాయిక నటించారు ఇలియానా. ప్రస్తుతం ఇంద్రకుమార్ దర్శకత్వంలో 'ధమాల్' ఫ్రాంచైజీ 'టోటల్ ధమాల్ 3'లో నటిస్తున్నారు అజయ్. ఈ సినిమాలో ఇలియానా ఓ ముఖ్య పాత్ర షోషించేలా అజయ్ పావులు కదుపుతున్నారని వార్తలు గుప్పుమన్నాయి. ఈ విషయంపై ఇలియానా స్పందిస్తూ– ''టోటల్ ధమాల్' చిత్రంలో నటించమని నన్నెవరూ సంప్రదించలేదు. ఈ సినిమాకి అజయ్ నన్ను రికమండ్ చేశాడని వస్తున్న వార్తలు నిజం కావు. ఇలాంటివి విన్నప్పుడు ఫన్నీగా ఉంటుంది. ప్రచారంలో ఉన్నట్లుగా అజయ్‌తో నాకెలాంటి సంబంధం లేదు. ఒకరి గురించి ఇలాంటి మాటలు ఎలా మాట్లాడతారో అర్థం కావడం లేదు'' అని పేర్కొన్నారు.

ఎవరికీ తెలియని విషయాలతో...



● శ్రీదేవి

శ్రీదేవి నాలుగేళ్ల వయసులో సినిమాల్లోకి వచ్చింది. 13 ఏళ్ల వయసులో హీరోయిన్ అయింది. చైల్డ్ ఆర్టిస్ట్ టు హీరోయిన్.. ఆమె కెరీర్ 50 ఏళ్లు. 'ఆల్ ఇండియా సూపర్ స్టార్'. హిందీ నిర్మాత బోనీ కపూర్‌ని పెళ్లి చేసుకున్నారు. ఇలాంటి విషయాలన్నీ అందరికీ తెలిసినవే. ఎవరికీ తెలియని విషయాలు చాలా ఉన్నాయి. అలాంటి అరుదైన విషయాలతో బోనీ కపూర్ ఓ డాక్యుమెంటరీ తీయడానికి ప్లాన్ చేస్తున్నారని సమాచారం. భార్య హఠాన్మరణాన్ని ఆయన తట్టుకోలేకపోతున్నారని, ఆమె మరణం గురించి పలువురు పలు రకాలుగా మాట్లాడుకోవడం ఆయన్ను మరింత బాధపెడుతోందని సన్నిహితులు అంటున్నారు. భార్య గురించి ఎవరికీ తెలియని విశేషాలతో ఆయన తీయనున్న డాక్యుమెంటరీలో శ్రీదేవి జీవితంలోని కీలక వ్యక్తులు తమ అభిప్రాయాలు పంచుకుంటారని సమాచారమ్. జగదేక సుందరి కెరీర్‌లో చెప్పుకోదగ్గ చిత్రాల్లో ఒకటైన 'మిస్టర్ ఇండియా' దర్శకుడు శేఖర్ కపూర్ ఈ డాక్యుమెంటరీని తెరకెక్కించనున్నారట. కచ్చితంగా ఈ చిత్రం కోసం శ్రీదేవి అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తారు. బోనీ నుంచి ఎప్పుడు అధికారిక ప్రకటన వస్తుందో చూడాలి.

ఎవరూ నచ్చలేదు!



● విజయ్ దేవరకొండ

అవును.. లిస్ట్‌లో ఉన్న వాళ్లు ఎవరూ నచ్చలేదు. అందుకే విజయ్ దేవరకొండ సింపుల్‌గా నోటా అనేశారు. అంటే.. ఏంటో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఎన్నికల్లో నిలబడిన అభ్యర్థులు నచ్చకపోతే 'నన్ ఆఫ్ ది ఎబౌ' అనే ఆప్షన్ ఒకటుంటుంది. అదే నోటా. ఆ బటన్ నొక్కితే చాలు.. ఆ ఓటర్ ఓటు ఎవరికీ పడదు. ఇంతకీ ఎన్నికలు రావడానికి ఇంకా చాలా టైముంది కదా. ఇప్పుడు నోటా గురించి చెప్పడం, అది కూడా విజయ్ దేవరకొండ ఓటు వేసినట్లు వేలు చూపడం ఏంటీ అనుకుంటున్నారా? మరేం లేదు. విజయ్ దేవరకొండ, మెహరీన్ జంటగా 'ఇంకొక్కడు' ఫేమ్ ఆనంద్ శంకర్ దర్శకత్వంలో స్టూడియో గ్రీన్ పతాకంపై కె.ఇ.జ్ఞానవేల్‌రాజా నిర్మిస్తున్న చిత్రానికి 'నోటా' అనే టైటిల్‌ని ఫిక్స్ చేసి, ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ చిత్రానికి సంగీతం: సి.ఎస్. శ్యామ్, కెమెరా: శాంత, ఆర్ట్: కిరణ్.

మగవాళ్లు చేయలేనివి చేయడానికే...



● నిత్యామీనన్

...అంటున్నారు నిత్యామీనన్. గురువారం మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె ఈ విధంగా అన్నారు. జనరల్‌గా ''ఆడవాళ్లు ఎందులోనూ తక్కువ కాదు.. మగవాళ్లతో సమానం. మగవాళ్లు చేసే ఉద్యోగాలు ఆడవాళ్లు కూడా చేయగలుగుతారు''.. ఇలాంటి మాటలను మనం మహిళా దినోత్సవం సందర్భంగా వింటుంటాం. అయితే నిత్యామీనన్ డిఫరెంట్‌గా చెప్పారు. ''మన తరానికి చెందినవాళ్లం మగవాళ్లు చేసే పనులు మనం కూడా చేయగలం అని నిరూపించుకోవడంలో బిజీగా ఉంటున్నాం. మన అధికారాన్ని మనం కోల్పోతున్నట్లుగా ఫీలవుతున్నాం. అయితే నేను చెప్పేదేంటంటే.. మగవాళ్లు చేసే అన్ని పనులు చేయడానికి ఆడవాళ్లు పుట్టలేదు. మగవాళ్లు చేయలేనివి చేయడానికే ఆడవాళ్లు సృష్టించబడ్డారు'' అని నిత్యామీనన్ పేర్కొన్నారు. అవును కదా.. ఎప్పుడూ మగవాళ్లకు సమానంగా ఉండాలని చాలామంది ఆలోచిస్తారు కానీ, ఇంకో మెట్టు పైన ఉండాలని ఎందుకు ఆలోచించరు? నిత్యామీనన్ చెప్పినట్లుగా మగవాళ్లు చేయగలవి కాకుండా చేయలేనివి చేయగలమని ఆలోచించడం వల్ల ఇంకో మెట్టు పైన ఉన్నట్లే కదా. అన్నట్లు.. పై మాటలు చెప్పాక, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు నిత్యామీనన్.

మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన 'అమృత' చిత్రంలో అమృతగా నటించిన చిన్నారి గుర్తుందా? ఆ పాప అసలు పేరు కీర్తన. నటుడు పార్తీబన్, నటి సీత కూతురు. కీర్తనకి ఇప్పుడు పాతికేళ్ల వయసు. ఎడిటర్ శ్రీకర ప్రసాద్ తనయుడు, దర్శకుడు అక్షయ్‌ని కీర్తన గురువారం పెళ్లాడింది. నూతన వధూవరులను ఆశీర్వదించడానికి సూపర్ స్టార్ రజనీకాంత్ హాజరయ్యారు.



డా. శ్రీకాంత్ మోర్లావర్
CMD
హోమియోకేర్ ఇంటర్‌నేషనల్



హోమియోకేర్ ఇంటర్‌నేషనల్‌లో
మైగ్రేన్ నియంత్రణకు సమర్థవంతమైన చికిత్స
(పార్శ్వపు నొప్పి)

ప్రతి ఒక్కరూ తమ జీవితకాలంలో ఏదో ఒక సందర్భంలో తలనొప్పికి గురి కావడం సహజం. తలనొప్పి వివిధ రకాలుగా ఉంటుంది. అందులో మైగ్రేన్‌తో బాధపడే వారి కష్టాలు చాలా వర్ణనాతీతంగా ఉంటాయి. ఇది సాధారణంగా 15 నుండి 45 సం॥ల మధ్య వయస్సు వారిలో అధికంగా వచ్చే అవకాశం ఉంది. అందునా పురుషుల కంటే స్త్రీలలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. అయితే ఈ వ్యాధితో బాధపడేవారు ఎన్ని రకాల మందులు వాడినప్పటికీ ఉపశమనం లభించక - తలనొప్పిని భరించలేక, తీవ్రంగా ఆందోళనకు గురవుతుంటారు. అలాంటివారు ఈ మైగ్రేన్ సమస్యకై ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదు. దీనిని మనం కాన్‌స్టిట్యూషనల్ హోమియో వైద్య పద్ధతిలో నియంత్రించే అవకాశం ఉంది.

పార్శ్వపు నొప్పి (Migraine) అనగా: తీవ్రమైన తలనొప్పి - తలలో ఏదో ఒకవైపు మాత్రమే రావడం సర్వసాధారణంగా చూస్తుంటాం. సాధారణంగా ఇది మెడ వెనుక భాగంలో ప్రారంభమై కంటి వరకు వ్యాపిస్తుంది. 'పార్శ్వపు నొప్పి'కి కారణమైన నిర్దిష్టమైన జీవక్రియ వ్యవస్థ గురించి తగిన శాస్త్రీయ ఆధారాలు ఇప్పటివరకూ అందుబాటులో లేవు - కానీ తలలోని నరాలలో కొన్ని రకాల రసాయనాలు అధిక మోతాదులో విడుదల కావడం వలన 'పార్శ్వపు నొప్పి' వస్తుందని అనుభవపూర్వకంగా తేలింది.

కారణాలు: శారీరక మరియు మానసిక ఒత్తిడి, నిద్ర లేకపోవడం, ఎక్కువ సమయం ఆకలితో ఉండటం మరియు సమయానికి భోజనం చేయకపోవడం, సైనసైటిస్, అతి వెలుగు, గట్టి శబ్దాలు, ఘాటైన సువాసనలు, పొగ త్రాగటం లేదా పొగ త్రాగేవారు ఇంట్లో ఉండటం, మద్యం సేవించడం లేదా మత్తు పదార్థాలు తీసుకోవడం వంటివన్నీ మైగ్రేన్‌కు కారణాలుగా చెప్పవచ్చు. ఇంతేకాకుండా కొంతమంది స్త్రీలలో - నెలసరి సమయంలో, గర్భధారణ మరియు మెనోపాజ్ సమయంలో, హార్మోన్‌ల హెచ్చుతగ్గులు ఏర్పడటం వలన మైగ్రేన్ సమస్య ప్రేరేపించబడే అవకాశం ఉంది.



పైన పేర్కొన్న అంశాలకు దూరంగా ఉండటం వలన - కొంత వరకు తలనొప్పి రాకుండా చేయడం లేదా అదుపులో ఉంచడం చేయవచ్చు. అయితే హోమియోకేర్‌లో అందించబడే జెనెటిక్ కాన్‌స్టిట్యూషనల్ చికిత్స ద్వారా వ్యాధిని నియంత్రణలో ఉంచడమే కాకుండా, ఎలాంటి ప్రేరేపకాలు ఎదురైనప్పటికీ - వ్యాధి తిరగబెట్టకుండా నియంత్రించే అవకాశం ఉంది.

లక్షణాలు: పార్శ్వపు నొప్పి (Migraine)లో చాలా రకాల లక్షణాలు కనిపిస్తాయి. వాటిని 3 రకాలుగా విభజించవచ్చు.

(1) పార్శ్వపు నొప్పి వచ్చేముందు కనిపించే లక్షణాలు (Prodrome & Aura): ఈ లక్షణాలు 'పార్శ్వపు నొప్పి' వచ్చే కొన్ని గంటలు లేదా నిమిషాల ముందు కనిపిస్తాయి. చికాకు, నీరసం, అలసట, నిరుత్సాహం, కొన్ని రకాల తినుబండారములు ఎక్కువగా ఇష్టపడటం, వెలుతురు మరియు శబ్దాన్ని తట్టుకోలేకపోవడం, కళ్ళు మసకబారటం, కళ్ళ ముందు మెరుపులు లేదా వెలుతురు కనిపించడం జరగవచ్చు. వీటినే 'Aura' అని అంటాము.

(2) పార్శ్వపు నొప్పి సమయంలో కనిపించే లక్షణాలు: సాధారణం నుండి అతితీవ్రమైన తలనొప్పి, తలలో ఒకవైపు ఎక్కువగా నొప్పి ఉండటం - ఈ నొప్పి సాధారణంగా 4 గంటల నుండి 72 గంటల వరకు ఉండవచ్చు. కడుపులో వికారం లేదా వాంతులు అవడం జరుగుతాయి.

(3) పార్శ్వపు నొప్పి వచ్చిన తరువాత కనబడే లక్షణాలు: చికాకు ఎక్కువగా ఉండటం, నీరసంగా ఉండటం, వికారం, వాంతులు మరియు విరేచనాలు కావటం మొదలైనవి.

హోమియోకేర్ ఇంటర్‌నేషనల్ చికిత్స: 'హోమియోకేర్ ఇంటర్‌నేషనల్'లో లభించే జెనెటిక్ కాన్‌స్టిట్యూషనల్ వైద్య విధానం ద్వారా మరియు ఉన్నతమైన ప్రమాణాలతో కూడిన చికిత్స మేరకు 'పార్శ్వపు నొప్పి'ని సమర్థవంతంగా నియంత్రించవచ్చు. ఇంతేకాకుండా రోగి యొక్క, మానసిక మరియు శారీరక లక్షణాలను కూడా క్షుణ్ణంగా విచారించి, వ్యాధి యొక్క మూలకారణాన్ని గుర్తించి, చికిత్సను అందించడం ద్వారా 'పార్శ్వపు నొప్పి' మళ్ళీ తిరగబెట్టకుండా నియంత్రణలో ఉంచే అవకాశం ఉంటుంది.

టోల్ ఫ్రీ 1800 108 1212
కన్సల్టేషన్ ఉచితం 955 000 1199
/homeocareint
www.homeocare.in

కొత్త విషయాలు నేర్చుకున్నా



● శ్రీధర్ మర్రి

''ఒక కాన్సెప్ట్‌తో సినిమా చేశాం. ఆడియన్స్‌కు కనెక్ట్ అయితే హ్యాపీ. లేకపోతే నా ఐడియాలజీని పరిశీలించుకుని, తప్పులను దిద్దుకుని మంచి సినిమాలు చేయడానికి ప్రయత్నిస్తాను. అందుకే ఈరోజు సినిమా రిలీజ్ అవుతున్నా నాకు ఆత్రుత, భయం లేవు. ఈ చిత్రం విడుదల ఆలస్యం అయినందుకు బాధగా లేదు. 'ఏ మంత్రం వేశావె' సినిమా జర్నీలో కొత్త విషయాలు నేర్చుకున్నాను'' అన్నారు దర్శకుడు శ్రీధర్ మర్రి. విజయ్ దేవరకొండ, శివానీ సింగ్ జంటగా శ్రీధర్ మర్రి స్వీయ దర్శకత్వంలో మల్కాపురం శివకుమార్ సమర్పణలో రూపొందిన 'ఏ మంత్రం వేశావె' సినిమా ఈ రోజు విడుదల కానుంది. శ్రీధర్ మాట్లాడుతూ– ''ఈ రోజుల్లో మనం టెక్నాలజీని కంట్రోల్ చేస్తున్నామా? లేక టెక్నాలజీ మనల్ని కంట్రోల్ చేస్తుందా? అనే పాయింట్‌పై రూపొందించిన చిత్రమిది. గేమ్‌కు ఎడిక్టై ఉన్న క్యారెక్టర్‌లో హీరో విజయ్ కనిపిస్తారు. అలాంటి వ్యక్తి నార్మల్ లైఫ్‌లోకి ఎలా వచ్చాడన్నదే కథాంశం. 'పెళ్లి చూపులు' సినిమాకు ముందే ఈ కథను విజయ్ దేవరకొండకు చెప్పాను. సినిమాపై నమ్మకంతో శివకుమార్‌గారు వైడ్‌గా రిలీజ్ చేస్తున్నారు'' అన్నారు.

నీకై ఎదురు చూస్తుంటాలే!

అంజలి, ఆండ్రియా, వసంత్ ముఖ్య తారలుగా రామ్ దర్శకత్వంలో రూపొంది, తమిళ్‌లో విజయవంతమైన చిత్రం 'తారామణి'. జె.ఎస్.కె ఫిల్మ్ కార్పొరేషన్ సమర్పణలో డీవీ సినీ క్రియేషన్స్ పతాకంపై డి. వెంకటేశ్ అదే టైటిల్‌తో తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ చిత్రంలోని 'చేతులు చాచి.. యుగములు వేచి, నీకై ఎదురు చూస్తుంటాలే..' అనే పాటను సంగీతదర్శకురాలు, గాయని ఎం.ఎం. శ్రీలేఖ విడుదల చేశారు. శ్రీలేఖ మాట్లాడుతూ– ''తెలుగులో ఈ సినిమాను విడుదల చేయడం చాలా హ్యాపీగా ఉంది. డైరెక్టర్ రామ్ చాలా బాగా తీశారు. వెంకటేశ్‌గారు స్ట్రైట్ మూవీస్ తీసి, సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నాను'' అన్నారు. ''లేడీ ఆడియన్స్‌కు బాగా రీచ్ అవుతుందనే శ్రీలేఖగారితో ఈ పాటను రిలీజ్ చేయించాం. తమిళ్‌లో మంచి కలెక్షన్స్‌ను రాబట్టిన ఈ సినిమా తెలుగులో అంత కంటే పెద్ద హిట్ సాధించాలని కోరుకుంటున్నాను'' అని అన్నారు డి. వెంకటేశ్.



● డి. వెంకటేశ్, శ్రీలేఖ

